**ఆంధ్రభూమి, 18 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

***ఆదిత్య కాలేజీ ఆవరణంతా తిరుగుతూ వెతుకుతున్నాడు. అప్పుడే వేణు పదురొచ్చాడు-***

***"ఏంట్రా వెతుకుతున్నావు? ఏదైనా పోయిందా?"***

***"ఛత్ కాదురా... ప్రియకోసం వెతుకుతున్నా!"***

***"అయితే వెతకటం ఎందుకు? క్లాసుకి పద! అక్కడికే వస్తుంది ప్రియ" వేణు చెప్పాడు!***

***"అంతేనంటావా?"***

***అంటూండంగా బెల్ మోగింది.***

"పద క్లాసుకి పోదాం!" వేణు అన్నాడు. ఆదిత్యా, వేయు  కలిసి క్లాసుకెళ్ళి కూర్చున్నారు.

లెక్చరర్ పాఠం మొదలెట్టాడు. అందరూ వింటున్నా ఆదిత్య హృదయం మాత్రం అక్కడలేదు.

"ఈ రోజు ప్రియ రాలేదేం? రాదా?,.. అన్నదే అతని ఆలోచన అంతలో ప్రియ రానే వచ్చింది.

"మే ఐ కమిన్ సర్?... అంటూ అడిగింది. ఆమె మాటలు విన్న ఆదిత్య తల పత్తి చూసాడు. కళ్ళు మెరసీ ఆనందం వెల్లువిరిసింది అతనిలో!

"సార్... ప్రియ, ప్రియవచ్చింది సార్!" అన్నాడు ఆదిత్య.

లెక్చరర్ అతన్ని కోపంగా ఒక్కచూపు చూసాడు. అతను తల దించుకున్నాడు.

"ఏమ్మా క్లాసుకి ఇంత లేటుగా వచ్చిందిగాక. ఇంతమందికీ నీవల్ల డిస్టర్బెన్సా?" అని కోపంగా అంటూంటే. ప్రియ తల దించుకుని ...సార్ సార్!... అంటూ లోపలికి వచ్చి తన సీట్లో కూర్చుంది.

పక్కకి జరిగి సీటిస్తూ రాణి అడిగింది ప్రియని...

''ఏయ్ యింత లేటయింది?''

''బైకు పాడయింది!'' చెప్పింది ప్రియ. అది విని లెక్చరర్.

''ఏమ్మా, లేటుగా వచ్చి టైం పాడుచేసిందేకాక, ఇంకా కబుర్లు కూడానా తల్లీ?.. అని గదిమి, పాఠం మొదలెట్టాడు.

ఆదిత్య పేపర్ చుట్టీ, రాకెట్ తయారుచేసి ప్రియవైపు గురిచూసి విసిరాడు. అది గురితప్పి కిందపడింది. అలా నాలుగైదుసార్లు విసరగా ఒక మాత్రం ఆమె యెదలో గుచ్చుకుంది. ఆమె సిగ్గుపడింది. అది తీస్తూ అతనివైపు చూసింది. అతను కొంటెగా కన్నుగీటాడు.

అదంతా గమనిస్తున్న లెక్చరర్. కోపంగా, డస్టర్‌తో బల్లమీద కొడుతూ, ''ఇదిగో మీ పద్ధతేం నాకు నచ్చలేదు! ఇది క్లాసు రూము అనుకుంటున్నారా? పబ్లిక్ పార్కు అనుకుంటున్నారా? వాటీజ్ దిస్ నాన్సెన్స్?... అంటూంటే, పిల్లలంతా ఘొల్లుమని నవ్వారు.

ప్రియ సిగ్గుతో తలదించుకుంది. ఆదిత్య కాలర్ ఎగరేస్తూ అందర్నీ ఓసారి అలా గర్వంగా చూసాడు. ఇంతలో బెల్‌మోగిన చప్పుడు వినపడగానే అందరూ లేచారు.

* * *

ప్రియ కోపంగా మెట్లు దిగుతోంది. ఆమె వెనకే రాణీ, ఉమ, దివ్య, కావ్య నలుగురు స్నేహితులు వస్తున్నారు.

''ఈ ఆదిత్య మరీ కొంటెవాడు. అతని చేష్టలు నానాటికీ ఓవర్ అవుతున్నాయి'' అంది రాణి.

''అవునే, ప్రియ ఉడికిస్తూంటుంది! అతను వేడెక్కిపోతూంటాడు! మధ్య మనం చస్తున్నాం చూడలేక....'' కావ్య అంది.

''అయినా, వీళ్ళ లవ్ ఇప్పటిదా? పదవ క్లాసులో మొదలైంది. ఏదీ, ఇంజనీరింగ్ అయిపోవచ్చినా ఇంకా ఏమీ ముదరలేదు.'' ఉమ అంది.

''ఇంకేం దొబ్బిడాయి! హాయిగా హత్తుకుంటూ, ఒత్తుకుంటూ, కౌగిలించేసుకోకుండా? పాపం, అతగాడిని ఊరిస్తూ ఉబ్బిస్తూ పైపై అందాలు వలకబోస్తూండటమేకానీ ఏదీ అందించకుండా యిబ్బంది పెట్టేస్తోందన్నమాట!'' దివ్య అంది.

“అదే నేనే అయితేనా - ఈ పాటికి ఎంత దూరం వెళ్ళేదాన్నో” అంటూ వయ్యారాలు పోతూ కావ్య మెలికలు తిరిగింది.

“నేనయితే అలా కాదు! ప్రియలాంటి ఛాన్ నాకొస్తే కనక, ఆ అబ్బాయిని ఆకట్టుకొందేందుకు ఈపాటికి అన్నీ విప్పి చూపించేదాన్ని” అంది రాణి.

“ఇంకా నయం, కదుపొచ్చి చచ్చేదానిని ఈపాటికి! నిన్నెవరు ప్రేమించకపోవటమే నయమైంది!...” ఉమ అంటూంటే అందరూ నవ్వారు.

“అయినా దాన్నెవరు ప్రేమిస్తారే? అసలు దానికి పెళ్ళి కూడా అవుతుందా, అన్నదే. నా దిగులూ! ఒకవేళ ఏ వెర్రినాగన్నో చేసుకున్నా, ఫస్ట్‌నైటే దాని కలర్ కాంబినేషన్ చూసి జడుసుకుని పారిపోడూ? అని రాణిని దివ్య ఏడిపిస్తుంటే మిగతా వారు పగలబడి నవ్వారు. ఒక్క ప్రియ తప్పించి, ఆమె ఆలోచనంతా ఆదిత్య మీదే వుంది.

ఈ రోజు ఎంత తుంటరివాడిలా ప్రవర్తించాడు! సరాసరి తన యెదనే గురిచూసి కొట్టాడు. అప్పటినుంచే ఏదో తెలియని తీయని నెప్పి.. యెదలో పొంగులు. ఎగిసిపడుతున్నాయి. అతనిలో అంత అల్లరి వుందనుకోలేదు. ఇలా అనుకుంటూ పరధ్యానంగా నడుస్తోంది ప్రియ.

సడన్‌గా ఆమె కాళ్ళకు బ్రేకు పడింది. దగ్గరగా అప్పటికే అనుకున్నంత దగ్గరగా వచ్చేసాడు ఆదిత్య! ప్రియ కంగారుపడింది! ఉలిక్కిపడింది! షాక్ తిన్నదానిలా అందరికేసీ చూసింది. అందరూ పగలబడీ నవ్వారు.

“ఛ, నీకసలు సిగ్గులేకుండా పోతోంది!” అంది ప్రియ.

“మన సంగతి అందరికీ తెలిసిందేగా?... అంటూ ఫ్రెండ్స్‌వైపు చూసీ కొంటెగా కన్నుగీటాడు ఆదిత్య.

“అవునూ, అవునూ, అవును... అంటూ అందరూ కోరస్‌గా అరిచాడు ఏకకరంగా...

ప్రియ సిగ్గుతో తల దించుకుంది.

- ఇంకావుంది

**ఆంధ్రభూమి, 19 ఆగష్టు 2002, పేజి 10,, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**2**

***“ రేపు ఇందిరాపార్కుకి రా... నీతో అర్జంటు విషయం మాట్లాడాలి!” అన్నాడు ఆదిత్య అందరిలో.***

***"నేను రాను.. నాకు భయం!" అంది ప్రియ -***

***"నథింగ్ డూయింగ్... నీవు వస్తున్నావు సాయంత్రం ఐదు గంటలకు! మనం ముఖ్య విషయాలు చర్చించుకుందాం, దట్సాల్" అంటూ ఆదిత్య తన ఫ్రెండ్స్‌తో వెళ్ళిపోయాడు.***

"నేను రానూ... నీవు ఎదురుచూడకు..." అంటూ అరిచింది ప్రియ.

"నో... నువ్వు వచ్చే తీరాలి. ఇట్స్ మై ఆర్డర్... అంటూ ఆదిత్య వెళ్ళిపోయాడు.

* * *

రాత్రి పదిగంటలు దాటింది. ప్రియకి నిద్రపట్టడంలేదు. పక్కమీద పడుకుని అటూ ఇటూ వత్తిగిల్లుతోంది. కళ్ళు మూసినా, కళ్ళు తెరిచినా ఆదిత్యే కళ్ళలో మెదుల్తున్నాడు.

ఇన్నాళ్ళూ పెద్ద మనిషిలా వ్యవహరించిన అతనిలో ఈ చిలిపి చేష్టలేమిటీ?

తమ పరిచయం, స్నేహం, ఈనాటిదా! టెన్త్ క్లాస్‌లోనే తమ మధ్య మంచి స్నేహం ఏర్పడింది. అలా ఇంటర్ పూర్తిచేసారు! ఇప్పుడు బి.టెక్ చివరి సంవత్సరంలోకి వచ్చారు.

ఇద్దరి ఆశలూ ఆశయాలూ ఒకటే! అమెరికా వెళ్ళాలి. ఎం. ఎస్. చేయాలి. దట్సాల్!

ఇంతవరకు తామిద్దరి మధ్య ఎటువంటి టచ్చింగు జరగలేదు! ఎటువంటి అసభ్యకరమైన పనులూ జరగలేదు!

మరెంకుకు, ఈరోజు ఇలా రమ్మంటూ అరిచాడు.

అయినా ఆదిత్య వట్టి చిలిపి! ఏం చేసినా చేయగలడు! అయితేనేం వెళ్ళి చూస్తాను. ఏంచేస్తే అదే చెయ్యనీ! భయటపడమెందుకు? అది పబ్లిక్ పార్క్ కదా! ఏం చేస్తాడు?

అదిసరే, రేపు ఆలస్యంగా వస్తాననీ అమ్మకెలా చెప్పాలి. అసలే ఈరోజు ఓ అరగంట లేటుగా వచ్చాననే చెడామడా వాయించేసింది! అలాంటిది. పార్కులో తిరిగి తిరిగి చీకటిపడ్డాక వస్తే ఊరుకుంటుందా?

అసలు, ఇలాంటి అనుమానపు మనుషులు రేపు అమెరికా ఎలా పంపించాలనుకుంటున్నారో? ప్చ్... ఏమీ అర్థం కావటంలేదు!

సరే. రేపు స్పెషల్ క్లాసు వుందనీ ఓ అబద్ధం చెప్తేసరి!

పార్కుకి వెడతా! ఆదిత్యని కలుస్తా.. ఏం జరిగితే అదే జరగనీ!

ఇలా ఆలోచిస్తూ చాలాసేపు కంటిమీద కునుకురాకుండా అవస్థపడింది ప్రియ. ఆఖరికి అర్ధరాత్రి నిద్రపట్టింది.

అనుకున్నట్టే మర్నాడు ప్రియ పార్కుకి వచ్చింది. గేటు దగ్గరే ఆమె కోసం అతను ఎదురుచూస్తూ నిల్చున్నాడు. ఒకరినొకరు విష్ చేసుకున్నారు. ఇద్దరూ కలిసి లోపలికి నడిచారు.

గుబురుగా వున్న పొదాలవైపుకి ఆదిత్య నడిచాడు. ప్రియ భయంగా చూసింది. అక్కడే ఆగిపోయింది. అతను వెనక్కి తిరిగిచూసీ.

''రా... అక్కడే ఆగిపోయావేం?.. పిలిచాడు.

''అక్కడ వద్దు. ఇక్కడా, ఈ సెంటర్‌లో కూర్చుందాం!'' అంది రాత్రి కల ఒకసారి మళ్ళీ కళ్ళ ముందు మెసలగా!

''ప్రేమికులు ఎక్కడయినా, సెంటర్‌లో అందరూ చూసేలా అందరూ వినేలా వుండే ప్లేస్‌లో కూర్చుంటారా? ఈ పొద వెనుక కూర్చుందాం రా... '' అన్నాడు కన్ను గీటుతూ, కావాలనే ప్రియని ఏడిప్సిస్తూ.

''నాకు భయం నేను రాను!''

''ఏ ఎందుకూ?''

''అక్కడ పాములుంటాయి!''

''ఉంటే, అవి నన్నే కరుస్తాయిలే, రా...'' అన్నాడు అతని మొండితనం తెలిసిన ప్రియకి, వెళ్ళక తప్పిందికాదూ!

ఆదిత్యతోపాటు పొదల వెనకే తను కూర్చుంది.

''అవును అసలు నీవు చదువుకున్న అమ్మాయివేనా? లేక, నాయనమ్మవా?''

''ఏ ఎందుకనీ అలా అడుగుతున్నావు?''

''లేకుంటే ఏమిటి ప్రియా - ఈ కాలం అమ్మాయిలు ఎంతలా ఫాస్ట్‌గా వుంటున్నారు? నువ్వేమో బి.టెక్ చదువుతున్నా - పల్లెటూరి గొడ్డులా భయంగా బెరుకుగా వుంటావు! ఇంత క్లోజ్ అయిన నాతో కూడా చనువుగా వుండవు! మాట్లాడవు! ఇలాంటిదానివి రేపు నాతో ఫారిన్‌కేం వస్తావు చదువుకోటానికి? అక్కడ ఇద్దరం కలిసి ఒకే గదిలో వుండాలి తెలుసా?''

''తెలుసు!''

“మరింకేం?” ఆ భయం ఎందుకు?

“ఈ మధ్యన నీ ప్రవర్తన నాకు భయం అనిపిస్తోంది.”

“నా ప్రవర్తనా?”

“ఊ ...”

“ఏం చేసానేం నిన్ను?”

“అరుస్తున్నావ్ బెదిరిస్తున్నావ్, అదోలా కొంటెగా చూస్తూ కన్ను గీటుతున్నావ్” చెప్పింది ప్రియ భయపడ్తూనే.

“మనం లవర్స్‌మి! ఈ మాత్రం చేయకూడదా నీతో? దానికే నన్నో పులిలా చూడాలా? నువ్వు!” అడిగాడు ఆదిత్య.

“అది సరే నన్నెందుకు రమ్మన్నావు?” అంది మాట మారుస్తూ ప్రియ.

“మాట మార్చకు! నిజం చెప్పు, నేనంటే ఇష్టంలేదా?”

“ఉంది!”

“మరి, ఎక్కడికి రమ్మన్నా రావెందుకు?”

“ఇంట్లో ఆలస్యం అయితే అమ్మ తిట్టిపోస్తుంది!”

“స్పెషల్ క్లాసులు అనీ చెప్పూ, వచ్చెయ్!”

“ఆ !!”

“అమ్మో నేను రాను... ఏదో ఈరోజు మాత్రం అబద్ధం చెప్పి వచ్చాను.” అంది ప్రియ బెరుకుగా.

ఆదిత్య ఆమె దగ్గరికి జరిగి కూర్చున్నాడు. ఆమె కాస్త ఎడంగా జరిగి కూర్చుంది. ఆతను మళ్ళీ దగ్గరగా జరిగాడు. ఆమె మళ్ళీ దూరంగా జరగబోయింది. అతను ఆమెని కోపంగా చూసాడు.

“నాకు భయం బాబూ...” అంది లేవబోతూ.

అంతే. “నీ భయం క్షణాల్లో నేను పోగొడతానుండు!” అంటూ ఆమె చెయ్యి పట్టుకుని లాగాడు. ఆమె స్లిప్పయి వచ్చి అతని వడిలో పడింది.

* * *

ఒక క్షణం షాక్! ఇద్దరిలో కరెంటు తీగెలు తగిలీ షాక్ తగిలినంత పనయింది. గుండె లబ్దం వేగం పుంజుకుంది. లబ్‌డబ్ అనే బదులు, 'లవ్ డబ్ లవ్ డబ్' అంటూ కొట్టుకుంటున్నట్లుగా వినిపించింది ఇద్దరికీ.

''ఐయామ్ సారీ... నేనెటువంటి ఉద్దేశ్యంతోనూ నిన్నిక్కడికి పిలవలేదు. ఇదంతా అనుకోకుండా జరిగింది! కమాన్! ఇట్స్ ఆల్ రైట్. మొదట నీలో భయం బెరుకుపోవాలి. ఫ్రీగా మూవ్ అవటం నేర్చుకోవాలి'' చెప్పాడు.

''నేను ఎవరితోనూ ఫ్రీగా వుండలేను!''

''నేను నీ లవర్‌నే కదా!''

''అయినా నాకు భయమే!''

''మనం ప్రేమించుకున్నాం పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాం అయినా భయమేనా? అడిగాడు సూటిగా.

''ఊ!''

''అయితే రేపు పెళ్ళయినా నా గతి ఇంతేనా? దగ్గరకే రావా? రానీయవా?''

''ఛీ పో...''

''అదికాదు ప్రియా... కాస్త చదువుగా సోషల్‌గా మూవ్ అవటం నేర్చుకో. నీకే మంచిది! లేదంటే ఇలా మన్నుతిన్న పాములా వుంటే సొసైటీలో ఎలా బతుకుతావు?''

''చెప్పానుగా, నాకు భయం అని!''

''ఆమాట నాకు నచ్చలేదు''

''మరి నేనేం చెయ్యాలి. మా యింటి పెంపకం అలా వుంది!''

''వాళ్ళేం చేస్తారు - నీవు మారాలి కానీ.. ఈ కాలం పిల్లల్ని చూసయినా నేర్చుకో! కనీసం నీ ఫ్రెండ్స్‌ని చూసయినా మారు!..'' అంటూ అగి మళ్ళీ తనే. జాలిగా చూస్తూ.

''అదే మీ యింటి పెంపకమే నిన్నిలా చేసింది! కానీ సంఘాన్నీ, సమాజాన్ని ఈ కాలం పిల్లల్నీ చూసీ నువ్వే మారాలి ప్రియా డార్లింగ్.. అసలు ముందు నేనంటే నీకు

భయం పోవాలి? పోగొడతాను కూడా! రాకుంటే, లాభంలేదు! ఆదిత్య అంటూంటే. ప్రియ భయం భయంగా చూస్తూ.

''ఎలా.. ఎలా పోగొడతావు?'' అంది.

''ఎలా అంటే... ఇలా! అంటూ ఆమెని గబాల్న వాటేసుకుని, గట్టిగా కౌగిలిలో బిగించి, ఆమె ఆధరాలను తన అధరాలతో కప్పేస్తూ ఓ ఐదు నిమిషాలపాటు ఆమెకి ఊపిరాడనంతగా చుంబించాడు.

''ఆమె విదిలించుకున్నా వదలకుండా అలాగే గట్టిగా వాటేసుకుని మరీ పెదాలు చుంబించాడు ఆదిత్య. ఆమె గించుకోగా గింజుకోగా అప్పుడు వదిలాడు''

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 20 ఆగష్టు 2002, పేజి 10,, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**3**

*అంత భయంలోనే ఆమెలో ఏ మూలో మోహం రేకెత్తింది. బుగ్గలు ఎర్రబడ్డాయి. పెదాలు ఎర్రగా దొండపండ్లలా కందాయి. సిగ్గు పొరలు కమ్ముకున్నయి. అతనికేసి తమకంగా చూస్తూ తలదించుకుంది.*

*"చూడు, ఇది ప్రేమలో జస్ట్ ఒక పార్ట్! అంతే! అందే పెళ్ళాయ్యాక అయితే ఇలాంటివి చాలా వుంటాయి. అవన్నీ కూడా మనం రుచి చూడాలనుకుంటే వెంటనే పెళ్ళి చేసుకోవాలి!*

*"పెళ్ళా?" ఆశ్చర్యంగా అడిగింది ప్రియ.*

*"ఆ, పెళ్ళా అంటూ అంత ఆశ్చర్యం ఎందుకు? అసలు నేను నిన్ను పిలిచింది ఆ విషయం మాట్లాడేందుకు!"*

"అందుకా!" కంగారుపడింది ప్రియ

"అవును! అందుకే! చెప్పు... ఎప్పుడు చేసుకుందాం! లేటు చేస్తే ఈ పెద్దలు మనల్ని విడదీస్తారు"

ప్రియ తల అడ్డంగా తిప్పింది.

"మా యింట్లో వప్పుకోరు! వాళ్ళు నామీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నేను ఫారిన్ వెళ్ళాలి! ఎం.ఎస్. పూర్తిచేయాలి! అక్కడో మంచి జాబ్ సంపాదించి సెటిల్ అవ్వాలి. తమ్ముడికీ, చెల్లెలికీ, మంచి లిఫ్ట్ ఇవ్వాలి. అదీ వారి ఆశలూ కోర్కెలు! అఫ్‌కోర్స్ నావికూడా! అందుకే అందాకా ఈ పెళ్ళిగోల పెట్టొద్దు!"

"అంతేనా?" నిరాశగా అన్నాడు.

"ఆవును, అంతే! మన ప్రేమ మనలోనే వుండాలి. ఫ్రెంట్షిప్ మాత్రం బయటికి తెలవాలి. పెళ్ళికోసం కొంతకాలం ఆగాలి. ఇదీ నా నిర్ణయం మనం అమెరికా వెళ్ళాలనీ ఎన్నో ఆశలు పెట్టుకున్నాంకదా. ముందు ఆ సంగతి ఆలోచిద్దాం!" ప్రియ చెప్పింది.

"అంతేనా డార్లింగ్..."

‘‘అంతే బాబు... ఖండితంగా చెప్పింది ప్రియ.’’

‘‘పోనీ, రోజూ కాస్సేపు ఇలా కలుద్దామా? అడిగాడు

‘‘నో... ఐ కాంట్...’’ నిక్కచ్చితంగా చెప్పింది.

‘‘ఏ ఎందుకు?’’ అడిగాడు కోపంగా.

‘‘రోజూ ఏదో ఒక సాకు చెప్తూ ఇలా బయటికి రాలేను. అబద్ధం చెప్తూ వారిని మోసగించలేదు. నా పేరెంట్స్ స్ట్రిక్టుగా వన్నా, అదంతా నా మీద ప్రేమతోనే కదా ఆదిత్యా! స్ట్రిక్టూ చేస్తారు! గారమూ చేస్తున్నారు!...’’ బేలగా అంది ప్రియ. ఆమె తత్వం ఆదిత్యకు అర్థం కాలేదు.

‘‘అయితే నన్ను ప్రేమించటంలేదా?’’

‘‘ప్రేమిస్తున్నా! వైనాట్?’’

‘‘మరి అమ్మకూచిలా ఈ పిరికి కబుర్లేమిటీ?’’

‘‘ప్రతిదానికీ ఓ సమయం వుంటుందికదా!’’

‘‘అయితే పార్కుకు రావా? నాతో గడపవా?’’

‘‘ఎందుకీ టైమ్ వేస్ట్ పని? పైగా నీ నోరు, చెయ్యి తిన్నగా వుండవు. ఇంట్లో వుంటే ఈపాటికి హాయిగా చదువుకునేవాళ్ళం!’’ అంది ప్రియ చాలా సీరియస్‌గా మొహంపెట్టి.

‘‘అసలు నీ ధోరణి నాకు అర్థం కావటంలేదు ప్రియ...’’

‘‘నాకు అంతే, నీ ధోరణే అర్థం కావడంలేదు! అయినా, మనకిప్పుడు పెళ్ళి అంత అర్జంటా? కాదే! దానికీ సమయం, సందర్భం రావాలి! అందాకా వెయిట్‌చేద్దాం...అంది.

ఇద్దరూ ఓ క్షణంపాటు మౌనంగా కూర్చున్నారు.

అంతలో, కిలకిలా నవ్వులూ - గలగలా గాజుల చప్పుడూ ఝుం ఝుం అంటూ పట్టీల శబ్దం వినిపించాయి.

ఇద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. మళ్ళీ అవి అలాగే వినిపించాయి. ఇద్దరికీ ఆశ్చర్యం కలిగింది అవి శృంగారంలో జరిగే వినిపించే ప్రక్రియాలా అనిపించింది. అనుకోకుండా యౌవనంలో వున్న వీరి శరీరాలు వేడెక్కి మత్తెక్కాయి. ఒకరి చేతులు ఒకరు

నలుపుకున్నారు. పదే పదే అదే నవ్వులూ చప్పుళ్ళు గల గలలు వినిపిస్తుంటే కించిత్ దగ్గరై-క్షణంలో దూరమై ఎడంగా కూర్చున్నారు.

తమని అంతలా, రేకెత్తిస్తూ, రంజింపజేస్తూ, వేడెక్కిస్తూ మత్తుగొలిపిస్తూ రెచ్చగొడుతున్న ఆ జంట ఎవరా, ఎక్కడా అనుకుంటూ లేచి నిలబడ్డారు. చుట్టూతా చూసాడు. ఊహు, కనిపెట్టలేకపోయారు. ఈసారి మాటలు వినిపించాయి. అని ఆలకించారు.

''అబ్బా, వదులు... ఇప్పటికే పెదాలు వాచిపోయాయి. కైపు నశాళం దాటిపోయంది. ఓవర్‌లోడ్ వద్దు... వదిలెయ్ ప్లీజ్'' అంటున్న మగ గొంతు.

అంతే ప్రియ, ఆదిత్యలు తాము కూర్చున్న పొదవెనక్కే తొంగి చూశారు! షాక్ తిన్నారు వాళ్ళ కళ్ళు అలా చూస్తుండిపోయాయి!

ప్రియనీ, ఆదిత్యనీ, ఆ పొదల్లో ఉన్న జంట చూసారు! అయినా, వారి ప్రేమ కలాపాల్లో ఎటువంటి మార్పు రాలేదు సరికదా. ఇంకాస్త రెచ్చిపోయారు.

''వాళ్ళు మనలాంటి ప్రేమికులే అయి ఉంటారు. ఏం ఫర్వాలేదు, ఇంకాస్త నేర్చుకుంటారు మనని చూసి.. కమాన్...'' అంది అమ్మాయి.

''అంతేనంటావా?'' అడిగాడు ఆ అబ్బాయి నిజంగానే రెచ్చిపోతూ.

ఆదిత్య ముఖం ప్రియ చూసింది. అతనిలో ఆనందం ఉత్సాహం కనిపెట్టింది.

''ఏయ్... ఆ కుర్రజంట చేష్టలని ఏం చూస్తావు? పద'' అంది చిరుకోపంగా.

అతను కదలటం లేదు. ఆమే లాగుతోంది. అది చూసి ఈ కుర్ర జంట మరింత బిగుసుకుపోతూ... ఈ బిగికౌగిలి ఎలా ఉంది'' అన్నాడు అతను.

''జిగిబిగిగా ఉంది. అందుకే, ఆరుబయట లవ్-రొమాన్స్ అంటే చాలా యిష్టం!'' అంది ఆ అమ్మాయి.

''చూడు ప్రియా - నీకన్నా ఆ అమ్మాయి చిన్నదిగా ఉంది! అయినా రొమాన్స్‌లో టూ ఫాస్ట్‌గా కనిపిస్తోంది ఎంచక్కా! అలా ఉండాలి లవ్వర్ నుంచి రెస్పాన్స్!... అంటూనే వారి ప్రేమకలాపాలని సినిమాలా చూస్తుంటే.

వెనక నుంచి ''ఎవర్రా ఇక్కడ? ఏం చేస్తున్నారు ... అన్నన్నా, రొమాన్సు సీనా?'' అంటూ కర్రని నేలమీద గట్టిగా కొడ్తూ అడిగాడు ఓ పోలీసు.

అంతే! ఆ కుర్ర జంట పొద వెనక నుంచి లేచి నిలబడ్డారు. చేతిలో బుక్స్ ఉన్నాయి. ఇవతల వీళ్ళ చేతిలోను బుక్స్ వున్నాయి. నలుగురినీ ఒకసారి పోలీసు అదోలా చూసీ అయితే మీరు నలుగురు కాలేజి స్టూడెంట్స్ అన్నమాట! కాలేజీ ఎగ్గొట్టీ ఇక్కడికి దిగబడ్డారా...'' అంటూ ఆ బుక్స్ లాక్కునీ, వాటి మీదున్న వాళ్ళ పేర్లూ, కాలేజీ పేర్లు చదువుతూ నోట్ చేసుకున్నాడు.

''నువ్వు ఇంటర్ సెకండ్ ఇయర్, ఏరా నువ్వు సెకెండియర్, ఈ వయసులకే ప్రేమలూ, రొమాన్స్‌లూ, కావల్సి వచ్చాయా? పెద్దోళ్ళు చదువుకోమని, బోలెడంత డబ్బులు పోసి కాలేజీలకు పంపేది ఇందుకా... నడుండ్రి, స్టేషన్‌లో మా అమీన్‌సాబ్ ఎదుట నిలబెడతా - అక్కడే చూసుకుందాం అన్నీ -'' అంటూ ఆ చిన్న జంటని గదమాయించి. వీళ్ళకేసి తిరిగి-

''మీదీ ప్రేమ వ్యవహారమే గందా - పదుండ్రి మీరు కూడా మా సార్ కాడికి - మీ సంగతీ, వాళ్ళ సంగతీ, అంతా స్టేషన్‌లో చూసుకుందాం పదుండ్రి...'' అంటూ కర్ర ఆడిస్తూ బెదిరించాడు పోలీసు.

''స్టేషన్‌కా, వద్దండీ.. మా పరువుపోతుంది'' ఆదిత్యా, ప్రియ అన్నారు ఏకబిగిన.

''మా నాన్న చంపేస్తారండీ, తెలిసిందంటే... ప్లీజ్ మమ్మల్ని వదిలేయండీ..'' ఆ కుర్ర అబ్బాయి అన్నాడు.

''అదేం కుదర్దు... మీరంతా రావల్సిందే పైగా కొట్టుకుంటూ, ఈది ఈదినా నడిపించుకుని మరీ తీసుకెళ్తా...'' పోలీసు హెచ్చరించాడు.

''అమ్మో నడిపించుకుంటూనా? కొట్టుకుంటూనా?'' అందరూ భయంగా ఒకేసారి అనుకోకుండా అన్నారు. పోలీసు గుడ్లెర్రజేస్తూ ''పదండి... పదండి... నడవాలి... నడవాలి'' అంటూ ఇంకాస్త కంగారు పెట్టాడు.

నలుగురు 'పలాగంటే ఎలా' అన్నట్లుగా ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. ఈలోగా, మరో పొద వెనక మరో గుసగుసలు, కిలకిలలు వినిపించాయి. అది వినీ పోలీసు.

''ఏయ్ మీ నలుగురు కదలకుండా ఇక్కడే నిలబడండి! నేనెళ్ళి ఆళ్ళనీ లాక్కొస్తా.. పారిపోయారో మీ అడ్రసులన్నీ నాతాన రాసుంచా, మీ వెంట పడి తోలు వలిచేస్తా ఆ...'' అంటూ అటువైపుకి వెళ్ళాడు.

ఈలోగా నలుగురు కూడపలుక్కున్నారు.

ఆదిత్య అన్నాడు. మనం ఎంతో కొంత డబ్బు నలుగురి దగ్గరా ఉన్నది పోగుచేసి వాడికిచ్చి వాడిని వదలగొట్టుకుందాం!

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 21 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**4**

***అవతలి అబ్బాయి.. "ఆవును, నువ్వన్నదీ నిజమే! ఇదిగో ఈ రోజు నా దగ్గర కర్చులన్నీ పోను ఇంతే మిగిలింది" అంటూ 70 రూపాయలు ఇచ్చాడు. ఇతని లవర్ అంది - "మొత్తం అంతా నేనే ఇచ్చి వాడి పీడ వదలగొట్టేదాన్ని.. కానీ సడన్‌గా రావటం వల్ల నా దగ్గర ఎక్కువ డబ్బు లేదు" అంటూ బ్యాగ్ వెతికీ ఓ యాభై పూడ్చీ ఇచ్చింది. అక్కడికి నూట ఇరవై పోగయ్యాయి. ప్రియ దగ్గర ముప్పై మాత్రమే ఉంటే ఇచ్చింది. మిగతా యాభై ఆదిత్య చేసి మొత్తం రెండు వందలు పూడ్చి ఉంచాడు.***

ఈలోగా మరో ఇద్దరితో కలిసి పోలీసు వచ్చాడు. ఆదిత్య, పోలీసు చేతిలో రెండు వందలు ఉంచీ" ఇది గిఫ్ట్ అనుకోండి కానీ లంచంగా భావించకండి. ఏదో చదువుకునే పిల్లలం, సరదాగా పార్కుకి వచ్చాం. మమ్మల్ని పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్తే మా పెద్దలను పిలిపించీ, మమ్మల్ని రచ్చకీడ్చి మా పరువు తీసి ఇంట్లో పెద్దలతో మమ్మల్ని తిట్టించకండిసార్... ప్లీజ్..." అంటూ బ్రతిమాలాడాడు. డబ్బువంకా వాళ్ళవంకా ఒకటి రెండుసార్లు చూసీ.

"సరే... ఈసారికి వదిలేస్తున్నాను. మళ్ళీ ఇలాగే కనిపించారో స్టేషను, మీ పెద్దోళ్ళూ, మా అమీన్‌సాబ్ ముందు పంచాయితీ. నడిపించుకు లాక్కెళ్ళడాలూ ఇవేం తప్పవు.. ఆ... నన్నో పిచ్చి పోలీసు అనుకోకండి... నేను యమా స్ట్రిక్టు.. అంటూ వదిలేసి మిగిలిన జంట వైపుకి చూసాడు. వాళ్ళు అప్పటికే చేతిలో ఉన్న వంద రూపాయలూ పోలీసు చేతిలో ఉంచీ పరిగిచ్చుకున్నారు... పోలీసు సరే అనకముందే. ఇంకేం చేయలేక పోలీసు మరోసారి ఈ రెండు జంటలనే హెచ్చరించి వెళ్ళిపోయాడు. పోలీసు అటు వెళ్ళంగానే, నలుగురు ఒకరిని ఒకరు పరిచయాలు చేసుకున్నారు. "ఐయామ్ ప్రియ!", "ఐయామ్ ఆదిత్య" అంటూ వీళ్ళిద్దరూ చెప్పగా, "నా పేరు కీర్తి.. ఇతని పేరు కరుణ్" అంది ఆ అమ్మాయే! ఒకరికి ఒకరు షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకున్నారు.

"పండి, నలుగురం వెళ్ళి కాఫీ తాగుదాం..." ఆదిత్య ఆఫర్ చేస్తే మిగతా ముగ్గురూ ఆశ్చర్యపోయి చూసారు. నా దగ్గర ఇంకా ఎమౌంట్ ఉంది. మీరేం కంగారు పడకండి" అన్నాడు నలుగురు నవ్వుకుంటూ కదిలారు.

* * *

ఆదిత్యా, ప్రియా, కీర్తి, కరుణ్ ఎదురుబొదురు సీట్లలో కూర్చున్నారు. బేరర్‌ని పిలిచాడు ఆదిత్య నాలుగు ప్లేట్లు ఇడ్లీ ఆర్డర్ యిచ్చాడు.

''సార్.. వేడి ఇడ్లీ కావాలంటే కొంచెం టైం పడుతుంది...'' అన్నాడు బేరర్.

''ఫర్వాలేదు, వేడిగా ఇడ్లీ... సాంబారు పట్టుకురా.. అన్నా ఆదిత్య. బేరర్ వెళ్ళాడు.

కీర్తి మిడ్డీ పైకి పోతుంటే గాలికి - ఆమె కిందికి లాక్కోలేకా అవస్తపడుతోంది. కరుణ్ అదే అదనుగా తొడమీద చిన్నగా గిల్లాడు. ఆమె అబ్బా అంటూ, అతని వెనకభాగంలో గిచ్చింది. అతనికి ఆ గిచ్చుడు గిలిగింతలు పుట్టి కిలకిలా నవ్వాడు. అదంతా ఆదిత్య గమనిస్తూనే వున్నాడు.

అందుకే తనూ, ఏమీ చేయలేకున్నా, కొద్ధిగా ఆనుకునేలా, ప్రియ యెదలు తన చేతికి తాకీతాకనట్లు వుండేలా ముందుకు వంగి కూర్చున్నాడు. అతని కొంటెతనం గ్రహించిన ప్రియ. వెనక్కి వాలీ కూర్చుంది. ఆదిత్య చూస్తే, ప్రియ అతన్ని గుర్రుగా చూసింది.

కీర్తి కరుణ్ కాలు తొక్కుతూ, ఏమీ ఎరగనట్లే.

''ప్రియా మీ యింటికి నేను రావచ్చా?...'' అంటూ అడిగింది.

''ఎందుకు రాకూడదు ... తప్పకుండా రావచ్చు'' అంది ప్రియ ఆమె చాటున చేస్తున్న పనికి నవ్వుకుంటూనే.

''అయితే రేపే వస్తాను...'' అంది కీర్తి.

''సరే, నీ యిష్టం! నౌ వుయ్ ఆర్ ఫ్రెండ్స్ .... ఎప్పుడు వీలున్నా కలుద్దాం!'' ప్రియ అంది.

''అంతేకాదు. నేను మీ యింటికి వచ్చి కాసేపు కూర్చున్న తర్వాత ఓరోజు నిన్ను మా యింటికి తీసుకెళ్తాను. మా మమ్మీకి పరిచయం చేస్తాను...''

''సరే...'' ప్రియ అంది.

''బాబోయ్, చచ్చిపోతున్నాను తల్లీ... నా కాలు తియ్యి! నా కాలు నలిపేస్తున్నావ్ నీ కాలుకింద!... ఇంక ఓర్చుకోలేక అరిచాడు కరుణ్. కీర్తి కిందికి చూస్తూ.

''ఐ యామ్ సారీ... చూసుకోలేదు...'' అంటే ''ఏంకాదు, కావాలనే తొక్కేస్తున్నావు?'' అన్నాడు బాధగా ముఖంపెట్టి.

‘‘యు ఆర్ లక్కీ కరుణ్. నీ లవర్ మహా ఫాస్టు’’ కాంప్లిమెంటిచ్చాడు ఆదిత్య.

‘‘అవును. తిక్కదీ ఫాస్టేదీ కూడా!’’ అన్నాడు కరుణ్.

‘‘నీవు వొట్టి పిరికిగొడ్డువు... నేనే నయం... డేరింగ్ అండ్ డాషింగ్...’’ కీర్తి అంది.

‘‘ఆ డేరింగు, ఆ డాషింగు, మా ప్రియకు కూడా కాస్త నేర్పు కీర్తి... ఆమెకూడా కరుణ్ లాంటిదే! భయం, బెరుకు. ఎక్కువ.. ఎక్కడికి రమ్మన్నా ధైర్యంగా రాలేదు!’’ ఆదిత్య అంటూంటే.

‘‘ఆ ఈరోజు వచ్చానుకదా ఏవయిందీ... దెబ్బకి పోలీసోడి కంట్లో పడ్డాము! వాడు డబ్బుకాశపడో, పోనీలే స్టూడెంట్లు అని దయతలిచో వదిలేసాడు కాబట్టి సరిపోయింది. లేదంటే, మన పరువులూ బతుకులూ బజారుపాలే అయ్యేవి!’’ కోపంగా అంది ప్రియ.

‘‘ప్రియా, ఇదంతా నీకు కొత్త కాబట్టీ అంటున్నావుగానీ, నాకు ఇది అలవాటే ఎన్నోసార్లు పోలీసులకు పట్టుబడి తప్పించుకున్నాను. కానీ ఈసారి నడిపించుకుంటూ, కొట్టుకుంటూ రోడ్లంట అసహ్యంగా తీసుకెళ్తానన్నాడు కదా, ఆ పోలీసు, అందుకే కాస్త భయపడా... అంతే!’’ అంది కీర్తి.

‘‘చాలసార్లే ఇలా పట్టుపడ్డావా? అయినా, ఇంకా ధైర్యంగానే వస్తున్నావా తల్లీ?’’ ప్రియ ఆశ్చర్యపోతూ అంది.

‘‘అవును.. అందుకే మమ్మీ ఎప్పుడూ అంటుంది, నీ ఫ్రెండ్సునేసుకుని పార్కులూ, హొటళ్ళూ అంటూ అలా బయట తిరగక, హాయిగా వచ్చి మనింట్లోనే కాలక్షేపం చేసుకోండి.. ఇంతిల్లు వుందికదా, అంటూంటుంది... నాకేమో బయట తిరిగే సరదా! ఎనీ హౌ టుడే వుయ్ ఆర్ సేఫ్’’ అంది చిలిపిగా నవ్వేస్తూ. కరుణ్, తల ఓసారి అలా దువ్వుకుంటున్నట్లుగా చేస్తూ తన మోచేతి కొనని ఆమె వక్షోజాలకు తగిలేలా చేస్తుంటే- చేతిమీద కొడ్తూ కరుణ్‌తో యూ సిల్లీ’’ అంటూ.

‘‘ఇతనిలా వుంటాడుకానీ, ఇతను కొంచెం మంచివాడే’’ అంది. ప్రియ నవ్వి, ఆదిత్యవైపు చూసింది. అతను ఆమెని అదోలా చూస్తూ.

‘‘చూసావా వాళ్ళు మనకన్నా బెటర్!’’ అన్నట్లు సౌంజ్ఞ చేశాడు. ప్రియ మూతి బిగించుకుంది చిరుకోపం నటిస్తూ ఆదిత్య కీర్తిని అడిగాడు.

‘‘మీ ఇంట్లో ఎవరెవరు వుంటారు కీర్తీ?’’ అంటూ

‘‘మమ్మీ, నేను, తమ్ముడూ, అసలు ఇక్కడ వుండే మెంబర్స్‌మి. కానీ తమ్ముడు హాస్టల్‌లో వుంటాడు. నైన్త్ చదువుతున్నాడు. అమ్మ ప్రొఫెషనల్, మేకప్ ఉమెన్ టీవీలో పనిచేస్తుంది. అప్పుడప్పుడు సినిమాలకి, సీరియల్స్‌కీ కూడా మేకప్ ఉమెన్‌గా వెళ్తుంటుంది. డాడీ దుబాయ్‌లో బిజినెస్ చేస్తున్నారు. సంవత్సరానికి ఒకసారో, రెండుసార్లో వచ్చిపోతుంటారు. అమ్మ వొక్కర్తే వుండడంవల్ల ఏం తోచకా ఆ ప్రొఫెషన్ తీసుకుంది.

నేనూ, యాంకరింగ్, మోడలింగ్, డబ్బింగ్ చేస్తుంటాను. ఇదీ మా ఫ్యామిలీ! అమ్మ. మంచి ఫ్రెండ్లీగా వుంటుంది నాతో, తమ్ముడితో...

‘‘అలాగా! మీ ఫ్యామిలీ నాకు బాగా నచ్చింది!’’ తన యింటి వాతావరణం గుర్తురాగా, ప్రియ ఓసారి కంపేర్ చేసుకుంటూ అంది!

‘‘అందుకేగా మా యింటికి తీసుకెళ్తానంట’’ అని కీర్తి, ఓ క్షణం ఆగి-

‘‘మీకు అభ్యంతరం లేకపోతే ప్రియ, మీరిద్దరూ మా యింట్లో కలుసుకోవచ్చు! మాట్లాడుకోవచ్చు!’’ అంటూ కీర్తి చెప్తూంటే, ప్రియకీ, ఆదిత్యకీ ప్రాణం లేచివచ్చినంత పనయింది.

‘‘మీ అమ్మ ఏం అనుకోరా?’’ సందేహంగా అడిగింది ప్రియ.

‘‘అమ్మ ఎంత మంచిదో వస్తే మీరే చూస్తారుగా!’’ అంది కీర్తి. ఈలోగా టిఫిన్స్ వచ్చాయి. నలుగురూ తిన్నారు. ఆ తర్వాత కాఫీలు తాగాక ఆదిత్య బిల్ పే చేశాడు. నలుగురూ మరోసారి విష్ చేసుకుని షేకేండ్స్ ఇచ్చుకునీ, ఎవరిదారిన వారు కదిలిపోతారు.

ప్రియ ఇంటికి వచ్చింది. లోపలికి అడుగు పెడుతుండగానే తల్లీ రాజేశ్వరి అడిగింది.

‘‘ఎక్కడి నుంచీ వస్తున్నావు?’’ అంటూ

‘‘కాలేజీ నుంచే’’ టక్కున సమాధానం యిచ్చింది ప్రియ.

‘‘నిజంగా కాలేజీకి వెళ్ళావా? రొక్కిస్తూ అంది.

‘‘లేకుండా ఎక్కడికెడతాననీ నీ ఉద్దేశ్యం?’’ ఎదురు సమాధానం ఇచ్చింది.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 22 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**5**

***"అబద్ధాలు చెప్పటం కూడా నేర్చుకున్నావన్నమాట! ఇందాక నీ కాలేజీ నుంచి ఫోన్ వచ్చింది..."***

***ప్రియ గుండె గతుక్కుమంది. సర్దుకుని బింకంగా అడిగింది.***

***"నా కాలేజీ నుంచా! ఫోనా? నాకా? ఎవరు చేసారు? ఎందుకు చేశారు?" "నీ స్నేహితురాలు, నీ క్లాస్‌మేట్ అట - సుమతి అనే అమ్మాయి చేసింది. ఏవో బుక్స్ ఆమెవి నీ దగ్గరున్నాయట, అవి తీసుకోవడానికి. నీవు కాలేజీకి రాలేదు కనుక తనే వచ్చి అవి తీసుకుంటానని ఫోన్ చేసింది. అప్పుడు తెలిసింది నీ బాగోతం... ఇలా ఎన్నాళ్ళనుంచీ, ఎన్నేళ్ళనుంచీ చేస్తున్నావు కాలేజీలు ఎగ్గొట్టడం, బయట షికార్లు కొట్టడం - తల్లి గదమాయిస్తూ అడిగేసరికి ప్రియ కంగుతింది.***

అమ్మకి నిజం తెల్సిపోయిందే... ఆ సుమతి అసలు యింటికి ఎందుకు ఫోన్ చెయ్యాలి చుప్పనాతిది. దానికి ఇప్పుడే బుక్స్ అవసరం వచ్చాయా? పెద్ద ఫోజు అదీ... అని మనసులోనే తిట్టుకుంది.

"ఏమే మాట్లాడవూ నంగనాచిలా... మీ అమ్మ అడుగుతోంది కదా. సమాదానం చెప్పవేం? ఎక్కడికెళ్ళావు? ఎవరితో వెళ్ళావు?" నాయనమ్మ కసిరింది.

"ఎందుకర్రా దాన్నలా ముద్దాయిలా నిలబెట్టి మరీ సతాయిస్తున్నారు? అలా గట్టిగా మీరు భయపెట్టేస్తూ అడుగుతుంటే ఏం చెప్తుంది అది మాత్రం? మీరుండండి. నేనడుగుతాను" అంటూ ప్రియకేసి చూస్తూ. తండ్రి వెంకట్రావు అడిగాడు.

"ఏమ్మా.... ఈ రోజు కాలేజీకి వెళ్ళాలనిపించలేదా? వెళ్ళలేదా?

"లేదు నాన్నా..."

"మరెక్కడికెళ్ళావూ?" తల్లి రాగం తీస్తూ అడిగింది.

"సినిమాకి..." ఓ అబద్ధం విసిరేసింది ప్రియ భయంకరంగా.

"ఎవరితో... ఏ బాయ్ ఫ్రెండ్‌తోనయినానా?" నాయనమ్మ అరిచింది.

"రమ్యతో.." గబుక్కున. తన నలుగురు డియరెస్టు ఫ్రెండుల పేర్లుకాక, మరో వెనకబెంచీ అమ్మాయి రమ్య అనీ వుంది. ఆ అమ్మాయి క్లోజ్ కాదు కానీ అప్పుడప్పుడు

ఇంటికి కూడా వస్తుంటుంది నోట్సులు. టెక్స్ట్సులూ అంటూ. అందుకని ఆ అమ్మాయి పేరు చెప్పేహింది తడుముకోకుండా.

"అబద్ధం చెప్పినా అతికేలా వుండాలి. ఫోన్, ఆ అమ్మాయి కూడా చేసింది, ఎందుకు కాలేజీకి రాలేదని.. అబద్ధాలు బాగా నేర్చావు. సుమతి నువ్వు కాలేజీకి రాలేదంది. రమ్యా నీకోసం ఫోన్ చేసింది. మరెవరితో వెళ్ళినట్లు? నాయనమ్మ అన్నట్లు బాయ్ ఫ్రెండుతో చక్కర్లు కొట్టడానికి వెళ్ళవా? ఎవడువాడు? ఎన్నాళ్ళనుంచి సాగిస్తున్నావు ఈ ప్రేమాయణాలు?" తల్లి కటువుగా గడగడ మాట్లాడసాగింది. ప్రియకి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"ఛఛ... ఇంత పెద్దదాన్నయినా ఈ యింట్లో తిట్లు తప్పటంలేదు ఏదో. ఓ పూట కాలేజీకి వెళ్ళాలనిపించక డుమ్మాకొట్టి నా మిగతా ఫ్రెండ్సంతా కలిసి సరదాగా ఓ సినిమాకి వెళ్ళినందుకు ఇంత రాద్ధాంతం చెయ్యాలా? ఛీ... ఈ యింట్లో పుట్టడం నా ఖర్మ.. ఏ స్వేచ్ఛా వుండదు... ఏదో బుద్ధి తక్కువై తప్పు చేసాను. అదీ నా ఫ్రెండ్సుతో కలిసి సినిమాకి వాళ్ళ బలవంతం వల్లనే వెళ్ళాను. అబద్ధం ఆడటం చేతకాదు కాబట్టే దొరికిపొయాను... ఈసారికి క్షమించండి తల్లీ... నన్ను వదిలేయండి... పరీక్షలు వారం కూడా లేవు! నా బ్రైన్ పాడుచేయకండి." అంటూ భోరుమని ఏడ్చింది ప్రియ.

వెంకట్రావుకు బాధనిపించింది. తల్లినీ, భార్యనీ కోపంగా చూసాడు.

"అదేం తప్పుచేయదు. అది నా కూతురు. ఎవరూ దాన్నేం తప్పపట్టనక్కర్లేదు. అది సినిమాకే వెళ్ళిందో, షికారుకే వెళ్ళిందో వెళ్ళనీ! బాగా అయితే చదువుకుంటోంది కదా! ఫస్టుక్లాసులో పాసవుతోంది చాలదా?" అంటూ అడిగాడు.

"చాలదు. చాలదండీ చాలదు! ఆడపిల్ల తిరిగీ చెడితే తండ్రినెనరు ఎవ్వరూ... అందరూ ఆడిపోసుకునేది తల్లినే! తల్లి పెంపకాన్నే తిడతారు. అందుకనీ చదువేకాదు, ఆడపిల్లకి గుణమూ ప్రవర్తనా కూడా మంచిగా వుండాలి. ఆడపిల్లకి పెళ్ళిచేసి ఓ అత్తారింటికి పంపేవరకూ హద్దుల్లో వుంచాలి. ఆ తర్వాత వాళ్ళ యిష్టం. అందాకా మనం కాపలా కాయాల్సిందే! కస్టడీలో పెట్టాల్సిందే తప్పదు..." రాజేశ్వరి రెచ్చిపోతూ అంది.

"అందుకేరా దానికి పెళ్ళిచేసేయమంటున్నది! ఆ చదివిన చదువేదో చాలు కానీ, ఇంక సంబంధాలు చూసెయ్. పరీక్షలు అయిపోగానే ఆ మూడు ముళ్ళూ వేయించేసి పంపించేద్దాం..." నాయనమ్మ రాగాలు తీస్తూ మరీ అంది.

"ఇప్పుడు దాని పెళ్ళికేం కంగారు వచ్చిందే. దానికి ఇంకా చదువుకోల్సింది చాలా వుంది. అది కూడా ఫారిన్‌లో చదవాలని నా అక్క అక్కడ మంచి ఉద్యోగంతో బోలెడంత సంపాదన వస్తుంది. ఆ తర్వాత దాని పెళ్ళి ఆలోచన... అందుకే యీ ఇంట్లో ఎవరూ కూడా పెళ్ళిగోల ఎత్తకండి. చదువుకునే పిల్లల్ని హాయిగా చదువుకోనియ్యండి అంటూ వెంకట్రావు ప్రియని వెనకేస్తూ మాట్లాడాడు.

ప్రియ తండ్రికేసి థాంక్స్ చెప్తున్నట్లు చూసింది

"సరే! మీ కూతరు మీ యిష్టం మధ్యలో నేనెవరు? మీ ఇష్టమొచ్చినట్లు ఊరేగండి. ఈ కొంపలో నాకేం విలువుంది. నా ఖర్మ అంటూ రాజేశ్వరి లోపిలకి వెళ్ళిపోయింది చిందులు తొక్కుతూ."

తల్లీ మీనాక్షి. కొడుకు వెంకట్రావుని కోపంగా చూసీ కోడలి వెనకే తనూ వెళ్ళింది.

ప్రియ ఇంకేం మాట్లాడకుండా అక్కడి నుంచీ కదిలింది. ఆమెతో చెల్లి స్వాతి, తమ్ముడు రమణ కూడా వచ్చారు లోపలికి.

ముగ్గురూ మంచం ఎక్కి కూర్చున్నారు. ప్రియ ఏడుస్తోంది. ఆమెకి అభిమానం ఎక్కువ. అందుకే వెక్కివెక్కి ఏడుస్తోంది. అదిచూసీ జాలిగా తమ్ముడూ."

"అక్కా ఏడవకే.. నాయనమ్మ సంగతి నీకు తెలీదా నోరు ఊరుకోదు. ఎప్పుడూ అలాగే మాట్లాడుతుంది. అంతే. ఏడవకక్కా, నాకూ ఏడుపు వస్తుంది నీవు ఏడుస్తూంటే..." రమణ ఓదార్చసాగాడు.

"అవును అమ్మ నోరు అంతే ఊరుకోదు! ఎవరినో ఒకరిని తిడుతూనే వుంటుంది. ఇంకా నయం. నిన్ను కొట్టదు, తిట్టి ఊరుకుంటుంది. మమ్మల్నయితే కొడుతుంది కూడా! ప్రతిదానికీ కసురుతుంది. ఎప్పుడూ మునల్ని కంట్రోల్లో వుంచాలని చూస్తుంది. స్వేచ్ఛ యివ్వనే ఇవ్వదు. మమ్మీ బాడ్ మమ్మీ... అక్కా ఏడవకే- ఇవేం పట్టించుకోకు" అంటూ స్వాతి ఓదార్చసాగింది.

ప్రియ కళ్ళు తుడుచుకుంటూ, "అది కాదే... నేనిప్పుడు ఏం తప్పు చేసాననీ అలా గుమ్మంలోకి వచ్చానో లేదో తిట్లు మొదలెట్టాసారు అత్తాకోడళ్ళిద్దరూ నా మీద! ఓ సినిమాకి సరదాపడి వెళ్ళటం తప్పా? ఒక్కసారి వెళ్ళినంతమాత్రాన. ఎన్నాళ్ళనుంచి వెళ్తున్నావు? ఎన్నేళ్ళనుంచీ ఇలా చేస్తున్నావు. అదీ బాయ్ ఫ్రెండ్‌తోనా అంటే నాకు బాధనిపించదా? అనుమానాలు, ఎక్కువ. ఏది చెప్పినా ఎవరూ నమ్మరు. నాన్నే నయం అర్థం చేసుకుంటారు కాస్త... ఆవేశంగా అంది.

"వాళ్ళు అంతేలే...ఏం పట్టించుకోకు.. నా కోరిక ఏదయినా తీర్చడానికి నాన్నున్నారు... దట్సాల్ అంది" చెల్లి.

"అక్కా అన్నం తిందాంరా..." రమణ అడిగాడు.

"నాకు ఆకలిగా లేదు. మీరెళ్ళి భోజనం చేయండి. ఆకలి తీరిపోయింది. " అంది మళ్ళీ... ఏడుస్తూ. తల్లి కేక వినిపించింది. భయంతో రమణా - స్వాతి పరుగుతీశాడు. తనేం చెయ్యకపోయినా తిట్లు తిన్నానే అని ప్రియ అలా బాధపడుతుండగా ఇంతలో ఫోన్

రింగయ్యింది. రిసీవర్ ఎత్తి. ''హలో!'' అంది అవతలి గొంతు కీర్తిది! ''హలో ప్రియా!'' అంది నవ్వుతూ. ప్రియ కంగుతింది. ''ఇందాకే పరిచయం అయి అప్పుడే ఫోన్ కూడా చేసిందా... అనుకుని...'' ఏమిటీ సంగతి... పొద్దున్న వస్తున్నావుగా?'' అంది.

ఏడ్చి ఏడ్చి గొంతుక కూడా బొంగురుపోయింది. అది కీర్తి కనిపెట్టిందిలా వుంది! అందుకే అడిగింది. ఏంటే గొంతు అలా వుంది? ఆదిత్య నిన్నేం చేయలేదుకదా...'' అంటూ.

''ఛీ పాడుపిల్లా... అసలు సంగతి చెప్పు... ఫోన్ ఎందుకు చేసావు?'' అంది ప్రియ గొంతు సరిచేసుకుంటూ.

''ఏం లేదు... కొత్త ఫ్రెండువికాదా! కొత్త మోజు అందుకనీ ఫోన్ చేసా.... ఇంట్లో ఏదయినా ప్రాబ్లమ్ ఫేస్ చేసావా?'' అవును. గొడవయింది రాగానే! మనం సినిమాకి వెళ్ళామనీ చెప్పాను.

''ఏం ఎందుకలా అడుగుతున్నావు?''

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 24 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**రంగులవల**

**6**

*"నీ మాట తీరూ, నీ ఏడ్చిన గొంతూ చెప్తున్నాయి?" ఆదిత్య ఫోన్ నెంబర్ ఇస్తావా?"*

*"ఎందుకూ?"*

*"నీమూడ్ బాగుచేయమనీ, ఫోన్‌లో మాట్లాడమనీ, నీ కలలో కన్పించీ కవ్వించమనీ, చెప్తాను..."*

*"గొప్ప పని చేస్తావుకానీ, ఫోన్ పెట్టేయ్.... అమ్మ వస్తోంది!" అంటూ రిసీవర్ పెట్టేసిందో లేదో - తల్లి గదిలోకి వచ్చింది.*

*"రాం భోంచేద్దువుగాని... అన్నం తినకుంటే తిరిగేందుకు ఓపిక వుండద్దూ?" అంది కోపంగా.*

*"నేను రాను. నాకు ఆకలిగా లేదు... నేనెక్కడా తిరగేందుకు ఓపిక వుండద్దూ?" అంది కోపంగా.*

*"నేను రాను, నాకు ఆకలిగా లేదు... నేనెక్కడా తిరగలేదు. ఎవరితోనూ తిరగలేదు - మళ్ళీ ఇంకోసారి ఆ మాట అన్నావో"*

"ఏం చేస్తావేం?"

"నిజంగానే తిరగడం మొదలెడతా!"

"అలాంటిదానివే నువ్వు! అందుకే నాయనమ్మా నేను కలిసి ఎవడో ఒకడిని చూసి ముడిపెట్టించేస్తాం. ఆ తర్వాత నీ మొగుడ్నేనుకుని నీ యిష్టం వచ్చిన చోటుకల్లా ఊరేగు... అందుకే మేం చెప్పిన పద్ధతిలో నడవాల్సిందే! పద, భోంచేద్దువుగాని అంది చిరాగ్గా ముఖం పెట్టి.

"నేను రాను... రానంటే రాను.." అంటూ ముడుచుకుని పడుకుంది ప్రియ.

"అయితే ఆకలితో మాడు. ఎవరూ జాలిపడేవారు లేరిక్కడ" అంటూ వెళ్ళిపోయింది రాజేశ్వరి.

కాస్త చనువిస్తే పిల్లలు ఎక్కడ నెత్తికెక్కి కూర్చుంటారో అన్నదే ఆమె భయం. భర్త కోప్పడడు పిల్లల్ని అత్తగారు ఎప్పుడోగాని తిట్టదు. పిల్లల్ని బాగానే చేరదీస్తుంది. గారం చేస్తుంది. ఇక తన భయమూ లేకపోతే, పిల్లలు పేట్రేగి పోతారన్నదే ఆమె భయం! అందుకే కాస్త కర్కశంగా వుంటుంది. పిల్లల్ని సిస్టమేటిగ్గా పెంచాలని చూస్తుంది ఆమె. కానీ అదో వారికి నచ్చదు. రాజేశ్వరి వచ్చీ అన్నం కంచం సర్ది - మంచినీళ్ళగ్లాసు కూడా భర్త చేతికి యిస్తూ. "ఇది మీరే పట్టుకెళ్ళినట్లుగా పట్టుకెళ్ళి మీ ముద్దుల కూతురికి బలవంతంగా అయినా తినిపించండి. అది పొద్దుటి నుంచీ ఏమీ తినివుండదు! ముఖం గుంజుకుపోయినట్లుగా వుంది!" అంది.

"పైగా గయ్యాలిగా వున్నా మనసు వెన్న - పిల్లల్ని కంట్రోల్ చేయాలనుకుంటుందే కానీ, మనసులో ప్రేమలేకపోలేదు. అనుకుంటూ, ప్రియ గదిలోకి వచ్చి - బలవంతంగా అన్న తినిపించాడు వెంకట్రావు. తండ్రి సంగతి తెలుసు ప్రియకి. ఆయన పట్టినపట్టు వదలడు. అందుకే బ్రతిమాలించుకోటం యిష్టంలేక, తినేసింది ప్రియ.

ఆ తర్వాత ఆయన బయటికి నడిచాడు. రమణ, స్వాతి, లోపలికొచ్చారు. లైటార్పి ముగ్గురు కలిసి పడుకున్నారు. ఇంక మాట్లాడే ఓపిక కూడా లేకుండా ప్రియ అలిసిపోయినదై పడుకున్న వెంటనే నిద్రలోకి జారిపోయింది. కొంచెంసేపాగి తండ్రి గదిలోకి వచ్చి చూసాడు. ముగ్గురూ గాఢ నిద్రలోకి వెళ్ళడం చూసీ, నవ్వుకునీ తృప్తిగా పిల్లల్ని చూసుకునీ దుప్పటి కప్పి మరీ తలుపు దగ్గరగా వెళ్ళాడు.

"హాయ్ ఆంటీ! హాయ్ అంకుల్.. హాయ్ నానమ్మ", అంటూ హుషారుగా పలకరిస్తూ వచ్చింది కీర్తి.

ఈ కొత్త చుట్టం ఎవరా? అన్నట్లుగా ముగ్గురు చూసారు! ఇంతకు ముందు ఎప్పుడూ ఆమెని చూడలేదు. ప్రియ స్నేహితులంతా తమకు పరిచయమే. కాబట్టి ఆశ్చర్యపోయి చూడసాగారు. అది గ్రహించిన కీర్తి వచ్చి కూర్చుంటూనే. "ఆ నాకు తెలుసు! మీరెందుకు ఆశ్చర్యపోతున్నారో - నేను మీకు కొత్త కదా. అందకనీ, యామ్ ఐ కరెక్ట్... ఓ.కె... అవును ప్రియ ఏది?"

"ఇంకా లేవలేదు... గదిలో ఉంది!" రాజేశ్వరి అంటుంటే.

"అమ్మాయ్ ఇంతకీ నవెవ్వరో చెప్పావుకాదు!" నాన్నమ్మ మీనాక్షి అడిగింది.

"నేను ప్రియ ఫ్రెండ్ని. నా పేరు కీర్తి. ఇంత వరకు నాకు మీ ఇంటికి రావటం కుదరలేదులెండి... నిన్న, మా ఫ్రెండ్సంతా కలిసి సినిమాకి వెళ్ళాము... ప్రియ చెపిందా? పాపం అది మీ గురించి ఎంతూ భయపడిపోయింది తిడ్తారనీ.. ఏం కాదులే, ఎవరైనా ఓ పూట

అనుకోకుండా సినిమాకి వెళ్ళినంత మాత్రాన ఇంట్లో తిట్టేయరు!'' అంటూ మేం ఓ పది మంది ఫ్రెండ్స్ కలిసి, బలవంతం చేసీ దాన్ని సినిమాకి లాక్కుపోయాము. పాపం అందుకే ఇంకా నిద్రలేవలేదేమో... అందులో ఆ సినిమా మహాబోర్ లెండి. ఇంతకీ ప్రియ ఎక్కడుంది?'' అని కలివిడిగా అంటూ రాజేశ్వరి చూపించిన ప్రియ గదివైపుకి వెళ్ళిపోయింది కీర్తి!

''చూసావా, పాపం. దాన్ని అనవసరంగా ఆడిపోసుకున్నావు అంటూ లేచాడు వెంకట్రావు. రాజేశ్వరికీ మనసు చివుక్కుమంది కూతుర్ని కష్టపెట్టానే అని.

''గుడ్ మార్నింగ్ ప్రియా.. అంటూ దుప్పటి లాగింది ప్రియ గదిలోకి వస్తూనే.

ప్రియ కళ్ళు తెరిచి నిర్ఘాంతపోయింది.

''నువ్వా... సరాసరి ఇక్కడికే వచ్చేసావా? హాల్లో అమ్మవాళ్ళు లేరా? నువ్వెవరనీ అడగలేదా? ప్రియ భయపడిపోతూ అడిగింది.

''ఏం కంగారు పడకోయ్... ఎవిరిథింగ్ ఓ.కె. సినిమాకు వెళ్ళాం అని చెబితే ఇంట్లో గొడవ అంటూ రెండు ముక్కలు ఫోన్‌లో వదిలావు కదా! కేసు అర్థమైంది. అందుకనీ నీ ఫ్రెండుననీ, ఓ పదిమంది ఫ్రెండ్స్ బలవంతంతో నీవు సినిమాకి రాలేక తప్పింది కాదని, సర్ది చెప్పేసా! మీ అమ్మ షాక్ తింది! మీ అమ్మని మీ నాన్న తిట్టారు దట్సాల్...'' అంటూ జరిగింది మూడు ముక్కల్లో చెప్పేసి.

''గెటప్... ఊ... ఊ... లేవాలి. లేవాలి. లేచీ త్వరగా తయారయితే మా యింటికి తీసుకెళ్తాను. దీనికీ మీ వాళ్ళకి ఓ జలక్ ఇస్తానులే!... అంది చిలిపిగా నవ్వేస్తూ.

అమ్మో నువ్వు సామాన్యురాలివి కాదు. అంటూ ప్రియ కదిలింది. కాసేపట్లో తయారయి కూడా వచ్చేసింది.

''వారెవ్వా... వాటే బ్యూటీ... నిజంగా ఆదిత్య లక్కీ ఫెల్లో! ఇంత అందమైన దానిని లవ్ చేస్తున్నాడు. సన్నగా, పొడుగ్గా, తెల్లగా, ఎంత ముద్దు వస్తున్నావో! ఈ పింక్ కలర్ చుడీదార్, పైజామా వెరీ నైస్ ఐసే!'' అంది మెచ్చుకోలుగా.

సరేలే, పద వెళ్దాం..'' అంది ప్రియ. ఇద్దరూ కలిసి హాల్లోకి వచ్చారు. ఆంటీ ఈరోజు నా బర్త్‌డే.. ఫ్రెండ్సందరినీ పిలిచాను. వచ్చారు, ఇది మాత్రం రాలేదు. అందుకే వచ్చి తీసుకెళ్తున్నాను. సరేనా? ఆ... పెద్దవాళ్ళు మీ ముగ్గురు కూడా నన్ను దీవించండి'' అంటూ వంగి వాళ్ళకు నమస్కరిస్తున్నట్లుగా చేస్తూనే చెయ్యి కింది నుంచి వెనక్కి తొంగి చూస్తూ ప్రియకి కనుసైగ చేసింది. ''ఎలా ఉందే మన ఐడియా?'' అన్నట్లుగా, వాళ్ళు

ఆశీర్వదించారు. ''ప్రియా వెళ్ళి త్వరగా వచ్చేయమ్మా... పాపం ఆ అమ్మాయి అంతలా పిలుస్తోంది కదా'' నానమ్మ అంది.

అంతే, మరుక్షణం అక్కడ ఆగకుండా ఇద్దరు బయటికి వచ్చారు.

''భలే బోల్తాపడ్డారే మీ వాళ్ళు! అవసరానికి అబద్ధాలని వాడుకోకుండా పిచ్చిదానిలా నువ్వే తిట్లు తింటూ భయపడిపోతూ బతుకుతున్నావన్న మాట... వీళ్ళు ఒట్టి భోళా మనుషులు పాపం!'' అంది. ఇద్దరు ఎవరి వెహికల్ వాళ్ళు స్టార్టు చేసి బయలుదేరారు.

* * *

ప్రియ ఇంట్లోకి అడుగుపెడ్తూనే ఆశ్చర్యపోయింది.

''కీర్తి, నిజంగా మీ యిల్లు చాలా బావుందే! అందంగా డెకరేట్ చేసుకున్నారు కూడా! ఇది మీ ఓన్ హౌసేనా?'' అంది.

''అవును... అయితే నీకు ఇల్లు నచ్చిందన్న మాట! ఎంచక్కా నీ బాయ్‌ఫ్రెండ్‌ని కూడా తీసుకువచ్చి చూపించు. అంటూండగానే కీర్తి తల్లి శాంతి వచ్చింది. ఆవిడ అందంగా సినిమా హీరోయిన్‌లా ఉంది. లేనేలేదు! నాజూకుగా కీర్తికి అక్కలా మాత్రమే ఉంది!'' అని మనసులో అనుకుంటూ

''నమస్తే ఆంటీ... '' అంది.

''కూర్చోమ్మా... నీ గురించి కీర్తి అంతా చెప్పింది! నిన్న పార్కులో జరిగింది కూడా చెప్పింది. అందుకే చెప్తాను దానికి, నీ ఫ్రెండ్స్‌ని తెచ్చుకుని హాయిగా ఇంట్లో కూర్చునే కబుర్లు చెప్పుకో అంటూ! ఫ్రెండ్సన్నాక ఆడా, మగా, ఇద్దరూ ఉండవచ్చు! ఎవరయితేనేం? హాయిగా ఇంటిపట్టునే కలుసుకోవచ్చు కదా, అన్నాను! నువ్వు నాకు కీర్తిలాంటి దానివే! మొహమాటం లేకుండా ఫ్రీగా ఉండు. ఏమంటావు? సరేనా?

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 25 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**7**

*ఇదీ నీ వల్లే అనుకో...” అంటూ చెప్పి కీర్తితో. “కబుర్లేనా, నీ ఫ్రెండ్‌కి కాఫీలాంటిది ఏద్రైనా ఇచ్చేది ఉందా?” అంటూ లేచింది.*

*శాంతి అటు వెళ్ళంగానే - కీర్తితో ప్రియ అంది.*

*“నిజంగా నీవెంత అదృష్టవంతురాలివే! మీ మమ్మీ నీతో ఎంత ఫ్రెండ్లీగా ఉంటుందో కదా!” అంది. కీర్తి నవ్వి “అమ్మయ్యా.. ఇప్పటికీ మా మమ్మీమీద నీకు కాన్ఫిడెన్స్ వచ్చింది. సంతోషం - ఇంక నీకు వీలున్నప్పుడల్లా వస్తుండు. కావాలంటే ఆదిత్యని కూడా వెంట తెచ్చుకుని కబుర్లు వేసేసుకో...” అంటూ లోపలికి వెళ్ళి ఇద్దరికీ కాఫీలు పట్టుకకు వచ్చింది.*

ఇద్దరూ కాపీలు తాగుతుండగా కాలింగ్‌బెల్ మోగింది. వచ్చింది ప్రొడక్షన్ మేనేజర్ రమేష్. కీర్తికి ప్రోగ్రామ్ లిస్టు ఇచ్చాడు. “సరే, వస్తాలే పో” అంది అది తీసుకొంటూ. ‘ఇందులో రాబడి బాగుంటుందా? అడిగింది ప్రియ. “ఫర్వాలేదు...! నీలాంటి అందమైనవారు చేరితే ఆఫర్స్, సంపాదనా, ఎక్కువే వస్తుంది. నేనే నెలకు పదివేలదాకా సంపాదిస్తున్నాను. నీకైతే హీరోయిన్ చాన్స్ కదా వస్తుంది సరాసరి! అందుకే ఇన్‌కమ్ బావుంటుంది. ఆలోచించుకో. ఛాన్స్ కల్పిస్తాను! అయినా, నాతో షూటింగ్‌కి రా... నీకే తెలుస్తుంది” అంది! ఆ తర్వాత కాస్సేపాగి ప్రియ బయలుదేరింది వెళ్తానంటూ ఇంటికి!

* * *

షాపింగ్‌కనీ వచ్చాడు కరుణ్. తల్లి - జానకి, తండ్రి రాఘవయ్య, చెల్లెలు వాణి, మిగతావాళ్ళు ఇంకా బట్టలు సెలక్షన్‌లో వుండగా కరుణ్ తనకు కావలసినవి తొందరగా సెలక్షన్ చేసేసుకుని అవి కౌంటర్ వద్ద వుంచీ, చల్లగాలి కోసం దుకాణం బయటికి వచ్చి తమ కారుని ఆనుకుని నిలబడ్డాడు.

దూరం నుంచీ కరుణ్‌ని చూసి, పరుగు పరుగున వచ్చాడు పార్కులో కరుణ్ వాళ్ళని బెదిరించిన పోలీసు యాదగిరి.

“ఏంది బిడ్డా, ఈడ కాపుకాసావ్? ఆ పోరి కోసమా? అంటే - ఆడకాదనీ ఈడకొచ్చీ మకాం పెట్టారా?” అంటూ గదమాయించాడు.

‘‘ఛఛ అదేంకాదు! నేను మా ఫ్యామిలీతో చలివివచ్చాను!’’ కరుణ్ చెప్పాడు. యాదగిరి ఆశ్చర్యంగా చూడటమే కాకుండా, వెకిలిగా ఇకిలిస్తూ గట్టిగా ఓ విలన్ నవ్వు నవీ.

‘‘ఏందీ నీకు ఫ్యామిలీనా! అప్పుడే ఎప్పుడు పెళ్ళయింది? నాకు కతలు చెప్తున్నావా కతలు?’’ అంటూంటే కరుణ్.

‘‘అరే, ఫ్యామిలీ అంటే పెళ్ళాంతో వచ్చానని కాదండీ.. అమ్మా నాన్నా, చెల్లీ అందరం కలిసీ బట్టలు కొంటానికి ఇదిగో ఈ దుకాణానికి వచ్చాము..’’ అంటూ దుకాణంవైపుకి చూపించాడు.

‘‘అలాగే అయితే మీ పెద్దోళ్ళు ఎవరో చూపించు, కాస్త వాళ్ళతో పర్సనల్‌గా మాట్లాడే పనుంది!’’ తాపీగా చెప్పాడు యాదగిరి.

‘‘మీకేం పనీ వాళ్ళతో?’’ కంగారుగా అడిగాడు కరుణ్.

‘‘అదే.. ఆ పోరీ.. నీవూ.. పార్కు.... పొదలు’’ అంటూంటే.

‘‘అంటే, అవన్నీ వాళ్ళకు చెప్తారా ఇప్పుడు? అంత అవసరమా?’’ కోపంగా అడిగాడు కరుణ్.

అదేకదా మరి, అంటూ ముందుకు నడవబోయాడు. కరుణ్ ఆపీ, ‘‘నీకేం తెలుసనీ వెళ్తున్నావయ్యా బాబూ వాళ్ళు?’’ అన్నాడు.

‘‘పోలీసోడిని.. బాగుంది, ఆ మాత్రం తెలుసుకోలేనా ఏం?

‘‘ఇక్కడ కరుణ్ తల్లిదండ్రులెవరూ’’ అంటూ అడిగితే సరి, వాళ్ళే ముందుకు వస్తారు. అప్పుడు ఇతరులను పిలవను’’

‘‘మరి?’’

‘‘అక్కడే మాట్లాడేస్తా! అన్నీ వివరించేస్తా మీ గురించి ! ఆతర్వాత వాళ్ళే తేల్చుకుంటారు మీ యవ్వారం!’’ అంటూ ముందుకు వెళ్ళిపోబోతుంటే. కరుణ్ అతనికి అడ్డంగా వచ్చి నిలబడుతూ,

‘‘ఎందుకిలా నావెంటపడ్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నావు? నీకేం కావాలి? అసలే, మా నాన్నకి ఆ కీర్తి అంటే పడదు! రోజూ ఏదో వంకన ఆ అమ్మాయి పేరు తలుస్తూ నన్ను తిడుతూనే వుంటాడు. అది చాలక, ఇంకా చాడీలు కూడా చెప్పి రెచ్చగొట్టకు బాబు.. మానాన్న అసలే చండశాసనుడు! కోపిష్ఠి. నీకేం కావాలో అడుగుస్తాను.. అంతే!!’’ అంటూంటే

‘‘అది సరే, ఈ కారుని అనుకునీ నిల్చున్నావ్ ఇది మీ కారా?’’ కారు చేత్తో రాస్తూ అడిగాడు.

‘‘అవును!’’

‘‘మీరెందరు పిల్లల మీ నాన్నకి?’’

‘‘నేనూ, మా చెల్లీ అంతే! ఏ ఎందుకు?’’

‘‘ఆ ఏం లేదు! బాగా డబ్బున్న ఫ్యామిలీనే అన్నమాట మీది’’

‘‘...!’’ కరుణ్ మౌనం.

‘‘అయితే ఓ వెయ్యి ఇచ్చుకో ఈ పూటకి.’’

‘‘నా దగ్గర అంతలేవు! మా నాన్న అంతంతేసి ఏం ఇవ్వడు! ఒట్టి పినాసి’’

‘‘అయితే ఎంతున్నాయి?’’

‘‘ఇదిగో ఈ రెండొందలే వున్నాయి...’’

‘‘అవి చాలవు!’’

‘‘అయితే నేనేం చెయ్యను!’’

‘‘నీవేం చెయ్యక్కర్లేదు నేనేచేస్తా’’ అంటూ యాదగిరి ముందుకు పోబోతుంటే - కరుణ్ అడ్డువస్తూ.

‘‘ఏంటయ్యా బాబూ నీ నస... నా దగ్గర వున్నమటుకీ ఇస్తున్నానన్నాగా... తీసుకుని పో... అదిగో వాళ్ళ పనీ పూర్తయినట్లుంది. కౌంటర్ దగ్గరకు వచ్చేస్తారు. బిల్లు చెల్లించి బైట పడకముందే నా కొంప ముంచకా, ఇవి తీసుకుపో..’’ కరుణ్ తొందర చేసాడు. అయినా యాదగిరి జిడ్డులా నిల్చున్నాడు.

కరుణ్‌కి ఏడుపొస్తోంది. వీడేంటి నన్ను సైతాన్‌లా పట్టుకున్నాడు. వదలటంలేదు. ఇప్పుడెలా? నాన్నతో వీడు ఏం వాగినా కొంపమునుగుతుంది. ఇంటికెళ్ళకుండానే, దారిపొడవునా చాకిరేవు పెట్టేస్తాడు. ఇప్పుడెలా వీడిని వదల్చుకోవటం? వెంటే ఓ ఆలోచన వచ్చింది. అది, తన చేతికున్న వుంగరం! వెంటనే అది తీసి యాదగిరికిస్తూ’’ ఇది వెయ్యికన్నా ఎక్కువే ధర చేస్తుంది! అయినా తీసుకునిపో... ’’ అంటూ అతన్ని తోలేయపోయాడు.

''ఇది తీసుకెళ్ళీ నేనేం చేసుకోను? అమ్ముకోనా? ఇది వేలికి ఎట్టుకుంటా! ఆ రెండొందలూ కూడా ఇట్టా ఇవ్వు! అది పైఖర్చులకి ఎట్టుకుంటా...'' అంటూ అదీ ఇదీ తీసుకుని మరీ వెళ్ళిపోయాడు.

కరుణ్, అతను వెళ్తున్నప్పుడే చూస్తూ...'' ఖర్మ, ఖర్మమీద ఇంక, నన్నిలా బ్లాక్‌మెయిల్ చేసి, చంపుతుంటాడు కాబోలు, ఎక్కడ కనిపించినా, ఇలా బెదిరిస్తూ...'' అంటూ తల బాదుకుంటూంటే తల్లీ తండ్రీ, చెల్లీ వచ్చారు.

''బట్టలు కొంటున్న కాస్సేపూ ఓపిక లేకపోయిందా, నీకు వచ్చి ఇలా నిలబడ్డావ్? నిలకడా, నిదానం లేనివాడివి. రేపు నా బిజినెస్ పని ఏం చూసుకుంటావ్ చవటాని చవటా...'' అంటూ కరుణ్‌మీద అరిచీ కారు స్టార్టుచేసాడు రాఘవయ్య. దుకాణంలో పక్కగా వుంధనీ ఆరు బయటికొచ్చి గాలీ పీల్చుకుంటున్నాను అది తప్పా?'' అంటుంటే కరుణ్.. ''ఎదిరించకు. అదే అసహ్యం నాకు'' అంటూ కారు స్టార్ట్ చేసాడు కోపంగా రాఘవయ్య కొడుకుని ఓసారి కోపంగా అలా చూసి!

* * *

ఆదిత్య తండ్రి చలపతికి, ఆదిత్య కాలేజీ ప్రిన్సిపాల్ క్లోజ్‌ఫ్రెండే! చలపతిని కలవటానికి ప్రిన్సిపాల్ వచ్చాడు. ఇద్దరు మాట్లాడుకుంటున్నారు. ఏవో విషయాలు పీడ్‌గా వనజ కాపీలు పట్టుకొచ్చి యిచ్చింది.

''బావున్నారా అన్నయ్య గారూ?'' అంటూ పలకరించింది.

''ఆ బాగానే వున్నానమ్మా...'' అంటూ సమాధానం ఇస్తూ కాఫీ అందుకునీ తాగటం మొదలుపెట్టాడు. కాఫీ పూర్తిచేసి కప్పు తిరిగి యిస్తూంటే. ఇంతలో ఆదిత్య వచ్చాడు. విష్ చేసాడు. ''అవును, నువ్వు హాల్‌టికెట్ తీసుకున్నావా? అంటూ అరిచాడు ప్రిన్సిపాల్ అదిత్యని! ఆదిత్య ''లేదుసార్!'' అన్నాడు. అందరూ తీసుకున్నారు. నువ్వెందుకు ఇంకా తీసుకోలేదు. ఓహో, ఆరోజు నీవు ఆబ్‌సెంట్ కాబోలు? ఇంకా బాగా చదవాలి? ఫస్ట్ మార్కు నీదే కావాలి సుమా!'' అన్నాడు.

''సరేసార్!'' అంటుంటే ఆదిత్య, తండ్రి అనుమానంగా ఆ ఇద్ధరివైపు చూస్తూ.. వీడు ఏ ఒక్కరోజూ ఆబ్సెంట్ కాలేదురా, రోజూ వస్తూనే వున్నాడు. అసలే ఎగ్జామ్స్ దగ్గరకొచ్చాయికదా, అలాంటిది. వీడెందుకు మానేస్తాడు?'' అంటూ ''ఏరా!'' అని కొడుకుని ప్రశ్నించేసరికి, ఆదిత్య కంగారుపడ్డాడు. బహుశా, పార్కుకి వెళ్ళిన రోజున హాల్‌టికెట్ ఇచ్చారేమో! అనుకుంటూ తండ్రితో.. అవును నాన్నా... నేనెందుకు మానేసి వుంటాను? వెళ్ళాను... కానీ తీసుకోలేదు... అంటూ బొంకేసాడు.

- ఇంకావుంది

**ఆంధ్రభూమి, 26 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**8**

***"ఎందుకనీ?" అంటూ ప్రిన్సిపాల్ అడిగాడు. అతను నిజంగా రాలేదనీ తనకి తెలుసు! కానీ ఎందుకో బొంకుతున్నాడు-***

***"ఎగ్జామ్‌కి ముందర రోజే తీసుకుందామనీ ఆగాను!" అన్నాడు ఆదిత్య.***

***"సరేలే వెళ్ళు!" అన్నాడు తండ్రి - ఆదిత్య కదిలాడు - మరికాసేపు కూర్చుని ప్రిన్సిపాల్ వెళ్ళిపోయాడు. ఆ తర్వాత ఆదిత్యని పిలిచీ చలపడి అడిగాడు - "ఏరా, ఎందుకు ఆబద్ధం చెప్తున్నావు?***

కాలేజీ మానేసి ఎక్కడెక్కడ తిరుగుతున్నావేమిటీ? ఇలా ఎన్నిసార్లు ఎగ్గోడుతూ సినిమాలు, షికార్లు మొదలెట్టావ్? ఇంకానయం! ప్రిన్సిపాల్ చెప్పబట్టీ మాకు ఇప్పటికైనా తెలిసింది! నీకు ఇలాంటి అలవాట్లు కూడా వున్నాయా? అని దులిపేశాడు.

"ఏంటి నాన్నా - మీరు ఆయన మాటలు పట్టుకునీ అంటారు? నా కెరీర్ గురించీ, నాకు తెలీదా? అంతమందిలో నేను వచ్చానా రాలేదా అన్నది ఆయనకేం పెద్ద గుర్తుంటుంది కనుకా. ఏదో అనేయాలీ అడిగేయాలీ అనుకుంటూ అడిగాడు అంతే!" అంటూ సమాధానం ఇచ్చి.

"నేను బుక్స్ తెచ్చుకోటానికి మీ ఫ్రెండింటికి వెళ్తున్నాను" అని వెళ్ళాడు ఆదిత్య.

"లాభంలేదు... వీడిని ఓ కంట కనిపెట్టుకునీ చూడాల్సిందే" అన్నాడు చలపతి భార్య వనజతో.

"పోనీలెద్దురూ.. మరీ చిన్న పిల్లాడిమల్లే వాడిని సతాయించడం, బెదిరించడం, అదుపు ఆజ్ఞలతో వుంచడం ఏం బావుంటుంది? కాస్త వాడికీ ఫ్రీడమ్ ఇవ్వండి..." అంటూ సలహా యిస్తుంటే, చలపతి భార్యవైపుకి ఉరుముతూ చూస్తున్నట్లుగా చూసాడు.

* * *

ఆదిత్య రాంగ్‌రూట్‌లో రాంగ్‌సైడులో రాకున్నా, బండికి అడ్డం వస్తూ బండిని, బైకుని ఆపాడు పోలీసు! ఆదిత్య అశ్చర్యంగా.

“నేను కరెక్టు రూటులోనే వస్తున్నానుకదా! ఎందుకు ఆపారు బైకు?” అంటూ అడిగాడు.

“ఎందుకా? నీ తల్లి, నీ తండ్రీ, నీ యిల్లు నాకు అన్నీ తెలిసాయికనుకా. నేను వెళ్ళి వాళ్ళని కలిసి పార్కులో రొమాన్సు గురించి చెప్తాను కనుకా!” అన్నాడు పోలీసు వ్యంగ్యంగా.

“మీరా...!” అన్నాడు ఆదిత్య అప్పుడు అతన్ని గుర్తుపట్టీ.

“అవును, నేనే... పార్కు రొమాన్సు అంటేనే కానీ నేను నీకు గర్తురాలేదా బాబూ...” అడిగాడు ఇకిలిస్తూ పోలీసు.

“సరే, గుర్తుకు వచ్చారుకానీ, ఇంతకీ నన్నెందుకు ఆపారు ఈ దారి మధ్యలో?” అడిగాడు అర్థంకాక ఆదిత్య.

“ఎందుకేమిజ? నీ యవ్వారం నీ వాళ్ళతో చెప్పేముందు ఓసారి ఆ మాట నీ నోటా వెయ్యాలిగా! అది నా ధర్మం...” అంటుంటే.

“జరిగిన గొడవకి డబ్బు చెల్లించాంకదా! అయినా ఈ గొడవ ఏమిటీ మళ్ళీ? బ్లాక్‌మెయిల్ చేస్తున్నావా?” కోపంగా అడిగాడు ఆదిత్య.

“బ్లాక్‌మెయిలేం ఖర్మ... వైట్ మెయిలే చేస్తాను... నీవు రాంగురూటులో బండి నడిపించాననీ అరెస్టుచేసీ, బండి లాక్కునీ, యాక్సిడెంట్ కేసు కూడా నీమీద పెట్టి మీ వాళ్ళని పిలిపించి స్టేషన్‌కాడికి ఆడ, ఈ యవ్వారం, ఆ యవ్వారం అంతా కలిపి సెప్పేస్తా.. ఆంతే! నీ పని ఫినిష్!” యాదగిరి గుడ్లెర్రచేస్తూ భయపెడ్తూ అన్నాడు.

చూడు, నీకు కావల్సింది డబ్బు! అంతేకదా, దానికి ఇంత సీన్లు ఎందుకూ! ఇదిగో ఈ వందా వుంచు! నా దగ్గరున్న పెట్రోలు పోయించుకోవటానికి మా నాన్నిచ్చిన డబ్బు అంతే వుంది... ” అంటూ వంద నోటు యాదగిరి చతిలో వుంచీ రయ్‌మంటూ యింక వెనక్కి తిరిగి చూడకుండా బైకుని పోనిచ్చాడు ఆదిత్య.

“నా ఖర్మకి వీడొకడు? ఇంక వీడిలా బ్లాక్‌మెయిల్ చేస్తుంటాడా ఏం? అయినా ఇంకెన్నాళ్ళు? ఈ ఎగ్జామ్స్ అయిపోగానే, నాన్న వాళ్ళకి మా ప్రేమ వ్యవహారం చెప్పేస్తా! అనుకుంటూ ప్రియని తల్చుకుంటూ ముందుకు సాగిపోయాడు ఆదిత్య.

* * *

మర్నాటి ఉదయం యధాప్రకారం కాలేజీలో కలిసారు ఆదిత్యా ప్రియులు!

''... ఈరోజు మనం చాలా మాట్లాడుకోవాలి. నీకు కొన్ని కొత్త విషయాలు చెప్పాలి...'' అని ఆగి

''పార్కుకి వెడదామా?'' అన్నాడు ఆదిత్య.

''అమ్మో పార్కుకే! నేను చచ్చినా రాను...'' అంది ప్రియ.

''మరి ఎక్కడ, ఎలా...''

''నాకు కీర్తి మంచి ఫ్రెండయింది.... వాళ్ళమ్మ కూడా మంచి మనిషి... అక్కడ కలుసుకుందాం... ఇవ్వాళ మధ్యాహ్నం మనకి క్లాసులు లేవు. అప్పుడు వెడదాం'' అంది.

ఇద్దరూ క్లాసుకి వెళ్ళారు మధ్యాహ్నం వరకు క్లాసులు జరిగాయి. తర్వాత ఇద్దరూ కలిసి బయలుదేరారు.

ఆదిత్య, ప్రియ కీర్తి ఇంటికి వచ్చారు. ఇద్దరినీ నవ్వుతూ ఆహ్వానించింది.

''అమ్మ లేరా?'' అడిగింది ప్రియ.

''లేదు... అమ్మకి ఈ రోజు వర్క్ వుంది ... వచ్చేసరికి లేటవుతుంది.''

''ఏం లేదు, ఆదిత్యని కూడా పరిచయం చేద్దామనీ అందీ ప్రియ.''

''పోనీ, ఇంకోసారి రారా ఏం? అప్పుడు పరిచయం చేద్దాం... ఆ మీరు హాయిగా ఇక్కడ కూర్చుని కబుర్లు చెప్పుకోండి. నాక్కూడా పని వుంది. చూసుకుని వస్తా...'' అంటూ లోపలికెళ్ళింది కీర్తి.

''ఆ ఇప్పుడు చెప్పు బుజ్జబ్బాయ్, ఏదో చెప్పాలన్నావుకదా!'' అంటూ ప్రియ, అతని దగ్గరగా వచ్చి కూర్చుంటూ భుజంమీద వాలింది. నడుంచుట్టూ చేతులు వేస్తూ కొంటెగా కితకితలు పెట్టింది.

అతనిలో చలనం లేదు. మూడీగా వున్నాడు. అందుకే, ''అలా జరిగి కూర్చో... అల్లరి చేయకు...'' అన్నాడు సీరియస్‌గా.

''అదేంటి? నవ్వు రావటంలేదా? అయితే, ఇక్కడా... ఇక్కడా, ఇదిగో ఇక్కడ నీకు చక్కలిగింతలు వున్నాయి నాకు తెలుసు... అంటూ పొట్టమీద నుంచీ గుండెల వరకూ వేళ్ళను నడిపిస్తూంటే అతనికి నవ్వు వచ్చేసింది.

''ప్రియ... మీ సీరియస్...'' అంటూ చిన్న మందలించి.

‘‘మనం ఫారిన్ వెళ్ళాలనుకున్నాంకదా, నెక్స్ట చదువువులకోసం’’ అన్నాడు

‘‘అవునూ... వైనాట్?...’’ అంది ఆనందంగా.

‘‘కానీ వెళ్ళడంలేదు’’

‘‘వ్వాట్?’’ షాక్ తింది ప్రియ. ఆదిత్య మాటలకు.

‘‘అవును ప్రియా... అక్కడ మనం ఆశించినంత రెస్పాన్స్ ఏమీ లేదట. ఎయిడ్ రాదు. వీసాలు చాలావరకు కట్... అక్కడ ఉద్యోగాలు దొరకటం చాలా కష్టంగానే వుందట...’’

‘‘అంటే ఏమంటావు? కంగరుపడ్తూ అడిగింది.

ఆదిత్య మాటలకు ఆమె కొన్నేళ్ళుగా కష్టపడి కట్టుకున్న ఆకాశసౌధం కుప్పకూలినట్లయింది.

‘‘మనం వెళ్ళడం దండగ... ఇక్కడ అప్పులు చేసుకు వెళ్ళినా, వచ్చి ఏమీ తీర్చలేము. తగిన రాబడికి అక్కడ అవకాశాలు తక్కువగా ఉన్నాయి!’’

‘‘అంటే మన ఆశలు కూలిపోయినట్లేగా?’’ నిరుత్సాహంగా అంది.

ఆమె కేమిటో అంతా గాభరాగా వుంది. భవిష్యత్తు తలుచుకుంటే దిగులేస్తోంది.

‘‘ఏం చేస్తాం చెప్పు వెళ్ళి.. స్టూడెంట్ వీసా వచ్చే ఆశలేదు. వచ్చినా అక్కడ ఎయిడ్ దొరకదు. అక్కడ వున్నవాళ్ళనే ఉద్యోగాలు లేక బెంచిమీద నిలబడి అంట్లు తోముకు బతుకున్నారట. మరి మన గతేమిటి? అందుకే అక్కడ పరిస్థితి బాగా స్టడీ చేశాక నేను ఈ డెసిషన్ తీసుకున్నా. మనకు ఫారిన్ యోగం లేదు’’

ప్రియ నీరుకారిపోయింది.

‘‘మరేం చేద్దాం ఇక్కడ?’’ నిరుత్సాహంగా అంది.

‘‘ఏదో ఉద్యోగాలకే ప్రయత్నం చేద్దాం... ఎక్కడో అక్కడ ఏదో ఒకటి దొరక్కపోవు! ఏమిటో నానాటికీ ఈ ఇంజనీర్ కాలేజీల సంఖ్య పెరిగిపోతున్నాయి.

ఏటా లక్షల సంఖ్యలో గ్రాడ్యుయేట్లు బయటనే వున్నారు. బిటెక్ డిగ్రీకి విలువలేదు’’

‘‘అంతేనంటావా?’’ నిరుత్సాహంగా డీలాపడిపోయి అడిగింది ప్రియ.

‘‘అంతే!’’ ఖచ్చితంగా అన్నాడు ఆదిత్య.

‘‘అయితే, మన గతేమిటి?’’ అడిగింది ప్రియ.

‘‘ఆలోచిద్దాం... ఇప్పుడే కదా, నేనో నిర్ణయం చేసుకునీ, ఆ తర్వాత నీకూ చెప్పింది’’ అంటూండగా కీర్తి కాఫీలతో వచ్చింది. ముగ్గురూ తాగడం మొదలెట్టారు.

కాళీ కప్పులు తీసుకుని కీర్తి లోపలికెళ్ళింది.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 27 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**9**

***ఆదిత్య ఈసారి ప్రియకి దగ్గరగా జరిగాడు.***

***"డిజప్పాయింట్ అయ్యావా డార్లింగ్..." అంటూ ఆమె భుజం చుట్టూ చేతులు వేసీ దగ్గరికి లాక్కున్నాడు.***

***"ఏమక్కర్లేదు... నీ మాటలతో నా మూడ్ ఆఫ్ అయ్యింది". అంటూ ఆమె ఎడంగా జరిగి కూర్చోబోతే...***

***"మనం జీవితంలో ఎన్నో అనుకుంటాం, ఆశలు పడ్తాం, కోరికలు పెంచుకుంటాం! అవన్నీ జరగాలనీ, రూలుందా? లేదే! ఏది ఎలా జరగాలో అలా జరుగుతుంది. ఎక్కడ వున్నా, ఏం చేసినా, ఇద్దరం ఇలా కలిసి వుంటే చాలదా?"***

***అంటూ చిన్నగా బుగ్గమీద కిస్ ఇవ్వబోయాడు - ప్రియ జరిగిపోయింది.***

"నేను ఇందాక దగ్గరకొస్తే జరిగిపోయావుకదా! పైగా విసుక్కుంటూ కసురుకున్నావు కూడా!" అంటూ దెప్పిపొడిచింది.

అయినా, ఆదిత్య, ఆమె బుంగమూతిని అదిమి పట్టుకునీ ముద్దిచ్చాడు. ఓ క్షణం కౌగిలిలో ఇద్దరూ! అతడి స్పర్శ ఆమెకు హాయిగా వుంది.

ఆ ఆ, నేనిక్కడున్నా...! పెళ్ళి కాకుండా అవన్నీ సెన్సార్ కటింగ్ కిందకి లెక్కొస్తాయి..." అంటూ నవ్వుతో వచ్చింది కీర్తి.

"ఆ పెద్ద మనిషి దీవించవచ్చింది..." అంటూ ఆదిత్య కీర్తి తలమీద చిన్నగా జల్లకాయ వేసాడు.

"కరుణ్‌ని కూడా పిలవవలసింది. నలుగురూ కాసేపు కూర్చుని కబుర్లు చెప్పుకునేవాళ్ళం!" ప్రియ అంది.

"మేం ఎప్పుడూ కలుస్తాం! ఏకాంతం కావల్సింది ప్రస్తుతం మీకు! ఆ మాత్రం మనసు విప్పి మాట్లాడుకోకపోతే, ఒకరి మనులు ఒకరికి, పూర్తిగా తెలిసేది ఎలా?" అంది కీర్తి.

మరి కాస్సేపు ఆదిత్య, ప్రియలు అక్కడే కాస్సేపు కబుర్లతో గడిపీ ఇళ్ళకు బయలుదేరారు.

రాత్రి పడుకున్నా ప్రియకి ఆదిత్య చెప్పిన సంగతులే గుర్తుకు వస్తున్నాయి. మనసంతా బెంగతో నిండింది. ఎటువైపు చూస్తున్నా శూన్యంగానే కనిపించింది.

''తామిద్దరూ ఎంచక్కా అమెరికాలో ఎం.ఎస్. చేయాలనుకున్నారు. కానీ ఆ అదృష్టం దక్కేట్టులేదు. ముందు రోజులను తల్చుకుంటే చెప్పలేని భయం. ఏం చేయాలి తను? ఎలా పైకిరావాలి? కనీసం తన ఖర్చులకైనా సంపాదించుకోగలదా? ఆలోచించే కొద్దీ దిగులు ఎక్కువైంది.

అంతలో కీర్తి మాటలు గుర్తుకొచ్చాయి!'' నాకు ఛాన్సు వస్తుంది. కావాలంటే నేనిప్పిస్తాను... నువ్వు అందగతెవు ట్రైచేస్తే ఛాన్స్ సులువుగానే వస్తుంది. సంపాదనా బావుంటుంది అయితే ఒకసారి నాతో షూటింగ్‌కి రా... అని అంది.

ప్రియ నవ్వుకుంది. ఈ మాటలు తల్చుకుని... ''అంటే, నేను నిజంగానే అందంగా వుంటానా? అందరూ అంటూంటారు అలా అనే... పోనీ, ఓసారి దాంతోపాటు షూటింగ్‌కి వెళ్ళిచూస్తే పోలా? ఓ అవగాహన వస్తుంది తనకు కూడా! అది మాత్రం జాబ్‌కాదా? ముందు వెళ్ళీ చూసీ అక్కడ ఓ.కె. అనిపించుకున్నాకే యింట్లో చెబ్దాం... ట్రై చేయడంలో తప్పేంవుంది?'' అనుకుంది. ఆ మాత్రం ఆశ కనపడ్డాక తొందరగానే నిద్రపట్టింది.

* * *

మర్నాడు చక్కగా తయారై కర్తీతో కలిసి టీవీ స్టూడియోకి వెళ్ళింది ప్రియ. కీర్తి ఆమెని. అందరికీ పరిచయం చేసింది. ముఖ్యంగా సూర్యకి అతనక్కడ చాలా ఇంపార్టెంట్ మనిషిలా అన్నాడు. ప్రియ అందం అతన్ని ఆకర్షించింది.

''మీకీ ఫీల్డుమీద ఇంట్రస్టుందా?'' అంటూ అడిగాడు.

''ఇదే మొదటిసారి రావటం, షూటింగ్ చూడాలనుకోవటం'' చెప్పింది ప్రియ.

''ఇంట్రెస్టు వుంటే చెప్పండి... వాయిస్, స్క్రీన్ టెస్టులు చేద్దాం!'' అన్నాడు. ''ఎగ్జామ్స్ అయిపోగానే ఎలాగూ జాబ్ వెతుక్కోవాలనే అనుకుంటున్నాను'' ప్రియ అంది.

''ఇది మాత్రం బాబ్‌కాదా?''

''ఆఫ్‌కోర్స్...''

''అయితే ట్రై చేస్తారా?''

ప్రియ కీర్తివైపు చూసింది.

''సరే అనవే! ఇందులో తప్పేంవుంది. పలాగూ వచ్చావు కాబట్టీ, స్క్రీన్‌టెస్టు, వాయిస్ టెస్టూ చేయించుకో ముందు అవి అవ్వాలి కదా. ఆ తర్వాతే చాన్సు వచ్చేది! అప్పుడు నీకిష్టం వుంటే చేరు, లేదంటే మానేయ్! ఇందులో ఎవరి బలవంతం ఏమీ వుండదు!'' అంది మనసులో ఇష్టంగానే వున్నా కొంచెం బెరుకు వేసింది. కీర్తి ఎంకరేజ్ చేయటం చూసీ, ''సూర్యగారు, సరేనండి మీ యిష్టం!'' అంది ప్రియ.

కీర్తి వర్క్‌లోకి వెళ్ళింది. సూర్య చెప్పగానే ప్రియను ఎవరో లోపలికి తీసుకెళ్ళారు. స్క్రీన్ టెసÉఅట, వాయిస్ టెస్టు అవంగానే.

''మీరు మళ్ళీ రండి... ఏం సంగతీ చెప్తాం'' అన్నాడు ప్రియతో సూర్య.

''ఒకవేళ నేను సూట్ అవలేదేమో'' అనీ, అనుకుంటూ మనసులో పైకి మాత్రం లేని చిరునవ్వు తెచ్చుకునీ 'థాంక్స్' అంది ప్రియ.

ఇంటికి వచ్చాకా ప్రియ భోజనాల సమయంలో మెల్లగా ఈ టాపిక్ ఎత్తింది. కీర్తితో వెళ్ళిన సంగతి చెప్పి.

''అమ్మా... నాకు టి.వి. యాంకర్‌గా చాన్సు వచ్చేట్టు వుంది! పరీక్షలైపోగానే, ఒకవేళ, ఆ అవకాశం వస్తే చేరనా?'' అంటూ మెల్లగా కదిపి చూసింది.

ఆమె భయపడినట్టు అయింది. తల్లి ససేమిరా ఒప్పుకోకు,డా ''వద్దమ్మా మనకలాంటి చోట ఏ ఉద్యోగం వచ్చినా వద్దు? మరోచోట జాబ్ వెతుక్కో!'' అంది.

''అది మాత్రం ఉద్యోగం కాదా? మిగతా చోట్లకన్నా ఇందులో ఎక్కువ సంపాదన వచ్చే అవకాశం వుంటుందే రాజీ...'' తండ్రి ప్రియని సమర్థిస్తూ భార్యకి నచ్చచెప్పచూసాడు.

''మీకు తెలవదండీ... మిగతా ఏ ఆఫీసుల్లో ఏ పనిచేసినా ఎవరూ అడగరు. వేలెత్తి చూపించారు. ఇది గ్లామరు ఫీల్డు. ఇందులో చేరితే ఏమున్నా లేకున్నా అనేక రకాల నిందలూ, నిష్ఠూరాలు పడాల్సి వస్తుంది! అందులో యాంకర్, అంటే హుషారుగా వుండాలి. అది చూసి ఓర్వలేని జనాలు ఏవో అవాకులో చివాకులూ పేరుతోనే వుంటారు!'' అంది రాజేశ్వరి.

''ఎవరో ఏదో అంటారని మనం భయపడాలా అమ్మా...'' అడిగింది ప్రియ.

“ఔను మనం మనకోసమే కాకుండా, ఇతరులకోసం కూడా కొన్ని కొన్ని సందర్భాలలో బ్రతకాల్సి వుంటుంది, భయపడాల్సి వుంటుంది. ఇక దానిసంగతి వదిలెయ్” ఖండితంగా చెప్పింది రాజేశ్వరి.

“సరే, నీ యిష్టం.. వద్దంటే అటువైపుకే వెళ్ళను... ఎలాగూ ఫారిన్ వెళ్ళే ఆశపోయిందికదా, మరో జాబ్ ఏదయినా అంత త్వరగా దొరుకుతుందా. లేదా అనే ఆలోచించీ, ఈ అవకాశం రాగానే నీతో చెప్పాను. అంతే!” అంది ప్రియ.

“సినిమా ఫీల్డన్నా, టి.వీ. ఫీల్డన్నా, రంగులు పూసుకుని తిరిగే ఫీల్డు! ఆ రంగుల వలలో చిక్కుకుంటే బయటకి రాలేము. అందులో పనిచేస్తున్నమంటే, పెళ్ళి చేసుకోవటానికే ఎవరో ముందుకు రారు. ఇదంతా లేనిపోని తలకాయనెప్పి... నలుగురూ చిన్నచూపు చూస్తారు, అవమానిస్తారు. ఆ బాధలు పడలేం” అంది ప్రియకి నచ్చచెప్తూ తల్లి.

ఆమె ఏదైనా అనుకుంటే ఎవరు చెప్పినా వినదని ప్రియకు తెలుసు.

“సరే... నీ యిష్టమే మా యిష్టం...” అంటూ లేచింది ప్రియ.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 28 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**10**

***మర్నాడు కీర్తి వచ్చి ప్రియని స్టూడియోకి తీసుకెళ్ళింది... అక్కడ సూర్య ప్రియకి కంగ్రాట్స్ చెప్పి.. "మీరు సెలక్ట్ అయ్యారు, మిమ్మల్ని యాంకర్‌గా తీసుకుంటాం. ఎప్పుడు జాయిన్ అవుతారు?" అడిగాడు...***

***అతని మాటలకు ప్రియకు చాలా సంతోషం వేసింది. ఆ వెంటనే తల్లి మాటలు గుర్తుకు వచ్చి అంది -***

***"ఇంట్లో వద్దన్నారండీ!"***

***"ఏ?" అన్నాడు సూర్య***

***"తెలవదు! కానీ వద్దన్నారు! సారీ మిమ్మల్ని ఇబ్బంది పెట్టినందుకు!" అంది ప్రియ.***

***"అసలేమయిందే?" కీర్తి అంది...***

"అమ్మ వొద్దంది... దట్సాల్... వస్తాను" అంటూ కళ లేని మొహంతో బయలుదేరింది. కీర్తి ఆశ్చర్యంగా చూసింది. సూర్య కీర్తిని కోపంగా చూసాడు. కీర్తి ముఖం చిన్నబోయింది.

ప్రియ ఆలోచిస్తూ పడుకుంది. మంచి అవకాశం చేజేతులా పోగొట్టుకున్నందుకు కాస్త బాధాగానే వుంది ఆమెకు. అయినా తల్లి మాటలోనూ, యదార్థం వుందనీ గ్రహించీ పూరుకుంది. ఫోన్ రింగయింది. ఆదిత్య గొంతు రీసీవర్‌లో వినీ, "హాయ్, అదీ... నేనే నీకు ఫోన్ చేద్దామా అని ఆలోచిస్తున్నాను! ఇంతలో నువ్వే చేసావ్!" అంది.

"ఏమిటి విశేషం?" అడిగాడు అవతలి నుంచి

పూసగుచ్చినట్లు అంతా వివరించి అడిగింది "నీ ఉద్దేశ్యం ఏమిటి?" అని

"అసలు నువ్వా స్క్రీన్ టెస్టు, వాయిస్ టెస్ట్ చేయించుకోకముందే నాకు చెప్పాల్సింది!" అన్నాడు ఆదిత్య.

"ఎందకు?" అంది ప్రియ.

"నాకు అది కూడా ఇష్టంలేదు!" కోపంగా అన్నాడు.

''అదేంటబ్బా అలా అంటావు...'' గారాలుపోతూ అడిగింది.

''ఎదురుగా వుంటే చెంప పగలగొట్టేవాడిని... నాకు రంగులు పూసుకుని అలా గంతులు వేసే వాళ్ళంటే ఇష్టం వుండదు!'' నిర్మొహమాటంగా చెప్పాడు.

''కాని బతకటానికి ఏదో ఒక పని చేసుకోవాలికదా!''

''అలా అని ఏది దొరికితే అందులో చేరిపోవడమేనా? పెద్దవాళ్ళ యిష్టాలను కూడా మనం తెలుసుకుంటూ, ప్రవర్తిస్తే ఏ గొడవా వుండదు. నువ్వు టీవీలో చేరితే మా అమ్మ నాన్నలు మన పెళ్ళికి అంగీకరించరు. ఆ తర్వాత నీ యిష్టం! నేనూ నీకు దూరమవ్వాలంటేనే చేరువుంటాను'' అంటూ ఫోన్ పెట్టేశాడు. ప్రియ నొచ్చుకుని మూడి ముడుచుకుంది.

కాలేజీ నుంచి ప్రియ త్వరగా వచ్చేసింది. ఇంట్లో అంతా విచారంగా కూర్చుని వున్నారు.

''ఏం జరిగిందమ్మా?'' అని అడిగింది కంగారుగా.

''ఇంకా ఏం జరగాలి తల్లీ...'' అంటూ రాజేశ్వరి ప్రియకి పేపర్ అందిస్తూ.

''ఇది చూడు!'' అంటూ కళ్ళు తుడుచుకుంది.

''గోవిందా బ్యాంక్ ఎత్తివేత! అధికారులంతా సొమ్ముతో పరారీ... కష్టమర్ల ఆందోళన.. బ్యాంకు ముందు పడిగాపులు...'' అంటూ రాసి వుండడం చూసి ప్రియ నిర్ఘాంతపోయి

''ఇది మన నాన్న వి.ఆర్.ఎస్. కింద వచ్చిన డబ్బుని దాచుకున్న బ్యాంకే కదా?'' అని అడిగింది.

''అవునమ్మా. అవును దాచిన డబ్బంతా దోచుకుని పారిపోయారు ఆ బ్యాంకువాళ్ళు. ఇప్పుడు మనమేం చేసేది పాపం, ఆ వెర్రి మానవుడు ముందుగా రిటైర్మెంట్ తీసుకుంటే ఎంతో అంత డబ్బు వస్తుందికదా దాంతో మీ పెళ్ళిళ్లు చేయవచ్చని ఆశపడీ వున్న ఉద్యోగం మానుకుని మరీ కూర్చున్నారు. పెళ్ళిళ్ళ వరకు అది వడ్డీ యిస్తుంటే, అదీ పెన్షనూ, కలిపి కాలం గడుపుతున్నాం. ఇప్పుడు మన కొంప కొల్లేరై పోయిందే తల్లీ'' అంటూ రాజేశ్వరి ఏడుస్తుంటే, ప్రియకి దుఃఖం వచ్చింది.

''ఇంతకీ నాన్నేరీ?... అంది.

‘‘వెళ్ళి మూడు గంటలకు పైగా అయింది. ఇంక రాలేదు. ఏం జరిగిందో ఏమో అక్కడ?’’ అంటూ తల్లి ఏడుస్తుంటే.

ప్రియ నానమ్మ అంది.

‘‘ఏడవకే రాజేశ్వరీ... మనకి దేవుడేం అన్యాయం చెయ్యడు. వాడిది కష్టార్జితం సొమ్ము. ఎక్కడికీ పోదు!’’

‘‘పోనీ, నేను వెళ్ళి చూసినరానామ్మా... నాన్న అక్కడ ఏం చేస్తున్నారో ఏమో పాపం? అంది ప్రియ తల్లిని ఓదారుస్తూ.

‘‘నేనూ వస్తా అక్కా’’ అంటూ రమణ అన్నాడు.

‘‘సరే ఇద్దరూ వెళ్ళి చూసిరండి... నాన్నని ఓదార్చి తీసుకురండమ్మా..’’ అంది తల్లి.

‘‘అక్కా నేను వస్తాను.. వీడికన్నా నేను పెద్దదాన్ని కదా.. వీడెందుకు? నేను చాలు...’’ అంది చెల్లి స్వాతి.

‘‘నువొద్దు, నేనే వెళ్తా... నేను మగపిల్లవాడిని!’’

‘‘నీ మొహం కుర్ర వెదవ్వి... నీవేం మగాడివి?’’

‘‘అమ్మా చూడే... నన్ను వెధవా అంటుంది స్వాతి అక్క’’ అని రమణ అంటుంటే మీనాక్షి విసుక్కుంది.

‘‘సిగ్గూ, బుద్ధీ లేదట్రా... ఇదా సమయం పోట్లాడుకోడానికి? అవతల అసలే ఎవరికీ మనసులు బాగుండకా మేముంటే...’’ అంటూ పిల్లలిద్దరినీ సర్దుతుండగానే వెంకట్రావు వచ్చాడు నీరసంగా.

‘‘ఏమయిందండీ?... అంటూ ఆత్రంగా అడిగింది రాజేశ్వరి. భర్తని, ప్రియ గబగబా లోపలికి వెళ్ళి మంచినీళ్ళు తెచ్చిచ్చింది తండ్రికి.

రమణ టవలు అందించాడు ‘‘తుడుచుకో నాన్న!’’ అంటూ స్వాతి వెళ్ళి ఫాన్ వేసి వచ్చింది. మీనాక్షి వచ్చి కొడుకు పక్కనే కూర్చుంటూ తల నిమిరింది.

‘‘ఏం జరిగిందిరా వెంకు?’’ అంటూ.

‘‘అంతా, అంతా అయిపోయిందే! వాళ్ళు పరారీలో వున్నారు. ఇంక మన డబ్బు దొరకదే! మన యిల్లు గుల్లయిపోయిందే! నా అశలు కుప్పకూలిపోయాయి. ఇంక కూతుళ్ళకి

పెళ్ళిళ్ళు కూడా చెయ్యలేని పరిస్థితే నాది! ఇక ముందు ఈ యిల్లు, ఎలా గడుస్తుందే అమ్మా..." చిన్నపిల్లాడిలా వెంకట్రావు బోరుమన్నాడు.

అందరికీ దుఃఖం వచ్చింది. ఎవరిని, ఎవరు ఎలా ఓదార్చుకోవాలో కూడా ఎవరికీ తోచలేదు. అందరిలో విచారం, దుఃఖం, వచ్చిన సమస్య డబ్బుతోనాయే! అది వుంటేనేగానీ ఇల్లు గడవదు! అదే పోతేః

రాజేశ్వరి భర్తని సముదాయించాలని చూసింది.

"బాధపడకండి... నలుగురిలో మనమూ ఒకరము. అందరివీ పోయాయి కదా. మిగతావాళ్ళవి వస్తే మనవీ వస్తాయి. రాలేదా, వాళ్ళలాగా మనమూ ఏడ్చి ఊరుకోవలసిందే! అంతే కానీ ఇంకేం చేయగలం?" అంటే..

"మనకి ఇద్ధరు కూతుళ్ళున్నారే.. వాళ్ళ గతేమిటి? యింకా చదువులూ పెళ్ళిళ్ళు వునానయి కదా? మనకేం ఆధారం వుంధనీ ఏడవకుండా ఊర్కోవాలి" దుంఖంతోనే అన్నాడు భార్యతో.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 29 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**11**

***"అలా అనీ ఏడ్చినంతమాత్రాన పోయినవి, తిరిగి వస్తాయా నాయనా... అనుకోనివి జరగడమే జీవితం! జీవితం అన్నాక అన్నీ తట్టుకోవాల్సిందేకదా..." మీనాక్షి అంది. పైకి ధైర్యం చెప్పిందేకాని లోలోన ఆమెకూ చెప్పరాని గాభరాగా వుంది కోడలిలాగే.***

***"మనం ఎప్పుడూ ఎవ్వరికీ ఏ అన్యాయం చేసి ఎరుగము... ఆ దేవుడూ మనకి చేయడు. ఏదో ఆధారం చూపిస్తాడు. విచారిస్తూ కూర్చోవడం వల్ల ఏం వొరగదు! లేవండి! భోజనం చేద్దురుగాని.... అన్నంమీద ఎవరు అలగకండి... పదండి" అంటూ రాజేశ్వరి కదిలింది భారంగా.***

ఒక్కొక్కరే లేచి ఆమె వెనకే నడిచారు.

కీర్తి తనను అభిమానిస్తున్నానని చాలాకాలంగా వెంటపడుతున్న ఓ అబ్బాయితో పార్కుకు వచ్చింది. అతను మనసులో వున్న ఎన్నో ప్రశ్నలనూ, అనుమనాలను అడుగుతుంటే తమాషాగా జవాబుచెప్తోంది.

కీర్తికి పార్కుకి రావటం అంటే సరదా! ఆ సమయంలో తనతో ఎవరుంటే వాళ్ళని వెంటపెట్టుకునే వస్తుంటుంది. కాస్సేపు అలా జాలీగా తిరిగి వెళ్ళిపోతుంటుంది.

లవ్, ముద్దులు, సరదాలు అంటే మాత్రం తను నిజంగానే ప్రేమించుకున్న కరుణ్‌తోనే పంచుకుంటుంది. మిగతావారితో జాలీగా తిరగడం వరకే లిమిట్ పెట్టుకుంటుంది.

నిజానికి ఆమె తల్లి ఆమెకి పూర్తి స్వేచ్ఛనే యిచ్చింది. కానీ కీర్తి ఏనాడూ లిటిట్ దాటదు. హద్దుమీరి ప్రవర్తించదు. ఆమె హుషారు. సరదా. ఉత్సాహం. స్పీడు ఇవి చూసీ అందరూ ఏదోలా అనుకుంటున్నా నిజానికి ఆమెకు చెడు అలవాటు ఏమీలేవు.

కొత్త కుర్రాడు, ఆమె కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు. సడన్‌గా ఆమె కంట్లో దుమ్ము పడింది. కళ్ళు తెరవలేకపోయింది. అతను దగ్గరగా వచ్చి ఊదుతున్నాడు.

సరిగ్గా అప్పుడే దూరం నుంచి ఆ దృశ్యాన్ని చూశాడు డేగకళ్ళ పోలీసు యాదగిరి. ఎవరినో బెదిరించి డబ్బులు గుంజుతూ! అక్కడ పని ముగించుకుని గబగమా వస్తుంటే చూసి భయపడింది. ఆమె భయపడినట్లుగానే..

"ఏ పోరీ! ఏం చేస్తున్నావు? పబ్లిక్‌పార్కులో మళ్ళీ రొమాన్సా?... రోజుకొకడిని తెచ్చుకుంటూ వేషం వేస్తున్నావా? పద, పోలీసుస్టేషన్‌కి..." అంటూ అరిచాడు.

"రొమేన్స్ ఏంటండీ? ఇది మీ కంటికి రొమేన్స్‌లా వుందా? కంట్లో నలక పడితే తీయించుకుంటున్నా.. అంది కీర్తి.

"ఏంటీ నాకే మస్కా కొడుతున్నావా? రోజుకొకడితో రావటం, పబ్లిక్ పార్కులో వేషాలు వేయటం, పైగా నా కంట్లోనే కారం కొట్టాలనుకోవటం. ఏ నకరాలు చేస్తున్నావా? నడవండి స్టేషన్‌కాడికి... మీ పెద్దలని పిలిపిస్తా.. పంచాయితీ పెట్టిస్తా... మా సార్ చేత నీతోలూ వాడితోలూ ఊడతీయిస్తా... అందరూ చూసీ నవ్వేలా కొట్టుకుంటూ తీసుకెళతా... అంటూ అరుస్తుంటే.

ఆ అభిమాని కంగారుపడిపోయాడు.

అతన్ని, ''నువ్వేం కంగారుపడకు!'' అన్నట్లుగా సైగచేసీ. కీర్తి ''ఎంతకావాలీ? రొండొందలు చాలా?'' అంది పోలీసుని.

''రెండొందలా... ఈసారి రెండు వేలు యిచ్చినా నిన్ను వదలను''

''ఏం చేస్తావ్?'' అడిగింది కోపంగా.

''నడిపించుకుంటూ, కొట్టుకుంటూ, పబ్లిక్ పార్కులో, ఏ పబ్లిక్‌గా రొమాన్స్ చేస్తున్నావని చెప్తా అందరికీ. అతను బెదిరిస్తుంటే, ఆ కుర్రాడు పాపం భయపడిపోయి ఏడుపందుకున్నాడు.

''కీర్తి, మా నాన్నకి తెలిస్తే చంపేస్తాడు అంటూ''

''రెండు వేలు కావాలా?'' అంది కీర్తి.

''అవును...'' పోలీసు అన్నాడు.

''అయితే రేపు ఇదే సమయానికి ఇక్కడికేరా''

''నిజంగా తెస్తావా?''

''తెస్తాను...''

''లేదంటే, నేనే మీ యింటికి, లేదా మీ కాలేజీకి వచ్చేస్తాను...''

''వద్దొద్దు... నేనే వస్తాను క్యాష్‌తో.. నా ఖర్మ కాకుంటే, ఈరోజూ నీకంటపడాలా నేను?'' అంది తల బాదుకుంటూ.

''రేపు ఈపాటికి ఇదే గంటకి వస్తావుగా!'' అడిగాడు.

''రాక చస్తానా?'' అంటూ వెనక్కి తిరిగింది కీర్తి. అమ్మ నా మంచికోసమే చెప్తుంది. పార్కులవెంట తిరగవద్దనీ! అదే ఏ ఆడపిల్లలతోనో తిరిగి చావచ్చుగా నేను! అప్పుడే ఇబ్బందీ వుండదు! ఊహూ... మనకు ఈ జన్మలో బుద్ధి రాదు అని గొణుక్కుంటూ ఇంటి ముఖం పట్టింది కీర్తి.

* * *

ప్రియ చదువుకుంటోంది గదిలో. మెల్లిగా తల్లి వచ్చి పక్కనే కూర్చుంది. ప్రియ చదువుకునేదల్లా చటుక్కున లేచి కూర్చుంది.

''చదువుకుంటున్నావమ్మా?'' అంది తల్లి.

''అవునమ్మ... రేపటితో ఎగ్జామ్స్ అయిపోతాయి...''

''సరేకానీ, ఇంటి పరిస్థితి తారుమారైంది చూసావ్‌కదా! నాన్న కూడా దిగులుపడి కూర్చుంటున్నారు''

''అవునమ్మా నాకు బాధగానే వుంది''

''ఇంకా స్వాతీ, రమణల చదువులున్నాయి! ఇల్లు గడవాలి వచ్చే పెన్షన్ డబ్బు ఏమాత్రం సరిపోదు... ఇకముందు మనరోజులు ఎలా గడుస్తాయో ఏమోనని బెంగగా వుంది!'' తల్లి అంది.

''నిజమే నాకు బెంగగానే వుంది'' ప్రియ అంది బాధగా.

''అందుకనీ.. అందుకనీ...''

''చెప్పమ్మా! అందుకనీ... ఏం చెయ్యాలనుకుంటున్నావ్?'' అడిగింది ప్రియ, కంగారుపడ్తూ, తల్లి ఏ అఘాయిత్యమైనా చేసుకుంటానంటుందా అనుకుంటూ.

''నువ్వు టీవీలో పని వచ్చిందన్నావుకదా, అందులో చేరిపో'' అంది తల్లి. ప్రియ షాక్ తింది.

''నువ్వేనా ఈ మాటలంటూంటా!... అడిగింది తల్లిని ఆశ్చర్యపోతూ.

''అవునమ్మా... బాగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చాను!''

''వద్ధమ్మా వద్దు... మనం ఆ మాటలూ, అవమానాలు పడలేము. పరువు పోతుంది. నలుగురు నానారకాలుగా అంటారు. మా పెళ్ళిళ్ళు ఆవవు.. ఆ రంగుల వలలో మనం చిక్కుకోవద్దు అని నువ్వే అన్నావుకదా?''

ఆ అభ్యంతరమే రాజేశ్వరి క్షణంలో తీసిపారేసింది.

''ఒకరితో మనకేంటి? మనిష్టం మనదీ. మన కష్టం మనదీ! డబ్బుంటే రాజుకుమారుడే దిగివచ్చి పెళ్ళిచేసుకుంటాడు. ఈ రోజుల్లో మనింటి పరిస్థితులు మారిపోయాయి. ఇక మా అందరికీ నీవే ఆధారం! నువ్వే ఆడుకోవాలి! ఈ ఇంటిని నువ్వే నిలబెట్టాలి.

అందుకే ఇష్టం లేకపోయినా పరిస్థితులకు తలవంచీ నిన్ను ఈ ఉద్యోగంలో చేరుకుంటున్నాను తల్లీ... అంటూ ఏడ్చింది రాజేశ్వరి

- ఇంకావుంది

**ఆంధ్రభూమి, 31 ఆగష్టు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**రంగులవల**

**12**

***ప్రియ తల్లి బాధని చూడలేకపోయింది. తల్లి మాటని ఆనాడు "వద్దన్నా" కాదనలేక పోయింది! ఈరోజు 'అవునన్న' కాదనలేక పోతోంది. తల్లి కన్నీళ్ళు తుడుస్తూ...***

***"సరేనమ్మా, రేపు నా ఎగ్జామ్ అయిపోగానే వెళ్ళి డైరెక్టర్‌ని కలిసివస్తాను" అంది.***

***ఆ మాటతో రాజేశ్వరి తేరుకుని కళ్ళు తుడుచుకుంటూ "ఇంక చదువుకోమ్మా!" అంటూ లేచి వెళ్ళింది - తలుపు వారగావేసి!***

కీర్తి రెండువేలు తీసుకుని పార్కుకి వచ్చింది. చుట్టూ చూసింది. యాదగిరి నవ్వుతూ వస్తున్నాడు దూరం నుంచి.

"శాభాష్ చెప్పిన సమయానికే వచ్చావు! మంచి పోరివే! ఎప్పటికప్పుడు శిక్షనుంచి బాగానే తప్పించుకుంటున్నావు!" అంటూంటే. కీర్తి చిరాకుగా ముఖం పెట్టి పోలీసుతో.

"నేనేం తప్పు చెయ్యకుండానే నీవు నా దగ్గర నుంచి డబ్బు గుంజుతున్నావు. నాకోసం కాకున్నా నువ్వు పెట్టే అల్లరికి భయపడి నీడు డబ్బు చెల్లిస్తున్నా, ఇకమీదట ఈ పార్కువుపుకే రాను, ఇదిగో, ఇవి తీసుకుని ఒక వెళ్ళు" అంటూ డబ్బు అందించింది.

"ఇవెందుకు నాకు?"

"అదేమిటి? అడిగావుకదా నిన్న?"

"ఈరోజు నాకీ డబ్బు వద్దు!"

"మరి?"

"నవ్వేకావాలి!"

"వాట్ నాన్సెన్స్? వాట్ రబ్బిష్ ఆర్ యూ టాకింగ్?"

‘‘ఐ టాకింగ్ నువ్వే కావాలనీ, హీహహీ...’’

‘‘షటప్ నేనంటే ఏమనుకుంటున్నావ్? తిరుగుబోతు ననుకుంటుంన్నావా ఏం?’’

‘‘కాక, పతివ్రతవా అమ్మడూ...? రోజుకో అబ్బాయితో తిరుగుతున్న నీకూ నీతులేనా?’’ అంటూ చెయ్యి పట్టుకున్నాడు. కీర్తి ‘‘వదులు వదులు’’ అంటూ అరవసాగింది.

ఈలోగా అతను ముందుగా సిద్ధం చేసుకుని వుంచుకున్న అతని అనుచరులు నలుగురు వచ్చారు.

అందరూ కలిసి కీర్తిని నోరు నొక్కేసి కాళ్ళు, చేతులు కట్టేసి బలవంతంగా మోసుకుంటూ పొలిమేరలకు పారిపోయారు.

* * *

ప్రియ ఎగ్జామ్ పూర్తయ్యాకా, సరాసరి టీవీ స్టూడియోకి వెళ్ళి సూర్యని కలిసింది.

‘‘సార్.. నా ఎగ్జామ్స్ పూర్తయ్యాయి. నాకు పని యిస్తానన్నారుకదా! నేను చేయడానికి సిద్ధమే! మా యింట్లో వాళ్ళు కూడా సరే అన్నారు.’’ అంది ఉత్సాహంగా ప్రియ.

‘‘ఓసారి వద్దనటం, కావలనడం అంతా నీ యిష్టమేనా? ఇంట్లో వద్దన్నారు. నేను చేయను అనగానే వేరేవారిని తీసుకున్నాం! అన్నాడు సూర్య.

‘‘సార్ ప్లీజ్ సార్... చాలా అవసరం వుంది ఈ జాబ్!’’ రిక్వెస్టు చేస్తూ అడిగింది ప్రియ.

‘‘చెప్పాను కదా ప్రియ...’’

‘‘ప్లీజ్ సార్...’’ బ్రతిమాలింది.

‘‘సరే... మళ్ళీ వచ్చి కలువు.. ఏదైనా అవకాశం వుంటే చూద్దాం!’’ అంటూ సూర్య లోపలికి వెళ్ళిపోయాడు.

ప్రియ నీరుకారి వెనుతిరిగింది. ఇంటికి వచ్చి కీర్తికి ఫోన్ చేసింది. కీర్తి కానీ, ఆమె తల్లి శాంతికానీ, ఏదైనా రికమండ్ చేస్తే పనవుతుందేమననే ఆశతో. కానీ అక్కడ ఫోన్ రింగవుతుంది కానీ ఎవరూ తీయడంలేదు. మళ్ళీ మళ్ళీ చేసి విసుగనిపించింది ప్రియకి.

అంతలో తల్లి వచ్చింది. ‘‘ఏమ్మా ప్రియ... స్టూడియోకి వెళ్ళావా?’’ అంటూ.

‘‘వెళ్ళానమ్మా! కానీ ఆ పోస్టు మరొకరికి ఇచ్చేశారట!’’ నిరుత్సాహంగా అంది.

‘‘అయ్యో! వున్న ఆ ఒక్క ఆశా పోయిందా?.. అంది నీరసంగా ముఖం పెట్టి.

‘‘అయినా అవసరం మనదికదా! ఇంకా ఒకటి రెండుసార్లు తిరుగుతానమ్మా... సూర్యగారికి బహుశా కోపం వచ్చి వుంటుంది. ఎలాగో కన్విన్స్‌చేసీ, మాట్లాడి పని సంపాదించుకుంటా! నువ్వేం కంగారుపడకు!’’ అంది ప్రియ తల్లి డీలాగా కూర్చుండిపోవటం చూసీ...

ఆ తర్వాత.. ప్రియ స్టూడియోకి వరసగా పొద్దున్నా సాయంత్రం అలా నాలుగైదుసార్లు తిరుగుతూనే వుంది. కీర్తి ఫోన్‌కి ట్రై చేస్తూనే వుంది. ‘‘కీర్తి ఇంట్లో ఎవరూ లేనట్లున్నారు. అందుకే రింగవుతున్నా ఎవరూ ఎత్తడం లేదు’’ అనుకుంది ఇంక చివరికి.

ప్రియని కావాలనే తన కాళ్ళుచుట్టూ పదిసార్లు తిప్పుకున్నాడు సూర్య! ఆమెకి తన విలువ తెలవాలని! చివరికి ఒకరోజు ప్రియ యాంకర్‌గా అపాయింట్ అయింది. వర్క్ వాళ్ళు నేర్పుతున్నారు. ఆమె చేస్తోంది. ఇంట్లో అందరూ కూడా ఆనదంగా వున్నారు.

ఈ ఆనందవార్త ప్రియ. ఆదిత్యకు చెప్పాలనీ, అతన్ని వచ్చీ టాంక్‌బండ్ మీద ఒక ప్లేస్ చెప్పీ కలవమంటూ టైమిచ్చింది.

టైమ్ ప్రకారం ఆదిత్య వచ్చీ ప్రియని కలిశాడు.

‘‘ఏంటీ సంగతి? అర్జంటుగా వచ్చి కలవమన్నావు?’’ అంటూ అడిగాడు ఆనందంగా.

‘‘సిగ్గులేదు ఈ మాట చెప్పడానికి? నేను వద్దన్నా, మా వాళ్ళు మన పెళ్ళికి ఒప్పుకోరన్నా లెక్కచేయకుండా, నామాట పెడచెవిని పెట్టీ మరీ యాంకర్‌గా చేరి ఇంకా నన్ను పిలిచి చెప్తున్నావా? హౌ డేర్ యూ?’’ అన్నాడు ఆవేశపడిపోతూ.

‘‘ఇందులో నేను చేసిన తప్పేం వుంది, హౌ డేర్ యూ, అని అనటానికి.. ఇదేమయినా కానిపనా?’’ అంది కోపంగా..

‘‘ఆ పీల్డుమీద ఎవరికీ మంచి అభిప్రాయం వుండదనీ చెప్పాగా? సినిమా, టి.వి. ఫీల్డుల్లో రంగులు పూసుకుంటూ తిరిగేవారి పట్ల ఎవరికీ సదభిప్రాయం వుండదు. మీకూ అంతే! వెంటనే మానెయ్!’’

‘‘నేను మానను! మా యింటి ఆర్థిక పరిస్థితి పూర్తిగా చితికిపోయింది. ఇప్పుడు మన ప్రేమ, పెళ్ళీ కన్నా నా సంపాదనే ముఖ్యం మా యింటికి!’’

‘‘మీ ఇంట్లో ఒప్పుకున్నారా?’’ అడిగాడు

''ఊ'' అంది.

''మా యింట్లో వప్పుకోరు. మన పెళ్ళికి!'' చెప్పాడు.

''సరే! ఏం చేస్తాం'' అని ఆ వేడిలో నిర్లక్ష్యంగా అనేసి ఎందుకన్నానా అని లోలోన తెగ ఫీలైంది ప్రియ.

''ఆ వలలో చిక్కావు! ఇంక బయటికి రాలేవు! అంతా నీ ఖర్మ! అనుభవించు!'' అంటూ విసురుగా కదిలాడు ఆదిత్య.

ప్రియ దిగులుగా చూస్తుండిపోయింది.

ప్రియ బైకు స్టార్టుచేసి బయలుదేరబోయింది. ఆదిత్య అటుగా కోపంతో వెళ్ళిపోగానే యింతలో యాదగిరి వచ్చాడు.

**- ఇంకావుంది**

## ఆంధ్రభూమి, 1 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

**13**

***''నువ్వా?'' అంది ఆశ్చర్యపోతూ.***

***''అవును, నేనే! పదపోదాం'' అన్నాడు సీరియస్‌గా.***

***''ఎక్కడికీ?'' అంటూ ఆశ్చర్యపోతూ అడిగింది.***

***''మీ యింటికే!'' టక్కున సమాధానం యిచ్చాడు.***

***''మా యింటికా? నువ్వెందుకు?'' కంగారుగా అడిగింది-***

***''ఏమిటి ప్రియమ్మా అలా అడుగుతావు? ఇక్కడ చూసిందీ పార్కులో జరిగిందీ, అంతా మీ యింట్లో చెప్పొద్దూ?''***

***''అసలు యింట్లో ఎవరికీ మనుసులు సరిగా లేవు. మా యింటి పరిస్థితులు అసలే బాగోలేవు. ఇప్పుడు నవ్వొచ్చి మా గురించీ కూడా చెప్పేస్తే - ఇల్లు రసాభాసగా మారుతుంది.''***

‘‘అయితే ఓ వెయ్యి కొట్టు’’

‘‘నా దగ్గర లేవు!’’

‘‘ఇంటికొచ్చే తీసుకుంటాను! లేదా స్టూడియోకొచ్చి కలెక్షన్ చేసుకుంటాను!’’ అంటూంటే.

‘‘స్టూడియోనా?’’

‘‘అవును ఆశ్చర్యం ఎందుకు? అక్కడ నీవు పనిచేస్తున్నట్లు నాకు తెలుసు! నీ ప్రేమ యవ్వారం అక్కడా తెలవదా ఏం? అయితే చెప్పడానికి నేనున్నాగా.. పద... పద..’’ అంటూ నడుపుతూంటే తన సైకిల్‌ని.

ప్రియ మనసులో గొణుక్కుని. పర్సులో వున్న రెండొందల రూపాయలు తీసిస్తూ...

‘‘ఇంక నా జోలికి రాకు.. పోలీసోడివై వుండీ ఇలా లంచాలు గుంజటానికి, బ్లాక్‌మెయిల్ చేయడానికీ, సిగ్గుగా లేదూ? నీలాంటి వారుంటే మీ డిపార్ట్‌మెంట్‌కే చెడ్డపేరు’’ అంది చిరాగ్గా.

‘‘మరీ, మీ పిల్లకాయలు పెద్దలకు తెలీకుండా, ఇలా చాటుమాటు బేరాలు పెట్టుకోవడం సిగ్గుచేటూ తప్పు కాదా మరి? మీ సీక్రెట్లు కప్పిపుచ్చేందుకే ఈ కాస్త లంచం పడేసి నోరు మూయిస్తున్నారు. వస్తా... మళ్ళీ వస్తా...’’ అంటూ వెళ్ళాడు.

వున్న డబ్బంతా గద్దలా వచ్చి భయపెట్టి మరీ యాదగిరీ తన్నుకుపోవడం - ఆదిత్య తిట్టడం. ఇవ్వాళ యాంకరింగ్ మాగా చెప్పలేదు. ఎక్స్‌ప్రెషన్ అస్సలు ఇవ్వటంలేదు అంటూ సూర్య అనటం. అన్నీ బాధగా అనిపించాయి ప్రియకి. కళ్ళ నీళ్ళు తిరిగినై. ఎలాగో యింటికి చేరుకుంది.

‘‘ఏమా అలా వున్నావు? అలసిపోయావా?’’ ఇంటికి రాగానే తల్లి అడిగింది.

‘‘ఏమీ లేదు మనసు బాగోలేదు’’ అని ప్రియ అంటే.. వచ్చీ సోఫాలో కూర్చుని’’ ‘‘కొత్తకదా, అలాగే వుంటుంది. ఏవరేమన్నా పట్టించుకోకు. అదే అలవాటైపోతుంది’’ అంది తల్లి. నానమ్మ పకోడీల ప్లేటూ, కాపీ పట్టుకొచ్చి యిచ్చింది.

ప్రియకి ఆకలిగా వుంది. అందుకే వద్దనకుండా తినీ కాఫీ తాగింది. ‘‘కాసేపు రెస్టు తీసుకో ’’ అంది తల్లి.

‘‘ఫర్వాలేదులే.. అలసటకాదు! మనస్సు బాగోలేదు!’’ అందిప్రియ

‘‘ఎవరైనా ఏమైనా అన్నారా?’’ అదుర్దాగా అడిగింది తల్లి.

‘‘సూర్యగారు!’’

‘‘ఏమన్నారేం?’’

‘‘బాగా చెయ్యటం లేదు అన్నారు. విసుక్కున్నారు’’ చెప్పింది.

‘‘అంతేకదా! రాను రాను నీకే వస్తుంది! ఏం కంగారు పడకు! అంతదానికే కంగారుపడితే ఎలా? ముందు ముఖానికి రంగులు పూసుకోటానికి ఇబ్బంది ఫీలయ్యావు. నాలుగు రోజుల్లో అలవాటైపోయింది. యాక్షనూ అంతే! ఎక్కడ ప్రియ మొండికేసి నాకా ఉద్యోగం వద్దు నేను చెయ్యలేను అని అంటుందో అనే రాజేశ్వరి భయం.

రాత్రి త్వరగా పడకేసింది ప్రియ. పడుకోగానే నిద్రపట్టేసింది. ఉదయం లేవగానే తల్లి కాపీ అందించింది. ప్రియ కాఫీ తాగుతూ పేపర్ తీసింది. చూడగానే ఒళ్ళు జలదరించింది. మొదటి పేజీలోనే కీర్తి ఫోటో! ఆమెను దారుణంగా చెరిచి చంపినట్లు పెద్ద హెడ్డింగు. ప్రియ కెవ్వుమని అరిచింది.

రాజేశ్వరి పరుగున వచ్చింది. ‘‘ఏమిటమ్మా?’’ అంటూ.

‘‘కీర్తి, కీర్తి... కీర్తిని చంపేశారమ్మా అంది వెక్కుతూ తడబడుతూ.

‘‘అయ్యో అదేమిటే? ఏమైంది?’’ అని రాజేశ్వరి అంటూంటే మాట్లాడలేక ప్రియ పేపరు చూపించింది. వాళ్ళ మాటలు విని గబగబా వచ్చిన తండ్రి, నానమ్మ, చెల్లి, తమ్ముడు కూడా రాజేశ్వరి చుట్టూమూగి పేపరు చూశారు. అందరూ షాక్ అయ్యారు.

‘‘ఏం జరిగిందో చదువమ్మా!’’ అన్నారు తండ్రి. ప్రియ చదివింది.

ఊరి పొలిమేరల్లో గుర్తుతెలియని దుండగలు టి.వి.యాంకర్ కీర్తిని సామూహిక అత్యాచారం జరిపి అనంతరం బండలతో బాది ఆమెను హత్యచేశారట! పోలీసులు దుండగులకోసం గాలిస్తున్నారట! అది వార్త.

అంతా వినీ ‘‘ఆ అమ్మాయి ఆ మూలకి ఎందుకెళ్ళిందో?’ నిట్టూర్చింది నానమ్మ.

‘‘ఆ అమ్మాయి ఎందుకెళుతుంది? రాసారుగా, గుండాలని! వాళ్ళే లాక్కెల్లి వుంటారు’’ ప్రియ అంది.

అంతా కీర్తి నవ్వు మొహాన్ని, చలాకీతనాన్ని గుర్తుచేసుకుని చాలాసేపు బాధపడ్డాడు.

‘‘నువ్వు జాగ్రత్తగా వుండు తల్లీ! ఎటూ ఎవరితో, ఎవరినీ నమ్మి పోకు! అక్కడ పని పూర్తయిపోగానే సరాసరి ఇంటికే వచ్చేస్తూండు’’ తల్లి హెచ్చరించింది.

ఈ వార్త వినీ తల్లి భయపడి "నీకా పాడు ఉద్యోగం వద్దే, మానెయ్!" అంటుందేమో అనుకుంది ప్రియ. ఆలాచేస్తేనైనా ఆదిత్య తనకు దక్కుతాడని, మరో ఉద్యోగమే పోనీ తను వెతుక్కోవచ్చని! కానీ తల్లి అలా అనలేదు సరికదా జాగ్రత్తలు చెప్పింది అంతే! ఇంటి పరిస్థితి అలాంటిది మరి! ప్రియకు మనసంతా వికలమైంది. అనుక్షణం కీర్తే గుర్తుకొస్తున్నది. ఏమైందో! ఎందుకలా జరిగిందో, కీర్తి ఇంటికి వెళ్తేసరి ఏమైనా తెలుస్తుందేమో అనుకుంది ప్రియ. తల్లితో అదేమాట అంతే. "నీకేందుకే దానిగోల? పోలీసు కేసులో మనమెందుకు ఇరుక్కోవడం. పోయి నీ పని చూసుకో. అసలే నీది కొత్త ఉద్యోగం కూడా!" అంది రాజేశ్వరి.

ప్రియ మౌనంగా తయారై భోంచేసి బయలుదేరింది.

ప్రియ స్టూడియోకి వచ్చింది. ఆమె కోసమే ఎదరు చూస్తున్నట్లుగా సూర్య, రమేష్, మరి కొందరు నిల్చుని ఉన్నారు.

ప్రియ రాగానే. "పేపర్‌లో న్యూస్ చూసావా ప్రియా?" అన్నాడు సూర్య.

"చూసాను సార్! చాలా బాధనిపించింది! కీర్తి మనకిక లేదు. అన్న నిజాన్ని భరించలేకుండా ఉన్నాను! అసలిదంతా ఎలా జరిగిందో?" అంది బాధగా,..

"అంధుకే, అది తెలుసుకుండటాదమనే కీర్తి యింటికి బయలుదేరుతున్నాం. ఎలాగూ నువ్వూ వచ్చే టై అయిదికదా. అందరం కలిసే పోదామని ఆగాం! బయలుదేరుదామా?" అంటూ అడిగాడు సూర్య.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 2 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**14**

***"సరే సార్... మీ యిష్టం..." అంది ప్రియ- అందరూ కలిసి వ్యాన్‌లో బయలుదేరారు. మరి కాస్సేపట్లో కీర్తి యింటికి చేరారు.***

***కీర్తి తల్లిని పరామర్శించారు ఒక్కొక్కరే. ప్రియని చూడగానే ఆమె బావురుమంది.***

***"ఎలా జరిగింది మేడమ్?" సూర్య అడిగాడు.***

***"నేను ఊళ్ళో లేను సమయానికి...! పోలీసులు కబురు చేస్తే కిందటి రాత్రే పరిగెత్తుకుని వచ్చాను. అయ్యో నా చిట్టితల్లీ..." అని వలవల ఏడ్చింది శాంతి.***

"ఈ రోజు పేపర్‌లో చూసే వరకు మాకు తెలీలేదు విషయం! అప్పట్నుంచి అంతా షాక్‌లోనే ఉన్నాం" అంది ప్రియ ఆమెను దగ్గరికి తీసుకుని ఓదారుస్తూ.

"పోలీసులు ఏమంటున్నారు మేడమ్?" రమేష్ అడిగాడు శాంతి కాస్త తేరుకున్నాక.

జరిగిందేమిటో శాంతికీ సరిగా తెలియదు. పోలీసులూ ఎక్కువ వివరాలు చెప్పలేదట. ఊరి బయట పొదల దగ్గర కీర్తి శవాన్ని చూసి ఎవరో ఫోన్ చేస్తే పోలీసులు వెళ్ళారట. పోస్టమార్టమ్‌లో అత్యాచారం జరిగినట్లు నిర్ధారణ అయిందట. పైగా అది సామూహిక అత్యాచారమట. ఒంటిమీద గాయాలు ఉన్నాయట. కడుపులో విషమూ కనిపించిందట. దీన్ని బట్టి అత్యాచారం చేసినవాళ్ళే ఆమెను చంపారో, అత్యాచారం తరువాత ఆమె ఆత్మహత్య చేసుకుందో ఖచ్చిత,గా చెప్పలేకపోతున్నారట. దర్యాప్తు గట్టిగా చేస్తున్నారట. అదీ శాంతికి తెలిసిన సమాచారం.

ఆ సంగతులు కష్టం మీద చెబుతూనే.

"అయ్యో! బంగారంలాంటి పిల్ల! నిలువునా పొట్టన పెట్టుకున్నారు. నా బిడ్డ ఎవరికి అపకారం చేసింది? నా కీర్తి నాకు లేదు. మళ్ళీ రాదు." అంటూ బోరుమని ఏడ్చింది శాంతి.

అందరూ ఆమెని ఓదార్చడానికి ప్రయత్నించారు. ఆమె పక్కనే కీర్తి తండ్రి శ్రీనివాస్, కీర్తి తమ్ముడు రాజు కూడా ఉన్నారు. వాళ్ళూ కదిలిస్తే చాలు ఏడ్చేస్తునానఅ. కాసేపాగి.

“మీరెవరినయినా అనుమానిస్తున్నారా మేడమ్? కీర్తికి శత్రువులెవరైనా ఉన్నారా?” అడిగాడు సూర్య.

“ఇదేమాట పోలీసులూ అడిగారు...”

“మీరే మన్నారు మేడమ్?” రమేష్ అన్నాడు.

“ఎవరూ లేరు! అది అదరితో స్నేహంగా ఉంటుంది. ఎవరితో విరోధం పెట్టుకునే తత్వం కాదు దానిది. అందుకే నేను ఎవరినీ అనుమానించలేకపోతున్నాను” అంది శాంతి గధ్గత స్వరంతో.

“నిజమే! తాను చాలా కలివిడి మనిషి! భలే చలాకీ పిల్ల! గలగలా నవ్వుతూ నవ్విస్తూ తిరిగేది” అన్నాడు సూర్య.

“అవును... దానికా స్వేచ్ఛ ఇవ్వటమే నేను చేసిన తప్పేమో! అందువల్లే అది నాకు కాకుండా పోయిందేమో!” అంది శాంతి బేలగా.

“ఊర్కో శాంతీ... ఏడవకు.. మనం ఎంత ఏడ్చినా పోయిన మనమ్మాయి తిరిగి రాదుకదా! పిల్లల పట్ల అశ్రద్ధ చూపిస్తూ గాలికి వదిలేస్తే ఏ తల్లిదండ్రులకయినా ఏదోనాడు ఇలాంటి శాస్తే జరుగుతుంది ఏం చేస్తాం. అనుభవించాల్సిందే” అంటూ కీర్తి తండ్రి ఓదార్చాడు.

మరి కాస్సేపు సూర్యా, ప్రియ, రమేష్ మిగతా వారు అక్కడ ఉండీ, తిరిగి బయలుదేరారు స్టూడియోకి.

* * *

సాయంత్రం ఇంటికి వచ్చిన ప్రియ. జరిగిందంతా తల్లికి చెప్పింది. ఆమె విని కీర్తి పోయినందుకు బాధపడటం కన్నా, కూతురి మనసు ఎక్కడ బెదిరిపోతుందోనని భయపడింది. ఆమె భయపడుతున్నట్లుగానే ప్రియ నోటి నుండీ అలాంటి మాటలే వచ్చాయి.

“అమ్మా.. టీవీ, సినిమాలు, వీటిలో పనిచేసే వారంటే అందరికీ లోకువా, చులకనగా ఉంటుందట! ఎవరికీ మంచి అభిప్రాయం ఉండదట! కీర్తి సంగతి చూవాక నాకు ఈ ఫీల్డులో పని చేయాలని లేదమ్మా” అంది దిగులుగా.

రాజేశ్వరి తెల్లబోయింది. "అదేమిటే? అలా ఎందుకనుకుంటావ్! నిక్షేపంలాంం పిల్లవి. నిన్ను ఎవరేం అంటారే? కీర్తికి నీకు పోలికేమిటి? ఎవడంటాడో నా ముందు అనమను. చెప్పిచ్చుకు కొడతాను" అంది ఆవేశంగా.

నువ్వేమన్నా చెప్పు, సినిమాలు, టీవీల్లో కనిపించే వాళ్ళంటే అందరికీ అలుసమ్మా! వాళ్ళేదో తిరుగుబోతులని, మడి కట్టుకొని కూర్చునే వాళ్ళయితే ఈ ఫీల్డులోకి ఎందుకు వస్తారని ప్రతి వెధవా అనేవాడే" అంది ప్రియ.

"ఆడదానిని చూస్తే ఏ మగాడికయినా లోకువేనే! అది ఏ ఫీల్డయితేనేం? ఏ ప్రొఫెషన్ అయితేనేం? ఆఖరికి, ఒక్కోసారి గడపదాటని, ఇంటి ఇల్లాలికి సైతం ఇలాంటి ఘోరాలు జరగడం వినలేదా, చూడలేదా? అందుకే ఆడదానికి ఎప్పుడూ తనను తాను రక్షించుకునే ధైర్యం ఉండాలి. భయం, పిరికితనం పనికిరాదు. అలా భయపడ్తూ ఎన్నాళ్ళు గపడగలం?" అంది రాజేశ్వరి ప్రియకి ధైర్యం నూరిపోస్తూ.

"నేను అనవసరంగా టీ.వీ. స్టేషన్‌లో, ఆ ఫీల్డులో, చేరానా? ఇప్పటికే జనాలు గుర్తుపడ్తున్నారు! అదిగోరా ప్రియ యాంకర్! అంటున్నారు కొందరు. నేను వినీ విననట్లుగా వెళ్ళిపోతున్నాను" అంది ప్రియ.

"మంచిగా చేస్తున్నావ్... అలాగే చెయ్యి.. లే.. ఫ్రెష్ అవ్వు... " అంటూ లేచి వెళ్ళింది రాజేశ్వరి.

* * *

హాల్లో కూర్చుని ఆదిత్య చెల్లెలు రవళి, తమ్ముడు రాము, ఇద్దరు కలిసి టీవీ చూస్తున్నారు. రాము అరిచాడు గట్టిగా.

"అక్కా, ఆ అమ్మాయి చూడు! ఎంత అందంగా ఉందో! కొత్తగా వచ్చిన యాంకర్‌లా ఉంది. చక్కగా చదువుతోంది కదూ? ఇందాకా వేసిన, రెండు పాటలూ, కూడా చాలా మంచివి సెలక్షన్ చేసి మరీ వేసినట్లుంది... ఒకటి "ప్రేమించుకుందాం రా", రెండోది "నిన్నే పెళ్ళాడతా" అదిగో అదిగో ఆ మూడోది కూడా, చూడు నిన్నే ప్రేమిస్తాను" సినిమాలోది వేస్తోంది. అంటే, ఎవరికో టీవీ ద్వారా హింట్ ఇస్తున్నట్లుగా మరీ వేస్తోంది భలేగా... హీహీహీ.." అంటూ పెద్దగా నవ్వుతుంటే..

"అయితే ఆగు... టీవీ కట్టేయకు ఆ అమ్మాయి పేరేమిటో చూద్దాం మనిషి బాగానే ఉంది అది రవళి.

పక్క దగిలో ఉన్న ఆదిత్య వీరి మాటలు విని అటుకేసి వచ్చాడు. అంతలో యాంకర్ లైన్‌లోకి వచ్చింది పాట పూర్తయి. షాక్ తిన్నాడు ఆదిత్య! ''ప్రియా, నువ్వా!'' అని పైకే అనేసాడు.

''ఇంకా పేరు రాలేదు కదా, ఆమె పేరు ప్రియ అనీ నీకెలా తెలుసు అన్నయ్యా...?'' అంటూండగానే యాంకర్ బొమ్మ కింద ప్రియ అని వేశారు. ఆదిత్య అసలే కంగారులో ఉన్నడు. అప్పుడే తమ్ముడూ, చెల్లీ ''ఆ అమ్మాయి నీకు తెలుసా అన్నయ్యా!'' ఎవరామె? నీ గర్ల్‌ఫ్రెండ్ కాదుకదా కొంపముంచీ?'' అంటూ ఎడాపెడా ప్రశ్నలు వేసేసరికి ఆదిత్యకి కోపం వచ్చింది. నిజానికి ఆ కోపం, కసి, ప్రియమీద! ఆమె తన మాట వినలేదని! ఆకోపం వాళ్ళ మీద చూపించాడు.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 3 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

## 15

***"మీకేమయినా బుద్ధుందా? ఆమె నా గర్ల్‌ఫ్రెండ్ ఏమిటి? మా కాలేజీలో చదివేది! ఉద్యోగం, పై చదువుకోసం ఫారిన్ పోతానన్న అమ్మాయి ఇదేమిటా ఇక్కడే ఉంది? పైగా యాంకరింగ్ చేస్తోందేమిటీ అని నేను ఆశ్చర్యపోతుంటే ఫ్రెండా గిండా, వెధవ ప్రశ్నలూ మీరూను. ఇంటర్ ఫస్టియర్ కొచ్చావు రవళీ, నీకు బుద్ధిలేదూ, టెన్త్ క్లాస్లుకొచ్చాడు వాడికీ బుద్ధిలేదు. చదువుకోకుండా టీవీలు చూస్తూ కూర్చోవటం, కాకుండా అందరి అందచందాలను వర్ణిస్తూ వెకిలి మాటలు మీరూను... చదువుకోండి పోయి టీవీ కట్టేసి..." అంటూ అరిచాడు.***

"మధ్య మామీద ఎందుకు కోపం? ఆ అమ్మాయి పేరు టక్కుమని చెప్పంగానే నీకు తెలుసా అన్నాము. ఈ కాలం పిల్లలు లవ్వులు చేసుకుంటున్నారు కాబట్టి అడిగాం... తప్పా?" అంటూ రాము అడిగేసరికి, అదిత్యకి మరింత కోపం వచ్చి రెండు తగిలించి ఛానల్ మార్చాడు కోపంగా! ఆ ఛానల్ కూడా ప్రియే కనిపించింది. 'కాలేజీ క్యాంపస్' ప్రోగ్రామ్‌లో స్టూడెంట్స్‌ని ఇంటర్వ్యూ చేస్తోంది కాలేజీ ఆవరణలో! మరింత విస్తుపోయాడు ఆదిత్య. మళ్ళీ మార్చాడు ఛానల్! మళ్ళీ ప్రియే! మోడలింగ్‌లో కనిపించింది. ఓ ప్రముఖ శారీ సంస్థ వారి అడ్వర్‌టైజ్‌మెంట్ అది! అందులో శారీ అటూ ఇటూ తిప్పుతూ ఓ అందమైన మోడల్‌గా చేస్తోంది మహాస్టయిల్‌గా. అంతే! రిమోట్‌తో ఠక్కుమని టివీ కట్టేసి.. "పెట్టారో చంపేస్తాను" అన్నాడు. అంతలో తండ్రి చలపతి వచ్చాడు.

"ఏమిట్రా ఆ గోల? ఒకరినొకరు చిన్నపిల్లల్లా కొట్టుకు చస్తున్నారా? సిగ్గులేదూ?" అన్నాడు లోపలి నుంచి తల్లి వనజ వచీ.. "అలా తిట్టండి వాళ్ళని.. ఇందాకట్నించి లోపల వంట చేసుకుంటూ వింటూనే ఉన్నాను. ఒకరు టీవీ పెట్టా... మరొకరు కట్టేయ.. మధ్యలో వీడొచ్చి పెద్దరికం వలకబోస్తూ ఆ చిన్నాడిని కొట్టడం. దీన్ని తిట్టడం, ఏడుపులూ, పెడబొబ్బలూ - మధ్య వచ్చిన ఎవరికోసమో వీళ్ళు ఇక్కడ గొడవ..." అంటూ భర్తకి ఫిర్యాదు చేసింది.

రాము జరిగింది చెప్పాడు. వాడి పెద్దకబుర్లకి వాడినీ తిట్టీ చలపతి. "ఏరా ఆదిత్యా! ఆ అమ్మాయి నీకు తెలుసా?" అంటూ అడిగాడు. "అవును, మా క్లాస్‌మేట్.. చాలా మంచిది! గౌరవనీయమైన కుటుంబంలో కట్టుదిట్టాలతో పెరిగిన అమ్మాయి" అంటూ సమయం వచ్చింది కదాని, కుటుంబం గురించీ కూడా చెప్పాడు.

‘‘ఏదీ టీవీ పెట్టు చూద్దాం...’’ అంటుండగానే రవళి టీవీ ఆన్ చేసింది. కాలేజీ ప్రోగ్రామ్ యింకా రన్ అవుతోంది. అది ఓ నిమిషంపాటు చూసి. ‘‘చూస్తే తెలుస్తోంది. ఎంతటి గౌరవనీయమైన కుటుంబంలో ఎన్ని కట్టుదిట్టాలతో ఉంటోందో? కుట్టుబాట్లతో పెంచే ఏ తల్లిదండ్రులూ ఇలా ఆడ పిల్లల్ని టీవీలకు, సినిమాలకు తైతక్కలాడమని పంపించరు. ఇలాంటి వాళ్ళంటే నాకు అసహ్యం! దానిన చూసేదేమిటి... పోయి చదువుకోండి... అంటూ గదమాయించగానే ఎక్కం వారక్కడికి వారు వెళ్ళిపోయారు.

ఆదిత్య - తను తెరిచిమవపెట్టి ఉంచుకున్న బుక్ మూసి ఉండటం చూసి అవాక్కయిపోయాడు. ఇంతలావు బైండిగ్ బుక్ గాలికి మూసుకోదు. అంతలా గాలివచ్చే గది కాదు తనది. ఫ్యాన్ కూడా ఆఫ్ చేసే తను హాల్లోకి వచ్చాడాయే! అందుకని అది మూసి ఉండటం చూసి కంగారుగా తెరిచి చూసుకున్నాడు.

అందులో ప్రియ ఫోటో ఉండాలి. వెనక ‘ఐ లవ్ యూ ఆదిత్య’ అని రాసి ఇచ్చింది కాలేజి ఎగ్జామ్స్ అయిన చివరి రోజు! కర్మకాలి అది కనుక నాన్న చూడలేదు కదా! అమ్మో ఇంకేమయినా ఉందా?’’ అనుకుంటూ ఒకసారి కాదు వందసార్లు పుస్తకమంతా పేజీ పేజీ వెతికాడు. అయినా ప్రియ ఫోటో కనిపించలేదు. కంగారు పడ్డాడు. ముఖం నిండా చెమటలు పోసాయి. కింద పడిందేమో అని కిందంతా వెతికేడు అయినా ఎక్కడా దొరకలేదు. మెల్లగా చెల్లెల్నీ తమ్ముడ్నీ కలిసి అడిగాడు! వాళ్ళు తమకు తెలియదు. తీయలేదంటూ చెప్పారు! మళ్ళీ అడిగారు!.. ఫోటో వరకు వచ్చిందంటే లవ్వు కాదా?’’ అంటూ ఇద్దర్నీ కోపంగా చూసీ బయటికి వచ్చేసాడు.

సరిగ్గా అప్పుడే తండ్రి పిలచాడు. లోపలికి వెళ్ళీ వెళ్ళడమే తన చేతిలోని ప్రియ ఫోటో చూపించాడు. ‘‘దీనికోసమేనా వెతుకుతున్నావు? వాళ్ళని కొడుతున్నావు! ‘లవ్వా’ అంటూ పసివాళ్ళు అడిగితే అరుస్తూ కొడుతున్నావు!’’ ఇప్పుడు నేనడుగుతున్నాను చెప్పు! ఎవరీ అమ్మాయి...?’’ ఆదిత్యకి కాళ్ళూ చేతులూ వణకసాగాయి. నోట మాట రాలేదు.

* * *

ఆదిత్యకి ప్రియ రాత్రి ఫోన్ చేసింది. అతని నుంచి మంచి రెస్పాన్స్ రాలేదు. అయినా తనే అంది.

‘‘ఆదిత్యా కోపం వచ్చిందా నా మీద?’’ అంటూ.

‘‘అసలు విషయం చెప్పు, నస పెట్టకు!’’ అన్నాడు చిరాగ్గా.

‘‘పేపర్ చూసావా? పాపం కీర్తి...’’ అంది జాలిపడ్తూ.

‘‘అంతే, ఎగిరి ఎగిరి పడే ఏ విస్తరాకయినా చిరగక తప్పదు! కీర్తి బతుకు అంతే అయింది!’’ ముభావంగా అన్నాడు.

‘‘నీకు బాధగా లేదా. కీర్తి అన్యాయంగా బలైపోయినందుకు?’’

‘‘బాధ ఉంది. పాపం ఆడపిల్ల అలా బలైపోయిందే అని. కాని జాలి మాత్రం లేదు. రేపు నువ్వయినా, మరొకరయినా, అలాంటి ఫీల్డుల్లో ఉంటే ఎవరో ఒకరు కన్నేసో, కక్షకట్టో, ఇలాంటి పనే చేయక చులకన భావమే తప్ప, మంచి అభిప్రాయం ఉండదనీ?’’ నిక్కచ్చిగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు ఆదిత్య.

‘‘అయితే ఏమంటావ్? టీవీల్లో సినిమాల్లో పనిచేసే వారంతా చెడ్డవారనో, చెడిపోయినవారనో, చెడిపోయే వారనోనా నీ ఉద్దేశం? అంత అసహ్యంగా కనిపిస్తున్నామా మేము నీ కంటికి?’’

‘‘అది నా ఉద్దేశ్యమే కాదు, అందరిదీను... అని నీఅ లక్ష సార్లు చెప్పాను.

‘‘అంటే నీ ఉద్దేశÊం?’’

‘‘ప్రత్యేకంగా ఏముంటుంది? నీకు కీర్తికి పట్టిన గతే పట్టకుండా ఇప్పటికయినా కళ్ళు తెరుచుకుని బయటకు రా’’, హెచ్చరికగా అన్నాడు ఆదిత్య.

‘‘నేను రాను.. రాలేను... నాకీ ఉద్యోగం తప్పదు!’’ ఖచ్చితంగా చెప్పింది ప్రియ.

‘‘బాండ్ రాసావా అలాగనీ ఎన్నాళ్ళకీ? ఎన్నేళ్ళకీ?’’

‘‘ఇంటి పరిస్థితులు చక్కబడేవరకు!’’

‘‘ఈ మధ్యకాలంలో, సినిమా, టీవీల్లో పనిచేసేవారే చాలా మంది ఏదో విధంగా ఎక్కడో అక్కడ బలైపోతున్నారు. వారిని చూసి జాలిపడేవారు లేరు. ఆఖరికి పోలీసు కేసులూ నిలవడం లేదు. ఎవరికీ శిక్ష కూళిడా పడటం లేదు. ఈనాడు నిన్ను ప్రోత్సహించిన మీ యింటివాళ్ళే, రేపు ఏదన్నా జరగరానిది జరిగితే నీ ముఖం కూడా చూడరు. అందుకే హెచ్చరిస్తున్నా. నిన్ను మనసారా ప్రేమించాను కాబట్టి ఆ కీర్తి బతుకుని చూసయినా బుద్ధి తెచ్చుకునీ మీ వాళ్ళకు నచ్చజెప్పి, ఆ రంగం నుంచి బయటికి రా...’’ అంటూ ఆదిత్య ఆవేశంగా చెప్పుకుపోయాడు.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 4 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

**16**

*"అయిందా నీ స్పీచ్? నా బాగు చూసే నీకు కుళ్ళు! అందుకే ఇలా మాట్లాడుతున్నావు!"*

*"అయితే నీ ఖర్మ... అనుభవించు..."*

*"నీకన్నా ఆ సూర్యగారు నయం! ధైర్యం నూరిపోస్తున్నారు. నా మంచీ, నా బాగుకోరుతూ సహాయం చేస్తున్నారు! ప్రేమ, దోమ అంటూ నువ్వు మాత్రం నన్ను కుంగదీయాలని చూస్తున్నావ్.." అంది ప్రియ చిరాగ్గా.*

*"అయితే - ఆ సూర్యనే నమ్ముకో..." అంటూ కోపంగా ఫోన్ పెట్టేసాడు ఆదిత్య.*

అందుకే నాన్న టీవీ ముందు అంతలా రెచ్చిపోతూ, చిందులేస్తూ మాట్లాడాడు. ఆ ఫోటో నాన్న చేతికెలా వచ్చిందీ? కిందపడిందా? పుస్తకం తెరిచి నాన్నే తీసుకున్నాడా? అని ఆదిత్య కంగాపడుతుంటే.

"ఏమిటి నీ ఆలోచన? ఈ ఫోటో నా చేతికి ఎలా వచ్చిందనా? ఆ మాట నన్నే సూటిగా అడగవచ్చుకదా! నువ్వు ఆ మంచంమీద బుక్ తిరగేస్తూ, ఆదరాబాదరాగా పరుగెత్తుకొచ్చావు చూడు.. అప్పుడు ఈ ఫోటో కిందపడింది. అది నువ్వు చూసుకోలేదు. నేను చూసాను. తీసాను నాకంతా అర్థమైపోయింది. నీకూ ఆ పిల్లకి మధ్య వ్యవహారం చాలా దూరం వెళ్ళినట్టుంది. అలా వెర్రిచూపులు చూడకు. టీవీలో రంగులేసుకు తిరిగే అమ్మాయిలు నాకు యిష్టంలేదు. నా సంగతి తెలుసా? ఒకటే మాట. ఆ పిల్లలని మర్చిపోయి బుద్ధిగా తగలడు. దట్సాల్..." అంటూ విసవిసా బయటికి వెళ్ళిపోయాడు. ఆదిత్య నోట ఒక్కమాట కూడా రాలేదు.

* * *

రాత్రి పదిగంటల వేళ ప్రియకి ఫోన్ చేశాడు ఆదిత్య! గొంతు వినీ గుర్తుపట్టి "హాయ్ అదీ" అంది. "ఫరాలేదే నన్ను గుర్తుపట్టావ్! అన్నాడు నిష్ఠూరంగా.

"అదేం మాటలు. అలా అంటున్నావ్!" అంది

"లేకుంటే ఏమిటీ? ఇన్నేళ్ళ మన స్నేహాన్నీ, నన్నూ కూడా వదిలేసుకుని, టీవీలోకెళ్ళి చేరిపోయావ్!"

‘‘అదేమైనా తప్పపనా?’’ అడిగింది సూటిగా.

‘‘తప్పో వప్పో నాకు తెలీదు! అయితే చాలా మందికి ఆ ఫీల్డులో వున్న వాళ్ళంటే చిన్నచూపు. అలాంటి వారిలో మా నాన్న ఒకడు. మావాళ్ళు నిన్ను క్యాంపస్ ప్రోగ్రామ్‌లో చూసారు. ఛీ ఛీ అనుకున్నారు. దొమ్మరసానిలా ఆ డ్రస్సేమిటి? ఎందుకలా గొంతు చించుకుంటూ బాయిస్‌మీద పడ్తూ అరుస్తున్నావ్. నీవు అలా ఆరుబయట ఎగురుతూ గంతులేస్తూ ప్రోగ్రామ్ చెయ్యడం ఏమీ బాగోలేదు. చాలా వల్గర్‌గా వుంది. దాన్ని మా నాన్న చూసాడు. అంతకన్నా ముందు నీ ఫోటో, ఫోటో వెనక నీ రాత చూసి వచ్చాడు ఆ మంటతోనే నువ్వో యాంకర్‌వని తెలియడంతో నన్ను నిన్నూ నానా మాటలూ అన్నాడు! మన రెండు కుటుంబాలూ ఓ పద్ధతిలో నడిచినవి. ఎంచక్కా చదువైపోయింది. పెద్దలను కలిసి మంచితనంతో మన పెళ్ళి కానిచ్చుకుందాం అని అనుకునే సమయంలో నీకీ పాడుబుద్ధి కలిగింది’’ అంటూంటే.

‘‘అందుకని నీకు ఈర్ష్యగా వుందా? వెదవ పెళ్ళి, ఎప్పుడేనా అవుతుందీ. చేసుకోనూవచ్చు! కానీ అదృష్టం, అవకాశం, కలిసిరావద్దూ? అది నాకు వచ్చిందనీ నీకు కుళ్ళు!’’ అంది.

‘‘నీ నిర్ణయం మనల్ని వేరుచేసింది. నువ్వు నాకు, నచ్చినా, మా వాళ్ళకు నచ్చద్దూ? వాళ్ళు మెచ్చని అమ్మాయిని కోడలిగా అంగీకరిస్తారా? అందుకనీ, ఇప్పటికైనా మించిపోయింది లేదు. అది వదిలేసి వచ్చేయ్!’’ అన్నాడు.

‘‘ఓ పని చెయ్యి, నీవే మీ వాళ్ళను వదిలేసి వచ్చేయ్. హాయిగా పెళ్ళిచేసుకుందాం... నీకూ అక్కడే ఏదో ఒక జాబ్ సూర్యగారిని అడిగీ ఇప్పిస్తా...’’

‘‘ఎవడా సూర్య? నిన్ను ట్రాప్ చేసాడు! నిన్ను వుంచుకున్నాడా, వుంచుకుంటాడా ఆ రాస్కెల్... నాకు అసలు ఆ రంగమే ఇష్టంలేదు. అసహ్యం అంటూంటే - నాకూ ఉద్యోగం ఇప్పిస్తానంటావేమిటి? నువ్వే మానెయ్!’’ కోపంగా అన్నాడు.

ఆదిత్య మాటలకు ప్రియకు అరికాలిమంట నెత్తికెక్కింది.

‘‘పిచ్చిగా మాట్లాడకు, నేను మానను.. మానే పరిస్థితిలో లేను.. మా యింటికి ప్రస్తుతం ఆధారం నేనే! నాన్న డబ్బు బ్యాంకు దివాలాతో పోయింది. పెన్షన్ సరిపోదు. తమ్ముడు, చెల్లీ చదువులకున్నారు. ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో కూరుకుపోయాము. అందుకని వేరే దారిలేక నేనీ పనిలో చేరాను. మా వాళ్ళకు లేని అభ్యంతరం నీకేమిటి, మీ నాన్నకేమిటీ, మధ్యన! సినీ-టీవీ రంగాల్లో పనిచేసినంత మాత్రాన అందులో వున్నవారంతా చెడిపోయినట్లేనా?’’ అని కడిగేసింది. ఆమె విసురుచూసి ఆదిత్య కాస్త తగ్గాడు.

‘‘ఈరోజు మీ వాళ్ళ ఇబ్బంది గురించీ, నీవు ఆలోచిస్తే, రేపు నీవు ఇబ్బందిపడతావు. వాళ్ళు డబ్బు సుఖం మరిగి ఇంక నీకు పెళ్ళే చేయరు. ఈలోగా నా పెళ్ళి మానన్న జరిపించేస్తాడు. నువ్వు ఆ తర్వాత ఏడుస్తూ కూర్చోటం తప్ప ఏమీ చేయలేవు.. నా మాట విను.. చిలక్కి చెప్పినట్లు చెప్తున్నాను. నువ్వు మరో ఉద్యోగంలో చేరు, కావాలంటే నేను మా నాన్నని ఒప్పిస్తాను! నువ్వంటే నాకు చాలా యిష్టం. నువ్వ నా ప్రాణం! తెలుసా! ప్లీజ్!’’ అన్నాడు.

ప్రియకు చిరాకు ఇంకా తగ్గలేదు.

‘‘నీ గురించీ నాకు అంతా అర్థమైంది’’ అంది ప్రియ.

‘‘అర్థమైందా! ఏమనీ?’’

‘‘నీవో కుళ్ళుబోతువాడివనీ! నా ఉద్యోగం నా స్టాటస్ చూసీ ఏడుస్తున్నావనీ..’’ అంది.

‘‘అదికాదు ప్రియా.. అలా అపార్థం చేసుకోకు! సరే, నా ప్రేమ నిజమైనదని రుజువుచేయటం కోసం నేను అసలు పెళ్ళే చేసుకోను... నువ్వు లేని నాకు ఎవరూ వద్దు... సరేనా? ఏనాటికైనా నేను నీకు జ్ఞాపకం వస్తే నేను నీకు కావాలీ అనిపిస్తే నా దగ్గరకి వచ్చేయ్.. నీ కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తుంటా అంటూంటే.. ప్రియ మాట్లాడకుండా ఫోన్ పెట్టేసింది.

పడుకున్నా నిదురరావటంలేదు. ఏమిటీ ఇతని ధోరణి... ఇలా చంపుకు తింటున్నాడు. ఇంత జెలసీ ఫీలవుతున్నాడు. ఛఛ, ఈ మగాళ్ళంతా ఇంతే! ఆడది బాగుపడితే, పేరు, హొదా సంపాదిస్తే ఓర్వలేరు. కుళ్ళి కుళ్ళి ఏడుస్తారు. శాడిజం చూపిస్తారు. ఇతనికన్నా ఆ సూర్య బెటర్! మంచి హొదా, పొజిషన్, లైఫ్ కల్గించాడు. ఎటువంటి వికారపు అలవాట్లూ లేవు’’ అనుకుంటూ లైటాప్ చేసి పడుకుంది.

* * *

మర్నాడు స్టూడియోలో ప్రియ మామూలుగా తిరగలేకపోయింది. డల్‌గా వుంటే సూర్య వచ్చి కారణం అడిగాడు. ప్రియ దాచుకోకుండా జరిగింది చెప్పింది. అంతా విని.

‘‘అలాంటి వాడిని ప్రియుడు, ప్రేమికుడు అని ఎలా అనగలుగుతున్నావు? నీ మాటలు విన్నాక, అతనో కుళ్ళు మనస్తత్వంగల శాడిస్టులా అనిపిస్తున్నాడు. రేపు పెళ్ళి చేసుకన్నా ఇలాగే నిన్ను రాచీ రంపాన పెడతాడు. ఎందుకంటే అతనికిష్టంలేని ఫీల్డులో చేరావు. ఇక్కడ ఏం జరగకున్నా నీవు ఏదో జరిగిందనే అంటాడు. నువ్వు పాడైన దానివంటాడు. అందరితో తిరిగావు, అందరితో కులికావు అంటూ నరకం చూపిస్తాడు.

పెళ్ళికాకుండానే అతని మెంటాలిటీ తెలుస్తోందికదా, నీకు  మీవాళ్ళ పూర్తి సపోర్టు వుంది. ఆర్థికంగా బాగా ఆదుకోగలవు. వాళ్ళని ముందు నీపై ఆదారపడినవాళ్ళ బతుకుల గురించీ ఆలోచించు! ఆ తర్వాత, పెళ్ళి గురించి ఆలోచిద్దువుగాని... ముందు, నాలుగు డబ్బులు సంపాదించుకో'' అంటూ సూర్య హితవుచెప్పాడు.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 5 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**17**

***ఆ మాటలు ప్రియకి బాగా నచ్చాయి. ఇంక ఆదిత్యని మర్చిపోవాలనీ నిశ్చయించుకుంది. అలా ఓ నిర్ణయానికి వచ్చాక ప్రియలో మళ్ళీ ఉత్సాహం వచ్చింది. తన ప్రోగ్రామ్స్‌కి ఆనందంగా కలిదిలింది. సూర్యని మనసులో బాగా మెచ్చుకుంది. మంచి వ్యక్తి - మంచి సలహాదారుడు - ఉపకారబుద్ధికలవాడు - తనకి ప్రోగ్రామ్స్‌మీద ప్రోగ్రామ్స్ ఇస్తూ బాగా హెల్ప్ చేస్తున్నాడు. ఆలోచించేకొద్దీ సూర్య ఆమెకు మహా నచ్చేవాడు.***

సాయంత్రం ఇంటికి రాగానే ప్రియకి.. తల్లి ఓ లెటర్ పట్టుకొచ్చి యిచ్చింది. అది ప్రియ తెరవబోతుంటే.

"ముందు కాఫీ, టిపిన్‌లు కానీయమ్మా.. ఆతర్వాత ఆ ఉత్తరం చదువుకుందుగానీ..." అంది తల్లి. ప్రియ నవ్వి.

"సరే పెట్టు... ఆ తర్వాతే తీరిగ్గా ఆ ఉత్తరం చదువుకుంటాను. ఎవరో నా కాలేజీ ఫ్రెండ్స్ అయివుంటారు!" అంటూ పక్కన పెట్టేసింది.

కాఫీ టిఫిన్‌లు అయ్యాక, ఆ ఉత్తరం తీసుకుని, తీరుబడిగా గదిలోకి వెళ్ళింది ప్రియ. మంచంమీద పడుకునీ లెటర్ ఓపెన్ చేసింది. ఉత్తరం చూడగానే గుండె జల్లుమంది. అది కీర్తిరాసిన లెటర్.

"ప్రియమైన ప్రియకు. నీ కీర్తి వ్రాయునది" అన్న ఓపెనింగు చూడగానే ప్రియ వణికే చేతులతో టక్కుమనీ లేచి కూర్చుంది మంచంమీద.

"ఆశ్చర్యపోతున్నావుకదూ? ఇదే నేను నీకు రాసే ఫస్ట్ అండ్ లాస్ట్ లెటర్. ఎందుకంటే ఇది రాశాక నేను బతికుండను. అవును ప్రియా. నేను చచ్చిపోవాలని నిర్ణయించుకన్నాను. పోయేముంధు నీకు లెటర్ రాసి పోస్టు చేస్తున్నా. ఈ లెటర్ నీకు అందేసరికి ఈ కీర్తి కీర్తిశేషురాలై వుంటుంది. సరే, విషయానికొద్దాం! నవ్వుతూ చలాకీగా తిరిగే ఈ డోంట్‌కేర్ కీర్తి ప్రాణం ఎందుకు తీసుకుందో నీకు తెలిసిరావాలి.

పోలీసు యాదగిరిగాడు తెలుసుగా? అదే ఆరోజు పార్కులో మనల్ని సతాయించినాడు, నన్ను రెండు వేలు తెమ్మనీ, లేదంటే వ్యభిచారం కేసు బుక్

చేస్తానంటూ, మా కాలేజీలో స్టూడియోలో, పరువు తీస్తానంటూ కొట్టుకుంటూ రోడ్డుమీద నడిపించుకుంటూ, తీసుకెళ్తానంటే రెండువేలు బయపడీ ఇవ్వడానికి అతను రమ్మన్న చోటుకి ఇవాళ సాయంత్రం వెళ్ళాను! తీరా అక్కడికెళ్ళక, నాకు డబ్బు వద్దు, నువ్వేకావాలి అంటో వాడు, మరో నలుగురు గూండాలు కలిసి నన్ను నోరుమూసి బలవంతంగా ఊరిబయటికి ఎత్తుకుపోయి దారుణంగా రేప్ చేశారు. ఐదుగురూ కలిసి నన్ను నానా హింసా పెట్టి పశువుల్లా వాడుకున్నారు. ఆ నరకం తల్చుకుంటేనే ఏడుపొస్తుంది. ఒళ్ళు హూనం చేసి వాళ్ళ కామమంతా కసితీరా తీర్చుకున్నాక వాళ్ళలో ఒకడు ఏమన్నాడో తెలుసా? వాడికి ఎయిడ్స్ వుందట, ఈ రోజు గాంగ్‌రేపులో వాడినుంచి నాకూ ఆ భయంకరమైన రోగాన్ని అంటించాడట. అందుకే అందరికన్నా ఆఖరుగా వారు నన్ను అనుభవించాడట! పందిలా వునానడు బాస్టర్డ్! ఇకముందు నువ్వూ నాలాగే ఈ ఎయిడ్స్ వ్యాధితో కుళ్ళి కుళ్ళి చావు అన్నాడు.

నా గుండె పగిలింది. ఇది జరిగింది ప్రియా! తర్వాత వాళ్ళు అక్కడే వదిలేసి ఎవరికైనా చెబితే చంపుతామని బెదిరించి వెళ్ళిపోయారు. ఎయిడ్స్ అంటుకున్న నేను సంఘంలోకొచ్చి జీవచ్చవంలా బతకలేను. ఇంకా చెడిపోయిన బతుకునాకు అక్కర్లేదు. అందుకే చావాలనుకుంటున్నాను. నాలా నీ బతుకూ నాశనం కాకూడదనే ఇదంతా నీకు రాస్తున్నాను. ఇది మా అమ్మకు చెప్పలేను. చెబితే ఆమె తట్టుకోలేదు. అవ్వే ఆమెను ఎలాగైనా సముదాయించు. నువ్వే అమె కూతురిలా కాస్త కనిపెట్టు. నన్ను క్షమించు ఇట్లు కీర్తి''

లెటర్ చదువుతుంటే ప్రియకి కళ్ళవెంబడి నీళ్ళు ధారగా కారాయి. ఎంత ఘోరం జరిగింది! అయ్యో కీర్తి! ఎంత మంచి మనిషి! అనుకుంటూ కళ్ళు తుడుచుకుంటూ వచ్చి. హాల్లో కూర్చున్న అమ్మకీ, నాన్నకీ నానమ్మకీ ఆ ఉత్తరం గురించి చెప్పింది.

''అయ్యో పాపం! ఎంత దారుణం'' అని అంతా నివ్వెరపోయారు.

''అయినా ఆ యాదగిరిగాడిని వదలకూడదు. పోలీసై వుండి వాడికిదేం పోయేకాలం? బ్లాక్‌మెయిల్ చేయడం, డబ్బులు గుంజటం, పాపం చిన్నవాళ్ళని తీసుకెళ్ళి అనుభవించటం, దరిద్రుడు. దొరికాడంటే కాల్చిపారెయ్యాలి...'' రాజేశ్వరి కోపంగా అంది.

ప్రియకి, తనని కూడా వాడు బ్లాక్‌మెయిల్ చేసీ డబ్బు గురించిన విషయం, గుర్తుకు వచ్చి గుండెలో రాయిపడినట్టయింది. అమ్మో! వాడు తననూ ఇలాగే చేస్తే ఇంకేమైనా వుందా? తలచుకుంటేనే కాళఉ్ళ వణికాయి.

‘‘నువ్వు మాత్రం జాగ్రత్తగా వెళ్ళి వస్తుండు తల్లీ. ఎవరు పిలిచినా ఎక్కడికీ వెళ్ళను. నీలాంటి వారిమీద, అందులో గ్లామర్ ఫీల్డు. అనేసరికి వెయ్యి మంది కళ్ళుంటాయి. ప్రతి అడుగు జాగ్రత్తగా చూసుకుంటూ వేస్తుండు’’ తల్లి హెచ్చరిస్తూ అంది.

‘‘సరే అమ్మా...’’ అంది ప్రియా ముభావంగా.

‘‘దాన్ని భయపెట్టకే అదేం తెలివితక్కువది కాదు. దాని జాగ్రత్తలు దానికి తెలీవా ఏం? తండ్రి ప్రియని వెనకేసుకొస్తూ అన్నాడు.

* * *

ప్రియ స్టూడియోకి వచ్చింది. ఆమెలో ఉత్సాహం కనిపించకపోవడం చూసీ సూర్య అడిగాడు.

‘‘ఏం ప్రియ అలా వున్నావు?’’ అంటూ.

‘‘నిన్న కీర్తి దగ్గర నుంచి లెటర్ వచ్చింది’’ చెప్పింది.

‘‘వ్యాట్ ఆమె బ్రతికేవుందా?’’ ఆశ్చర్యపోతూ అడిగాడు.

‘‘లేదుసార్! ఆమె సూసైడ్ చేసుకుంది. సూసైడ్ చేసుకోబోయే ముందు లెటర్ రాసింది!’’ అంది.

‘‘సూసైడా! ఆ అమ్మాయికి అంత అవసరమేం వచ్చిందట ఆత్మహత్య చేసుకోవడానికి,’’ సూర్య అన్నాడు.

‘‘అది కాదుసార్ అసలు జరిగిందేమిటంటే...’’ అంటూ ఆ ఉత్తరంలో మొత్తం సారాంశం, యాదగిరి బెదిరింపులు తీసుకెళ్ళడం, తమకి పార్కులో జరిగిన అనుభవం, అంతా వివరంగా చెప్పింది ప్రియ.

సూర్య అంతా వినీ.

‘‘ఇంత కథ జరిగిందా... పాపం కీర్తి వాడి దుర్మార్గానికి ఎంత దారుణంగా బలైపోయింది’’ అంటూంటే.

‘‘నేనూ అలా ఎక్కడ బలైపోతానో అనే భయంగా వుంది సార్! దానిని బ్రతికినన్నాళ్ళూ వేధించుకున్నాడు. అది కాస్తా పోయింది! ఇక అతని ధ్యాస నామీద ఎక్కడ పడుతుందో, నన్ను ఎక్కడ బ్లాక్‌మెయిల్ చేస్తూ ఎక్కడికి రమ్మంటాడో అని భయంగా వుందిసార్!’’ అంది ప్రియ దిగులుగా ముఖం పెట్టి.

“ఏం భయపడకు.. ఈ విషయం గురించి నేనాలోచిస్తాను, ఏదో ఒకటి చేద్దాం.. ” అన్నాడు ధైర్యం చెప్తూ.

“సరే సార్! నా వెల్‌విషర్... మీ నుంచి నాకు మంచి సలహా దొరుకుతుందనే జరిగిందంతా చెప్పాను” అంది ప్రియ అక్కడి నుంచి లేస్తూ

* * *

ఇందిరా పార్కులో షూటింగ్ ఆరోజు! చిన్నపాటి సెట్టింగ్ ఏర్పాటుచేస్తున్నారు. సూర్య బిజీగా వున్నాడు.

ఎవరి పనులో వారు. ఎవరి హడావిడిలో వారున్నారు. ప్రొడక్షన్ మేనేజర్‌కి, సూర్య అన్నీ ఆర్డర్ చేస్తూంటే అతను దగ్గరుండీ పనులు కావిస్తున్నాడు.

ప్రియ, తను కాళీగా వుండటం మూలంగా ఒక చెట్టునీడకి దూరంగా వెళ్ళి కూర్చుంది. ఆమెతోపాటు టీమ్‌లో వర్క్‌చేసే ఒక వ్యక్తి కూడా వచ్చి ఆమెకి పదురుగా కూర్చుని మాటలుకలిపాడు. ఏవో పిచ్చాపాటివి!

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 7 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**18**

***సరిగ్గా అదే సమయంలో యాదగిరి వచ్చాడు. వాణ్ని చూడగానే ప్రియకి కాళ్ళు, చేతలు వణికాయి. ఆ రాక్షసుడి చేతిలో కీర్తికి జరిగిన ఘోరం గుర్తొచ్చి గుండె వేగంగా కొట్టుకుంది. వాడిలో మాత్రం నదురు బెదురు లేదు. ఎప్పటిలా దూకుడే...***

***"ఏం పిల్లా... ఇంకా నువ్వీ పార్కుని పట్టుకుని వదలలేదా! ఆరోజు ఆ కుర్రాడు.. ఈ రోజు ఈ కుర్రాడా, నీకు తోడు! పద, పద స్టేషన్‌కి..." అన్నాడు -***

***దానికి ప్రియ ఈసారి భయపడకుండా, తను ఎలాగూ వెనక మందీమార్బలంతోనే వచ్చింది కనకా ధైర్యంగానే.***

"ఏం బెదిరిస్తున్నవా, నీ బెదిరింపులకేం మేం భయపడము" అంది.

"అయితే స్టేషన్‌కి లాక్కెడతా - నీమీద బ్రోతల్ కేసు ఫిరాయిస్తా"

"ఏం చేస్తావో చేసుకో - కీర్తిని ఇలాగే బెదిరించి నీ పొట్టనే పెట్టుకున్నావా? అంది ప్రియ.

"అవును నా పొట్టనే పెట్టుకున్నా! నీ దోస్తు నావల్లే చచ్చింది! నలుగురం కలిసి రాత్రంతా అడ్డంగా వాడుకుని వదిలాం. దడుసుకొని అదే చచ్చింది. ఏమంటావు? నీకు అదే గతి పట్టిస్తా..." అంటూంటే.

"నీ ఎత్తులు చిత్తులు నా దగ్గర సాగవు" ప్రియ చెప్పింది.

"ఎందుకు సాగవు? పార్కులో కూర్చుని పబ్లిగ్గా ఎదవ పనులు చేస్తున్నదే కాకుండా, నన్నే ఎదిరిస్తున్నావా? నేను విజిలేస్తే ఏమవుతుందో తెలుసా?" అంటూ అడిగాడు ప్రియని భయపెట్టాలని.

"అదీ చూద్దాం, వెయ్యి విజిల్, నాకేమన్నా భయమనుకున్నావా... " అంది.

అతను నిజంగానే విజిల్ వేసాడు. ఆమెను దడిపించాలని, కానీ ఓ పదిమంది పోలీసులు ధనధనా వచ్చేసారు.

అది చూసీ యాదగిరి కంగారుగా పారిపోబోయాడు

ప్రియ ఆశ్చర్యపోయింది. ''వీళ్ళెక్కడి నుంచి వచ్చారు మధ్యలో?'' అనుకుంటూ.

యాదగిరిని చుట్టూ చేరిన పోలీసులు పట్టుకున్నారు. అంతలో సూర్య తదితరులు వచ్చారు. ప్రియకేమీ అర్థం కాలేదు.

''పోలీసు వేషం కట్కొట మా పోలీసు డిపార్టుమెంటు పరవూ, మా పరువూ తీస్తావా. బాడఖోవ్'' అంటూ పోలీసులు అతన్ని నాలుగు అక్కడిక్కడే ఉతికి బేడీలు తగిలించారు.

''నకిలీ పోలీసా, అతను...'' అంది ప్రియ ఆశ్చర్యపోతూ.

''అవును ప్రియ.. అతను నకిలీ పోలీసు! కీర్తి గురించిన విషయాలు చెప్పి, నువ్వు వెళ్ళిన తర్వాత, నాదగ్గరికి ఇన్వెస్టిగేషన్ పనిమీద పోలీసులు వచ్చారు. అప్పుడు నేనే ఈ యాదగిరి గురించి చెప్పాను. వాళ్ళు ఎంక్వయిరీ చేసుకోగా, అసలు అలాంటి పేరుగలవాళ్ళే తమ స్టేషన్‌లో లేరంటూ, వాడో నకిలీగాడనీ తేల్చారు. నా సహకారం కావాలంటూ, వాళ్ళే నాకీ ప్లాన్ చెప్పి ఇక్కడ షూటింగ్ పెట్టుకోమన్నారు'' అంటూ సూర్య చెప్తూంటే.

''ప్లానా?'' అంటూ ఆశ్చర్యపోయింది ప్రియ.

''అవును ప్లానే! ఇక్కడ షూటింగ్ పరేంజ్‌మెంట్లు, అంటే కాస్త టైం తీసుకుంటాం. ఈలోగా నువ్వు ఏ చెట్టునీడనో కూర్చుంటావు. అందుకే, నీకు తోడుగా కూర్చోమని ఇతన్ని నేనే పరేంజ్ చేసాను. మిమ్మల్ని ఆ స్థితిలో చూసిన యాదగిరి తప్పక వస్తాడు. పందుకంటే! వాడికి ఇదే పని! రోజూ ఇదే టైంలో ఇక్కడ తిరుగుతుంటాడు. బ్లాక్ మెయిల్ చేయడం డబ్బు సంపాదించటం వాడి పని. అందుకే, ఇక్కడే ఎక్కడో అతను తచ్చాడుతాడని గెస్ చేసీ ఏర్పాటు వాళ్ళే నాచేత చేయించి డ్రామా ఆడించారు. అందుకే పోలీసు గ్యాంగ్ రెడీగా చుట్టుపక్కల మాటేసుకుని ఉన్నారు.

ఆ సంగతి తెలియని యాదగిరి విజిల్ వేసి తన గొయ్యి తానే తవ్వుకున్నాడు. నీ పక్కన కూర్చున్న మనవాడు టేప్ రికార్డర్లో వాడు వాగినవీన్న రికార్డు చేశాడు కూడా'' అంటే ప్రియ సూర్యకేసి కృతజ్ఞతగా చూసింది. యాదగిరిని పోలీసులు లాక్కెళ్ళారు.

''సో! నీ సమస్య తీరినట్లేనా?'' అన్నాడు సూర్య ప్రియతో తన సమస్య ఏం చెప్పుకోబోయినా 'వెనక్కి వచ్చేయ్' అనటమే కాని ఆదిత్య ఏ కేర్ తీసుకోలేదు తన కోసం. అదే సూర్య అలా చెప్పంగానే, ఇలా తన సమస్య చిటికెలో శాశ్వతంగా తీర్చిపారేశాడు.'' షనీ, మనసులో అనుకుని ఆనందించింది.

పైకి మాత్రం చిరునవ్వు నవ్వి.

''థాంక్యూ... థాంక్యూ వెరీమచ్...'' అంది. అతను చెయ్యి చాచాడు. ఆమె అప్పుడయినా కృతజ్ఞతతో చెయ్యి అందిస్తోందేమోనని, కానీ ప్రియ అలా చెయ్యలేదు. చేతులెత్తి నమస్కరించింది.

* * *

ప్రియ స్టూడియోకి వచ్చింది. "మీ కోసం'' కార్యక్రమానికి గాను మేకప్ వేయించుకుంటోంది. అంతలో సూర్య వచ్చాడు.

''చూడు జోషీ... ప్రియ మేకప్, బాగుండటం లేదంటూ, ఓవర్‌గా కోటింగ్ ఉంటోందంటూ చాలామంది కంప్లయింట్ ఇస్తున్నారు. నీవు కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని చూడు ఆ పని!''

''అదేంటి సార్ అలా అంటున్నారు? నేను ఎన్నో ఏళ్ళ నుంచీ ఇక్కడ పనిచేస్తున్నాను. పనిలో, అందరూ నన్ను ఎక్స్‌పర్ట్ అయ్యావంటూ పొగుడుతుంటే మీరేంటిసార్ కాంప్లిమెంట్‌కి బదులు స్ట్రాంగ్ పిప్పరమ్‌మెంట్ ఇచ్చారు!'' జోషి నిష్ఠూరంగా అన్నాడు.

''నేను సీరియస్‌గా చెప్తున్నాను. బి కేర్ ఫుల్... ప్రియా, నీవు కూడా కాస్త శ్రద్ధ వహించు. అందరూ నీ మేకప్ బావుండటం లేదంటూ చెప్తున్నారు. అందువల్ల నీ గ్లామర్ తగ్గిపోతోంది,'' అని సూర్య హెచ్చరించాడు.

''సరే సార్...'' అంది ప్రియ ఓసారి అద్దంలో చూసుకుంటూ.

''ఆగవమ్మా, ఇంకా వేయటం పూర్తవనేలేదు! అప్పుడే నీకు అద్దం కావల్సి వచ్చిందా?'' కోపంగా అద్దం లాక్కున్నాడు జోషి సూర్య అటు వెళ్ళంగానే.

ప్రియ చురుగ్గా చూస్తూ జోషితో అంది -

''మర్యాద యిచ్చి పుచ్చుకోవాలి!'' అంటూ

''అది అవతలి వారిని బట్టీ ఉంటుంది!''

''అంటే?''

''మొన్న నువ్వేం చేసావ్? నా చెంప పగలగొట్టావ్!''

''అవును.. నువ్వు నాపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చెంపేకాదు, నడ్డే విరగ్గొడతా..'' కోపంగా అంది ప్రియ.

‘‘అందుకే నీ మేకప్ అలా తగలడుతోంది’’ జోషి చెప్పాడు.

‘‘అయితే వేరే వాళ్ళచేతే వేయించుకుంటా!’’ బెదిరించింది.

‘‘ఇక్కడ నేను తప్ప ఎవరూ వేయరు. లేరు కూడా! మీ యాంకర్స్ అందరికీ మేకప్‌మెన్‌ని నేనే! అందరూ నాకు తల ఒగ్గే ఉంటారు. నీకే పొగరు... గర్వం. టిక్కు, టి.ఇెక్కు చదివానని’’

‘‘నేను సూర్య గారికి నీ మీద కంప్లయింట్ చేస్తాను.. దెబ్బకి నీ ఉద్యోగం ఊడిపోతుంది.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 8 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**19**

***"పో, పో... నువ్వు నన్నేం పీక్కోలేవు! ఇక్కడ నేను సీనియర్ ఎంప్లాయిని... నువ్వే నిన్న మొన్న వచ్చిన దానివి. అది గుర్తుంచుకో. నేనే నీ మీద ఏం చెప్పినా నీకు ఇక్కడ స్థానం ఉండదు, ఆ బుద్ధిగా కూర్చుని వళ్ళప్పగించు..." అంటూంటే జోషి...***

***"ఏం కూసావ్?" అంటూ అరిచింది ప్రియ కోపంగా.***

***"అదేనమ్మా... మొఖం మెడా చేతులూ అందించు అంటున్నాను. దానికే ఇంత కోపమా?" అన్నాడు చిరాగ్గా...***

ప్రియ అరుపుకి సూర్య పక్క క్యాబిన్ నుంచి వచ్చాడు.

"ఏం జరిగింది? ఎందుకు ప్రియ అలా అరిచావ్?" అంటూ అడిగాడు.

"చెప్పు చూద్దాంఏ!" అన్నట్లుగా జోషి కన్నుగీటాడు. ప్రియకి ఏం చేయాలో, ఏం చెప్పాలో తోచలేదు! అందుకనీ,

"ఏం లేదు సార్. కాస్త కలర్ షేడ్ డ్రాప్స్ ఐ పైవి కంట్లో పడితేఅ కళ్ళు మండాయి అంతే!" అంది.

"సరే... త్వరగా కానీయండి!" అంటూ సూర్య వెళ్ళాడు. జోషి వెకిలిగా నవ్వుతూ.

"చూసావా, నేను ఏం చేసినా నువ్వే చెప్పలేకపోతున్నావు! బుద్ధిగా అందరిలాగానే ఉంటూ, చూసీ చూడకపో... బాగుపడతావు. నాతో పెట్టుకోకు, గ్లామర్ తగ్గిపోగలదు నీకు!" అంటూ హెచ్చరించాడు. ప్రియకి అతని ప్రవర్తనా, మాటలూ, చేష్టలూ చూసి ఏడుపు వచ్చింది.

అయినా, ఏం చేయలేకా, ఉన్న ఉద్యోగం నిలబెట్టుకోవటం కోసం నోరుమూసుకుంది.

ఇంకా నయం, యాంకర్స్‌కి పనున్నప్పుడే రావాలి. వేరే పనొచ్చే వరకు ఆగాలి! సూర్యగారు, పాపం తన కలాకాకుండా, రెగ్యులర్ డ్యూటీగా ఏదో ఒక ప్రోగ్రామ్ ఇస్తూ ఎంకరేజ్

చేస్తున్నారు. తన ప్రతి ప్రోగ్రామ్ చూసి చాలా బాగా చేసావ్ అంటూ మరింత ఉత్సాహపరుస్తున్నారు.

"మీకోసం" ప్రోగ్రాం పూర్తవగానే బయికి వచ్చింది ప్రియ. ఎదురుగా ముగ్గురు అమ్మాయిలు వస్తున్నారు. ప్రియ వాళ్ళనే దీక్షగా చూస్తోంది.

వాళ్ళు దగ్గరకు వస్తూనే.. "హాయ్ ప్రియా!" అన్నారు. "హాయ్ హాయ్... మీరా? వాటే సర్‌ప్రైజ్? మీరిక్కడ....?" అంది ప్రియ, ఆనందంగా వాళ్ళ ముగ్గురీన్ని వాళ్ళ రెండు అరిచేతుల్లో తన రెండు అరిచేతులు కలుపుతూ చప్పట్లు కొడుతూ.

"మేం ముగ్గరం ఇక్కడే మన టీవీలో రెగ్యులర్ ఎంప్లాయిస్‌గా పనిచేస్తున్నాం. ఏదో, మా ముగ్గురికీ ఒకేసారి సినిమా ఆఫర్ వస్తే, వెళ్ళి, చేసీ ఈ రోజే మళ్ళీ ఇక్కడికి వస్తున్నాం" అంది సుధ.

"అక్కడ షూటింగ్ వర్క్ మాది పూర్తయిందిలే" అంది సోనీ.

"నువ్వేంటి ఇక్కడ?" అడిగింది రోజీ.

"మీరటు వెళ్ళంగానే. నాకిటు ఆపర్ వచ్చింది. వచ్చి చేరాను!" ప్రియ అంది నవ్వుతూ మళ్ళీ తనే.

"మీరు ముగ్గురు బాగా మారిపోయారు. ఒకరు ఫ్యాంట్ షర్టు, ఒకరు మిడ్డీ, ఒకరు పంజాబీ డ్రెస్... వారెవ్వా! లంగా ఓణీలు ఇంటర్‌లోనే వదిలేసారా? మోడర్న్ డ్రెస్‌లు, పోనీలు, హైహీల్స్, పెదాలకు లిప్‌స్టిక్‌లు, పూర్తిగా మారిపోయారే! ఇంటర్ తర్వాత ఏం చదివారు?

"మాకు టీ.వి. సినిమాల మీద మోజూ, క్రేజూ పనీ నీకూ తెలుసు కదా! ఇక్కడ అవకాశం రాగానే చదువుకి ఇంక ఇంటర్‌తోనే ఫుల్‌స్టాప్ పెట్టేసాం... హాయిగా ఇందులో పంజాయ్ చేస్తున్నాం..." టూకీగా చెప్పింది రోజీ.

"అలాగా! పోనీలే, నాకు కంపెనీగా ఉంటారు! ఈ రోజు నిజంగా నాకు చాలా ఆనందంగా ఉంది! నా చిన్ననాటి మిత్రులే నాకకు కొలీగ్స్‌గా వున్నందుకు!" అంది ప్రియ ఆనందంగా.

వెనక నుంచీ అంతా వింటున్న సూర్య రంగంలోకి వచ్చి "మొత్తానికి మీరంతా ఇంటర్‌లో క్లాస్‌మేట్స్ అన్నమాట!" అన్నాడు. "అవును సార్!" అందరూ చెప్పారు. "దీనికి

కూడా కోరసా! 'మన టీవీ'ని మాత్రం మీరంతా కలిసి కోతిమూకలా చేరి పీకి పాకం చేయకండి.'' అంటూంటే.

''పొండి సార్...'' అంటూ అందరూ నవ్వారు. సూర్య నవ్వాడు వాళ్ళతోపాటు.

ప్రియ ఇంటికి బయలుదేరింది. దారిలో బైకు పాడైంది. అది మధ్యలో ఒక షెడ్‌లో బాగుచేయడానికి యిచ్చింది అతను.

''రేపు రండమ్మా... ఇది బాగుచేయడం ఇప్పటికిప్పుడు కాదు!'' అన్నాడు. చేసేది లేక ప్రియ బస్టాండుకు వచ్చింది.

''వస్తే బస్సు ఎక్కుదాం. లేదంటే. ఆటో ఎక్కుదాం'' అనీ మనసులో అనుకుంది. రెండింటిలో ఏది ముందు వస్తే అది ఎక్కేద్దాం అనుకుంటూండగా, బస్ వచ్చింది. కానీ అది తమ ఇంటివరకూ వెళ్ళే రూటు బస్‌కాదు.

అందుకే వెయిట్ చేయసాగింది. అప్పటికే చాలామంది పోగయ్యారు బస్టాండులో.

అక్కడ కొందరు పోకిరీమూక. ప్రియని చూసి గుర్తుపట్టీ... ''హాయ్ ప్రియ రా...'' అంటూ వచ్చి చుట్టూ చేరారు.

''మీరు టీవీలోకన్నా బయట ఇంకా చాలా అందంగా వున్నారు మేడమ్?'' అంటూ ఒకరు.

''అక్కడయితే దట్టమైన పౌడరు కొట్టేసుకుంటుంది. కదా, అందుకే అలా ఎబ్బెట్టుగా వుంటుంది. ఇక్కడ ఒరిజినాలిటీ కదా. అందుకే బ్యూటీగా వుంది. నాచురాలిటీలో వున్న బ్యూటీ మేకప్‌లు కొట్టుకోటంలో ఎక్కడుంటుందిరా?'' అంటూ ఒకరు.

''మీరు కాస్త మేకప్ తగ్గించండి మేడమ్. చాలా అసహ్యంగా కనిపిస్తున్నారు టివీ బొమ్మలో, అయినా, మీరే వేసుకుంటారా? లేక ఏ వెధవైనా వేస్తాడా అంత దారుణంగా!'' ఒకతను అంటూంటే మరొకతను.

''అవునూ...ఈ మధ్య ఏ పేపర్‌లో చూసినా మీ టీవీ యాంకర్ల పేర్లే చూస్తున్నాం! ఏదో రైడింగ్‌లూ, బ్రోతల్‌హౌస్‌లూ, ఎక్కువ ఎమౌంట్‌లు తీసుకుంటూ వ్యభిచారం చేస్తున్నారంటూ, ఇతంతా నిజమేనా? ఇట్టే పట్టుపడ్డా, అట్టే వదిలించేసుకుని వచ్చేస్తున్నారట కూడా. ఏ పెద్ద పరపతిగల మనిషో హెల్ప్ చేస్తూంటే ఇది ఎంతవరకు నిజం మేడమ్?'' ఇంకొకడు అడిగాడు వెకిలిగా.

‘‘అంతా ఉట్టిదే.. ఆలాంటిదేం లేవు. అంతా పేపర్‌వాళ్ళ పుకార్లు’’ అని ప్రియ ఇబ్బందిగా అంటుండగానే అటుకేసి ఆటో వచ్చి రక్షించింది. వెంటనే ఎక్కి కూచుని రయ్‌మని ఇంటికి వచ్చినా ఆమెకి చికాకగానే అనిపించింది. ఎవరు పలకరించటానికి వచ్చినా కస్సుమంటూ కసురుకుంది. ఏం జరిగిందోననీ, అందరూ భయపడ్డారు. చివరికి రాజేశ్వరి ధైర్యంచేసి కాఫీ గ్లాసుతో వచ్చింది.

ప్రియ కాఫీ తీసుకుంది. తాగటం మొదలెట్టింది. పూర్తిచేసి గ్లాసు కింద పెడ్తూ తల్లికేసి చూసింది.

‘‘ఏమ్మా.. అలా వున్నావేం? ఏం జరిగింది?’’

‘‘నాకు చికాకుకా వుందమ్మా? మనసు బాగోలేదు’’ అంది ప్రియ కంట నీరు పెట్టుకుని. తల్లితోపాటు మిగతావాళ్ళు కంగారు పడ్డారు. ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

మెల్లిగా ఒక్కరొక్కరే వచ్చి తమ్ముడూ, చెల్లెలూ, నానమ్మ, తండ్రీ కూడా వచ్చి ప్రియకి ఎదురుగా వున్న సోఫాలో కూర్చున్నారు. ప్రియ ఎందుకేస్తుస్తోంది. ఏం చెప్తుంది అని వీక్షిస్తూ.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 9 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

**20**

***"ఏం జరిగిందమ్మా?" అంటూ అడిగింది తల్లి - ప్రియ పక్కనే కూర్చుంది. ప్రియ తల నిమురుతూ.***

***ఉదయం మేకప్ మెన్‌తో గొడవా, బస్టాండులో అల్లరి మూకలవాగుడూ, అంతా చెప్పింది ప్రియ, చిరాకుగా ముఖంపెట్టి.***

***"ఓస్ అంతేనా? ఈ మాత్రానికే దిగులు, బెంబేలు, పడిపోతే ఎలాగమ్మా? ఇది సహజం! నువ్వు ఇప్పుడు పబ్లిక్ ఫిగర్‌వి! అందరూ నిన్ను అభిమానిస్తారు! విమర్శిస్తారు! క్రేజ్ పెంచుకుంటారు! అభిమానులతోపాటు ఏడ్చేవాళ్ళూ సహజమేకదా తల్లీ..." చాలా తాపీగా అంది రాజేశ్వరి.***

"అక్కా... నీ అంతటి అదృష్టం ఎవరికి వస్తుంది కనకా! పార్ట్‌టైమ్‌లోనే నువ్వు అందరికీ గుర్తింపు అయ్యావు! నిన్ను ఇప్పుడు అందరూ జవీ యాంకర్‌గా గుర్తుపట్టేస్తున్నారు. నువ్వు అందరికీ బాగా తెలిసిపోయావు. అదే, వేరే, ఏ జాబ్ ఇంత క్రేజ్ తెచ్చిపెట్టదు. యూ ఆర్ లక్కీ.." అంది స్వాతి అక్కని ఎంకరేజ్ చేస్తూ.

"మా అక్కంటే అందరికీ ఇష్టం! క్రేజ్! మా అక్కడి బోలెడంత మంది అభిమానులున్నారు" అంటూ మురిపెంగా ప్రియ పక్కకి చేరాడు రమణ.

"ఈ 'టీవీ, సినిమాలు' అంటే ముందు, నేను ఏదో అనుకున్నాను! అందరికీ ఇంత మోజు వుంటుదా? అందులో పనిచేసే వారికి ఇంత తొందరగా ఇంతలా గుర్తింపు వస్తుందనుకోలేదు" అంది.

"అమ్మాయ్.... ప్రియకి కాస్త ముందు ఉప్పు దిష్టితీయవే... ఎందరి కళ్ళు పడుతున్నాయో, ఏమో, దానిమీదా" అంది.

"అలాగే" అంటూ రాజేశ్వరి లోపలికి వెళ్ళి ఉప్పు, మిరపకాయలు తీసుకొచ్చి ప్రియని పక్కకు పిలిచి మరీ దిష్టితీసింది.

ప్రియ వెల్ళి కాళ్ళు, చేతులు, ముఖం కడుక్కుని వచ్చింది. వస్తు వస్తు డ్రెస్‌చేంజ్ చేసుకుని మరీ వచ్చి కూర్చుంది.

తర్వాత తండ్రికి డబ్బు తీసి యిచ్చింది పరుసులోంచి. వెంకట్రావు ఆనందంగా, లెక్క పెట్టుకుంటూంటే, రాజేశ్వరి, మీనాక్షిల ముఖ్య వెయ్యివాట్ల బల్బుల్లా వెలిగిపోయింది. మీనాక్షి వచ్చి మనవరాలికి చేత్తోనే దిష్టితీసి, "నా తల్లే.. నా తల్లే... నా కొడుక్కి బంగారంలాంటి కూతరు పుట్టింది!" అంటూ మెటికలు విరిచింది. చేతివేళ్ళనీన్నీ టపటపమంటూ విరిగేసరికి, "అమ్మో కూతురికి ఎంత దిష్టో" అంది కంగారుపడుతూ మళ్ళీ మీనాక్షి.

ప్రియకి అందరి చేష్టలూ, వింతగానూ, విడ్డూరంగానూ, ఆశ్చర్యంగానూ అనిపించాయి. 'మనీ మేక్స్ మెనీ చేంజెస్!' అని అనుకుంటూ నవ్వుకుంది. అందరూ రాజేశ్వరి పిలవగా భోజనాలకు కదిలారు. ఆరోజు అందరి ముఖాల్లో ఆనందాలు. అందరి హృదయాల్లో ఉత్సాహాలు చూడగలిగింది ప్రియ.

* * *

ప్రియకి వర్క్ పూర్తయి కాళీగా కూర్చుంది. సోనీ, రోజా, సుధ వచ్చారు. పక్కనే కూర్చున్నారు. ప్రియ వారిని చూసీ నవ్వి.

"మీరిక్కడ హ్యాపీగా పనిచేయగలుగుతున్నారా?" అంటూ అడిగింది.

"ఓ యస్! ఎందుకూ?" అంది రోజా

"ఎప్పుడూ ఏవరో ఒకరి కామెంట్స్, టీజింగ్ హెరాస్‌మెంట్స్ మీకు వుండడంలేదా?" అనుమానంగా అడిగింది.

"ఎందుకు లేవూ? మనం చేసే ఈ వర్క్‌లో అందులోనూ టీవీ ఇండస్ట్రీలో అవి లేకుండా ఎలావుంటాయి?" చాలా తేలిగ్గా అనేసింది సోనీ.

"మీరెవరు వాటికి బాదపడటంలేదా?" అడిగింది ప్రియ ఆశ్చర్యంగా.

"ఎన్నాళ్ళీనీ పట్టించుకుంటూ బాధపడతాం! వదిలేసాం అవన్నీ గాలికి! మా పనేదో మేం చేసుకుపోతున్నాం! ఉద్యోగం అన్నాక మనం, లేడీస్ 'మాగ్నెట్'లమి కదా! సుధ జవాబిచ్చింది.

"నీ ముఖం, లేడీస్ మాగ్నెట్‌లమేమిటే?" అని అడిగింది ప్రియ.

"అంతేనే, ట్యూబ్‌లైట్‌వీ ఆ మాత్రం తెలీదా? మనం మాగ్నెట్‌లమి. మగాళ్ళు మేకులు! మేకులు మేగ్నెట్‌ని ఆకర్షిస్తూ అతుక్కుపోతాయి! వీళ్ళూ అంతే! అందుకే

మాగ్నెట్‌లు ఎక్కువగా ఎక్కడున్నా ఇనుమును ఆకర్షించినట్లే మనమూ ఈ మగాళ్ళని ఆకర్షించేస్తూ ఆటలు పట్టించేస్తుంటాము!'' సుధ వివరంగా చెప్పింది.

''నీపోలిక నీ ముఖంలా వుంది! ఇంకా ఈ ఉపమానాలు నీకు పోలేదన్నమాట!'' అంది ప్రియ నవ్వుతూ.

''దానికి అవి పోవుకానీ, ఎందుకే ప్రియా, అలా అడిగావు ఇందాకా?'' అంది.

''ఏం లేదు! నేను అలాంటివి వింటూ భరించలేక పోతున్నాను. ఒక్కొక్కసారి నాకు ఈ ఫీల్డు బోరనిపిస్తోంది''

''నీలాంటి సెన్సిటివ్ వాళ్ళకు, ఇక్కడ అన్ని పరిస్థితులూ, చాలా ఇబ్బందిగా అనిపించటంలో తప్పేంలేదులే! సర్దుకుపోటం నేర్చుకోవాలి. రోడ్డున వెళ్తుంటే బోలెడన్ని కుక్కలు మొరుగుతుంటాయి. మనం వాటిని ఎన్నింటిననీ తరుముతాము? కొడ్తాము? మన దారిన మనం పోతాము! అవునా? అలాగే ఏదీ, పట్టించుకోకు, సర్దుకుపో'' అంటూ సలహా యిచ్చింది సోనీ.

''ఎవరైనా నిన్నేమయినా అన్నారా ప్రియా?'' రోజా అడిగింది. ప్రియ చెప్పింది మేకప్‌మెన్ మాటలూ, చేష్టలూ, బయట ఆకతాయి మూకల మాటలూ వెక్కిరింపుల గురించి.

అంతా వినీ అందరూ నవ్వారు.

''పిచ్చి ప్రియ... నువ్వు ఇంకా ఏం మారలేదు... ఇలా మన్నుతిన్న పాములా వుంటే ఈ సొసైటీలో ఎలా బ్రతకగలవు? మారాలి కొంచెం మారాలి! లేకుంటే బ్రతకలేవు. కనీసం ఫ్రెండ్సుని చూసయినా నేర్చుకో! ఈకాలం పిల్లలు చూడు, ఇంత ఫాస్ట్‌గా వున్నారో?'' సోనీ అంటూంటే. ఒకరోజు సరిగ్గా ఆవేమాటలు తనని ఆదిత్య అన్నవి గుర్తుకువచ్చాయి. అనుకోకుండా కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

ఆదిత్య కళ్ళముందు మెదిలాడు. ఏడుపు ఆగలేదు ప్రియకి. ''అనవసరంగా అతన్ని దూరం చేసుకుంటున్నానేమో... అతనికి ఇష్టం లేని ఈ జాబ్‌లో అనవసరంగా చేరానేమో!'' అనుకుంది మనసులో.

ప్రియ ఏడుస్తూంటే ముగ్గురూ కంగారుపడ్డారు!'' ఏం జరిగిందే?'' అంటూ అడిగాడు ఆదుర్దాగా!

''ఏం లేదు!'' అంది ప్రియ కళ్ళు తుడుచుకుంటూ.

''నేను ఏదైఅనా తప్పుగా మాట్లాడానా?'' అడిగింది సోని నొచ్చుకుంటూ.

‘‘అదేం లేదు! ఏదో గుర్తుకు వచ్చి కళ్ళంబడి నీళ్ళు వచ్చాయి అంతే!’’ అంది ప్రియ.

‘‘ఆ అన్నట్లు. అడగటమే, మర్చిపోయాం! ఆదిత్య కలుస్తున్నాడా?’’ రూజా అడిగింది.

‘‘లేదు!’’ చెప్పింది ప్రియ.

‘‘ఎందుకూ? మీది సెన్త్‌లో మొదలైన ప్రేమకదా! తర్వాత ఏమైందే? కొంపదీసి కటీఫ్ అయిందా ఏం?’’ రోజా అంది.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 10 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

## 21

*"ఆ! మొన్నీమధ్యనే...! ఇద్దరం బి.టెక్ వరకూ కలిసే చదివాం! ఫారిన్ వెళ్ళాలని కూడా ప్లాన్ చేసుకున్నాం! అందుకు కావలసిన ప్రోగ్రామ్స్ 'జి.ఆర్.ఇ - టోఫెల్ పాస్ అయ్యాము. మంచి మార్కులు వచ్చాయి ఇద్దరికీ! కానీ తీరా ఫారిన్‌లో ఉద్యోగాలు లేవని తెలిసింది. ఇక్కడా స్టూడెంట్ వీసాలు ఇదివరకటిలా ఇవ్వడంలేదట. అప్పుచేసుకు వెళ్ళినా తీర్చేందుకు తగిన ఇన్‌కం అక్కడ రావడంలేదన్నారు. అందుకే ఆదిత్య, ఫారిన్ ప్రోగ్రాం డ్రాప్ చేసుకుంటూ, నన్నూ డ్రాప్ అవమనీ సలహా యిచ్చాడు.*

"నేను అలాగే తగ్గిపోయాను" అంటూ ఆగి. ఒక్షణం తర్వాత మళ్ళీ. "ఆ తర్వాత ఈ జాబ్ వచ్చింది. అతనికి, రంగులు పూసుకుంటూ టీ.వీ., సినిమాల్లో రంగుల బొమ్మలా కనిపించడం ఇష్టంలేదు. నన్ను వద్దన్నాడు. నేను వినలేదు. మా యింటి పరిస్థితుల ప్రకారం ఇక్కడ చేరవలసి వచ్చింది. అందుకే ఇద్దరి మధ్య దూరం పెరిగింది. ఏం చేస్తాం?" అంది ప్రియ దిగులుగా.

"అలాగా!" అంటూ సోనీ, సుధ జాలిపడ్డారు. రోజా మాత్రం నవ్వేస్తూ,

"దీని మొఖం, దీని సంగతి తెలవదా మనకి? ఇంటర్‌దాకా చిన్నప్పటి నుంచీ కలిసి చదువుకున్నాం! వీళ్ళిద్దరికీ పోట్లాడుకోడాలు, కొట్టుకోడాలు, విడిపోడాలు, కలవడాలు, కోపంగా వుంటూనే ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటూ, పట్టించుకుంటూ సమస్యలు తీర్చుకోడాలు, ఎన్నిసార్లు. మనం మన కళ్ళారా చూడలేదూ? వినలేదూ? ఈ విడిపోడాలు శాశ్వతాలుకావు. తాత్కాలికాలు! అందుకే దీనిమాట వినీ మీరు ఇదియిపోకండి. దీనికి సానుభూతి ప్రకటించేంత సీను లేదు ఇక్కడ!" రోజా అంది, నాన్‌స్టాప్‌గా.

ఇంకెవ్వరు ఏమి మాట్లాడలేదు. సూర్య బయటికి రావడంచూసీ నలుగురూ లేచారు. తిడతాడేమోననీ భయపడ్డారు కానీ, ఏమీ అనకుండా చూసి వెళ్ళిపోయాడు సూర్య.

"సూర్యగారు చాలా మంచాయన! నాకు మంచి ఆదరణ చూపించారు. ముందు కాజువల్ యాంకర్‌గా ఇస్తానన్నారు. తర్వాత ఏం అనుకున్నారో ఏమో రెగ్యులర్ బేసిస్‌మీద ప్రొవైడ్ చేసారు. ఆతన చాలా మంచివాడు! మంచి క్యారెట్టర్ కూడా" అని ప్రియ

అంటూంటే. సుధ, రోజా, సోనీ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటూ చిన్నగా నవ్వుకున్నారు. అది ప్రియ గమనించలేదు. ఆ తర్వాత ముగ్గురు లేచారు.

* * *

ప్రియ పడుకుందాం అనుకుంటూండగా ఫోన్ రింగయింది. ప్రియ రీసీవర్ అందుకుంది.

హలో, అంది.

హాయ్ ప్రియ... నేను ఆదిత్యను అన్నాడు ఆదిత్య.

ప్రియకు ప్రాణం లేచ్చివచ్చింది. ఎన్నాళ్ళకెన్నాళ్ళకు? మళ్ళీ ఇలా. ప్రేమగా!

హాయ్ అదీ... చెప్పు! అంది ప్రియ హుషారుగా.

నేను సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టాను సొంతంగా! బాగా రన్అవుతోంది! వచ్చి చూస్తావా? రేపు అంటూ అడిగాడు. ప్రియకు నిజంగానే చాలా సంతోషం కలిగింది.

కంగ్రాట్స్! ఐయాం సో హ్యాపీ... అయితే వర్క్‌లో బిజీనే అన్న మాట! అంది ప్రియ.

పర్వాలేదు... ఏదో ఒక జీవనాధారం వుండాలికదా! అది ఎరిచేతికిందో ఎందుకూ, స్వంతంగా ఏం చేస్తే బావుంటుందో అనీ ఆలోచించీ, చివరకి నాన్నను అడిగి ఇది స్టార్ట్ చేసాను. మంచి రెస్పాన్స్ వుంది.

వెరీగుడ్... మంచి పనిచేసావ్ ప్రియ అంది.

అయితే రేపు వస్తున్నావా?

రేపు టైట్ షెడ్యూల్ వుంది! అదీ ఔట్‌డోర్ ప్రోగ్రాం! అందుకే రాలేను! అసలు ఇంటికి వచ్చేసరికి కూడా లేటు అవుతుందేమో! అంటుంటే.

అయితే అక్కడే పడుకో! ఆ సూర్య తోడుంటాడుకదా, ఏం భయం వుండదు! అన్నాడు ఆదిత్య నిష్ఠూరంగా. అతని వ్యంగ్యానికి ప్రియ మనసు చురుక్కుమంది.

మూడు క్షణాల్లో మళ్ళీ మూడు పాడైంది.

సూర్య వుంటాడు. వీలయితే అక్కడే రాత్రి కూడా వుండిపోతాం! ఏంటంటా నీకు నొప్పి మధ్యలో... అంది కోపంగా.

అసలు ఆ సూర్యగాడివల్లే నవ్వులా మారిపోయావు... మర్యాదగా చెప్తున్నాను, రేపు వస్తావా రావా? అడిగాడు ఆదిత్య కోపంగా.

రాను, రాలేదు... ఖచ్చితంగా చెప్పేసింది ప్రియ.

నేనేదో బాగుపడాలనీ, ఓ కంపెనీ పెట్టి చూడటానికి రమ్మంటే రానంటావా? నీకెంత పొగరు!

పొగరు నాకుకాదు! నీకే! నా వర్క్ ఆపేసి ఎలా వస్తాననుకున్నావ్? నీ కంపెనీ నీకు ముఖ్యమైతే నా జాబ్ నాకు ముఖ్యం! అంది కటువుగా.

ఆదిత్య దూకుడు తమాయించుకుని బుజ్జగింపుకు దిగాడు.

ఐయాం సారీ డార్లింగ్. ఆ జాబ్ నాకిష్టంలేదని చెప్పాగా! ప్లీజ్ అది మానేసి వచ్చేయ్! పెద్దాళ్ళని ఒప్పించి పెళ్ళి చేసుకుంటాం! ఇంక మనకంటూ ఓ జీవనాధారం దొరికిందిగా! ఇద్దరం ఇక్కడే ఇదే పనిచేసుకుంటూ హాయిగా వుందాం!

నేను రాను. ఈ జాబ్ వదలను. మా యింటిని అర్థాంతరంగా వదిలిపెట్టను. నెవర్! అంది కోపంగా.

అంతేనా?

అంతే!

అయితే ఇంకెప్పుడూ నీకు ఫోన్ కూడా చేయను!

ఓ. కె. మహాశయా ఓ.కె.

ఛీ, నీలాంటి రాక్షసిని ఎక్కడా చూడలేదు...

నీవు ఇలాంటివాడివనీ, తెలిసి కూడా అనవసరంగా నీ కోసం స్టూడియోలో ఏడ్చాను.

ఎందుకూ?

నీవు గుర్తుకొచ్చీ...! నా ఖర్మ! ఇక నన్ను వదిలెయ్ నాయనా. నీకు నీ ప్రేమకూ ఓ దండం అని ఠక్కున ఫోన్ పెట్టింది ప్రియ.

వెంటనే మళ్ళీ ఫోన్ చేశాడు ఆదిత్య.

ప్రేమ లేనిదే ఎవరి గురించీ ఎవరికీ గుర్తురాదు. ఏడుపు అంతకన్నా రాదు! అందుకే మళ్ళీ ఇందిరాపార్కు పొదలలోకి వెళ్దామా? అంటూ చిలిపిగా అడిగాడు.

ఛీ.... సిగ్గులేదూ? ఇంకెప్పుడో వంటరిగా నీతో ఎక్కడికీ రాను! చిరాగ్గా ముడుచుకుపోతూ అంది.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 11 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

**22**

***నాకూ, మా ఇంట్లోవాళ్ళకీ ఇష్టంలేని నీ జాబ్‌వల్ల మనం దూరం అవుతున్నాము ప్రియా డార్లింగ్... అందుకే నామాట వినీ నాకోసం - మనకోసం మన ప్రేమకోసం వచ్చేయ రాదూ!***

***నేను అంత సెల్ఫిష్ పర్సన్‌ను కాదు! నా సుఖం నేను చూసుకుంటూ, మా వాళ్ళని - వాళ్ళ ఏడుపు వాళ్లని ఏడవమంటూ వచ్చేడానికి! కాస్త తమ్ముడి ఆసరా ఇంటికి అందేదాకా, వాళ్ళ చదవులు పూర్తయి ఓ దారిలో పడేదాకా, నేను ఈ యింటికి ఆసరాగా వుండాల్సిందే. తప్పదు. ఇప్పుడిప్పుడే మా కుటుంబం ఓ దారికి వస్తోంది అంటూ ఆగి, మల్లీ తనే-***

నీకు పెళ్ళి ధ్యాస. నేను నీకు అందాలి. చెందాలి. అన్న ఆలోచనే తప్ప మరే ధ్యాసా కలగడం లేదు. నా అవసరం మా యింటికి ఎంతుందో గమనించడంలేదు. నా బాధ్యతలు నాకున్నాయి. అవి వదిలీ వస్తాననీ ఎప్పటికీ అనుకోకు. అయినా నీతో నాకు మాటలేమిటి? నీదారి నీది.. నాదారి నాది... అంది ప్రియ.

అదేంకాదు. ఆ సూర్యని చూసుకుంటూ మురిసిపోతూ నన్ను మర్చిపోతున్నావ్? అతను నాకన్నా నీకు ఎక్కువైపోయాడా? అంటూంటే ప్రయకి మళ్ళీ ఒళ్ళు మండింది.

మధ్యన నిన్ను ఆయనేం చేసాడు? అంది కోపంగా.

వాడేకనక నీకా ఉద్యోగం ఇవ్వకుంటే మనం కలిసికట్టుగా ఈపాటికి వుండేవాళ్ళం కదా! వాడు నీకు ఏ మందో పెట్టాడు. అందుకే నేనంటే నీకు పడటంలేదు. వాడిని ఒక్కమాటా అననివ్వడంలేదు.

ఆయనే కనక నాకు ఉద్యోగం ఇచ్చి వుండకపోతే. ఈ పాటికి మా కుటుంబం వీధినపడి ముష్టెత్తుకోవలసి వచ్చేది. గతిలేక ఈ ఉద్యోగంలో చేరితే, నన్నింతగా దెప్పుతున్నావా? అసలు నీవు మనిషివేనా? అంటూ ఆగి - మళ్ళీ అంది.

ఆపద సమయంలో ఉద్యోగం ఇచ్చిన అతను. నాకు దేవుడుకిందే లెక్క. మంచి క్యారెక్టర్ అతనిది. తెల్సిందా? నీకే పెళ్ళిపిచ్చి, స్వలాభం పిచ్చి పట్టుకుంది. అసలు నిన్ను తల్చుకోటమే పాపం... ఛీ అంది.

అతనూ కోపంగా. నోర్మూయ్! కడిగితే పోయే రంగులు పూసుకుంటూ గొప్పలు దొబ్బుతున్నావు... నేను కాదు ఛీ... నువ్వే ఛీ ఛీ ని... తూ తూ...వి.. నీతో నాకేంటి? అంటూ ఫోన్ పెట్టేసాడు.

* * *

ప్రియకి ఔట్‌డోర్ షూటింగ్ వుంది. తల్లికి లేటుగా వస్తానంటూ చెప్పి బయలుదేరింది.

ప్రియకోసం అందరూ టీమ్‌వాళ్ళు వెయిట్ చేస్తున్నారు. ఆమె రాగానే అందరూ బయలుదేరి వెళ్ళారు.

ఆరుబయట ప్రోగ్రామ్ ఆరంభమైంది. అది తమాషాలో తమాషా అనే ప్రోగ్రాం. ప్రియ చెప్పటం ఆరంభించింది.

ఒక్కొక్కళ్ళూ తలకిందులుగా నిలబడుతూ నడవాలి. పడిపోకూడదు. ఏదీ పట్టుకోకూడదు. అలా ఎన్ని నిమిషాల్లో ఎంత దూరం వరకూ వెళ్ళారో చూస్తారు. తక్కువ సమయంలో పడిపోకుండా ఎవరు ఎంత ఎక్కువ దూరం వెళ్ళారో వారికి ప్రైజ్‌గా చంద్రీ సోప్ వారి తరపున గిఫ్టు హాంపర్ వెయ్యి రూపాయలు నగదు బహుమతి అందజేస్తారు. మీలో ఎవరు ముందుకు వస్తారో రండి... అంది ప్రియ.

అందరూ భయపడ్డారు. ఎవరూ ముందుకు రాలేదు.

అలా ఎలా నడవగలం మేడమ్? అంటూ అడిగారు.

అదేకదయ్యా తమాషా అంటే... ఆ మాత్రం చేసి చూపించలేరా? అంది నవ్వేస్తూ.

కొందరు ముందుకు వచ్చారు. ట్రై చేశారు. కానీ ఓడిపోయారు. ఓ క్షణం తలకిందులుగా నిలబడగలిగారేకానీ, ఎక్కువసేపు ఏ ఆధారం లేకుండా అలా తలకిందులుగా నిలబడటం వారికి చాలా కష్టసాధ్యం అనిపించింది. అందుకే - ప్రియ ఎవరిని రమ్మంటున్నా ఎవరూ ముందుకు రాలేదు, సరికదా సారీ మేడమ్ ఈ తమాషా చేసి చూపించడం మా వల్ల కాదు! చేసేవారికి తెలుస్తుంది బాధ! చూసేవారికేం తమాషాగానే వుంటుంది అంటూ ఒకరన్నారు.

ఇది అసలు ఎవరి వల్లాకాదు! కావాలంటే వేరే తమాషా చెప్పండి. చేసి చూపిస్తాం! ఒకతను సలహాయిచ్చాడు.

ఇది ఎవరూ చెయ్యక. చెయ్యలేక పోవటమేమిటీ? ఇదేం అసాధ్యమేమీ కాదు. అన్ని విద్యల్లాంటిదే ఇదీ! అంది ప్రియ.

సూర్య ప్రియని పక్కకి పిలిచి అన్నాడు

పోనీ, మరో తమాషా చెప్పాచూడు! అంటూ సలహా ఇచ్చాడు. పైగా అడిగాడు!

ఇది ఎవరు రాసి పంపారు?

ఎవరో ఏమిటి? నేనే రాసాను ఈ స్క్రిప్టు! అందుకే ఏడ్చినట్లుంది... నీ తమాషానా.

తల్లీ ఇది సరిసరి వేరేది చెప్పు! అని సూర్య అనంగానే ప్రియకి పౌరుషం నిక్కపొడుచుకు వచ్చింది.

అదేమిటిసార్! ఒక్కసారిగా అలా అనేసారు? ఈ తమాషా నిజంగా, ఓక వ్యక్తి చేసి చూపిస్తే చూసి ఆశ్చర్యపోయి ఇప్పుడు అందరికీ చెప్పాను చేయమంటూ. అంది.

కానీ ఎవరు చేయలేకపోయారు? అన్నాడు సూర్య.

అంతలో వున్నాను. నేనున్నాను... అది నేను చేసి చూపిస్తాను! అంటూ ఓ వ్యక్తి ముందుకు వచ్చాడు. అందరూ చప్పట్లు చరిచారు. కేరింతలు కొట్టారు. సూర్య ఆనందంగా.

కమాన్ కమాన్ అన్నాడు.

ప్రియ మాత్రం షాక్ తింది. ఇతను ఇక్కడికి ఎలా వచ్చాడు? రాగలిగాడు? నేను ప్లేస్ కూడా చెప్పలేదే! అనుకుంటూ

అతను ఆమెని చూసాడు. నవ్వాడు.

చెయ్యచ్చు మేడమ్? అంటూ అడిగాడు అతను.

ఊ, ఎవరైతేనేం.. పోటీ అన్నా పోటీనే! అంది. అతను చాలా సులువుగా, ఆ విన్యాసం చేసి చూపించాడు. అందరూ చప్పట్ల వర్షం కురిపించారు.

సూర్య ప్రియచేత అనికి గిఫ్టుగా వెయ్యి రూపాయలు ఇప్పించాడు. మీ పేరు? అడిగాడు సూర్య.

ఆదిత్య! చెప్పాడు ఆదిత్య ప్రియనే చూస్తూ.

మీరేం చేస్తుంటారు? అడిగాడు సూర్య.

ప్రేమించిన అమ్మాయి నన్ను కాదనుకుంటున్నా పిచ్చికుక్కలా ఆమె వెంటేపడ్తూ తిరుగుతుంటాను! అదికాదు. చదువు గురించి నేను అడుగుతూంట!

బి.టెక్! చెప్పాడు ఆదిత్య.

హాయిగా ఏ ఉద్యోగమో చేసుకోకా ఆ అమ్మాయి వెంట పడటం ఎందుకూ? అంటూ అంతటితో ఆ ప్రోగ్రామ్ ముగించి.

అందరినీ చూస్తూ ఓ.కే... ఓ.కే సీయూ! అంటూ వచ్చి ప్రియ భుజం మీద చెయ్యి వేసి చిన్నగా నవ్వుతూ. ప్రియని రా వెళదాం! అన్నాడు సూర్య కారెక్కిస్తూ. షసలు ప్రియకీ ఆదిత్యని చూడంగానే మతిపోయింది. అలాంటిది, అందరూ చూస్తుండగా ఎన్నడూ లేనిది. తన ప్రియుడిముందే తన భుజంమీద చేతులు వేసి మరీ లాక్కెళ్ళిపోతూ కారెక్కించేసరికి ప్రియకి షాక్‌మీద షాక్ తగిలీ ఈ లోకంలోకి రాలేకపోయింది. మతి పోయినట్లయిందీ అసలు, ఆమెలో, ఆలోచనన్నదే ఆ క్షణాన నశించింది.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 12 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**23**

***కారు వెళ్ళిపోతుంటే - ఆదిత్యకీ, కోపం ఉక్రోషం ఆగలేదు. ఛత్ అంటూ వెనక నుంచీ కారుమీదకి రాయి విసిరికొట్టాడు.***

***అతను నీ ప్రియుడు ఆదిత్యేకదూ? అడిగాడు సూర్య.***

***అవును... భయపడుతూనే చెప్పింది-***

***అతనికోసమే ఈ ప్రోగ్రాం ఈ రోజు ఇక్కడ కండక్ట్ చేసావు కదూ? కోపంగా అడిగాడు.***

***కాదు... అసలు అతను ఇక్కడికెలా వచ్చాడో కూడా నాకు తెలీదు! భయపడ్తూ చెప్పింది ప్రియ...***

అబద్ధం చెప్పినా అతికేలా వుండాలి ప్రియా... ఈ తమాషా అతనికొక్కడికే వచ్చనీ తెలిసీ, అదేరాసీ, అందర్నీ చేయమనీ, వాళ్ళు చెయ్యలేరనీ తెలిసే ఈ తమాషానే చేయమంటూ వత్తిడిచేసి - ఆనక - నీ ప్రియుతుడిచేత చేయించి నెగ్గించి డబ్బు ముట్టచెప్పావు? ఎంత ఛీటింగ్ చేసావు ప్రియా? అన్నాడు. సూర్య మళ్ళీ తనే.

నాతో ఏం చెప్పావు? అతన్ని వదిలేసా, మర్చిపోయా, ఇంక అతన్ని ప్రేమించను అంటూ చెప్పావు కదా! నా మాట మీద గౌరవం వుంచావనుకున్ననేగానీ వెనకగా ఇంత నాటకం ఆడుతున్నావనుకోలేదు. అతను నీ మనసులో వున్నంత కాలం నీవే ప్రోగ్రాములూ బాగా మనసుపెట్టి హుషారుగా చేయలేవు అన్నాడు సూర్య.

సార్, అతనే అన్నాడు కదా, నా ప్రేయసి కాదంటున్నా నేను పిచ్చికుక్కలా వెంటపడుతున్నానంటూ. దాన్నిబట్టయినా నేను నా మనసు మర్చుకున్నాననీ గ్రహించుకోలేరా సార్?

నమ్మమంటావా?

అవునుసార్! ఈరోజు జరిగిందంతా యాదృచ్ఛికంగా జరిగిందే సార్! నా కుటుంబం కోసం నేను ఉద్యోగం చెయ్యాలీ. తప్పదూ అంటున్నా. అతను వద్దంటే స్వార్థపరుడి కింద

జమకట్టి వదిలేసాను. నన్ను నమ్మండి. నా డ్యూటీ ఏదిచ్చినా నేను మనస్ఫూర్తిగా ఆనందంగా చేస్తానుసార్! అంది ప్రియ ఏడుస్తూ. సూర్య ఇంకేం మాట్లాడలేదు. ప్రియ తలదించుకుని కూర్చుంది. ఈరోజు ప్రోగ్రామ్ రబ్ చేసెయ్ దానూ! అంటూ కెమేరామెన్‌కి ఆర్డర్ జారీ చేసాడు సూర్య.

ప్రియ ఇంటికి రాగానే ఆదిత్యకి ఫోన్ చేసింది. ప్రియది ఫోన్ వస్తుందని గెస్‌చేసిన ఆదిత్య టక్‌మనీ ఫోన్ ఎత్తాడు. హలో అన్నాడు ఆదుర్దాగా.

నేను ప్రియని! అసలు నీకేమైందివాళ? ఎందుకు వచ్చావు? అంది ప్రియ.

స్టూడియోకి ఫోన్ చేసాను నీకోసమనీ! అక్కడ వాళ్ళు నీవు లేవని, ఔట్‌డోర్‌కి చిల్కూరు వెళ్ళావనీ చెప్పారు. వెంటనే బైకుమీద బయలుదేరి వచ్చేసాను.

అదే ఎందుకు వచ్చావ్ అని అడుగుతున్నాను!

ఏమో, నిన్న చూడాలని పిచ్చిపిచ్చిగా కోరిక కలిగింది. రాత్రంతా నువ్వే గుర్తుకు వచ్చి అస్సలు నిద్రపట్టలేదు. ఎలాగో తెల్లారిందనిపించి మీ యింటికి ఫోన్ చేసాను ఎవరో స్టూడియో నుంచి  అన్నట్లుగా, అప్పటికే నీవు వెళ్ళిపోయావనీ మీ యింట్లో వాళ్ళు చెప్పారు. అంటూ ఆగి మళ్ళీ, ఎక్కడ షూటింగ్ అనీ అడిగితే నేనెవరో థర్డ్‌పర్సన్ అనీ తెలిసిపోతుంది కదా! అందుకే వాళ్ళని యింకేం అడగకుండా స్టూడియోకి ఫోన్ చేసా, మీ తమ్ముడినని. అంతే, వాళ్ళు ప్లేస్ చెప్పారు. ఓ గంటలో నిన్ను చేరా అంటూ చెప్పాడు.

నీవల్ల నా ఉద్యోగం ఊడిపోయే ప్రమాదం వచ్చింది తెలుసా? కోపంగా అడిగింది.

అలా కావాలన్న కోరికతోనే కదా వచ్చింది నేను! కానీ ఆ సూర్యగాడు. నా కళ్ళముందే నీ మీద చెయ్యివేస్తూ మరీ లాక్కెళ్ళిపోయాడు తనే పెద్ద ఓ డైరెక్టర్‌గాడిలా ఫోజు కొడ్తూ... కోపంతో ఊగిపోతూ అరిచాడు ఆదిత్య.

అది నిన్ను చూసే కావాలని అలా చేసాడు! నీవల్లే అతను నన్నలా అందరిలో ఇన్సల్ట్‌చేసాడు. ఇంకా నయం.. నీవు అతను ఇంకాసేపు ఆగితే పెద్ద గొడవ జరిగి కొట్టుకునేంత పరిస్థితి వచ్చేది. సందర్భం కట్ చేస్తూ అతను బయలుదేరిపోవటమే నయమైంది.

రాకుంటే, వాడు నన్నేం చేయలేకపోయేవాడేమో కానీ నేను మాత్రం అతన్ని లాగి కొట్టేవాడిని. చీరేసేవాడిని! కక్షగా అన్నాడు.

వెంటనే వాళ్ళు నిన్ను జైల్లోనూ కూర్చోపెట్టేవాళ్ళు! ఊరుకునేవారా! అయినా నీ సంగతి నాకు తెలీదా! నీకు నా విషయంలో ఏం జరిగినా చూస్తూ ఊర్కోలేక కోపం ఆవేశం వచ్చేస్తాయి. అందుకే నేను భయపడింది. పైగా అతను మొదటిసారిగా చెయ్యి వేసాడు నామీద!

షటప్... తోలు వలిచేస్తా వచ్చి. మీ వాళ్ళెవరున్నా నేను లెక్కచేయను. అవసరముంటే మన విషయం కూడా వాళ్ళకు చెప్పేస్తా.. నా సంగతి నీకు తెలీదేమో...

ఎందుకు తెలీదు మహానుభావా? నీ సంగతి నాకు బాగా తెలుసు! అందుకే దూరం దూరంగా వుంటున్నాను. నువ్వు నమ్మినా నమ్మకున్నా సూర్య మొదటిసారే, అదీ నీమీద కోపంతోనే అలా చేశాడు. అతను నిన్ను గుర్తుపట్టేసాడు కాబట్టే నిన్ను ఏడిపించాలని నామీద చెయ్యివేసాడు అంది.

ఇంకోసారి ఇలా జరిగిందా, నిన్నూ వాడినీ కూడా చంపేస్తాను అందుకే అలాంటి పోకిరీలుండే చోట పని చేయవద్దంటున్నాను. ఆ పని  వదిలేయ్! అంటూ ఆదిత్య అవతలినుంచీ అరిచాడు రెచ్చిపోతూ.

చెప్పాగా! అవసరమనిపిస్తే నిన్ను నీ ప్రేమనీ వదులుకుంటానే కానీ, ఆ జాబ్ మా జీవనాధారం మాత్రం వదలను! అంటూ చెప్పి ఫోన్ పెట్టేస్తూ.

ఇంకోసారి హెచ్చరిస్తున్నా! నీకు నా మీద ఎటువంటి అధికారం లేదు. నా జోలికికానీ, నా ఉద్యోగం జోలికిగానీ రాకు! నా విషయం నీకు అనవసరం! నా షూటింగ్‌లకి ఎప్పుడూ రాకు స్టూడియోకి ఫోన్ నాకోసమైనా చెయ్యకు! అంటూ కోపంగా ఫోన్ పెట్టేసింది ప్రియ.

ఆదిత్య ఫోన్ విసిరికొట్టిన చప్పుడు విన్నాకే, ప్రియ ఫోన్ పెట్టేసింది. ఆమెకి చాలా దిగులుగా వుంది.

ఏరికోరి ఏం కష్టం తెచ్చుకుంటాడో తెచ్చిపెడ్తాడో ఈ ఆదిత్య అని! అందుకే, చాలా కరాకండీగా చెప్తోంది! అయినా అతనిలో ఏ మార్పు రావడంలేదు. ఇలా ఎన్నాళ్ళు, ఎన్నేళ్ళూ కొట్టుకుంటూ తిట్టుకుంటూ సాగుతుంది ఈ ప్రేమ? అనుకుంటూ దిగాలుపడింది ప్రియ.

* * *

మర్నాడు స్టూడియోలో వర్క్ పూర్తవగానే స్నేహితులు నలుగురూ కలిసి, ఓ మూలలోకెళ్ళి కూర్చున్నారు. ప్రియ, సుధ, సోనీ, రోజాలు!

ఏంటే ప్రియా మాట్లాడాలన్నావ్? అడిగింది రోజా. జరిగిందంతా చెప్పింది వాళ్ళకు ప్రియ. వాళ్ళు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

ఏంటే? అలా చూసుకుంటున్నారు! నా మాటమీద మీకు నమ్మకం కలగలేదా ఆదిత్యలా అంది బాధగా.

ఛ, అదేంకాదే... సూర్య నీమీద చెయ్యివెయ్యటం గురించే ఆలోచిస్తున్నాం! నీ నమ్మకాన్ని అతను పోగొట్టుకునే సమయం అసన్నమైందే అనీ బాధపడుతున్నాం! అంది సుధ.

అంటే ఏమిటో కొంచెం అర్థమయ్యేలా చెప్పండే అంది ప్రియ కంగారుపడ్తూ.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 14 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

**24**

***ఏం లేదే!ఏ అతనికి ఆడాళ్ళ జబ్బు వుంది! ముందు చెయ్యి - అన్నీ వేసాకే సహజంగా ఉద్యోగం ఇస్తాడు. నీ విషయంలో అలా జరగలేదనీ, మొన్న - నువ్వు అతను మంచి క్యారెక్టర్ కలిగిన వ్యక్తే అనంగానే అర్థమైంది. మా అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఎవరినీ అంత సులభంగా వదలని అతను, నిన్నెలా వదిలాడా, ఎలా ఉద్యోగం ఇచ్చాడా అన్నదే మాకింతవరకు అంతు చిక్కలేదు అంటూ సుధ అంటుంటే- ఇప్పుడర్థమైంది - ఉద్యోగం యిచ్చి ముందు నిన్ను తొక్కి పెట్టాకే, చెయ్యి వెయ్యవచ్చని ఆగాడు... అంటూ రోజా పూర్తి చేసింది. అసలు పాయింట్‌ని.***

ప్రియా అతన్ని ఎదిరించి బ్రతకలేవు. ఇక్కడ ఉద్యోగమూ చేయలేవు. ఉద్యోగం పోతే నీ కుటుంబం వీధిన పడుతుంది. ఏది చేసినా, ఏది ఏమైనా ఓర్పు వహించు. అతన్ని రెచ్చకొట్టుకోకు. వీధినపడ్డావు. లేదా ఇక్కడే టార్చర్ అనుభవిస్తావు! అంటూ సోనీ హెచ్చరిస్తుంటే...

అంటే, అతనికి లొంగిపోవాలా... ఒకవేళ అతనే కనక నన్ను ఆవిస్తే!

అంతే మరి! సుధ అంది.

మీరు అలాగే వచ్చారా?

ముగ్గురు తలదించుకుంటూ తలలోపారు.

ఛీ అలాంటి జాబ్ మనకెందుకే! ప్రియ అంటూంటే.

నీతులు కడుపులు నింపవు అంటూ లేచింది రోజా. ప్రియ అందరితోపాటు తను నడిచింది దిగ్భ్రమతోనే.

* * *

మర్నాడు యధావిధిగా.

ప్రియ స్టూడియోకి వచ్చింది. రావటంతోనే సుధ ఎదురువచ్చి.

“ఏయ్ ప్రియ... నీకో మాట చెప్పాలి, ఇటురా!” అంటూ ఓ పక్కకి లాక్కెళ్ళింది. బరబరా గుంజుకుపోతుంటే.

“అబ్బ ఏంటే.. అలా లాక్కెళ్ళిపోతున్నావు? వదులు! పడిపోతానే వదులు.. వదలమంటూంటే.. నేనే వస్తానులే పద,” అంటూ చెయ్యి వదులు... వదలమంటూంటే.. నేనే వస్తానులే పద “అంటూ చెయిస్య వెనక్కి లాక్కుంటూ సుధ వెనకే నడిచింది.

“ఆ ఏమిటో చెప్పు తల్లీ... అంతటి రహస్యం?” అంది విసుగ్గా.

“వినే ఓపికాలేదా?” అంటూ అరిచింది సుధ.

“చెప్పమన్నాగా... చెప్పు?” అంది ప్రియ.

“నిన్న రాత్రి కిషోర్ లాడ్జిలో రైడ్ జరిగింది తెలుసా?”

“జరిగితే జరిగుండవచ్చు! మధ్య నీకేంటే బాధ?” నవ్వుతూ అడిగింది ప్రియ. సుధ తలమీద ఒక్క జల్లకాయ ఇస్తూ,

“అబ్బ, వినవే... నవ్వకు, కొట్టకు, అప్పుడూ కాలేజీలో ఇలాగే జల్లకాయలూ మొట్టికాయలూ కొట్టి చంపేదానివి! ఇంకా ఆ దరిద్రపు అలవాటు పోలేదా ఏం? ఇంట్లో మీ చెల్లెల్ని, తమ్ముడ్నీ కూడా ఇలాగే కొట్టి చంపేస్తున్నావా?” అంటూ గట్టిగా గిచ్చింది సుధ.

ఓ చేత్తో తన తలని రాసుకుంటూ, మరోచేత్తో ప్రియని భుజంమీద గట్టిగా గిల్లేస్తూ.

“నీ అలవాటు మాత్రం పోయిందా? నీకిదేం దొబ్బుడాయి. గిల్లి చంపేస్తున్నావ్?” అంటూ భుజం మీద సుతారంగా రాసుకుంటూ.

“ఆ, ఆ విషయం ఏమిటో చెప్పిచావు!” అంది కోపంగా, సుధని ప్రియ. వారికలా గిచుకోటం, కొట్టుకోటం, తిట్టుకోటం, అలవాటే. రోజాకయితే వాళ్ళ టిఫిన్ బాక్స్లల్లోంచి ఐటమ్స్ ఏమున్నా అవి తీసుకుని తినేయటం అలవాటు. పోనీ వాళ్ళదగ్గర డబ్బు చూస్తే చాలు, బేకరీలకుపోదాం అంటూండటం ఓ పరిపాటి. నలుగురూ మంచి మిత్రులు.

“రాత్రి హూటల్‌లో రైడయింది అన్నానుకదా! ఆ రైడ్‌లో పట్టుకుంది ఎవరినోకాదు! డాప్ డైరెక్టర్లు అని చెవిలో వాళ్ళ పేర్లు చెప్పింది. “వాళ్ళతో రూమ్‌లో వున్న మన రోజానీ, సోనీని కూడా పట్టుకున్నారు. డైరెక్టర్ల పేర్లు తొక్కిపెట్టి సోనీ రోజాల పేర్లు మాత్రం ఫలానా టీవీలో పనిచేసే వారు. అంటూ మాత్రం వేసారు! ఈరోజు ఉదయం పేపరు చూడలేదా?” అంటుంటే సుధ, ప్రియ ఆశ్చర్యపోతూ,

‘‘అయితే మనవాళ్ళు.. ఇప్పుడు పోలీసు కస్టిడీలో వున్నారా?’’ అంది.

‘‘మంచిదానివే!... నవ్వింది సుధ.

‘‘అదేమిటే.. నువ్వేకదా, వాళ్ళని పోలీసులు రైడ్‌చేసి పట్టుకున్నారు అన్నావు? పోలీసులకు దొరికిన వాళ్ళు జైల్లో వుండగా ఇంకెక్కడ వుంటారు? చిరుకోపంగా అంది ప్రియ.

‘‘స్టూడియోలోనే!... అంం రాగం తీస్తూ సుధ.

‘‘స్టూడియోలోనా?’’ ఆశ్చర్యపోయింది ప్రియ.

‘‘అవును... స్టూడియోలోనే! వచ్చి హాయిగా పనిచేసుకుంటున్నారు కూడా!’’

‘‘ఎలా?’’

‘‘ఎలా ఏంటి?’’ చేత్తో - నోటితో - కాళ్ళతో -’’ సుధ నెత్తిమీద టప్పుమనీ జల్లకాయ వేసింది ప్రియ. కోపంగా అంది మళ్ళీ.

‘‘ఏం తమాషా చేస్తున్నావా నాతో? అసలేం జరిగిందో చెప్పు నాతో లేదా.’’ అంటూ చెయ్యెత్తింది ప్రియ విసుగ్గా.

అవునే నేనన్నదీ నిజమే! వాళ్ళకి ఇలా అలవాటే! ఎప్పుడూ ఎవరో ఒకరితో కలిసి అలా లాడ్జికు వెళ్ళటం, దొరకిపోవటం, ఆనక - పేరున్న ఏ పెద్ద మనిషో వాళ్ళని క్షణాలపై విడిపించేయడం ఈ లోగా ఏ పేపర్‌వాళ్లో ఎవరికీ తెలియకుండా తెల్లారేలోగా ఈ న్యూస్‌ని పేపర్‌లో వేసేసి గోలలేపటం ఇదంతా మామూలే! ఇలా చాలాకాలంగా జరుగుతూనే వుంది!’’ అలవోకగా చెప్పేసింది సుధ.

‘‘అసలు వాళ్ళు ఎందుకే అలా వెళ్ళటం?’’

‘‘డబ్బుకాశపడో, లేక పైవాళ్ళ ఒత్తిడో, లేక పక్స్‌పీరియన్స్ కోసమో, లేదా వాళ్ళని, ఎవరో ఒకరు బలవంతం బ్లాక్‌మెయిల్, ఫోర్సు, చేయడం వల్లనో, ఏదో ఒకటి కావచ్చు. ఎనీవే.. చాలా వరకూ చాలా మంది డబ్బుకోసమే వెళ్తుంటారు. ఇక్కడ ఒక్క జీతం అందుకుంటూంటే, పార్ట్‌టైం జాబ్‌గా, అక్కడికి వెళ్తే నెలలో ఏ కొన్నిసార్లు వెళ్ళినా ఆ పార్ట్ టైం జాబ్‌కి కొన్ని వేలు మూటకట్టుకోవచ్చు! అందుకే అలవాటైన మాపతలూ, కొత్తదనం, భయం, బెరుకు, సిగ్గు, అభిమానం, ఇవి వదులుకున్న కొందరు అలా కూడా వెళ్తూ సంపాదన పెంచుకుంటూంటారు! ఇన్‌ఫ్లూయెన్స్‌తో, పట్టుబడ్డా వదిలించుకుంటూ బయటపడుతుంటారు! ఇదంతా కామన్‌థింగ్? గ్లామర్ చూపించేచోట్ల, గ్రామర్ కబుర్లు

పనికిరావు. గ్రామర్ నేర్చుకోటానికి చదువు చదవాలి. గ్లామర్ పంచేచోట బతుకు చూపించాలి. దట్సాల్! చాలా తేలికగా లైఫ్‌నీ, శీలానికున్న విలువనీ తీసిపారేస్తూ మాట్లాడేసింది సుధ.

“ఛ... అలా మాట్లాడటానికి నీకు సిగ్గుగా లేదూ? అయితే వాళ్ళు ఇక్కడ వర్క్ చేస్తూ సంపాదించే సందాదనే కాకుండా ఒళ్ళు అమ్ముకుని వేలకు వేలు సంపాదించుకుంటున్నారంటావ్ అంతేనా? ఇక్కడికొచ్చాక సిగ్గు, లజ్జా కూడా వదిలేసి ఎలా అయిపోయారే? నువ్వు కూడానా? అని అడిగింది ప్రియా....

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 15 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

# రంగులవల

## 25

*"నేనేం వాళ్ళలా, ఎప్పుడూ ఎవ్వరికీ ఎక్కడా పట్టుపడలేదు!" ఉక్రోషంగా సమాధానమిచ్చింది సుధ-*

*"అంటే... నువ్వు వెళ్లావా?" ఖంగుతింది ప్రియ.*

*"అఫ్‌కోర్స్... అప్పుడప్పుడు, చెప్పాగా, అదీ ఏ పెద్దవాళ్ళ వత్తిడో, ఫోర్స్, బలవంతం మీదనో... లేదంటే ఉద్యోగం ఊడే ప్రమాదం వస్తుంది! అందుకనీ,. భయపడీ మాత్రమే! డబ్బుకోసం కాదు..."*

"ఛీ ఛీ... మీరంటేనే నాకు అసహ్యం వేస్తోంది. ఇలాంటి ఉద్యోగాలు వుంటేనేం, లేకపోతేనేం? ఆడతనాన్ని పణంగా పెట్టాల్సి వచ్చే ఉద్యోగాలు, సంపాదనా వున్నా ఒకటే లేకున్నా ఒకటే! న్యాయంగా, ధర్మంగా మరో జాబ్ చేసుకోవచ్చు. కాదంటే అడుక్కుతిని బతకొచ్చు! మిమ్మల్ని నా ఫ్రెండ్స్ అనీ చెప్పుకోటమే నాకు సిగ్గు వేస్తోంది. అసలు మగాళ్ళది కాదే తప్పు! మీలాంటి ఆడాళ్ళది! డబ్బుకోసం బరితెగించిన ఆడది ఏ ఫీల్డులో వున్నా, ఏ ఉద్యోగంలో వున్నా డేజరే! నీ మొఖం నాకు చూపించకు" అంటూ ప్రియ తన కేబిన్ వైపుకి నడిచింది చిరాగ్గా కోపంగా!

* * *

గదిలో ఏదో పనిచేసుకుంటున్న ఆదిత్యని తండ్రి పిలిచాడు.

"ఊరునించి అత్తయ్య, పద్మా వస్తున్నారు" అన్నాడు.

"ఇప్పుడెందుకటా వాళ్ళు?" చిరాగ్గా ముఖంపెట్టి అడిగాడు.

"వాళ్ళు వచ్చేది నీకోసమే!" చెప్పాడు.

"నాకోసం రాజ్యం అత్తయ్యా, పద్మ రావటం ఏమిటీ?"

"వ్యంగ్యమా? పద్మని నీకిచ్చి చెయ్యాలనుకుంటున్నాం. అందుకే పద్దుని తీసుకుని మరీ వస్తోంది అత్తయ్య. పాపం పద్మకి తండ్రి కూడా లేడు. వున్నది మనమేకదా! అందుకే పద్దుని నా యింటికి కోడలిగా చేసుకుంటాను. నువ్వు దానితోపాటే ఇక్కడే మా యింట్లోనే వుండిపోదువుగానీ. అక్కడ వంటరిగా ఎందుకు?" ఉత్తరం రాసి పిలిపిస్తున్నను.

ఆదిత్యకు మతిపోయింది. పద్మతో తనకి పెళ్ళా? అసలే, పద్మ తోకలేని కోతి! వస్తోందంటేనే భయంగా వుంది. ఇంక ఆ కోతితో పెళ్ళికూడానా? అనుకుంటూ ఆముదం తాగినవాడిలా ముఖం పెట్టాడు ఆదిత్య.

అది చూసి తండ్రి అడిగాడు.

''ఏమిటా ముఖం? నేను చెప్పింది విన్నావా లేదా?''

''విన్నాను!''

''ట్రైన్ వచ్చేందుకు ఓ గంటే టైముంది. వెళ్ళి వాళ్ళని రిసీవ్ చేసుకునీ తీసుకురా. ఆదివారం నువ్వు ఇంట్లో వుంటావనే వాళ్ళని ఈరోజు రమ్మన్నాను!''

''ఆదివారమైనా నాకు చాలా పనులున్నాయి!'' ఆదిత్య అన్నాడు ఆ పని తప్పించుకోవాలని.

''అవన్నీ ప్కనపెట్టు ఈ పూటకి! నాకు వంట్లో నలతగా వుంది. నే వెళ్ళలేకే నిన్ను పంపిస్తున్నాను.'' తండ్రి ఆజ్ఞాపించాడు.

ఆదిత్యకి ఇంక కదలక తప్పలేదు. ఈ బాధలన్నీ లేకుండా అడుక్కు తినాల్సి వచ్చినాసరే అని నేను ప్రియ ఫారిన్ వెళ్ళిపోవాల్సింది! ఇప్పుడు ఇలా ఎవరి బాధా వుండేదికాదు, మా యిద్దరి మధ్యా గొడవలూ, వచ్చేవి కావు'' అని గొణుక్కుంటూ బయలుదేరాడు.

* * *

ప్రియ ఇంటికి వచ్చినా మనశ్శాంతిగా లేదు. పడుకున్నా, అన్నీ ఆలోచనలు! జరిగిన సంఘటనలు కళ్ళముందు రీలులా తిరగసాగాయి. ప్రతి సంఘటనా తనకి బాధనే కలిగిస్తోంది.

సూర్య మంచివాడుకాదా! ఇకపై అతనితో సాధింపులు, వేధింపులు అనుభవించాల్సి వుంటుందా? ఆదిత్యని ఏడిపించాలనే సూర్య తన భుజంమీద చుట్టూ చెయ్యి వేసాడేమో! ఆ తర్వాత వ్యాన్‌లో బుద్ధిగానే కూర్చున్నాడు కదా? ఏ అసభ్యకరమైన పనులూ చేయలేదు కదా? అతనితో నీ ప్రేమ మానుకో, అతనో కుళ్ళుబోతులా, శాడిస్టులా నీ జీవితాంతం నరకం చూపెడతాడు. ముందు నీ ఎదుగుదల, నీ ప్రొఫెషన్.. గురించి కాన్‌సన్‌ట్రేషన్ చెయ్యి అంటూ అంతము ముందు హితవు చెప్పాడు. తనూ సరే.. ఇకపై ఆదిత్య జోలికిపోను. నా పదేదో నేను మీరు చెప్పినట్టే వింటూ చేసుకుపోతాను అంటూ మాటిచ్చింది.

కానీ ఆ మాట తప్పి ఆదిత్యని, కావాలని, గెలిపించి, గిఫ్ యిచ్చాననే సూర్య తప్పుగా భావించి, అలా చెయ్యివేసాడు. ఆదిత్యని ఉడికించడానికి?

మరి ఆ అమ్మాయిలు ముగ్గురు ఏంటి అలా సూర్యమీద చాడీలు చెప్పారు? అదీ అంత భయంకరంగా చెప్పారు. అది ఎంత వరకూ నిజం? నమ్మవచ్చా? నమ్మకూడదా?

వీళ్ళేమయినా తను తనకు ప్రోగామ్స్ ఎక్కువ ఇస్తున్నాడనీ బాగా చూసుకుంటున్నాడనీ కుళ్ళుతో అన్నారేమో? అసలు. ఈ బాధలన్నీ లేకుండా ఫారిన్ పారిపోయి ఏదో ఒకటి చేస్తూ ఆఖరికి ముష్టెత్తుకునైనా, పెట్రోల్ బంకుల్లో పనిచేసైనా బతకాల్సింది.

అంతా ఆదిత్యవల్లే వచ్చింది. చివరికి నీతులు చెప్పి తను భయపడీ తనను భయపెట్టీ మొత్తం ఆశలు, ఆశయాలు, అన్నీ, కుప్పకూల్చి ఇదిగో ఇలా ఇద్దరూ అఖరికి అపార్థాలతో విడిపోవాల్సి వచ్చింది.

అవునూ - నిజంగానే సుధా, రోజా, సోనీ లడ్జిలకెళ్తున్నారా, వెధవ పనులు చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారా? తనకు ఆబద్ధం చెప్తూ, ఏడిపించాలని చూస్తున్నారా? భయపెడ్తే దెబ్బకి ఉద్యోగం వదిలి పారిపోతానని అనుకుంటున్నారా?

వాళ్ళు ఏది చెప్పినా తను నమ్మదు, వినదు, ఏదో కొలీగ్స్ కామట్టి టైంపాస్‌కి, కాలక్షేపానికి, లీజర్ టైములో అస్కు కొట్టుకోడానికి మాత్రమే వాళ్ళతో కలుస్తుంది.

సూర్య విషయంలో వాళ్ళేం చెప్పినా వినొద్దు. లాడ్జిలు, గోడౌన్‌లు, గెస్ట్‌హౌస్‌లు అంటూ ఏది చెప్పినా నమ్మదు. నా పనేదో మన ఉద్యోగమేందో మనం చేసుకుపోదాం అనుకుంది ప్రియ. అప్పుడే ఇంకో ఆలోచనా వచ్చింది.

వాళ్ళు ముగ్గురూ తన మధ్యా సూర్య మధ్య పాలిటిక్స్ ప్లే చేద్ధామనుకుంటున్నారేమో! ఇక వీళ్ళ పప్పులేం ఉడకనివ్వొద్దు. రేపటి నుంచి వీళ్ళతోను మామూలుగానే వుండాలి. వాళ్ళ మాటలు నమ్మినట్లుగా భయపడినట్లుగాను వుంటే అక్కడ నేనే ఒంటరిగా మిగిలిపోతాను. వాళ్ళేం చేసుకుంటే తనకేం? వాళ్ళు ఎలాపోతే ఎక్కడికి పోతే తనకేం? అని దీర్ఘంగా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాక, అప్పుడు ఆమె మనసు తేలికైంది. గుండెలలోని భారం దిగిపోయినట్లయింది.

* * *

ఉదయం త్వరగా లేచి ముస్తాబయింది. తల్లి కాఫీ, టిఫిన్‌లు అందించింది.

"ప్రియా.. రాత్రి నీవు అలసటగా వున్నావనీ ఊరుకున్నాను. ఇదిగో, ఈ బట్టలు చూడు పండగ వస్తోందికదా! నేను మీ నాన్నా, స్వాతీ, రమణా వెళ్ళి అందరికీ సరిపడా బట్టలు

కొనుక్కొచ్చాము. బావున్నాయా తల్లీ, చూడు... ఇది నీకు, ఇది నాకు, అవి నాన్నకి, ఇదిగో ఇవి స్వాతి బట్టలు, అవి రమణకి.. అన్నీ చూడు ప్రియా.. నాకు మంచి సెలెక్షన్ వచ్చుకదా?'' అంటూ తల్లి చూపిస్తుంటే.

''అదేంటమ్మా అందరికీ కొన్నావుకానీ, నానమ్మకి ఏమీ తేలేదా, పాపం నానమ్మ. మనందరికీ పెద్ద దిక్కుగా ఓ కంట కనిపెట్టుకుంటూ మనతోనే కష్టమో నిష్ఠూరమో అనుభవిస్తూ వుంటోంది. అలాంటిది పండక్కి నానమ్మకి బట్టలు తేలేదంటే.. నేను కట్టుకోను'' అంది ప్రియ.

అప్పుడు చూపించింది తల్లి. ప్రియకి మీనాక్షి బట్టలు!

''అన్నింట్లోకి నాఅక చాలా నచ్చాయి!'' అంటూ ముద్దు పెట్టుకుని ఇచ్చింది ప్రియ.

మీనాక్షి మురిసిపోయింది మనవరాలిని చూసుకుని.

ఆ తర్వాత ప్రియ స్టూడియోకి బయలుదేరింది.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 16 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**26**

***సూర్య ప్రియ కోసం ఎదురు చూస్తున్నాడు. ఆమె రాగానే ''ప్రియా... నీకో గుడ్‌న్యూస్ చెప్తాను. నాకేం ఇస్తావు?'' అంటూ అడిగాడు.***

***''చెప్పండి సార్, ముందు అదేమిటో? ఆ తర్వాత ఏమిస్తే బావుంటుందో ఆలోచించి చెప్తాను.''***

***''ఇక్కడికొచ్చాకే నీకు బాగా తెలివితేటలు వంటబట్టాయి. చాలాకీతనం, హుషారు, ఉత్సాహం పెరిగాయి. ఫాస్ట్‌గా తయారయ్యావు'' అంటూ ఓ క్షణం ఆగి - ఆమెని లోపలికి చెయ్యి పట్టుకుని లాక్కెళ్ళి...***

''ఇదిగోండి సార్, మీకు కావల్సిన హీరోయిన్!... అంటూ అక్కడున్న వాళ్ళలో ఓ పెద్దాయనకు చూపించాడు.

ఆ రూమ్‌లో నలుగురు వ్యక్తులు కూర్చున్నారు.

ప్రియకి అదేం అర్థం కాలేదు. ఆశ్చర్యంగా చూస్తోంది. అది కనిపెట్టి సూర్యే అన్నాడు...

"అలా కూర్చో ప్రియా... అంతా చెప్తాను" అంటూంటే ప్రియ కూర్చుంది. వాళ్ళు ప్రియని చూస్తున్నారు. ప్రియ వాళ్ళని చూస్తోంది. చూడబోతే వాళ్ళేదో పెద్ద పార్టీ వాళ్ళలా అనిపించారు ప్రియ కంటికి.

"వీళ్ళో మెగా సీరియల్ తీస్తున్నారట. దాంతోపాటే ఓ భారీఎత్తు సినిమా కూడా ప్లాన్ చేస్తున్నారట. ఈ రెంటికీ నిన్ను హీరోయిన్‌గా పెట్టుకోవాలని అనుకుంటున్నారు. నన్ను అడిగితే మరి కాస్సేపట్లో వస్తుంది ఆమెనే అడగండి!" అంటూ చెప్పాను. వాళ్ళు కూర్చున్నారు నీ కోసం. ఈరోజు లక్కీగా నువ్వు కాస్త ముందుగానే వచ్చావు" అంటుంటే వాళ్ళు ఆశ్చర్యపోయారు.

"ఇదేమిటి. మీరేకదా సూర్యాగారూ ఆమెని మాకు రికమండ్ చేస్తే" అంటూ సీరియల్ నిర్మాత పాండే అడిగేసాడు కూడా!

పాండే మాటలకి ప్రియ ఆశ్చర్యంగా సూర్యని చూసింది.

ఊహించని ఈ పరిణామంతో ఆమె తబ్బిబ్బు అయ్యింది. ఇంతకీ ఇది నిజమా? కలా?....

"అవునా సార్?" అంది ఏమనాలో తోచక.

"అవును. నేను రికమండ్ చేస్తే నువ్వు చెయ్యవేమోననీ, అలా చెప్పాను. వాళ్ళు ఎవరినైనా మంచి చలాకీగా ఉండే అమ్మాయిని తమకు హీరోయిన్‌గా చూపించమన్నారు. నాకు, అందరికన్నా నువ్వే బెటర్ అనిపించి, నీ పేరు సజెస్ట్ చేసాను. వాళ్ళు నీ కోసం వెయిట్ చేశారు. దట్సాల్" అన్నాడు.

"థాంక్యూ సార్... నా మీద మీకు అంత మంచి ఒపీనియన్, కాన్ఫిడెన్స్ కలిగినందుకు" అంది ప్రియ.

"అమ్మా... ప్రియా.. మరి మీకు ఇష్టమేనా? మా మెగాసీరియల్ పేరు ఏమిటనుకుంటున్నారు?"

"చెప్పండి!" అంది ప్రియ.

"ప్రియ..." అన్నాడు సీరియల్‌కి డైరెక్టర్ కృష్ణ.

‘‘అది నా పేరేనండీ... మీ సీరియల్ పేరేమిటి? అర్థంకాక అంది.

‘‘ప్రియ..’’ పాండే అన్నాడు.

‘‘చెప్పండి సార్!’’ అంటుంటే ప్రియ...

అందరూ నవ్వారు ఒక్కసారిగా! వాళ్ళంతా ఎందుకు నవ్వుతున్నారో ప్రియకి అస్సలు అర్థం కాలేదు.

అప్పుడు సూర్య చెప్పాడు ‘‘ప్రియ వాళ్ళు సీరియల్ పేరు కూడా. ‘ప్రియే’... బావుంది’’.

‘‘పేరు బావుంది‘‘ అంది ప్రియ నవ్వి.

‘‘అయితే నీకు ఒకేనమ్మా...’’ కృష్ణ అడిగాడు.

‘‘ఇంట్లో, అడిగి చెప్పాలండీ!’’ అంది.

‘‘ఎప్పుడు చెప్తావు?’’ పాండే అన్నాడు.

‘‘రేపు’’ అంది.

‘‘ష్యూర్...’’ అడిగాడు కృష్ణ

‘‘ష్యూర్ సార్!‘‘ అంది ప్రియ

‘‘మా సంస్థలో పనిచేస్తే రెమ్యునిరేషన్‌కేం కొదవ ఉండదు! చాలా బాగా ఇస్తాం. అలాగే వర్క్ కూడా పర్‌ఫెక్ట్‌గా తీసుకుంటాం! సరేనా?’’ చెప్పాడు పాండే.

‘‘సరే సార్... ఒకవేళ యింట్లో కనక ఒప్పుకుంటే సూర్యగారు రికమండ్ చేసారు కనక, ఆయనకి ఏం మాటరానీయకుండా, మీ అందర్నీ మెప్పిస్తూ ఉండేలా వర్క్‌లో కృషిచేస్తాను’’ అంది ప్రియ.

‘‘మా మెగా సీరియల్‌లో చేసావంటే ఆకాశమంత ఎత్తు ఎదిగిపోయినట్లే లెక్క సుమారు ఆరు వందల ఎపిసోడ్స్ సీరియల్ మాది. నీకు మంచిపేరు, ఖ్యాతి, డబ్బూ వస్తుంది మా సీరియల్ వల్ల’’ అన్నాడు పాండే.

మనసులో బోలెడంత ఆనందంగా ఉన్నా పైకి తేలకుండా ఒబ్బిడిగా కూర్చుని వింటోంది ప్రియ. ఆ తర్వాత వాళ్ళు వెళ్ళిపోయారు. సూర్య మురిపెంగా చూడాడు ప్రియని.

“ప్రియా... జీవితంలో నీకొచ్చిన మంచి సదవకాశం ఇది! వదులుకోవద్దు. మీ ఇంట్లో వారికి ఎలాగయినా నచ్చచెప్పి ఒప్పించుకో! ఇంత మంచి ఛాన్స్ మిస్ చేసుకోకు!” అన్నాడు.

“సరే సార్! ఇంట్లో అడిగి చూస్తాను వాళ్ళు ఎలా అంటే అలా!” అంది ప్రియ.

సాయంత్రం ఎప్పుడవుతుందా? ఎప్పుడు ఇంటికి వెళ్ళిపోయానా? అని ఆశగా ఎదురు చూసింది ప్రియ.

“ఆ... ప్రియా మీ ఫ్రెండ్స్‌ని సినిమాకి రికమండ్ చేసింది కూడా నేనే! చెప్పారా?” అడిగాడు ప్రియ.

“వాళ్ళు అలాంటివి ఎందుకు చెప్తారు? మీమీద చాడీలు చెప్పారే కానీ...” అని మనసులో అనుకుని పైకి మాత్రం నవ్వి.

“అలాగా సార్! వాళ్ళు చెప్పలేదు. అనవసరం అనుకొన్నారేమో. ఏమయితేనేం మీవల్ల అందరికీ ఎంతో అంత ఉపకారమే జరుగుతోంది. అందరం బాగుపడుతున్నాం!” అంది ప్రియ.

“ఈ రోజు నీ వర్కేమిటి?” అడిగాడు సూర్య.

“మధ్యాహ్నం ఒక ఆర్టిస్టుతో ఇంటర్వ్యూ ప్రోగ్రాం ఉంది సార్! అది చేయాలి” అంది.

“అందాక ఏం పని లేదా?” అడిగాడు సూర్య

“ఎందుకు సార్?” అంది ప్రియ.

“ఏం లేదు... ఫ్రీగా ఉంటే మాట్లాడుకుందాం” అనీ చెప్పాడు సూర్య.

“చెప్పండి...” అంది నవ్వుతూ.

“ఆదిత్యా, నువ్వూ, పెళ్ళి చేసుకుందామనుకున్నారా?” అన్నాడు. ఊహించని ప్రశ్నకి ఖంగుతింది ప్రియ.

“ఈ సంగతి ఈయనకెందుకూ?” అనుకుంది మనసులో. అయినా ఆలోచించి ఎందుకయినా మంచిదనుకుంటూ...

“లేదు సార్! అతనికీ నాకు పడదు!” చెప్పింది.

‘‘అంటే అలాంటి ప్రపోజల్ లేదంటావా? నీకిష్టమైన వాడినే నువ్వు చేసుకుంటానంటావ్!’’

‘‘అంతే సార్!’’ అంటూ లేచింది. సూర్య మనస్తత్వం కనిపెట్టింది కాబట్టే. ఇంక అక్కడ కూర్చోటం మంచిది కాదనుకుంటూ, తర్వాత పనిపూర్తయి సాయంత్రానికి ఇంటికి బయలుదేరింది ప్రియ.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 17 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**27**

***"బావా...బా... నీకూ నాకూ పెళ్ళంట! కోవెలతోట విడదంటా"... "కోతీ బావకు పెళ్ళంటా, పెళ్ళి కూతురిని నేనేనంటా.." బలే... బలే... బావా - మనకు పెళ్ళి... మనం కొత్త బట్టలు కొనుక్కోవాలి. పెళ్ళి పందిరిలో కూర్చోవాలి. పెళ్ళి జరిగాకే పల్లకిజ ఎక్కి ఊరేగాలి... ఆనక, ఆనక, అబ్బా.. నేను చెప్పను... చెప్పను బాబు... చెప్పలేను బాబు... నాకు బోలెడంత సిగ్గేసేస్తోంది..." అంటూ పద్మ ఆదిత్య గదిలోకొచ్చి అతన్ని ఏమీ మాట్లాడనీయకుండా తనే లొడలొడా వాగేస్తూ విసిగిస్తుంటే...***

పో... అవతలకు... నిన్ను కట్టుకుని నేను బతకాలా? చావాలా?" అంటూ కసిరాడు.

"అదేంటమ్మా! అలా అంటావ్? మనకి పెళ్ళంటే మనం బోలెడన్ని విషయాలు మాట్లాడుకోవద్దా? ఎంచక్కా అత్తయ్య మావయ్య మా అమ్మ చూడు! ఎలా అక్కడ హాల్లో కూర్చుని మాట్లాడేసుకుంటున్నారో!" అమాయకంగా అంది పద్మ.

పద్మ చూడటానికే కాదు.. మాటలూ వెర్రిబాగులతనంగానే అనిపిస్తాయి. పల్లెటూరి నుంచి వచ్చింది. పదవక్లాసు వరకు చదవటమే ఆమెకు మహా గగనమయ్యింది. తల్లీ తండ్రికి ఒక్కర్తే పిల్ల. చదువు అబ్బకున్నా ఊరుకున్నారు. ఈ మధ్యనే తండ్రి మరణించాడు. చలపతికి మిగిలినది ఒక్క చెల్లెలు రాజ్యం మాత్రమే! ఆమెకీ ఎవరూ లేరు! చలపతికీ ఎవరూ లేరు! తల్లిదండ్రులకు తామిద్దరే సంతానం! పాపం కట్టుకున్న భర్తపోయి రాజ్యం పిచ్చి కూతురుతో వంటరిగా ఆ పల్లెలో మిగిలిపోవటం, బ్రతకలేకపోవటం చూసీ, ఏడుస్తుంటే చూడలేకే, చలపతి ఈ నిర్ణయం తీసుకున్నాడు.

తన కొడుక్కి పద్మనిచ్చి కట్టబెడితే తల్లీ కూతుళ్ళు ఇక్కడే తనవద్దనే పడుంటారనీ, రాజ్యం చాలా అనందించింది అన్న నిర్ణయానికి. ఆమె ఆనందం కలపడికి పరమానందంగా అనిపించేసింది.

చలపతి నిర్ణయానికి ఆ యింట్లో అందరూ కట్టుబడ్డారు. ఒక్క ఆదిత్య మాత్రమే ముభావంగా ఉన్నాడు. ఎదిరించలేక, ఎదురు చెప్పలేక, అవునన లేక, కాదనలేక " ఆపిచ్చిదాంతో పెళ్ళేమిటీ నా ఖర్మ కాకుంటే" అనుకుంటూ మదన పడిపోతూ ఆ గదిలో

కూర్చుంటే మధ్యలో పద్మవచ్చి కెలకటం, ఆ పూర్వకాలపు మల్లీశ్వరి పాటలు మార్చి పాడుకోవటం చూస్తే ఆదిత్యకి చిర్రెత్తుకొచ్చింది.

''పోవే పో... ఈ గదిలోకి రాకు... అంటూ అరిచాడు.

''మరి మన పెళ్ళి బట్టలో-?'' మారం చేస్తూ అంది.

''నా వల్లకాదు బట్టలు.. వెళ్ళవతలకి..'' గదమాయించాడు.

''మామయ్య, చూడు ఈ బావ.. నన్ను కసురుకుంటున్నాడు'' అంటూ ఏడుస్తూ బయటికొచ్చింది పద్మ.

''ఎందుకమ్మా కసురుకుంటున్నాడు? ఏం పాడు చేసావ్?'' అంటూ చలపతి పద్మని గారం చేస్తూ అడిగాడు.

''ఇంకా నేనేం పాడుచేయందే... ఏదీ పగలగొట్టందే...''

''మరింకెందుకే వాడు నిన్ను తిడుతుంట? నీవే ఏదో వెధవపని చేసి ఉంటావ్..'' రాజ్యం కూతుర్ని గదమాయించింది.

''నేనేం వెదవపని చెయ్యలేదు. పెళ్ళిబట్టలు కొనడానికి వెళ్దామా అని అడిగాను. అంతే! అయినా తిట్టాడు'' అంది గారాలు పోతూ పద్మ.

''పెళ్ళి బట్టలు కొంటానికి పెద్దవాళ్ళం మేము ఉన్నాం కదమ్మా. మీకెందుకు ఆ గోల? వాడిని పనిచేసుకోనీ...'' చలపతి చెప్పాడు పద్మని బుజ్జగిస్తూ.

''అదేం కాదు, పెళ్ళికొడుకు, పెళ్ళికూతురే వెళ్ళి స్వయంగా బట్టలు ఏరుకుని ఆనందంగా కొనుక్కురావటం నేను ఎన్నో సినిమాల్లో చూసాను. టీవీలో సీరియల్స్‌లో చూసాను. ఇంకా నాకు పెళ్ళి గురించిన విషయాలు చాలా తెలుసు! పందిరిమంచం, పాలగ్లాసు యింకా'' అంటుంటే టక్కున వచ్చి నోరునొక్కేసింది రాజ్యం కూతురిది.

''నోర్మూసుకుని అవతలకు వెళ్ళు, నోరెత్తావంటే పీకపిసికేస్తాను'' అంటూ రాజ్యం తిడితే పద్మ ఏడుపు అందుకుంది.

''పెళ్ళికూతురిని పవరైనా ఏడిపిస్తారా ఎక్కడయినా, నాకీ పెళ్ళి వద్దు పో... '' అంటూ ఏడుస్తూ పద్మ లోపలికి వెళ్ళిపోతుంటే.

''రాజ్యం, నీ కూతురు ఏమో అనుకున్నాను కానీ, ఇంత తెలివితేటలు దానిలో ఉన్నాయనీ నాకు తెలీదే? పోనీలే మావాడు పట్టి అమాయకుడు. ఆ బిటెక్ కూడా ఎలా

పాసయ్యాడో ఏమో కానీ, ఒట్టి వెర్రినాగన్న... పద్మని కట్టుకుంటే వాడి జీవితం బాగుపడుతుంది.'' చెల్లిలిమీద అమితమైన వాత్సల్యంతో చలపతి అన్నాడు.

''వదినా, అది చిన్నపిల్ల, దాన్ని ఏమీ గదమాయించకు! బ్రతికి చెడిన వారు మీరు. అంతేకానీ, ఏమీ లేకే రాలేదు కదా! ఇది దాని మావయ్య ఇల్లు! దాని ఇష్టం వచ్చినట్లే మనలనీ పాపం పెళ్ళి అనగానే సంబరపడిపోతోంది. అయినా చిన్నప్పటి నుంచీ దానికి బావ ఆదిత్య అంటే వల్లమాలిన అభిమానం, ప్రేమ కదా!

ఏదో మీ గారాబంవల్ల అది అలా అమాయకురాలిలా కనిపిస్తోందే కానీ, అదేం తెలివి తక్కువది కాదు! దానికీ చాలా విషయాలు తెలుసు! అది నా కోడలు. ఇంకేమన్నా దాన్ని నువ్వన్నా నేనూరుకోను ఆ...!'' అంటూ పద్మ ఉన్నగది వైపుకు ఆదిత్య తల్లి వనజ వెళ్ళింది.

గదిలోంచి ఈ మాటలన్నీ వింటున్న ఆదిత్య తల బాదుకున్నాడు ''ఖర్మ - ఖర్మ'' అనుకుంటూ..

* * *

ప్రియ ఇంటికి వచ్చింది. ఆనందంగా ఇంట్లోకి అడుగు పెడ్తూనే అందర్నీ పేరు పేరునా పెట్టి పిలిచింది.

''అమ్మా - నాన్నా - నానమ్మ - చెల్లీ - తమ్ముడూ -'' అంటూ పిలవగానే అందరూ వచ్చారు. ఆమె ఆనందంగా నవ్వుతుండటం చూసారు.

''ఏంటమ్మా అంత ఆనందంగా ఉన్నావు? ఏం జరిగింది? ప్రమోషన్ ఏదైనా వచ్చిందా? శాలరీ పెంచారా? బోనస్ ఏవయినా డిక్లేర్ చేసారా?'' తండ్రి అడగాడు కూతురి ఆనందం చూసి.

''అవున్నాన్నా.. ప్రమోషనే వచ్చింది! ఓ మెగా సీరియల్‌కి హీరోయిన్‌గా, ఓ భారీగా నిర్మించబోయే సినిమాకి హీరోయిన్‌గా ఈ రెంటినీ తీస్తున్నుం ఒక్కరే. అంతటివాళ్ళు వచ్చి నన్ను అడిగారు. మిమ్మల్ని అడిగి రేపు చెప్తాను అన్నాను. సూర్యంగారే రికమండ్ చేసి ఇప్పించారట. భారీగా రెమ్యునిరేషన్స్ ఇస్తామన్నారు! మీరేమంటారు? ఒప్పుకోనా? వద్దా?''

అందరి ముఖాలు కళకళ లాడిపోయాయి. ''ఏక్ థమ్ మనం ధనవంతులమయిపోతాము. ఈ దారిద్రత్యం పూర్తిగా తీరిపోతుంది'' అని అంతా ఆనందించారు.

''ఇంకా ఆలోచన ఎందుకు? వెంటనే ఒప్పేసుకో!'' అన్నాడు తండ్రి.

“నీ అందం ఎంతటి అదృష్టాన్ని తెచ్చి పెడుతోందే ప్రియా! వెంటనే అగ్రిమెంట్స్ మీద సైన్‌చేసి అడ్వాన్సులు కూడా పుచ్చేసుకో, మళ్ళీ వాళ్ళ మనసులు మారిపోకుండా” అంది రాజేశ్వరి.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 18 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**28**

***రాత్రి ప్రియ, ఆదిత్యకి ఫోన్ చేద్దామని ఎంతో ట్రై చేస్తోంది. కానీ ఎంతకీ రావటం లేదు. రీ డయల్ చేసి, చేసి విసుగనిపించింది కూడా ఆమెకి.***

***"ఎందుకంతగా ఎంగేజ్ వస్తోంది? ఎవరు మాట్లాడుతున్నారు వీళ్ళింట్లో? ఒకవేళ ఆదిత్యే ఎవరితోనయినా మాట్లాడుతున్నాడా? లేదా ఫోన్ పాడయిందా?" ఇలా ఆలోచిస్తూ చివరకి ఫోన్ కింద పెట్టేసి పడుకుంది. ఇంక చెయ్యాలని బుద్ధి పుట్టలేదు కూడా. అలసటగా పడుకుండి పోయింది.***

సరిగ్గా అదే సమయంలో ఆదిత్య, ప్రియకి ఫోన్ చేయటం మొదలు పెట్టాడు. అతనికీ ఫోన్ ఎంగేజ్ ఉండటం విసుగనిపించింది కూడా! చాలాసేపు రీ డయల్ నొక్కి, నొక్కి విసుగే కాకుండా చెయ్యి నెప్పి పుట్టింది.

"ఈ ప్రియకి చాలా పొగరెక్కింది. ఆ సూర్యగాడితో మాట్లాడుతోందేమో. ఇంక నన్ను వదిలేసి వాడిని పట్టుకున్నట్లుంది. లేదంటే ఇంతసేపా ప్రియ ఫోన్ పంగేజ్ అన్నది!

ఇంకెవరు ఆ దరిద్రుడితోనే ఫోన్‌లో కబుర్లాడటం మొదలుపెట్టి ఉంటుంది.

నాకన్నా వడ్డూ, పొడుగూ, చూడటానిం సినిమాల్లోనో, సీరియల్స్‌లోనో హీరోలా ఉంటాడుకదా! అందుకనే వాడి మోజులో పడి ఉంటుందది. పైగా ఉద్యోగం సంపాదన ఇప్పించాడు. తన కామిన్ పక్కనే కూర్చోబెట్టుకుంటున్నాడు.

గంటల తరబడి కలిసిమెలిసి ఉండేవారిలో చొరవ ఈ పాటికి రాకుండా ఉంటుందా? అందులో ఆవిడగారు అందగత్తాయె! ఇప్పుడు రంగు కూడా పూసుకుంటుంటే మరింత రంగుల బొమ్మలా ఉంటోంది. అలాంటి అందాల రాశిమీద మోజు పుట్టదా ఏ మగాడికయినా! అందుకే. ఆనాడు దర్జాగా చెయ్యికూడా మీద వేసుకుంటూ తీసుకెళ్ళాడు" అని తిట్టుకుని ప్రియని మళ్ళీ తనే...

"ప్రియ అలాంటిదా పాపం! నాతోనే చొరవగా కలివిడిగా ఉండలేదాయే! మరొకరితో ఉంటుందా అలా?" అనుకునీ, ప్రియమీద జాలిపడి మరుక్షణంలోనే...

''ఈ కాలం ఆడాళ్ళను నమ్మకూడదు! పూర్వం మగాళ్ళు ఒక్కళ్ళే దుకాణం పెట్టేవారు. కట్టుకున్న భార్య కళ్ళు కప్పి మరో ఆడదానితో కులుకుతూ. కానీ ఈ కాలంలో ఆడాళ్ళు కూడా దుకాణాలు ఓపెన్‌చెయ్యటం నేర్చుకున్నారు.

ప్రియుడికి తెలియకుండా మరో ప్రియుడితోనో, మొగుడికి తెలియకుండా ప్రియుడితోనో, ఇలా దుకాణాలు చాలా మంది ఓపెన్ చేసేస్తున్నారు. ఈ కాలం ఆడాళ్ళను అస్సలు నమ్మకూడదు'' అని తిట్టుకునీ...

అమ్మా, రవళి, పద్మ, రాజ్యం అత్తయ్య వీళ్ళంతా కూడా ఆడాళ్ళే కదా మరి. తనన్న మాటలు కొంపముంచీ వీరికి వర్తిస్తాయా? కాదూ కూడదు అంటే మనింటి ఆడోళ్ళు మంచివారనీ, పరాయింటి ఆడాళ్ళు చెడ్డవారేనా తను ఆలోచిస్తుంట! అసలు తనకీ ఆలోచన ఎందుకు వస్తోంది? ఆ ఆ సూర్యాగాడి వల్లే వస్తోంది.

వాడిమీద నాకు కోపం, అసూయ, జెలసీ, కక్ష ఏర్పడుతున్నాయి. ఎందుకో! బహుశా! ప్రియ వాడి పంచనచేరి పని చేస్తుండటం వల్లనేమో? ప్రియరాదా ఇంక, నాకు దక్కదా, తమ యిద్దరికీ పెళ్ళవదాః ఈ పిచ్చిదే కొంప ముంచీ, నాకు పెళ్ళాము కాదు కదా! ఓరి నాయనోయ్!''' అంటూ తలబాదుకుంటూ పడుకున్నాడు ఆదిత్య. ఏ అర్ధరాత్రికో కానీ అతనికి నిద్దర రాలేదు.

* * *

స్టూడియోకి రాగానే సూర్య ఎదుర వచ్చే అడిగాడు ఆదుర్దాగా!

''ఏమయిందీ ప్రియా? మీ వాళ్ళు ఒప్పుకున్నారా? లేదా?'' అంటూ...

''వప్పుకోవటం ఏమిటి సార్. ఎగిరి గంతేసినంత పని చేసారు. ముందు నమ్మలేదు. అప్పుడు వివరంగా చెప్పాను. మీరు రికమండ్ చేసి మరీ ఆ ఆఫర్స్ యిప్పించారనీ కూడా చెప్పాను''.

''అలాగా'' అన్నాడు సూర్య.

''అవును... అందుకే సరే అన్నారు'' అంది ప్రియ.

''అయినా అంత మంచి అవకాశం వస్తే ఏ పేరెంట్స్ మాత్రం వద్దంటారు చెప్పు. పైగా నువ్వే చూసావుగా వాళ్ళది ఎంత పెద్ద పార్టీనో, ఓ మంచి సర్కిల్ డెవలప్ అయి ఉంది వాళ్ళది. నువ్వందులో పనిచేస్తే నేమ్‌కి నేమ్, క్యాష్‌కి క్యాష్... ఏమంటావు?'' అన్నాడు.

''అదంతా మీ పుణ్యం సార్! అసలు ఈ రోజు నా కుటుంబం వీధినపడి ఉండాల్సింది! కానీ మీరిచ్చిన జాబ్‌తో హాయిగా బతుకుతున్నాం. మీ రుణం ఎలా తీర్చుకోవాలో కూడా నాకు తెలీటం లేదు.'' అంటుంటే ప్రియ. సూర్య నవ్వి...

దానికేం ఉందిలే... ఏదో ఒక ఛాన్స్ నీకు వస్తుంది నా రుణం తీర్చేందుకు! అప్పుడు తీర్చుకో నీరుణం!'' అంటుంటే ప్రియ నవ్వింది.

''మీరు బలే వారు సార్... చాలా సింపుల్!'' అంది కాంప్లిమెంట్ యిస్తూ.

''అది సరే. మరీ ఈ సంగతి వాళ్ళకి ఫోన్ చేసి చెప్పనా? ఇంకోసారి ఏమయినా ఆలోచించుకునేది ఉందా?'' అంటూ అడిగాడు సూర్య.

''ఇంకో ఆలోచనే లేదు. ఫోన్‌చేసి నాకూ, మా వాళ్ళకూ సమ్మతమే అని చెప్పండి'' అంది ప్రియ.

సూర్య ఫోన్ అందుకున్నాడు. రింగ్ చేసాడు. అటువైపు ఫోన్ రింగయిన శబ్దం వినిపించింది. మరుక్షణం లైనులోకి పాండే వచ్చాడు.

''హల్లో!''! అన్నాడు పాండే

''హల్లో... నేను సార్... సూర్యని... అన్నాడు సూర్య,

''హల్లో... ఆ... హీరోయిన్ వచ్చిందా?'' పాండే అడిగాడు అవతరి వైపు నుంచి.

''ఆమె ఓ.కె. అంది సార్! ఇంట్లో వారికీ హ్యాపీ అనిపించిందట. పర్మిషన్ కూడా ఇచ్చారుట''.

''అలాగా!''

''మరి ఎప్పుడు కలుద్దాం సార్?''

''ఎప్పుడో ఎందుకు... వెంటనే బయలుదేరి రండి... మా ఆఫీసు మీకు తెలుసు కదా... ఇద్దరూ రండి. వెంటనే అడ్వాన్స్ కూడా యిచ్చేసి అగ్రిమెంట్‌మీద సైన్ చేయించుకుందాం.. ఈ కాలంలో జాప్యం పనికిరాదు. మనసులు మారిపోతాయి. వెంట వెంటనే ఏ పనులయినా జరిగిపోవాలి. అందరూ కుదిరారు మాకు. ఒక్క హీరోయిన్ తప్ప. అదీ మీ దయవల్ల ఓ అందమైన యంగ్ హీరోయిన్ మాకు దొరికినట్లే! ఆలస్యం చెయ్యకుండా వెంటనే బయలుదేరి రండి. మళ్ళీ వర్ర్యాలు రాకుండానే ఆ అమ్మాయిచేత సైన్ చేయించేసుకోవచ్చు!'' పాండే అవతలివైపు నుండి కంగారు పెట్టేస్తుంటే సూర్య...

‘‘సరే సార్.. సరే... ఇదిగో, ఇప్పుడే .. ఈ క్షణాన్నే బయలుదేరుతున్నాం.’’ అంటూ ఫోన్ పెట్టేస్తూ ప్రియని చూసి, ‘‘మనని ఆఫీసుకుకు రమ్మంటున్నారు. అర్జెంటుగా వెళ్ళాలి పద. దారిలో మిగిలిన విషయాలు చెప్తాను’’ అన్నాడు.

సూర్య, ప్రియ బయలుదేరారు.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 19 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

**29**

***సూర్య, ప్రియ పాండే ఆఫీసుకి వచ్చారు. ప్రియని చూసి పాండే ఆశ్చర్యపోయాడు. డైరెక్టర్ కృష్ణ కూడా ఆశ్చర్యపోతూ చూసాడు.***

***"అదేంటి సార్ అలా ఆశ్చర్యపోతున్నారు? మన ప్రియే!" అన్నాడు సూర్య.***

***"నువ్వు చీరలు కూడా కట్టుకుంటావమ్మా? నిన్న పంజాబీ డ్రస్‌లో చూసాను కదా! ఈ రోజు చీరకట్టులో బంగారు బొమ్మలా ఉన్నావు" అన్నాడు పాండే.***

"చక్కటి చీరకట్టు, పొడవాటి ఆ వెడల్పాటి జడా, బుగ్గలు సొట్టలు, మంచి కలర్‌గల మేని ఛాయ. పెదాలను ఎప్పుడూ వదిలిపెట్టకుండా ఉండే ఆ చక్కటి చిరునవ్వు. మా కథలో హీరోయిన్ కూడా అలాగే ఉంటుంది. సరిగ్గా అలాంటి పోలికలతో కూడిన అమ్మాయే అక్షరాలా మాకు దొరకటం సూర్యాగారి పుణ్యమే!" కృష్ణ అన్నాడు. ఓ డైరెక్టర్‌గా తన సీరియల్‌లోకి ఎలాంటి అమ్మాయి కావాలనుకున్నాడో అలాంటి అమ్మాయే దొరకినందుకు సంతోషంగా.

"పోనీలెండి. నా సెలక్షన్ బావుందనీ అందరూ మెచ్చుకుంటూ, తృప్తిపడుతున్నారు. నాకంతే చాలు" సూర్య అన్నాడు.

ప్రియ సిగ్గుపడ్తూ తలదించుకుంది.

నో.. నో.. నో... యాక్షన్ చేయటానికి వచ్చే వారికి సిగ్గూ, బిడియం పనికిరాదు, ఫ్రీగా ఉండాలి. ఫ్రీగా క్లోజ్‌గా మూవ్ అవ్వాలి. అప్పుడే నటనలా కాకుండా ఒరిజినల్‌గా వస్తుంది. సినిమా అయినా, సీరియల్ అయినా సరే నీకు అంతా కొత్త కదూ! డోంట్ వర్రీ మేము నేర్పిస్తాం. ఒక్కొక్కటే" అంటూ కృష్ణ అంటుంటే...

"డెరెక్టరు గారూ... ముందు అగ్రిమెంట్ల గోల వదల గొట్టుకుందాం! లేదంటే దుర్ముహూర్తం వచ్చేస్తుంది. అమ్మాయి, సైన్ చేయడం, పని పూర్తయ్యాక అడ్వాన్స్‌లు, దానివీ, దీనివీ కూడా రెంటివీ ఇచ్చేద్దాం. మిగతావి మధ్య మధ్యలో ఇస్తూ సైన్ చేయించుకుందాం!" పాండే అన్నాడు.

‘‘సరే... అగ్రిమెంట్లలో కూడా అందరికీ అదే విధంగా రాసాం కదా. విడత విడతగా చెల్లిస్తాం అనీ..’’ అంటూ డైరెక్టర్ కృష్ణ ప్రియకి అగ్రిమెంట్ పేపర్స్ ఇచ్చి ‘‘చదువుకుంటావా ఒకసారి?’’ అంటూ అడిగాడు.

‘‘అక్కర్లేదండి మీ మీద నాకు నమ్మకం ఉంది!’’ అంది ప్రియ.

‘‘ఎందుకయినా మంచిది! ఒకసారి చదువుకోమ్మా!’’ అంటూ పాండే అన్నాడు.

వాళ్ళందరి ముందు పేపర్స్ విప్పి చదువుకోటం ఆమెకి అదోలా అనిపించింది. వాళ్ళు ఏమయినా ఫీలవుతారేమోననే సందేహం కలిగింది. పైగా అన్ని పేపర్లు దడదడలాగే గుండెల మధ్య తను చదవాలంటే వణుకు పుట్టింది. అది ఆనందమో? భయమో? వెర్రి సంతోషమో తెలియదు కానీ వణుకు మాత్రం వచ్చింది ప్రియకి.

ఇంక ముందు వెనకా ఆలోచించుకోకుండా చూసుకోకుండా చదువుకోకుండానే చకచకా సంతకాలు పెట్టేసింది ప్రియ ఆ అగ్రిమెంట్ల కాగితాలమీద.

సంతకాల పని పూర్తయి, ఆ పేపర్స్ నిర్మాయ కందించగానే అందరూ చప్పట్లు కొట్టారు.

పాండే ప్రియ చేతిలో నోట్ల కట్టలు ఉంచాడు. అప్పుడు మళ్ళీ అందరూ చప్పట్లు కొట్టారు. అందరూ ప్రియకి బెస్ట్ ఆఫ్ లఖ! అంటూ విషెస్ చెప్పారు.

తర్వాత టిఫిన్, కాఫీలు అందరికీ తెప్పించాడు పాండే.

అందరూ అవి సేవించాక, మరి కాస్సేపు అక్కడే వుండి సూర్య, ప్రియ బయలుదేరారు.

‘‘ఏ సంగతి - ప్రతీదీ ఇంటికి ఫోన్ చేస్తుంటాము ఇక ముందు! లేదా స్టూడియోకి’’ అంటూ చెప్పాడు డైరెక్టర్ కృష్ణ.

* * *

ఇంటికి వచ్చిన ప్రియచుట్టూ అందరూ మూగారు. ఆదుర్దాగా ప్రియ చెప్పే మాటలకోసం ఎదురు చూస్తున్నారు. ప్రియ అందరివైపూ ఒకసారి చూసి బ్యాగ్‌లోంచి నోట్ల కట్టలు తీసి బల్లమీద ఉంచింది.

‘‘అమ్మో! ఇంత డబ్బు ఎక్కడిదే ప్రియా?’’ అంటూ తల్లి గుండెలమీద చేతులుంటుకుంటూ ఆశ్చర్యపోతూ మరీ అడిగింది.

‘‘అడ్వాన్స్ అమ్మా అది! ఇలాంటి కట్టలే ఇంకా చాలాసార్లు నా వర్కు పూర్తయ్యేంత వరకూ విడత విడతగా వస్తుంది. మొత్తం రెండింటికీ కలిపి ఆరు లక్షలకు అగ్రిమెంట్ సైన్ చేసాను. ఇది ఒక్క లక్ష రూపాయలు మాత్రమే! ఇంకా ఇలా ఐదు సార్లు వస్తాయి అంది ప్రియ ఆనంద పడిపోతూ.

స్వాతీ, రమణలు అక్క తెచ్చిన డబ్బుని ఆనందంగా చేతలనిండా పట్టుకున్నారు.

‘‘ఏయ్, ఏమిట్రా అది? చిన్న పిల్లలు డబ్బు ముట్టుకోవచ్చా? అక్కడ పెట్టండి. అమ్మాయ్ రాజేశ్వరీ.. అది పళ్ళెంలో ఉంచి లక్ష్మీదేవి ముందు వుంచి ఓ అగరత్తు వెలిగించి మరీ రా. అమ్మాయి సంపాదన కట్టలు కట్టలుగా మారింది’’ అంటూ మీనాక్షి అంటుంటే రాజేశ్వరి పిల్ల చేతుల్లోంచి డబ్బు లాక్కుని కొంగులో వేసుకుని లోపలికి నడిచింది.

‘‘మేము చిన్న పిల్లలమేమిటే ముసలిదానా? స్వాతి సెకండ్ ఇయర్ ఇంటర్‌లోకి వచ్చింది. నేను ఫస్టియర్ ఇంటర్‌లోకి వచ్చాను. మేము ఇప్పుడు కాలేజీ స్టూడెంట్స్ అయ్యాం’’ అన్నాడు పౌరుషంగా ప్రియ తమ్ముడు రమణ.

‘‘అవును... మనకి ఇంకా కారు ఒక్కటే తక్కువయింది. అక్కా.. అదీ త్వరగా కొనెయ్యవే హాయిగా మనమందరం ఇంక కార్లోనే తిరగొచ్చు’’ స్వాతి అంది ప్రియతో.

‘‘అలాగే కొందాం’’ అంటూ ప్రియ స్వాతి తలని నిమురుతూ.

తండ్రి తృప్తిగా పిల్లల్ని చూసుకుంటుంటే ప్రియ అడిగింది.

‘‘ఏంటి నాన్న... అలా చూస్తున్నావు?’’ అంటూ నవ్వి!

‘‘ఏం లేదమ్మా... నీవు ఫారిన్ వెళ్ళి, ఇలా సంపాదించీ, ఈ ఇంటినీ, నీ తమ్ముణ్ణి, నీ చెల్లెల్ని ఓ కొలిక్కి తేవాలని ఆశపడ్డాను. అక్కడికెడితే అంతులేని సంపాదన వస్తుంది. దాంతో మనం బాగుపడవచ్చనీ ఆశపడ్డాను. కానీ నువ్వు వెళ్ళకపోయేసరికి దిగాలు పడ్డాను. దానికి తగ్గట్టుగా మన డబ్బు, బ్యాంకు వారు కాజేశారు. ఇంక మన జీవితాలు వీధిన పడతాయనీ చాలా బెంగపడ్డాను. నా గుండె ఎక్కడ ఆగిపోయి మీ అందరూ వంటరివారై అనాధలై మిగిలి పోతారోనని  కృంగిపోయాను. కానీ నా అంచనాలని తప్పు చేసి, అక్కడ దొరికే డబ్బు ఇక్కడా దొరుకుతుందిలే ఎటొచ్చీ బుర్రా, అదృష్టం ఉండాలి అని అనుకునేలా నిరూపించావు. మొత్తానికి ఓ సొంతింటి వారిని చేసావు!  ఆ అద్దె ఇంటి బాధలు వదలగొట్టావు. ఇప్పుడు చెల్లినీ, తమ్ముడినీ చక్కటి కాలేజీల్లో చేర్పించి చదివిస్తున్నావు. చెల్లెలి కోరిక మీద కారే కొంటానంటున్నావు.

నిజంగా నీవు ఈ ఇంటి పెద్ద కొడుకువి తల్లీ! కూతురివి కాదు! కష్టపడీ చదివించినందుకు మారుణం తీర్చుకుంటున్నావు తల్లీ!'' అన్నాడు వెంటట్రావు ప్రియతో.

రాజేశ్వరి వచ్చి అందరినీ భోజనాలకు పిలిచింది. అక్కడితో ఆ టాపిక్ ఆగిపోయింది. అందరూ లేచి వెళ్ళారు డైనింగ్ టేబుల్ దగ్గరకి.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 21 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

**30**

***ప్రియ ఆదిత్యకి ఫోన్ చేయబోయింది. ఫోన్ చేద్దామని అనుకుంటుండగా ఫోన్ రింగయింది. సడన్‌గా రింగవటం మూలంగా ఒక్కసారిగా జడుసుకుంది - అది మళ్ళీ ఆగిపోయింది మోగటం - ఈలోగా "తూ, తూ" అంటూ గుండెల లోపల - బ్లౌజుని ముందుకు లాక్కుంటూ ఊచేసరికి - ఎగిసిన గుండెలు రెండూ ఎగిరి ఎగిరి పడుతున్న ట్లుగా అనిపించాయి.***

"ఆదిత్య పేరు చెబితే చాలు గుండెలు ఎందుకు ఇలా ఎగిసెగిసి పడతాయో?" అనుకుంటూ చిన్నగా నవ్వుకుని, తన ఎత్తులకు, తన శరీర సౌష్టవానికి తానే పొంగిపోతూ. ఓసారి అలా అద్దంలో చూసుకుంటూ చెదిరిన కురులు సవరించుకుంటూ, పొడవాటి వాలు జడని అలా వయ్యారంగా ముందుకు వేసుకునీ జడ చివర్లను మునివేళ్ళతో రాస్తూ ఉంగరాలు తిరిగిన ఆ కొసలని సరిచేసుకుంటూ, అందమంతా నా జడలోనే ఉందా, అని మనసులోనే పొంగిపోయింది ప్రియ.

మళ్ళీ ఫోన్ రింగయింది. ఈసారి ఆగిపోకుండా టక్కున ఎత్తింది రిసీవర్‌ని.

"హలో..." అక్కడి వాయిస్ గుర్తుపట్టీ. ఇక్కడి నుండే

"హలో... హలో అదీ... నువ్వా?" అంది ప్రియ. "కాదు... సూర్యని... ఏం చేస్తున్నావ్? వస్తావా? లేక నేనే రానా?" అంటూ సూర్య గొంతు ఇమిటేట్ చేస్తూ అన్నాడు ఆదిత్య కోపంగా.

"ఏయ్ అదీ? ఏమిటా మాటలు? నీ కింక బుద్ధిరాదా? ఎప్పుడూ ఆ సూర్యగారినే ఆడిపోసుకుంటావ్? నీకింకేం పనిలేదా? అసలు ఇంతకీ ఫోన్ ఎందుకు చేసావ్? నన్ను తిట్టడానికేనా? ఊరికే నన్ను ఆడిపొసుకోటమే నీ పని అయిపోయిందా?" అంటూ ప్రియ ఆదిత్య మీద రుసరుస లాడింది.

"అదే, సూర్య అయితే బాగా మాట్లాడేదానివి! నేను కదా, అందుకనీ, రుసరుస" అన్నాడు వ్యంగ్యంగా.

"ఆ, ఇంతకీ ఏమిటో విషయం చెప్పు! బాగా అలసిపోయాను. పడుకోవాలి! మళ్ళీ తెల్లారితే డ్యూటీకి వెళ్ళాలి! నీకేం. నీ కంపనీకి నువ్వే ఓనర్‌వి! అందుకనీ ఎప్పుడు వెళ్ళినా

ఏం బాధ ఉండదు. అసలు వెళ్ళినా వెళ్ళకున్నా నిన్ను అడిగేవారు ఉండరు. అదృష్టవంతుడివి!'' అంది ప్రియ.

''ఏయ్! మనం పదురుగా కలిసున్నా, ఫోన్లలో మాట్లాడుకున్నా, ఎప్పుడూ ఎప్పుడూ దెబ్బలాడుకోటాలేనా? ఓ మంచీ, మర్యాదా, ఉండదా!'' అని అరిచాడు ఆదిత్య,

''మర్యాద నువ్వు ఇవ్వు. మంచి మాట నేను చెప్తా'' అంది ప్రియ ఊరిస్తూ.

''నీకు మర్యాదేమిటీ? చెప్పు ఆ మంచి మాటేమిటో?''

''అరే. నువ్వో జలసీగాడివి! నీకు నేను మంచి మాటలు చెప్పటం ఏమిటి? చెప్పను. ముందు, పోనీలే పాం. నీ చెవినా, నాకు జరిగి మంచిపని గురించి చెప్దామ్ము అనుకున్నా... కానీ, నీలో ఏం మార్పు నాకు కనిపించడంలేదు. అందుకే చెప్పను కుళ్ళుబోతువాడా... '' అంది ప్రియ కచ్చగా.

''పో, పోపోవే.. నీ మంచి ఎవరిక్కావాలి? ఆ సూర్యగాడు, నీకు ఏదైనా వీధులెక్కి తైతెక్కలాడే. మగాడిమీద పడీ, పొడిచేస్తూ, సిగ్గు పడి లేసిన దానిలా, ప్రవర్తించే మరో కొత్త ప్రోగ్రం కనిపెట్టి ఇచ్చి ఉంటాడు'' అంటూంటే ప్రియకి చాలా కోపం వచ్చింది. ఫోన్ ధన్‌మంటూ పెట్టేసింది.

''ఎంత జలసీ ఆదిత్యకి! నామీద కడుపునిండా కుళ్ళు పెంచుకున్నాడు'' అనుకుంటూ ఆదిత్యని తిట్టుకునీ తిట్టుకునీ పడుకుంది.

* * *

మర్నాడు రాత్రి మళ్ళీ ఆదిత్య ఫోన్ చేసాడు ప్రియకి. ఆమె ముభావంగా ఎత్తింది.

''సారీనే ప్రియా డార్లింగ్.. క్షమించవే! ఎంత నిన్ను తిట్టకూడదనుకంటున్నా నా నోరు ఆగటం లేదు. ఎందుకో ఆ సూర్యతో నువ్వెక్కడ కుమ్మక్కు అయిపోతున్నావో, నన్ను వదిలేసి, మర్చిపోయావని అనిపిస్తూ, నా మనసు దొలిచేస్తోంది. నువ్వు లేకుండా ప్రియా నేను ఉండలేకపోతున్నానే!'' అంటూ ఆదిత్య మర్యాదగా మాట్లాడాడు.

నిజానికి, ఇద్దరికీ ఒకరిమీద ఒకరికి ప్రేమలూ, అభిమానాలు, ఇష్టాలు ఉన్నాయి. కానీ చెప్పుకోవటానికి, ఇగోకి పోతున్నారు. ఇద్దరూ కూడా! మళ్ళీ ఏ విషయం కొత్తది, ఇద్దరికీ, ఉన్నా జరిగినా, వచ్చినా ఇద్దరు ఒకరితో ఒకరు చెప్పుకోనిదే, చర్చించుకోనిదే, ఒకరు చెప్పుకోనిదే, చర్చించుకోనిదే, ఒకరి చెవిన ఒకరు వేసుకోనిదే ఉండలేరు కూడా!

ప్రతీది చెప్పుకోవాలి. పోట్లాడుకోవాలి! సఖ్యత మాత్రం ఇద్దరికీ కుదరటం లేదు ఆనాటి నుంచీ ఈ నాటి వరకు కూడా!

ఎందుకంటే. అభిప్రాయం భేదాలు, ఇష్టాలు, కోర్కెల, రుచులూ, నిర్ణయాలు, స్వయం అభిప్రాయాలు, అన్నీ ఇద్దరికీ ఇద్దరిలో వేరే, వేరేవి వుంటున్నాయి.

అందువల్ల ఎదురు పడనప్పుడు ఉన్న - ఉండే ప్రేమలు, అభిమానాలు ఎదురుపడ్డాకా, ఫోనుల్లో మాట్లాడుకున్నాక ఉండటం లేదు! ఇద్దరివీ లూజ్‌టంగ్‌లు! షార్ప్‌నెస్ మాటలు! ఇగోలు! ఒకరికన్నా ఒకరు ఎవరికి వారే గొప్ప అనుకోడాలూ. వీటి మూలంగా మాట ఒకటిగా కాకపోవటం మూలంగా పోట్లాటలు వస్తున్నాయి.

ఎవరిమాట ఎవరు వినే గౌరవించే స్వభావాలు కావు. తూర్పు పడమరల ఐడియాలు కలిగిన బుర్రలు అవి. మరి, వారిలో ఎలా ప్రేమ చెలరేగిందో, అది నిలుస్తుందో, లేదో, ఫలిస్తుందో లేదో కూడా వారికే తెలియదు. ఇంక ఇతరులకేం తెలుస్తుంది. అనాదిగా సాగుతోంది. వారి ఈ విచిత్ర'' ప్రేమగోల!''

''ఏం చేద్దాం కొంతకాలం తప్పదు..'' అంది ప్రియ.

''నాకు ఆదాయం, ఆధారం ఉందిగా, నిన్ను పోషించుకునేందుకు! అది చాలదాః పైగా మా అత్తయ్య తన పిచ్చికూతుర్ని తీసుకుని వచ్చింది నన్ను కట్టబెట్టడానికి..'' చెప్పాడు ఆదిత్య.

''పిచ్చి మరదల్ని భేషుగ్గా కట్టుకునీ కాపురం పెట్టుకో...'' అంటూ పకపక నవ్వింది ప్రియ.

''నిజంగా.. నా బతుకు దాని బాధలతో అధ్వాన్నంగా ఉందే ప్రియా డార్లింగ్!'' ఆదిత్య దీనంగా అన్నాడు.

''ఇప్పుడు నేను ఏమీ చెయ్యలేను! ఉద్యోగం మానలేను. కుటుంబాన్ని మధ్యలో వదల్లేను! అంతకన్నా ముఖ్యంగా అడ్వాన్స్ పుచ్చుకునీ, అగ్రిమెంట్ మీద సైన్ చేసేసిన సినీ, టీవీలలో హీరోయిన్ అవకాశాన్నీ వదిలి రాలేను. మరో రెండేళ్ళు నేను షైట్ వర్క్‌లో ఇరుక్కున్నాను.

''ప్రియ చెప్తుంటే..'' ఆదిత్య కోపంగా అరిచాడు.

''ఎవరినడిగి చేసావ్ ఈ పని? నాకు ఒక్క మాటయినా చెప్పవా?!!

''చెప్దామనే మొన్న ఓ రోజు అరగంట నీ ఫోన్‌కి ట్రై చేసాను ఎంగేజ్ వచ్చింది''.

‘‘నేనూ అదే సమయంలో చేసాను. నీ ఫోన్ ఎంగేజ్!’’

‘‘అయితే ఒకరికొకరం అదే సమయంలో ఫోన్‌లు నొక్కి పంగేజ్ చేసుకుని ఇలా మునిగిపోయి ఉంటాము!’’ ఇద్దరి మాటా ఒకేలా. ఆవేదనగా, బాధగా పలికింది. మొదటిసారి అలా, ఇద్దరి మాటా కలవటం. అందుకే ఇద్దరూ ఆశ్చర్యపోయారు.

‘‘తప్పదా రెండేళ్ళు?’’ అడిగాడు ఆదిత్య.

‘‘తప్పదుద...’’ అంది ప్రియ.

ఆదిత్య నిరుత్సాహంగా ఫోన్ పెట్టేయటం విని. తనూ రిసీవర్ పక్టేసింది కింద.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 22 సెప్టెంబరు 2002, పేజీ 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**31**

***ప్రియకి షూటింగ్ స్టార్టయింది. మొదటి రోజు కొద్దిగా భయపడింది - అంతా, కొత్త వాయావరణం! కొత్తవారు! కొత్త టీమ్ కావడంవల్ల బెరుకుగా అనిపించింది.***

***అయినా డైరెక్టర్ క్రిష్ణ ఎంతో ఓర్పుగా నేర్పుగా ఆమెకు చెప్పి చేయిస్తున్నాడు. లొకేషన్‌లోనే పాండే కూర్చుంటున్నాడు. దగ్గరుండీ అందరిచేతా జాగ్రత్తగా వర్క్ చేయిస్తున్నాడు.***

***హీరోయిన్ - మరికొందరు ఎక్స్‌ట్రా క్యారెక్టర్స్ తప్ప మిగతా వారంతా పాత ఆర్టిస్టులే! హీరో విజయ్ కూడా పాత ఆర్టిస్టే! అతను - ప్రియకి - భయం లేకుండా, రాకుండా జాగ్రత్త పడుతూ, నటిస్తున్నాడు! చకచకా షూటింగ్ జరిగిపోతోంది.***

షూటింగ్స్‌తో ప్రియకి చాలా రోజులే గడిచాయి. మళ్ళీ రెండు విడతల డబ్బు కూడా వచ్చింది. సూర్య దగ్గరుండీ ప్రియచేత ఓ మంచి కారు కొనిపించాడు. ఇంట్లో అందరూ ఆనందించారు. ఆ కొత్తకారు చూసి!

నిర్మాత పాండే ఎలాగూ ప్రియకి కారు పంపిస్తున్నాడు. అందుకే తను కొన్న కొత్తకారును ఇంట్లో వాళ్ళకు ఇచ్చేసింది ప్రియ.

టీవీలో 'ప్రియ' సీరియల్ స్టార్టయింది. ఓ పక్క డైలీ షూటింగ్ అవుతూండగానే టెలికాస్ట్ మొదలయిపోయింది కూడా!

ఇంట్లో అందరూ చూస్తున్నారు. డైలీ తప్పనిసరిగా, ఆ సీరియల్‌ని. రాత్రిళ్ళు బాగా అలిసిపోయి వస్తోంది ప్రియ. ఒక్కోసారి , రాలేకా, తెల్లారుజామునే షూటింగ్ ఉంటే కనక. అక్కడే తనకు కేటాయించిన రూములో పడుకుంటోంది. మొత్తానికి డైలీ సీరియల్, స్పీడు అందుకుంది. యాడ్స్ చాలా వస్తున్నాయి. మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకుల నుంచి స్టూడియోకి ఎన్నో లెటర్స్ వస్తున్నాయి. 'ప్రియ' సీరియల్ చాలా సూపర్‌గా ఉందనీ, హీరోయిన్ చాలా బాగా నటిస్తోందనీ. చాలా అందమైన అమ్మాయిని హీరోయిన్‌గా సెలెక్ట్ చేసుకోవటం వల్లే. ఆ సీరియల్‌ని చూడాలన్న ఇంట్రెస్ట్ కలుగుతోందనీ, కుప్పలుగా ఫోన్ మెయిల్ వస్తోంటే.. ప్రియకి మహా ఆనందంగా ఉంది.

టీమ్‌లో ప్రియపట్ల అందరికీ గౌరవం అభిమానం పెరిగింది. ఒక్క కెమేరామెన్, మేకప్‌మెన్, క్రిష్ణ, పాండే సూర్యలు తప్ప.

ఒక్కొక్కరు ఒక్కో విధంగా ఒకరికి తెలవకుండా ఒకరు ఆమెని ఆశిస్తూ వత్తిడి చేస్తున్నారు.

అందరి గురించీ తెలిసిన ఆమె ఎవరితోనూ ఏ మొరా పెట్టుకోలేకపోయింది. అందరికీ కోరికలూ, వాంఛలూ, పిచ్చిచూపులూ, దొంగచూపులు, వెకిలినవ్వులు, చిలిపి, పోకిరీ మాటలు మొదలయ్యాయి.

ప్రతి ఒక్కరూ డబుల్ మీనింగ్ వచ్చే పదాలను వాడేవారు ఎక్కువయిపోయారు.

తనది చెప్పుకోని, చెప్పుకోలేని బాధగా తయారయింది. ఎవరికీ లొంగటం ఆమెకు ఇష్టం లేదు! లొంగని పరిస్థితిలో ఇక్కడ, ఈ ఫీల్డులో, వర్క్‌చేయడం దినదిన గండంగా అనిపించింది. ఎవరినీ సలహా అడిగే పరిస్థితికాదు. ఎవరి సలహా పాటించే మనస్తత్వమూ కాదు తనది.

తన స్నేహితురాలి మాటలు గుర్తుకు వచ్చాయి ప్రియకి.

"కొన్ని కొన్ని పొందాలంటే. కొన్ని కొన్ని వదులుకోవాలే ప్రియ! అనుకోని అదృష్టం వచ్చి అందలం ఎక్కిస్తూంటే. బిగుసుకుపోయి కూర్చుంటూ, కూర్చుంటాను. అంటూ బెట్టుకుపోతే, మిగిలేది, చిప్పే!

ఎందుకంటే, ఈ ఫీల్డులో అందగత్తెలకు ఏం కొదవలేదు! బోలెడంత మంది? అందం అందరికీ ఉండవచ్చు! కానీ, అదృష్టం -అవకాశాలు అంటో అవి ఎందరిని వెతుక్కుంటూ వస్తాయి చెప్పు!

అదీకాక, "అదృష్టం ఒక్కసారే జీవితంలో వచ్చి తలుపు తడుతుందట. కానీ దురదృష్టం, దరిద్రం అన్నవి మనం తలుపులు తెరిచేదాకా ఓపిగ్గా తడుతూనే ఉంటాయట.

అందుకని అదృష్టం కానీ, అవకాశాలు కానీ నీ జీవితంలో ఎప్పుడూ తొంగి చూసినా బిగుసుకుపోటం, బిడియపడటం, బెట్టుచేయటం లాంటి పనులు చేసి జీవితం పాడుచేసుకోకు" అంటూ ఓ స్నేహితురాలు ప్రియ బెట్టుతనం. పిరికితనం చూసి హితవు నేర్పింది.

ఇప్పుడు ప్రియకి పదే పదే ఆ మాటలే గుర్తుకు వస్తున్నాయి. ఎటూ తోచక. ఎటూ ఆలోచించలేక తల తిరిగి పోతున్నట్లనిపించింది.

మంచితనంగా అందరూ నటించి తనకు ఆలోచించుకోనీయకుండా అగ్రిమెంట్లమీద సైన్ చేయించి ఇరికించేసారు. ఇప్పుడు వెనక్కి పోదామన్నా ఇచిస్చన డబ్బంతా ఖర్చయిందాయే! ఇటూ ఈ నరకంలో ఉండనుకోలేదు. బయటికి పారిపోనూ లేదు. ఇరుక్కుపోయింది తను.

ఇంకా నయం.. తన సినిమా యింకా మొదలు పెట్టలేదు! కనీసం అదయినా "వద్దు - నేను చేయలేను. నావల్లగాదు" అంటూ చెప్పేస్తే సరి! ఈ రొచ్చులో పనిచేయటం తన వల్లకాదు. తను ఏమి లేకున్నా భరించగలదేమో కానీ, వళ్ళమ్ముకుని మాత్రం జీవించలేదు. తన శరీరం. తన ముద్దులు. ముచ్చట అన్నీ ఆదిత్యకే అంకితం. ఎవరినీ ఏమయినా సరే ఒంటిమీద చెయ్యి వెయ్యనీయకూడదు అని ప్రియ నిశ్చయించుకుంది. తాను పనిచేసే పరిసరాలు బొత్తిగా రుచించడం లేదు.

కాలేజీ వాతావరణం - ఫ్రెండ్స్ - కబుర్లు - ఆదిత్యతో పోట్లాటలూ, కల పదాలు, అతను తనని బుజ్జగించడాలు, పార్కులో జరిగిన ఆ కొద్దిపాటి అనుభవం "అబ్బ ఎంత హాయిగా ఉంది ఆ మధుర క్షణం" అనిపిస్తూ గుర్తుకు వస్తున్నాయి.

చాలాకాలం వరకు ఈ ఫీల్డులోని వారిలో తనపట్ల ఎటువంటి అసహ్యభావాలూ పసిగట్టలేదు తను! ఈ మధ్యకాలంలో ఒక్కొక్కరి వికారాలు తెలుసుకున్నాక.

తనకి వంటిమీద చీమలూ, జెర్రిలూ, పురుగులూ పాకుతున్నట్లవుతోంది.

చాలా రోజులయింది పాపం ఈ రోజు ఎలాగయినా ఆదిత్యకి ఫోన్ చేయాలి! మనసారా మాట్లాడాలి. మంచితనంగా మాట్లాడి కన్విన్స్ చేసుకోవాలి! తాను ఎప్పటికీ అతని మనిషి! అనుకుంటూ ఆదిత్యని తల్చుకుని కాస్త మనసు కదురు చేసుకునేసరికి కో-డైరెక్టర్ గిరి వచ్చి

"మేడమ్.. షాట్ రెడీ... స్క్రిప్టు ప్రిపేర్ అయ్యారా?" అంటూ పిలిచాడు.

ప్రియ లేచి వెళ్ళింది. "ప్రిపేర్ అవకున్నా ఎలాగూ వెనక నుంచి ఉండి చెప్పిస్తారు కదా డైలాగులు!" అనుకుంది మనసులో.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 23 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**32**

***ఒక షెడ్యూలు పూర్తవగానే మళ్ళీ షాట్‌కి కొంత వ్యవధి దొరికింది ప్రియకి. దూరంగా వెళ్ళి కూర్చోబోతే...***

***హీరో విజయ్ అన్నాడు...***

*"వంటిరిగానే కూర్చుంటావెందుకు ప్రియా? ఇలా వచ్చి అందరిలో కూర్చోవచ్చుగా! స్క్రిప్టు కూడా అక్కడే అందరిలో కూర్చున్నా చదువుకోవచ్చు!" అన్నాడు నవ్వుతూ*

*"నాకు అర్థం కావటంలేదు! మీరంటే సీనియర్ ఆర్టిస్టు! నేనలా కాదుకదా! జూనియర్‌ని, పైగా ఈ ఫీల్డు, నటనా, డైలాగులు చెప్పటం ఇవి నాకు కొత్తేకదా?" అంది తనూ నవ్వి.*

*"కాలేజీలో కూడా ఇలా వంటిరిగానే వుండే దానివా?"*

"కాలేజీ వాతావరణం వేరు! ఇక్కడి వాతావరణం వేరు. అది విద్యాలయం! ఇది కామాలయం, భూతాలయం!" అని కచ్చగా అనాలనుకుంది. కానీ అతను మంచివాడేకదా, అతని దగ్గర ఎందుకీ నిష్ఠూరపు మాటలు?" అని మనసులో అనుకుని పైకి నవ్వేసింది.

"చెప్పవేం? అక్కడా ఇలా వంటరిగానే చదువుకునేదానివా?" అడిగాడు, ఆమె ఏ సమాధానం ఇవ్వకపోయేసరికి.

"అఫ్‌కోర్స్!" అంది ప్రియ,

"సరే, నీ యిష్టం! మళ్ళీ షాట్ రెడీ అంటూ పిలస్తారు! కబుర్లతో నీ టైము ఎందుకు పాడు చేయటం వెళ్ళి స్క్రిప్టు ప్రిపేరవు" అన్నాడు విజయ్.

ప్రియ వెళ్ళి కూర్చుంది. స్క్రిప్టు చదవటం మొదలు పెట్టింది. ఇంతలో కొందరమ్మాయిలు, అబ్బాయిలు పరుగు పరుగున ప్రియ దగ్గరకు వచ్చారు.

"మేడమ్ మీ ఆటోగ్రాఫ్ కావాలి- ప్లీజ్" అన్నారు.

"నేనా...! ఎందుకు? ఏ రాచకార్యం చేసాననీ నా ఆటోగ్రాఫ్?" అంది ప్రియ.

"అదేమిటి మేడమ్, ఇంత అందంగా వున్న మీరు, ఇంత అందమైన సీరియల్‌లో నటిస్తున్నారు. ఈ సీరియల్ మా యూత్ అందరికీ బాగా నచ్చింది. మా అందర్నీ బాగా ఆకర్షించే అంశాలు చాలా వున్నాయి ఇందులో" అంటూ ఒకరు.

"యంగ్ ఏజ్‌లో, పెద్ద మూర్ఖంగా మీకు, వివాహం జరిపేయడం, సంబంధం వచ్చింది కదాని వాళ్ళ బాధ్యతలు వదలగొట్టుకోవటం కోసం ఓ మూర్ఖుడికి మిమ్మల్నిచ్చి పెళ్ళిచేసి చేతులు దులుపుకోవటం అన్నది చాలా ఘోరం మేడమ్! అంటూ మరొకరు.

"ఆ మూర్ఖుడు మీ చదువు ఆపేసాడు. పెళ్ళికి ముందు చదివిస్తానని వాగ్దానంచేసి - పెళ్ళయ్యాక చదివించక వంటింటి బానిసగా, పడకటింటి పడతిగా మార్చేసాడు" అని ఇంకొకరు అందుకున్నారు.

"అలాంటి సమయంలో ఆ శాడిస్టుని ఎదిరించి ఇవతలకు వచ్చి ధ్యేయాన్ని సాధించాలనుకున్నారు. మీ యాంబిషన్ సాధించాలనీ పట్టుపట్టి అటు అతన్నీ ఇటు పుట్టింటివారినీ కూడా కాదనుకుంటూ ఒంటరిపోరాటం ఆరంభించారు" మెచ్చుకోలుగా అన్నారొకరు.

"పిరికితనంతో చావటం, ఆత్మహత్య చేసుకోవడం కాదు మన యువత. జీవితంలో అనుకోని సంఘటనలు ఎదురైనా వాటిని ఛేదించి మరీ మన గమ్యం చేరాలి" అంటో మీరు మన యువతను బాగా మేల్కొల్పారు మీ పాత్రద్వారా" అంది ఒక అమ్మాయి.

ఇలా అందరూ తలో అభిప్రాయం చెప్తూ ప్రియని బాగా పొగిడారు.

"మొత్తానికి ఈ సీరియల్ మీకు బాగా నచ్చిందంటారు! మన యువతకి మంచి ఎంకరేజ్‌మెంట్. మెసేజ్, ఇస్తోందంటున్నారు అంతేనా? వెరీగుడ్! ఇందులో నేను ఓ నటిని మాత్రమే.

ఎదిరించే యువతి పాత్ర వేస్తున్నాను. యువత డిప్రెస్ అయి దేనికీ భయపడి చూవకూడదు బ్రతకాలి, మీ ఎయిమ్‌ని బ్రతికించుకోవాలి అని చెప్పడమే నా ఈ పాత్ర స్వభావం... అంతేకదా?" అంది ప్రియ చిరునవ్వునవ్వి.

"అంతే మేడమ్! ఈ కాలంలో అన్నీ డొక్కు సీరియల్స్ వస్తున్నాయి. ఒక్కదాదివల్లా ఈ కాలం జనరేషన్స్‌కి యూజ్‌ఫుల్ మెసేజ్ దొరకడంలేదు" అన్నారు వాళ్ళు.

"చూడండీ... ఈ కథనం మీకు నచ్చింది. అందుకు థాంక్స్ చెప్పవలసింది ఆర్టిస్టుకి కాదు! కేవలం నటించడం వరకే ఆర్టిస్టు పని. కానీ, కథనం ఇంత మంచిగా అల్లారంటే రచయిత ఎంతో కష్టపడాల్సి వుంటుంది. మరి ఆ కష్టానికి ఫలితమే ఈ కథ! కాబట్టే అదిగో, రచయిత గోపీరావు అయన్ని అభినందించండి వెళ్ళి. నేనూ ఆనందిస్తాను" అంటూ ప్రియ, ఆటోగ్రాఫ్‌ల మీద సైన్ చేసి అందరినీ పంపించింది. తన పాత్ర అందరికీ నచ్చినందుకు కొంత ఆనందించింది కూడా.

* * *

పాండే, కృష్ణా ప్రియని గదిలోకి పిలిచారు...

''చూడు ప్రియా... సీరియల్ షూటింగ్ చాలావరకు గబగబా ఎందుకు ముగించామంటే, సినిమా స్టార్ట్ చేయాలనీ... ఇందులో నీకు పొగడ్తలు బాగానే వచ్చాయి. అందులో కూడా బాగా నటించి మంచి పేరు సంపాదించుకోవాలి!'' పాండే అన్నాడు.

''ఇప్పుడు మిగతా క్యారెక్టర్ల షూటింగ్ కానిస్తూ, నీకు కాస్త వ్యవధి ఇస్తున్నాను. నీవు నటించిన సీన్స్ ఇంకా దరిదాపు రెండు నెలల వరకు వస్తాయి. ఈలోగా అక్కడ షూటగగింగ్ వర్క్ కొంత చేసుకుని రా! వన్ మన్త్ గ్యాప్ - అంటే వీళ్ళు దరిదాపు టాకీపార్ట్ పూర్తి చేసుకోవచ్చు ఒకే షెడ్యూల్ కాబట్టి. ఆ తర్వాత మిగతా సీరియల్ వర్క్ ఇక్కడ కంటిన్యూ చేద్దువుగాని.. అందుకే నేను మిగతావాళ్ళతో షూటింగ్ వర్క్ పూర్తి చేసుకుంటాను. ఇదీ మన ప్లాను! ఏమంటావు?'' అన్నాడు డైరెక్టర్ కృష్ణ.

''అలాగే సార్! మీరిద్దరూ ఎలా చెప్తే అలా?'' అంది ప్రియ.

''అక్కడ హీరో విజయ్ కాదు, అఖిల్ అనే అతను! మీరిద్దరూ కొత్తవాళ్ళే! అందుకే ''ప్రేమకోసం!'' టైటిల్ పెట్టాం! కొత్త ప్రేమ జంటగా పరిచయం అవబోతున్న కొత్త ఆర్టిస్టులు మీరిద్దరూ? బాగా చెయ్యాలి నువ్వు! ఈ సీరియల్‌లో బెడ్‌రూమ్ సీనులు లేకున్నా అక్కడ చాలా వుంటాయి! సినిమాలో రొమాన్స్ చాలా వుంటుంది అంటూ హెచ్చరించాడు కృష్ణ.

''నీకు రొమాన్స్ అనుభవం లేదు! అందువల్ల చాలా ఇబ్బందిగా వుంటోంది. ముందు అది నేర్చుకో మా దగ్గర! ఆ తర్వాత నటనలోనే జీవించగలుగుతావు'' పాండే అన్నాడు.

ఆ మాటలకి షాక్ తింది ప్రియ.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 24 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**33**

***"నటనలో ఏడుపులూ - నవ్వులూ, కౌగిలింతలు, శోభనం సీనులు, అన్నీ వుంటాయి కదా!" అంటూ డైరెక్టర్ కృష్ణ అంటూంటే***

***"అనుభవం లేనిదే, రానిదే నటనలో మాత్రం ఒక్కసారిగా ఎలా చెయ్యగలవు చెప్పు? బెరుకూ భయం, సిగ్గు - బిడియం వుంటే బిగిసుకుపోయే ఆర్టిస్టులతో షూటింగ్ ఏం చేయగలం" అన్నాడు పాండే.***

***"అసలు సినిమా అర్థం తెలుసా?" అడిగాడు కృష్ణ.***

" 'సి' అంటే సిగ్గు - 'నీ' అంటే నీతి - 'మా' అంటే మానం. ఇవి పెట్టుకుంటే ఈ రంగుల లోకంలో పనికిరారు. ఏమంటావు?" అంటూ విడమర్చి చెప్పాడు డైరెక్టర్ కృష్ణ.

"మారాలమ్మా - ఇప్పటికైనా నువ్వు మారాలి... ఊరికే మాచేత అన్నీ విడమర్చి మరీ చెప్పించుకోకు! బావుండదు! లేదా ఇంట్లో కూర్చుని పెళ్ళిచేసుకుని హాయిగా ఒక్కడితోనే కాపురం చేసుకో..." పాండే - కోపగా చిరాకుగా అన్నాడు.

"నిన్ను మేమింతలా పైకి తీసుకొచ్చాం! అందరిలోనూ ఓ మంచి గుర్తింపుని అతి తక్కువ కాలంలోనే కల్గించాం. చేతినిండా పైకం పోసాం నిన్ను అందంగా చూపిస్తున్నాం. మరి మాకేమిటీ బెటిఫిట్ నీవల్ల?" కృష్ణ ఆవేశంగా రెచ్చిపోతూ అడిగాడు.

"అలా అడగండి, డైరెక్టుగా, ఆ పప్పుముద్దని!" అంటూ పాండే రెచ్చగొట్టాడు కృష్ణని.

"ఏం కావాలి మీకు? నావల్ల మీరేం బెనిఫిట్ ఆవిస్తున్నారు?" అర్థం కానట్లుగా అడిగింది ప్రియ.

"నువ్వేకావాలి... మా హీరోయిన్‌ని తాకే హక్కు మాకు లేదా?" అంటూ కృష్ణ అన్నాడు.

"అలా రూల్సు ఏం లేవే?" అంది ప్రియ.

"రూల్సు ప్రింటుచేసి, పాంప్లెట్‌గా పంచియిస్తారా, ఎవరయినా అర్థంచేసుకోవాలి అంతే. అండర్ స్టాండింగ్స్ లేనిచోట, బెనిఫిట్స్ లేనిచోటా ఏ వ్యాపార వ్యవహారాలు కుదరవు" పాండే అన్నాడు.

‘‘మీలో ఇలాంటి ఆశలూ కాంక్షా వున్నాయని నాకు ముందే చెప్పలేదేం! అలా వున్నాయని తెలిస్తే, నేను అసలు చేరేదాన్నేకాదు!’’ ప్రియ అంది.

‘‘సూర్య చెప్పలేదా? ఈ ఫీల్డు మర్యాదలు, అండర్ స్టాండిగ్స్ గురించీ? అసలు, అతను మాత్రం నీకు టీవీలో ఆ ఉద్యోగం ఎలా ఇచ్చాడు? ఏం ఆశించకుండానే ఇచ్చాడా?’’ కృష్ణ చిరాగ్గా ముఖం పెట్టి అన్నాడు.

‘‘ఈ రోజుల్లో ఏదో ఒక లంచం ఇవ్వందే, పుచ్చుకోందే ఏ పనీ జరగదు! ఆఖరికి చిన్న పిల్లల చేతనయినా పనిచేయించు కోవాలంటే ఏదో ఒక తాయిలం లంచంగా పెట్టాల్సిందే, తెలుసుకదా! అదీ ఇంతే! ఇదీ అంతే!’’ పాండే అన్నాడు.

‘‘పోయి రేపటికి ప్రిపేర్ అయిరా... ఆ సినిమా డైరెక్టర్ ఈశ్వర్ అస్సలు ఊరుకోడు. ముందు నీలో కొత్తదనం పోగొట్టాకే షూటింగ్ ప్రారంభిస్తాడు. అది ఆయన పద్ధతి! నీవు సైన్ చేసావు! ఇంక తప్పించుకోలేవు! లేదా, వడ్డీలతో సహా డబ్బు కక్కు...’’ అంటూ డైరెక్టర్ కృష్ణ అంటూంటే.. ప్రియకి కళ్ళనీళ్ళు తిరిగాయి.

‘‘లేడీ ఆర్టిస్టులని ఇలా వత్తిడి చేయగలరు కానీ మగవాళ్ళకి కూడా చాన్స్‌లిస్తుంటారుకదా. మరి వారినుంచే ఆశిస్తారు?’’ కోపంగా అడిగింది ప్రియ.

‘‘ఏమిటీ వాళ్ళనడిగేది’’ డబ్బులు పెట్టినవారికే రోల్సు. అంతేకానీ ఎవరికీ ఏ కేరెక్టరూ ఆఖరికి పనివాడి పాత్ర కూడా ఊరికే ఇవ్వం!’’ అన్నాడు కృష్ణ.

ఈ రంగాల్లో ఇచ్చిపుచ్చుఅకోడాలే తప్ప, వట్టి పుచ్చుకొడాలేం వుండవు! బాగా తెలిసిందికదా! పోయి రేపు త్వరగా ఉదయం ఎనిమిదింటికల్లా వచ్చేయ్ కారు పంపుతాము...’’ అన్నాడు వ్యంగ్యంగా పాండే. వాళ్ళందరికీ ప్రియ తమకు లొంగటం లేదని చాలా కక్షగా వుంటోంది.

ప్రియ దిగాలుగా కళ్ళనీళ్ళతో కదిలింది.

ప్రియ కారులో వస్తూ మధ్యలో ఓ గుడి ముందర ఆగింది.

‘‘నేను గుళ్ళోకి వెళ్ళి వస్తాను. నువ్వు ఇక్కడే వుండు!’’ అంది డ్రైవర్‌తో. అతను ‘సరేనమ్మా!’ అంటూ కారు ఓ పక్కగా పార్క్ చేసుకున్నాడు.

ప్రియ దేవుడి దర్శనం చేసుకుందామని గుళ్ళో అడుగుపెట్టగానే, ఆమెని అక్కడివారు కొందరు గుర్తుపట్టేశారు. చుట్టూ మూగి ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ ప్రాణం తీసినంత పనిచేసారు.

‘‘మేడమ్! మీరు ‘ప్రియ’ సీరియల్ హీరోయిన్‌కదూ! మీది సినిమా యాడ్ చూస్తాం! అందులో, ఇందులో, కూడా హీరోలేం బాగోలేదు. మీరే అందంగా అనిపిస్తున్నారు!’’ ఒకతను అన్నాడు.

‘‘మీ అభిమానానికి నా కృతజ్ఞతలు! మీకు సీరియల్ నచ్చిందా?’’ అంది.

ఈలోగా ఇక్కడేం జరిగిపోతోందో, ఎవరు వచ్చారో, అనీ అనుకుంటూ ఇంకాస్త జనం వచ్చి చేరారు. మనసారా దేవుడికి దణ్ణం పెట్టుకుందుకు కూడా కుదరదు. ఓ నమస్కారం అలా చేసేసీ హారతి పళ్ళెంలో ఓ వంద కాయితం వుంచి బొట్టుక పెట్టుకుని గబగబా బయటికొచ్చేసింది ప్రియ.

ప్రియ గభాల్న కారెక్కగానే - కారు పోనిచ్చాడు డ్రైవరు!!

కారు స్పీడుగా వెడుతోంది. అంతకన్నా వేగంగా ప్రియ ఆలోచనలు పరుగెడుతున్నాయి.

‘‘మేడమ్’’ అంటూ పిలిచాడు డ్రైవర్.

‘‘నీకేం కావాలి నాయనా నా నుంచీ!’’ అని మనసులో వ్యంగ్యంగా అనుకునీ పైకి మాత్రం... ‘‘ఊ’’ అంది ప్రియ.

‘‘మీరు బాగా పాపులర్ అయ్యారు. సీరియల్, సినిమా యాడ్స్ ద్వారా, ఆ మధ్యలో మీరు కొన్నింటికి చేసిన మోడలింగ్ ద్వారా బాగా పబ్లిక్ ఫిగర్ అయ్యారు మేడమ్... అందుకనీ...’’ అంటూ భయపడ్తూ ఆగాడు డ్రైవర్.

‘‘ఆ అందుకని...’’ అంది చిరాగ్గా ప్రియ ఇతనేం కోరిక కోరతాడోనన్న భయంతో.

‘‘అందుకనీ, మీరు వంటరిగా ఎక్కడి వెళ్ళకూడదు మేడమ్! చూసారుగా, ఇందాక జనం మిమ్మల్ని ఎలా చుట్టుముట్టారో, కొంగు పట్టుకునీ ఒకరు, జడ పట్టుకునీ ఒకరు ఎలా లాగేస్తు గోలచేసారో - అందుకని కాస్త ఇలా పబ్లిక్‌లో తిరగకండి మేడమ్! మీలాంటి వారంటే, ఈ జనాలకు క్రేజ్ కదా మరి. మనమే జాగ్రత్తగా వుంటే పోలా.. అంటూ నచ్చజెప్పాడు.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 25 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

### 34

***"అవును నీవన్నదీ నిజమే! నేను ఇక ముందు ఇలా వంటరిగా ఎక్కడికీ వెళ్ళను. సరేనా? నాకంత ఆలోచన తట్టలేదు. గుడి కదా అనీ ధైర్యంగా వెళ్ళాను... నిన్నూ రమ్మనాల్సింది!" అంది ప్రియ.***

***ఈలోగా యిల్లు రానే వచ్చింది. ప్రియ దిగుతూ డ్రైవర్ చేతిలో ఓ వందరూపాయలు వుంచి "పాపం, నీకు నేనెప్పుడూ ఏమవపీ ఇవ్వటంలేదు - అయినా నా మంచి కోరి నాకు సలహా యిచ్చావ్!" అంది -***

***అతను అనుమానంగా తీసుకోనా, వద్దా ఆలోచిస్తుంటే-***

"నేనేం పాండేకి కృష్ణకీ చెప్పనులే! తీసుకో! నీ పెళ్ళాం, పిల్లలకి ఏద్దైనా కొని పట్టుకెళ్ళు!" అంది.

అతను కళ్ళకద్దుకుంటూ తీసుకుని జేబులో పెట్టుకున్నాడు.

"రేపు ఉదయం ఏడుగంటలకల్లా వచ్చేస్తానమ్మా! సినిమా షూటింగ్ వర్క్ ఎనిమిది గంటలకే మొదలటకదా! పాండేగారు చెప్పారు?.. అని చెపిన్ప డ్రైవర్ వెళ్ళిపోయాడు కారు తీసుకుని.

ప్రియ లోపలికి వచ్చింది ఇంటి ముందు గేటు లోపల కారు లేదు. పదురుగా హాల్లో సోఫాలో నాన్నమ్మ కనిపించింది. ఇల్లంతా కామ్‌గా వుండటం చూసీ.

"నానమ్మా, ఇంట్లో ఎవరు లేరా? ఇల్లంతా కామ్‌గా వుంది" అంది ఆశ్చర్యపోతూ.

"లేరు, పిల్లలిద్దరూ, మీ అమ్మా, నాన్న బజారుకంటూ వెళ్ళారు! మరి ఏం కొనుక్కుందామనో కానీ వాళ్ళు చెప్పలేదు, నేను అడగలేదు" అంటూ చెప్పింది.

మళ్ళీ తనే అడిగింది.

"అన్నం తింటావమ్మా ప్రియా... పెట్టేస్తాను"

‘‘వాళ్ళని కూడా రానీ... చాలా రోజులే అయింది. అందరితో కలిసి భోజనంచేసి.. ఎలాగూ ఈరోజు త్వరగానే వచ్చేసాను కదా... అందరం కలిసే తిందాం!’’ అంటో తన గదిలోకి వెళ్ళింది ప్రియ.

డ్రెస్ చేంజ్ చేసుకుని బీరువా తెరిచింది. లాకర్ ఓపెన్ చేసింది. అక్కడ ఎదురైఅగా వుంచిన నోట్లకట్టలు కనిపించలేదు చేత్తో గుండెలని అది పట్టుకునీ, మొత్తం బీరువా అంతా వెతికి చూసింది. ఇంకెక్కడైనా డబ్బు పొరపాటున పెట్టానాఅని...

కానీ ఎక్కడా అవి కనిపించలేదు! మరో పెద్ద బీరువా కూడా తెరచి చూసింది! అక్కడా కనిపించలేదు!

అరగంటలో రెండు బీరువాల్లోని బట్టలూ బయటకి లాగేస్తూ అంతా కెలికేస్తూ మరీ చూసింది ఎక్కడా కనిపించలేదు.

కంగారుగా బయటికి వచ్చి ‘‘నానమ్మా ఇంట్లో మొన్న నేను వుంచిన డబ్బు కనిపించడంలేదు నీకేమైనా తెలుసా?.. అంది.

‘‘నేను ఆ బీరువాల జోలికీ డబ్బుల జోలికీ పోనని నీకు తెలుసుకదా తల్లీ... ఇంక, ఆ కట్టల సంగతి నాకేం తెలుస్తుంది. ఎక్కడ పెట్టావో కంగారు పడకుండా జాగ్రత్తగా వెతుక్కో ప్రియా’’ అంది మీనాక్షి.

‘‘ఒకవేళ నాన్న వాళ్ళు ఏమైనా తీసుకెళ్ళారా?’ అడిగింది ప్రియ నానమ్మని.

‘‘అంత డబ్బుతో వాళ్ళేం కొంటారే నీ చోద్యంకానీ, బాగా వెతుకు...’’ అంది మీనాక్షి.

మళ్ళీ తన గదిలోకి వెళ్ళి పరుపులు ఎత్తి చూసింది. అక్కడా లేవు! ఒకవేళ నాన్న మ్యాంకులో వేసివచ్చారేమో రానీ అడుగుదాం, ఎన్నింటికనీ హైరానా పడగలను? అనుకుంటూ నడుం వాల్చింది ప్రియ.

టీ.వీ. ప్రోగ్రాంలవల్ల వచ్చిన డబ్బుతో ఇల్లు కొనేసాం! సీరియల్, సినిమా కోసం వచ్చిన డబ్బుతో కారుకొన్నాం - కాస్త మోడలింగ్‌లోనే ఎక్కువ డబ్బు వచ్చింది. తన మోడల్‌గా చేసిన నాలుగు యాడ్స్ టెలికాస్ట్ అవుతున్నాయి. మరో నాలుగు ఇంకా రావాలి. అన్నింటి డబ్బూ కలిపి కట్టలుగా బీరువాలోనే వుంచినట్లుగా గుర్తు. మరి ఏమైనట్లూ! మొత్తం మూడు లక్షలు వుండాలి! వాళ్ళు వస్తే కానీ ఏ సంగతీ తెలియదు! ప్రియ చాలా టెన్షన్‌గా వుంది!

అవి తీసుకుని ఆ పాండే ముఖానకొట్టి “నేను సినిమా చేయను... ఈ మూడు లక్షలూ మీరు సినిమాకి ఇవ్వవలసినవి, మరో మూడు లక్షలూ సీరియల్‌కి ఇచ్చారు. అవి నేను వాడేసుకున్నా. మీ సీరియల్ పూర్తి చేస్తున్నానుకదా సో అక్కడకది చెల్లు.

రేపటి నుంచీ నాకు సీరియల్ షూటింగే పెట్టి పూర్తిచేసుకోండి. కావాలంటే రాత్రీ పగలూ కూడా ఇక్కడే పడుకుంటాను” అని చెప్పేస్తా. దరిద్రం వదిలిపోతుంది.

ఈ స్వేచ్ఛ లేని జీవితం నాకు వద్దుబాబూ!

మనిషన్నాకా స్వేచ్ఛగా, హాయిగా, ఫ్రీ బర్డ్‌లా వుండాలి. ఈ లైఫ్ నాకేం నచ్చలేదు. త్వరగా ఈ బురదగుంట నుంచీ బైటపడి హాయిగా అందరిలా జీవిస్తా అని నిర్ణయించుకున్నాక ఆమె మనసు హృదయం శాంతించాయి.

* * *

చలపతి పురోహితుడ్ని పిలిపించాడు. ఆదిత్య - పద్మల, వివాహానికి ముహూర్తం పెట్టించటానికి.

ఇంట్లో అందరూ వున్నారు. ఒక్క ఆదిత్య తప్ప! ఆదిత్య కంపెనీకి వెళ్ళాడు! ఈలోగా చలపడి ముహూర్తాల కార్యక్రమం చేపట్టాడు.

పంచాగం చూసీ, ఏవో లెక్కలు కట్టుకుంటూ, ఇద్దరి జాతకాలకు సరిపోయేలా పురోహితుడు ఓ రెండు ముహూర్తాలు నిర్ణయించాడు!

“చూడండీ... ఒక ముహూర్తం పదిరోజుల్లోనే వుంది. చాలా దివ్యమైన ముహూర్తం! ఇద్దరికీ బాగా కుదిరింది! ఇంకొకటి. రెండు నెలల పదిహేను రోజుల వ్యవధిలో వుంది.

ఆ ముహూర్తానికైతే, మీకు. పెళ్ళి పనులు చేసుకోవటానికి వీలుగా వుంటుంది. అన్ని పనులూ తాపీగా చేసుకవచ్చు” అంటూంటే పురోహితుడు.

“మొదటి ముహూర్తమే నిర్ణయించుకుందాం!” అన్నాడు చలపతి.

“మరి ఇంత వేగంగా వెళ్ళి పనులు పూర్తిచేసుకోగలరా?” అంటో అడిగాడు పురోహితుడు.

“ఈ రోజుల్లో అన్నీ రెడీమేడ్‌ని దొరుకుతున్నాయి కదా, ఏవీ చేయించక్కర్లేదు! ఇట్టే వెళ్ళి అట్టే అన్నీ కొనుక్కురావచ్చు!” అంది రాజ్యం మధ్యలో కలగజేసుకుంటూ.

“మా రాజ్యం అన్నదీ నిజమే!” చలపతి అన్నాఉ. తన చెల్లెలి తెలివికీ, సలహాకీ మురిసిపోతూ!

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 26 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

35

*"అయితే, అలాగే కానీయండి..." అంటూ పురోహితుడు - శుభముహూర్తం వ్రాయటం ఆరంభించాడు.*

*"అమ్మాయ్, వెళ్ళి కాస్త పసుపూ - కుంకుమా పట్టుకొచ్చి పంతులుగారికివ్వు" అంటూ పురమాయించింది వనజ కూతురు రవళికి.*

*రవళి పరుగున వెళ్ళి అవి పట్టుకుని వస్తోంటే గడపకి కాళడ్డు తగిలి ధబేలుమని కింద పడింది - పసుపు కుంకుమ ఒలికి నేలపాలయ్యాయి.*

*"నీకా... కంగారూ, పరుగులూ వద్దని వందసార్లు చెప్పాను. వింటావా... చూడు, శుభమా అనీ ముహూర్తాలు రాయించుకుంటే, పసుపూ కుంకాలు నేలపాలు చేసావు" అంటూ వనజ తిట్టిపోసింది.*

పద్మా, వనజా అని ఎత్తబోతుంటే.

"అమ్మాయిలూ, ఇవి ఇప్పుడు ఎత్తి తేకండి! నాకివ్వండి!" అంటూ పురోహితుడు చిరాగ్గా ముఖం పెట్టాడు.

"అమ్మా... మీరెళ్ళి వేరే పసుపు కుంకాలు పట్టుకురండి. కింద పలికినవి పనికిరావు! భూమిమీద పలికినవి ఏవైనాసరే, వాటిని భూదేవికే వదిలేయాలి..." అంటూ సర్దిచెప్పాడు.

ఆయన లగ్నపత్రిక రాసి పేపర్‌కి నాలుగు మూలలా పసుపు కుంకుమా కలిపి రాశాడు. దాన్ని చలపతికి అందిస్తూ.

"ఇక మీరు కార్డ్సు వేయించుకోవచ్చు! రేపు గురువారం మంచిరోజు ఉదయమే వినాయకుని పూజచేసి, అనంతరం కొబ్బరికాయ ఒకటి కొట్టి అది మూటకట్టి చీమలు చేరని డబ్బాలో వుంచండి" అన్నాడు.

తర్వాత, పెళ్ళికి కావల్సిన వస్తువులు జామితా రాసిచ్చాడు. బట్టలు కూడా ఎవరెవరికి పెట్టాల్సి వుంటుందో అని కూడా రాసిచ్చాడు.

అందరి ముఖాలు ఆనందంతో వెలిగిపోయాయి. పెద్దవాళ్ళు కూర్చుని ఎప్పు ఏయే పనులు ప్రారంభించాలి అని మాట్లాడుకుంటూ కూర్చున్నారు. పద్దు ఒక పక్కగా తల బాగా కిందికి దించుకుని మరీ కూర్చుంది. అది చూసి రాజ్యం, అడిగింది.

“అదేమిటే... అలా మోకాళ్ళమీద తల దించుకుని మరీ కూర్చున్నావ్? ఏమయింది నీకు?” అంటూ!

“సిగ్గేస్తోంది!” అంటూ ఇంకా కిందికి తలవంచేసుకుంటూ కూర్చుంటే అందరూ నవ్వారు.

“సిగ్గా నీకా? ఎందుకే పద్మా?” అంటూ వనజ అడిగింది.

“మరి.... నేనిప్పుడు పెళ్ళి కూతుర్ని కదా! ఈ రోజు నుంచీ ఇక సిగ్గుపడాలి! బావ ఎదురుపడంగానే గటుక్కున తలుపు పక్కకో, లోపలికో పారిపోవాలి.” అంది పద్దు.

“అలా ఎందుకే నీ మొఖం?” రాజ్యం అంది కోపంగా.

“నా మొఖంకాదు. నీ మొఖమే! లేకుంటే ఏమిటీ? ఎన్ని సినిమాల్లో చూపించలేదు. మనము చూడలేదూ. పెళ్ళికూతురు సిగ్గుపడిపోవాలనీ... బావంటే నాకు బోలెడంత సిగ్గేసేస్తోంది బాబూ...” అంది ముఖాన్ని చేతులతో కప్పుకుంటూ!

“బావ ఇప్పుడు లేడు లేవే వెళ్ళి రవళి దగ్గర కూర్చో! ఆడుకో - పో ” - వనజ అంటూంటే.

“మంచిదానినే అత్తయ్యా - పెళ్ళి కూతురివంతు సిగ్గుపడటమే కానీ, ఆడుకోటాలు కాదు!” అంటూ, లోపలికి వెళ్ళిపోతుంటే.

“చిలిపి పిల్ల నా కోడలు! అన్నాడు చలపతి. అందరూ పద్ధ మాటలకీ చేష్టలకీ నవ్వుకున్నారు.

* * *

ఉదయం ఇంటిముందుకు కారు వచ్చి ఆగింది. ప్రియ తల్లి రాజేశ్వరి డ్రైవర్‌ని చూసి,

“ఏం బాబూ ఈరోజు తొందరగా వచ్చేసావ్?” అంది.

“ఈరోజు ‘ప్రేమకోసం’ సినిమా ఓపెనింగ్ డే కదండీ! అమ్మగారిని త్వరగా తీసుకురమ్మంటూ పాండేగారూ పంపించారు... అమ్మగారు, రెడీ అయ్యారండీ?” అంటూ అడిగాడు.

“రాత్రి ప్రియ నాతో ఏం అనలేదే! అయినా చూసొస్తానుండు... రాత్రి అది మర్చిపోయి వుండచ్చు చెప్పటం! రాజేశ్వరి ప్రియ గదిలోకి వెళ్ళింది.

ప్రియ ఇంకా ముసుగేసుకుని పడుకునుండటం చూసి రాజేశ్వరి కంగారుపడింది.

“ప్రియ... ప్రియ.... లేమ్మా, మీ డ్రైవరు వచ్చాడు... ఈరోజు, నీవు చేయబోయే సినిమా ఓపెనింగ్ డే నటకదా... మీ ప్రొడ్యూసర్ నిన్ను తీసుకురమ్మంటూ కారు పంపించాడు, రోజూ వచ్చే డ్రైవరే వచ్చాడు!” అంటూ పిలిచింది అయినా ప్రియ నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు. రాజేశ్వరికి అనుమానం వచ్చి. ప్రియ దుప్పటి తొలగించి చూసింది. ఆమె యింకా నిద్ధరబోతోంది. వంటిమీద చెయ్యివేసి చూసింది.

జ్వరంతో వళ్ళు సలసలా కాలిపోతోంది.

అంతే ! రాజేశ్వరి కంగారుపడిపోయింది. “అమ్మా, ప్రియా! లేమ్మా ఏమయింది నీకు? రాత్రి బాగానే వున్నావు కదటే...” అంటూ లేపుతుంటే. మిగతావారు అది వినీ పరుగున లోపలికి వచ్చారు.

“ఏం జరిగింది?” అంటూ అడిగాడు వెంకట్రావు.

“జ్వరమండీ.. వళ్ళు కాలిపోతోంది పిల్లకి” అంది రాజేశ్వరి.

“అమ్మా డాక్టర్‌కి ఫోన్ చేయనా?” రమణ అడిగాడు.

“చెయ్యి నాన్నా... త్వరగా ఫోన్‌చేసి అర్జంటుగా డాక్టరుని రమ్మనమమీ చెప్పు....” అంటూ ఓ క్షణం ఆగి-

“ఒరేయ్, నువ్వాగరా .. నాన్న చేస్తారు! పెద్ధవాళ్ళు చేస్తే నయం, అంది రాజేశ్వరి.

సరేలే.. నేనే డాస్తను” అంటూ వెంకట్రావు కదిలాడు.

“అమ్మా, ఇంత సడన్‌గా అక్కడి జ్వరం ఎందుకు వచ్చిందంటావు? రాత్రి బాగానే వుందిగా! పాపం, దేనికయినా టెన్షన్ పడుతోందేమో అక్క” అంది స్వామి ప్రియ పక్కనే కూర్చుని తలరాస్తూ.

అన్ని మాటలూ వినిపిస్తున్నా ప్రియ మాత్రం కళ్ళు తెరవలేకపోతోంది. అంత జ్వర భారంతో ఆమెకి కళ్ళు మూసుకుపోతున్నాయి ఆ సమయంలో.

దానికి ఆలోచనలూ, టెన్షన్‌లూ వేరే ఏం వుంటాయి! ప్రొఫెషన్ గురించి దాని ఆలోచనంతా అయివుంటుంది. ఏం కాదులే.. క్టారు వవస్తారుగా క్షణాలో తగ్గించేస్తారు. ఓ

గంటలోపే ప్రియ లేచి కూర్చుంటుంది.షూటింగ్‌కి చెంగ్ మని గంతేస్తూ మరీ వెళ్తుంది...”
అంది రాజేశ్వరి

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 28 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**36**

***అంత జర్వరంలోనూ ఆ మాటలు విన్న ప్రియకి నవ్వు వచ్చింది. చిన్నగా నవ్వింది- "తల్లిది, ఆశా అమాయకత్వమా" అనుకుంది మనసులో. నానమ్మ వచ్చి ఉప్పు - మిరపకాయలు దిష్టితీసింది.***

***ఇంతలో డాక్టర్ వచ్చాడు. చెక్ చేసాడు. "మామూలు జ్వరమే! ఏం కంగారు పడనవసరంలేదు! బాగా అలిసిపోతున్నట్లుంది. అందుకే (స్ట్రెయిన్ తట్టుకోలేక ఇలా జ్వరం కింద వచ్చింది. భయపడాల్సిందేం లేదు!" అంటూ ఇంజక్షన్ చేసాడు.***

"రెండు రోజులు ఈ మందులు వాడితే చాలు లేచి కోర్చుంటుంది. అమ్మాయిని డిస్టర్బ్ చెయ్యకుండా రెస్టు తీసుకోనీయండి" అంటూ చెప్పి మరీ వెళ్ళాడు డాక్టరు.

ఇదంతా చూస్తున్న డ్రైవరు అడిగాడు.

"ప్రియగారికి ఏమయిందండీ..." అంటూ

"ఈరోజు ఆమె రాదు! బాగా జ్వరం వచ్చింది! వెళ్ళి మీ ప్రొడ్యూసర్‌గారికి వివరంగా చెప్పు బాబూ..." అంటూ వెంకట్రావు చెప్పి పంపించాడు.

* * *

మధ్యాహ్నం సమయంలో పాండే, కృష్ణ సూర్య వచ్చి ప్రియని చూసారు. ఆమె మగతగా వుంది. అసలే, వాళ్ళంటే మనసులో అసహ్యం పేరుకుపోయి వుందేమో, అందుకని, వాళ్ళొచ్చారని తెలిసినా, కళ్ళు తెరవకుండా, అలా పడుకునే వున్నట్లు నటించింది. ఒక్కొక్కళ్ళే కావాలనే వళ్ళు ముట్టుకు చూసారు.

"పాపం, వళ్ళు సలసలా కాలుతోంది" అన్నాడు సూర్య.

"భయం జ్వరమేమో. మన కృష్ణ ఓ స్ట్రాంగ్ డోస్ యిచ్చాడు కదా నిన్న... పాండే నవ్వుతూ అన్నాడు.

"సరే, అదీ ఎన్నాళ్లో అదీ చూద్దాం" అంటూండగా స్వాతి కాపీలు పట్టుకొచ్చి అందరికీ యిచ్చింది.

“మరో నాలుగు రోజులాగి షెడ్యూలు ప్రారంభిస్తాం! ఈరోజు ఓపెనింగ్ షాట్ దేవుడిమీద తీసేసాం! రెండు రోజులకల్లా ప్రియకి నయం అయిపోతుందటగా” అన్నాడు కృష్ణ.

“అవునండీ... ఎంత రెండు రోజుల్లో లేచి కూర్చోదు. మీరు అనవసరంగా నాలుగు రోజులకి తోసేసారేం?” అంటూంటే, ఆ తండ్రిని డబ్బాశలో వుంచాలనీ, పాండే అన్నాడు.

“మామూలుగా మేము ఆరు లక్షలకి మాట్లాడుకున్నాం. సీరియల్‌కి మూడు. సినిమాకి మూడు అనీ, అన్నీ యిచ్చేసాము.

అయినా మరో రెండు లక్షలు ఎక్కవగానే సినిమాకి గానూ పెంచాలని అనుకున్నాం.

అందుకే ఒక లక్ష వుంచండి! మిగతాది ఫిల్మ్ షూటింగ్ పూర్తయ్యాకా ఇస్తాను. పాపం ప్రియ నోరు తెరచీ ఏం అడగలేదు. ఎంతిస్తే అంతే పుచ్చుకుంది.

అందుకే నేనే మరో రెండు లక్షలు పెంచాను ఆమెకి. లేచాకా చెప్పండి ఆ లక్షా ఇవ్వండి ఆమెకి. సరిపోలేదంటే అడగమనండి...” అంటూ తండ్రి చేతిలో డబ్బు పెడ్తూంటే, ప్రియకి ప్రాణం పోతోంది.

వాళ్ళు వెళ్ళంగానే, ప్రియ టక్కుమని లేచి కూర్చుంది. తండ్రిని పిలిచింది “నాన్నా.. ఓసారి ఇటురా” అంటూ. ఆ పిలుపుకి తండ్రితోపాటు తల్లీ, నాన్నమ్మా, స్వాతి, రమణలు కూడా పరుగు పరుగున వచ్చారు.

“ఏమ్మా కులాసాగా వుందా? మీ ప్రొడ్యూసర్, మీ డైరెక్టర్, సూర్యగారు ముగ్గురూ వచ్చి ఇప్పుడే వెళ్ళారు” అంటూ తల్లి చెప్తూంటే.

“నాకు తెలుసు!” అంది ప్రియ.

“నీకు తెలుసా? ఎలా? నీవు మంచి నిద్రలో వున్నావుగా?” తల్లి ఆశ్చర్యంగా అడిగింది.

“అదంతా నటన! నేను వాళ్ళు వచ్చినా, కావాలనే నిద్రపోయినట్లుగా నటించాను!” ప్రియ అంటూంటే.

“ప్రియ, చివరికి నిజజీవితంలో కూడా నటించడం అలవాటు చేసుకుంటున్నావా?” తల్లి ఆవేదనగా అడిగింది.

“అవును, అలాంటి అవసరం వాళ్ళే కలిగించారు” అంటూంటే.

“ఎందుకూ?” అంటూ తండ్రి అడిగాడు.

''చెప్తాను కానీ, ఆ లక్ష రూపాయలూ ఇటివ్వు నాన్నా'' అంది ప్రియ. వెంకట్రావు. కూతుర్ని ఆప్యాయంగా చూస్తూ.

''చూస్తావా తల్లీ - చూడు - ఇదిగో, ఇవి నీకు అదనంగా వాళ్ళు పెంచిన రెమ్యూనిరేషనట!'' అంటూ యిచ్చాడు.

''చూడటానికి కాదు. వీటితోపాటు మరూ మూడు లక్షలూ చేర్చి. ఆ పాండేగాడి మొఖాన కొట్టడానికి!'' అంది.

ప్రియ మాటలకి ఆందరూ ఆశ్చర్యపోయారు. ఒకళ్ళ ముఖాలు ఒకళ్ళు కంగారుగా చూసుకున్నారు. అర్థంకాక అందరూ ప్రియనే చూసారు.

''ఆ నేనన్నదీ, మీరంతా విన్నదీ నిజమే! డబ్బు అతని మొఖాన్న కొట్టి అతడి పీడా వదుల్చుకుంటాను! అతని సినిమా నుంచీ ఇంక హాయిగా బయటపడతాను! మూడు లక్షలు ఖర్చు చేసుకున్నందుక ఆ సీరియల్ ఒక్కటి పూర్తిచేస్తాను వాడికి! అంతే! ఇంక వాడి సినిమా కానీ, మరో సీరియల్‌గానీ, ఏదీ చేయను!'' అంటూ ఆవేశంగా రెచ్చిపోయి అంటుంటే..

''మరేం చేస్తావు!'' తల్లి అడిగింది.

''ఎంచక్కా పెళ్ళి చేసుకుంటాను!'' నిర్భయంగా అంది.

''పెళ్ళా? నీకేమయినా పిచ్చికానీ పట్టిందా, ఈ జ్వరంతోపాటు?''

''ఆవును... ఈ టీవీలు, సినిమాలు, దెయ్యం వదిలిపోయి పెళ్ళి పిచ్చిపట్టింది'' అంది కోపంగా.

''మరి ఈ సంసారం సంగతో, నీ సంసారం నువ్వు ఏర్పరుచ్చుకుంటే? తండ్రి అడిగాడు ఆదుర్దాగా.

''అది నా బాధ్యత! నువ్వే ఆలోచించుకోవాలి! అంతేకానీ నేనేం చేయగలను?'' సూటిగా అడిగింది.

''అలాగంటే ఎలాగమ్మా? పిల్లల చదువులు మధ్యలో ఆగపోవూ?'' తల్లి అంది కంగారుపడుతూ.

''వాళ్ళ చదువులూ, నా బ్రతుకూ రెండిటీ పొత్తు కుదరటం లేదమ్మా వాళ్ళ గురించీ, మీ గురించీ ఈ యింటి గురించీ ఆలోచిస్తూ కూర్చుంటే ఆ రౌడీ వెధవలు నా జీవితం పాడుచేసేట్లున్నారు!'' అంటూ భోరున ఏడ్చింది ప్రియ.

“అసలేం జరిగిందే ప్రియ... చెప్పు!” నాన్నమ్మ అంది ప్రియ కళ్ళు తుడుస్తూ.

“వాళ్ళు పోకిరీ మాటలు మాట్లాడుతున్నారు. అది నాకు నచ్చటంలేదు!” అంది ప్రియ చిరాగ్గా ముఖంపెట్టి.

“వినీ విననట్లు ఊరుకోవే! అవి పట్టించుకుంటూ అందరి జీవితాలో పాడుచేస్తావా ఏం?” అంటూ తల్లి దీర్ఘాలు తీసింది.

**- ఇంకావుంది**

## ఆంధ్రభూమి, 29 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

### 37

*"ఎవరేం అంటున్నా పడాలా? వినాలా? ఆచరించాలా?" కోపంగా అడిగింది తల్లిని! "అసలు మీరు నా శ్రేయోభిలాషులేనా?" మండిపడింది.*

*"తప్పదమ్మా! ఇప్పుడు నీవు అందరికీ తెలిసిపోయావు' బయటికొచ్చినా బ్రతకలేవు! యింకా దానికి పెళ్ళి చెయ్యాలి! వీడి చదువు పూర్తవ్వాలి? నీకూ ఆ తర్వాత పెళ్ళిచేయాలి. అదీ మా బాధ్యతేకదా?" తల్లి నచ్చచెప్పబోయింది.*

"మీరెవరు ఎన్ని చెప్పినా ఆ సినిమాలు, టీవీలూ గోల నాకువద్దు! ఏదో పై మెరుగులు చూసి ఆ ఫీల్డు మీద మోజు పడ్డాను! నా ఫ్రెండ్స్ వద్దని వారిస్తున్నా నేను వినలేదు! మీ మాటలు వినీ చేరిపోయాను. ఇదిగో ఇలా అవమానాలుపడ్తూ బయటికి తిరిగే స్వేచ్ఛను కూడా కోల్పోయాను" అగీ, కళ్ళు తుచుచుకుంది"

అంతా విన్నా కూడా నాన్నమ్మ సహితం ఈజీగానే తీసిపారేస్తూ.

"ఓసి పిచ్చిదానా, ఇంతేనా? ఈ మాత్రానికేనా భయపడే మరీ జడుపు జ్వరం తెచ్చుకున్నావ్! నీవు స్టార్గా అందరికీ గుర్తింపు పొందినందుకు ఆనందించాలి" అంటూంటే. ప్రియ కోపంగా, నాన్నమ్మతో.

"నీకూ బాగానే వచ్చు, బోడి సలహాలు ఇవ్వటం! అయినా నేను వెళ్ళను. వాడి డబ్బు వాడి మొఖాన కొట్టేస్తాను" అంటూంటే. అందరూ బిక్కమొఖం వేసారు.

"తల్లీ, ఆర్థాంతరంగా ఈ ఇంటిని వదిలేస్తావా? ప్రస్తుతం నీ డబ్బుతోనే కదమ్మా మనందరి బ్రతుకులూ ఈడుస్తున్నాం" రాజేశ్వరి కన్నీళ్ళతో అంటూంటే. ప్రియ కోసం ఒక వ్యక్తి వచ్చాడు.

"ఇది మీకిచ్చిరమ్మని సార్ పంపించారు. దీంతో మీ పూర్తి మోడలింగ్కి రావలసిన డబ్బు ఇచ్చేసినట్లే అని చెప్పమన్నారు. ఈ మూడున్నర లక్షల చెక్ తీసుకున్నాక, ఇదిగో ఇక్కడ సైన్ చెయ్యమన్నారు. రేపటినుంచే టీవీల్లో, సినిమాల్లో అన్నింటా యాడ్స్ టెలికాస్ట్ అవుతున్నాయని చెప్పమన్నారు" అంటూ అతను సైన్ చేయించుకుని చెక్ ఇచ్చి వెళ్ళిపోయాడు.

''నేనే ఫోన్ చేసి అర్జంటని చెప్పి ఈ చెక్ తెప్పించుకున్నాను,'' అంటూ ప్రియ అవి తీసుకెళ్ళి బీరువాలో వుంచి, లాక్ వేస్తూంటే అందరూ నిరాశగా నేలచూపులు చూస్తూ నిలబడ్డారు.

* * *

రాత్రి ఆదిత్య రావటం లేటయ్యింది. అతను వచ్చేవరకూ పద్మ గుమ్మంలోనే కాపలా కూర్చుంది. ఆదిత్య అసలే చిరాగ్గా వచ్చాడు! అది పద్మ గమనించలేదు.

''ఏయ్ బావా? నీకోసం ఎంతో సపటినుంచి నేను కాసుకుని కూర్చుంటే, నన్ను ఒక్కమాటైనా పలకరించకుండా, తోసుకుంటూ మరీ లోపలికి వెళ్ళిపోతావా?'' అంది బుంగమూతి పెడ్తూ.

''ఏం పలకరించాలి?'' అడిగాడు చిరాగ్గా.

''బావున్నావా పద్మా? అన్నం తిన్నావా అమ్మడూ'' ఇలా ఏదో ఒకటి పలకరించవచ్చుకదా!'' అంటూంటే, ఆదిత్యకి పకాలుమని నవ్వు వచ్చింది.

''మాగున్నావా అనా!'' అంటూ మళ్ళీ పకాలున నవ్వి.

''నీకేం దున్నపోతులా వున్నావ్! ఇక భోజనం సంగతి అంటావా? భీముడికి వరసకి చెల్లెలివే నువ్వు. కుంభాలు, కుంభాలు లాగించేస్తుంటావ్?''

''అయితే నేను అందంగా లేనా?''

''ఎందుకు లేవూ? హిడింబిలా వున్నావు! గుమ్మం పట్టనంతలావు. దానికి తగ్గట్టుగా ఆ లంగా, ఓణీ, కాటిక గిత్తలా కళ్ళనిండా ఆ కాటుక, రూపాయి బిళ్ళంత ఆ బొట్టూ, పైగా నీ మొఖాన్ని చూసి ఎవరో దిష్టికొట్టేసి పారేస్తారనుకుంటూ, బుగ్గన, రాగి నయాపైసంత దిష్టిచుక్క... ఏమని వర్ణించను నీ అందం, నీ ఐరావత రూపం...'' అంటూ విరగబడి నవ్వాడు.

అది విని, వనజా, చలపతీ, రాజ్యం కూడా లేచి వచ్చారు బయటికి.

''అదీ... అధ్గదీ... బావా మరదళ్ళ సరదాలూ, సంతోషాలూ, అంటే ఇలా వుండాలి!'' అంటూ రాజ్యం ఆనందపడిపోయింది.

''చూసావా, అన్నయ్య - వాళ్ళ ఈడూజోడూ? ఎంచక్కా లేరూ? ముహూర్తం ఇలా పెట్టించేసామో లేదో అలా సరసాలు మొదలుపెట్టేసాడు నా మేనల్లుడు!'' రాజ్యం అంటూంటే. ఆ మాటలకి షాక్ తిన్న వాడిలా చూస్తూ నవ్వు ఆపేసాడు ఆదిత్య.

“అలా చూస్తావేం? అత్తయ్య అన్నది నిజమే! ఈరోజు ఉదయం పంతులుగారు వచ్చి ముహూర్తాలు నిర్ణయించి వెళ్ళారు. మరో పదిరోజుల్లోనే మీ యిద్దరికీ పెళ్ళి! ఈ రోజు బుధవారం! ఎల్లుండి శుక్రవారం కాకుండా పై శుక్రవారమే శంకరమఠంలో మీ పెళ్ళి జరుగుతుంది!” చలపతి అన్నాడు.

“ఎవరినడిగి ఐ ముహూర్తాలు నిర్ణయించారు?” కోపంగా అడిగాడు ఆదిత్య,

పెద్దలు ఏది చేసినా పిల్లల మంచికోసమే! చలపతి అన్నాడు.

“ఏం మంచి? నిజంగా, మీరు నా మంచి కోరే ఈ పెళ్ళి చేస్తున్నారా? మీ చెల్లెలంటే మీఅ వల్లమాలిన ప్రేమా అభిమానం! అందుకోసం, ఆమెకు మేలు చెయ్యాలనుకునీ నాకు కీడు చేస్తున్నారు! అదెక్కడి న్యాయం?” ఆదిత్య అరిచాడు.

“కీడా! నీకా! పెళ్ళి చెయ్యాలనుకోటం కూడా కీడేనా నాయనా?” వ్యంగ్యంగా అడిగాడు చలపతి.

“పెళ్ళి చెయ్యటం నేరం. కీడు. కాదు! పిల్లల మనసులు తెలుసుకునీ మరీ పెళ్ళి చేయాలి. అలా మీరు చెయ్యకపోవటం, మాటవరసకి కూడా నా అభిప్రాయం అడగకపోవటం, నేరమే అవుతుంది” కర్కశంగా చెప్పాడు ఆదిత్య.

“నీ విషయంలో నిన్ను అడిగే మేము ప్రతీ పనీ చేసామా? ఇదీ అంతే! అదీకాకుండా, మీ యిద్దరి పెళ్ళి ప్రొపొజల్, ఇప్పటిదేంకాదే! నాకు ఒక్కగానొక్క చెల్లెలు దానికి ఒక్కగానొక్క కూతురు!...” అంటూంటే, ఆదిత్య మధ్యలోనే అందుకున్నాడు.

“మీకు నేను ఒక్కగానొక్క కొడుకునేం కాదుకదా! రాము కూడా వున్నాడు” కోపంగా చెప్పాడు.

“రామూకన్నా అది పెద్దది! ఈడు సరిపోదు నీకయితేనే సరిపోతుంది. అందుకే నీకే జోడీగా మేము ఏనాడో నిర్ణయించేసాం! ఇప్పుడు కాదంటే ఎలా?”

“మీకు చెల్లెలి సెంటిమెంట్ ఎక్కువయి, కళ్ళు కూడా సరిగ్గా అననట్లున్నాయ్! లేకుంటే ఏమిటీ? దానికీ నాకు ఈడూజోడా? అది రుబ్బురోలు సైజులో వుంది. చదువా పదోక్లాసు కూడా అయ్యిందా? ఆ సంగతీ నాకుతెలీదు. నేను ఇంజనీర్‌ని! పొడుగుకి తగిన లావు వున్నాను. మా యిద్దరికీ దేనిలోనూ పొంతన కుదరదు! నాకీ పెళ్ళి వద్దు!” చిరాగ్గా ముఖం పెట్టి అంటుంటే వనజ ఆశ్చర్యంగా అడిగింది ఆదిత్యని.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 30 సెప్టెంబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**38**

***"మీ నాన్నని, ఇంతవరకూ ఎప్పుడయినా ఇలా ఎదిరించి ఎరుగుదువా? చదువూ, ఉద్యోగం, వున్నంతమాత్రాన తండ్రిని ఎదిరించేయగల ఎత్తుకి ఎదిగిపోయాననీ అనుకుంటున్నావా, ఏం?"***

***"ఎవరేమనుకున్నా సరే, నాకీ దెయ్యంతో పెళ్ళి వద్దు" ఆదిత్య తన గదిలోపలికి వెళ్ళిపోయాడు.***

"మావయ్యా చూడు! బావ నన్ను దెయ్యం, హిడింబీ, భీముం చెల్లెలు అంటున్నాడు..." అంటూ పద్మ ఏడుపు అందుకుంది.

"నువ్వేడవకమ్మా... వాడి మెడలు వంచయినా నీతో పెళ్ళి జరిపిస్తాను... నువ్వు నా బంగారు తల్లివి! వాడే దెయ్యం, భూతం. అందుకే అలా మాట్లాడుతున్నాడు." అంటూ చలపతి, ఆదిత్యని తిట్టాడు.

"మావయ్యా.. బావనేం అనకు, తిట్టకు, నాకు బాధనిపిస్తుంది. పోనీలే. బావకు ఇష్టం లేకుంటే నాతో పెళ్ళి మానేయ్యనీ! నేనేం ఏడవను అంతేకానీ బావని ఎవరు తిట్టినా, నాకు ఇష్టం వుండదు. ఏడుపొస్తుంది!" అంది పద్మ.

"దాన్ని చూసయినా బుద్ధి తెచ్చుకోరా! దానికున్న పరిజ్ఞానం. బుద్ధిలో వీసమెత్తు నీకున్నా ఇలా మాట్లాడవు! ఏది ఏమయినా ఎవరేం అనుకున్నా, నా నిర్ణయం మారదు.

రేపటి నుంచే ఇంట్లో పెళ్ళి పనులు ప్రారంభమవుతున్నాయి. మనం బట్టలకి వెళ్ళాలి. నువ్వు అదీ కలిసి మీ యిద్దరికీ యిష్టమైన పెళ్ళి పట్టుబట్టలు కొనుక్కోండి. హాలుకీ, కేటరర్స్‌కీ అడ్వాన్సులు ఇచ్చేస్తాను!" అంటూ హెచ్చరించి కదిలాడు చలపతి! ఆదిత్యకి దుఃఖం వచ్చినంత పనయింది! తండ్రి గుణం అతనికి బాగా తెలుసు.

* * *

ప్రియకి ఎంతకీ నిద్ర పట్టడం లేదు! అటూ ఇటూ ఒత్తిగిల్లింది! ఇప్పుడు ఆదిత్య ఏం చేస్తూ ఉంటాడు? ఏం చేస్తాడు? హాయిగా తిని పడుకుంటాడు! మగమహారాజు కదా! ఏ బాధలూ ఉండవు! అయినా ఓసారి కదిపి చూస్తాను. నా పరిస్థితి ఇక్కడేం బాగుంటడం లేదని చెప్పి అతనేం అంటాడో చూద్దాం.

అయినా, ఇంత రాత్రివేళా? ఛ... ఏం బావుంటుంది? వద్దు... రేపు చేస్తాను... అయినా ఉదయం లేవంగానే ఫోనా? నా సుత్తా అతనికి? సరేలే, రాత్రి చేస్తాను! అబ్బా... రాత్రి పది గంటల వరకు అతను కంపెనీ నుంచి రావటం లేదట! అంటే మళ్ళీ రేపు కూడా పది తర్వాతే. తనకి ఫోన్ చెయ్యాలి.

దానికన్నా ఇప్పుడే చేసే పోలా? అంటూ తనలో తానే తర్కించుకుంటూ ఫోన్ చేసింది ప్రియ. రింగవగానే ఆదిత్య ఎత్తాడు.

''హలో అదీ...'' అంది.

''హాయ్ ప్రియా! హౌ ఆర్ యూ?'' అన్నాడు ఆదిత్య.

''నేను నీతో చాలా మాట్లాడాలి!'' అంది.

''నేనూ అంతే!'' అతను అన్నాడు.

''మరెలా? ఎక్కడ కలుద్దాం?'' అడిగింది.

అతను ఆలోచించి ఒక ప్లేస్ చెప్పాడు. ఆమె 'సరే' అంది.

''తప్పనసరిగా కలవాలి! మిస్సవకు!'' చెప్పాడు.

''నాకు అంతే! వెరీ అర్జెంటు మెసేజ్ నీ చెవిలో ఊదాలి... బై... రేపు కలుద్దాం!'' అంది ఫోన్ పెట్టేస్తూ.

* * *

మర్నాడు ప్రియ బయలుదేరబోతోంటే. అందరూ భయం భయంగా ఆమెనే చూస్తున్నారు.

''ఏమ్మా, జ్వరంలో కూడా వెళ్ళి డబ్బులు వాళ్ళకిచేసి రావాలా? అంతేనా? నీ నిర్ణయం మారదా? మా అందర్నీ నట్టేట ముంచేస్తావా? తండ్రి బాధగా అడిగాడు.

''తప్పదు నాన్నా... లేదంటే, నా బ్రతుకు అర్ధాంతరంగా ముగిసిపోతుంది...'' అంటూ కారు ఎక్కింది.

''మన చేతిలో కానీ, బ్యాంకులోకానీ, చిల్లిగవ్వ లేదమ్మా! ఇంకా సంపాదిస్తావు కదా అన్న ధీమాతో ఉన్న డబ్బు వచ్చింది వచ్చినట్లే ఖర్చు చేసేసాం!

ఇప్పుడు. ఆ మిగిలిందీ, పట్టుదలకి పోయి పట్టుదలకెళ్ళి యిచ్చేస్తున్నావు! అన్నాడు బాధగా తండ్రి. అయినా ప్రియ మరేం మాట్లాడకుండా కారు పోనిచ్చింది.

* * *

ఆదిత్య ప్రియకి జరిగిందంతా చెప్పాడు.

తనే, పెళ్ళి టాపిక్ ఎత్తుతూ ప్రతీసారి ప్రియతో తిట్లు తింటున్నాడు. అందుకే తను ఈసారి ఏమీ అనకుండా, ఇద్దరి పరిస్థితీ ఒకేలా ఉంది కాబట్టీ, ఏం చేస్తే బావుంటుంది అని ప్రియనే అడిగాడు తెలివిగా! ఎందుకంటే. బుద్ధి వచ్చిన ఆమె ఎలాగూ పెళ్ళిచేసుకుందాం' అంటుందనీ అతనికి తెలుసు!

అందుకే ఆ మాటేదో, ఆమెచేతే చెప్పిద్దామని అతని ఆలోచన!

ఆమె అంతకన్నా తెలివైనది. అంత తేలిగ్గా దొరుకుతుందా అతనికి! అందుకే అంది!

"నాకే ఆలోచనా తట్టడం లేదు, అదీ... నువ్వే చెప్పు! ఇంక మనం ఆలస్యం చేయటానికి వీలులేదు! ఎందుకంటే మనమిద్దరం విడిపోయే ప్రమాదాలు వచ్చిపడ్డాయి. నువ్వునీ మరదలిని తప్పించుకోలేవు. నేను ఈ ఊబి నుంచి బయటికి రాలేను. ఇదీ మన పరిస్థితి. ఇద్దరం కలిసి తిరిగాం, చదువుకున్నాం, ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకుందామనుకున్నాం.

ఇప్పటికీ మనం తొందరపడకుంటే మరెప్పటికీ కలవలేము!" ప్రియ అంది బాధగా.

"అయితే విను, నీ పరిస్థితి నాకు తెలీకపోయినా నేను ఓ నిర్ణయం తీసుకుని అన్నీ సిద్ధం చేసి ఉంచాను. నీకు నచ్చచెప్పి పెళ్ళి చేసుకోవాలనుకున్నాను. నువ్వు కాదంటే బలవంతంగా అయినా చేసేసుకుందామనుకున్నాను. రేపు. శుక్రవారం మనం నా ఫ్రెండ్స్ సహాయంతో రిజిష్టర్ మేరేజ్ చేసేసుకుందాం. ఆ తర్వాత పెద్దలకు షాక్ యిద్దాం. వాళ్ళు అవునన్నా కాదన్నా మన పెళ్ళి జరిగిపోతుంది. నా ఫ్రెండ్స్‌ని ముందే ప్రిపేర్ చేసే వచ్చాను. రాత్రి నీ ఫోన్ రాగానే ఇలాంటిదేదో ఉంటుందనే సందేహించాను" అంటూ వివరంగా చెప్పాడు.

ఈసారి ఆదిత్య మాటలని ప్రియ కాదనలేదు. వెంటనే సరే అంది. తను ఇన్నాళ్ళూ అతని మాటలు పెడచెవిన పెట్టే ఇన్ని కష్టాలు తెచ్చుకుందని అనుకుంది. అందుకే ఇంక ఆ క్రేజ్ నుంచి బయట పడాలని నిర్ణయించుకుంది.

అతను అన్నట్లుగా, పెళ్ళి చేసేసుకుని పెద్దల ఎదుట పడితే యింక ఆ పెద్దలేం చెయ్యగలరు? అని కూడా ఆలోచించుకుని పెళ్ళికి వెంటనే సరే అంది. ముఖ్యంగా, పాండే టీమ్‌తో బాధ తప్పిపోతుందని ఆశపడింది.

అయితే, రేపు నీవు సరిగ్గా పది గంటలకల్లా రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చేయ్!

నేను ముంధుగానే వచ్చి ఉంటాను. అవునూ! ఇంత తొందరగా నీ మనసు మారుతుందనుకోలేదు!'' ఆదిత్య ఆశ్చర్యంగా అన్నాడు.

**- ఇంకావుంది**

ఆంధ్రభూమి, 1 అక్టోబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రంగులవల

### 39

***"కీర్తి లైఫే నాకు బుద్ధి రావటానికి కారణం! కనీసం, ఆ అమ్మాయి లైఫ్‌ని చూసయినా గుణపాఠం నేర్చుకోకుంటే - ఈ పైపై మెరుగులూ, అందాలూ వదలకపోతే నాకే కాదు, చివరికి ఎవరి బ్రతుకయినా ఈ 'రంగుల లోకం'లో ఇంతేనని గ్రహించాను. అందుకే - ప్రపోజలే, నీ ప్రపోజల్ అయ్యేసరికి వెంటనే రేపు పెళ్ళికి రెడీ అనేసాను..." అంది ప్రియ.***

పద్మతో పెళ్ళి అయిపోతుందనీ ఆదిత్యా, "రంగులవల" నుంచి ఇంత తొందరగా బయటపడుతున్నందుకు ప్రియ, ఇద్దరు ఆనందిస్తూ బయలుదేరారు.

ప్రియ ఇంటికి ఎంతో ఆనందంగా వచ్చింది. దారి పొడవునా ఆమె అనేకరకాల ఊహలతో సంబరపడిపోయింది. "ప్రేమకి ఇంతే మజా వుంటుంది! అదే పెళ్ళయితే, చాలా వుంటాయి యిలాంటివి! అవన్నీ కావాలంటే మనం వెంటనే పెళ్ళిచేసుకోవాలి మరి! ఏమంటావు?" అంటూ ఆరోజు ఆదిత్య అడిగిన మాటలు గుర్తుకొచ్చి సిగ్గుతో బుగ్గలు పరుపెక్కాయి.

పైకి అలా వుంటాడేకానీ వట్టి చిలిపివాడు బాబూ, అది రేపు పెళ్ళయ్యాకా ఏం చేస్తాడో చూడాలి! అసలు అతని అల్లరికి తను తట్టుకోగలదా?

ఆ మూడుముళ్ళు పడిపోతే ఇంక నన్నెవరు ఏమి చేయలేరు! నాకు అండగా నా అది నిలుస్తాడు! ఆ పాండేవాళ్ళు ఖంగు తింటారు ఈ వార్త వినీ! అమ్మా వాళ్ళూ ఇంక నామీద ఎక్కువగా ఆశలు పెంచుకోరు. నా జీవితం సెటిలైపోతుంది.

ఇలా ఆలోచిస్తూ ఇంటికి చేరింది ప్రియ. ఆమె ఆనందం ఇంట్లో అడుగుపెట్టగానే ఒక్క క్షణంలో మాయమైంది.

హాల్లో కూర్చుని మీనాక్షి భోరు భోరున ఏడుస్తోంది. అది చూసిన ప్రియకి గుండె ఆగిపోయినంత పనయింది.

"ఏమయింది నానమ్మా? ఎందుకేడుస్తున్నావు?" అంటూ అడిగింది కంగారుగా.

"మీ నాన్న - నీనాన్న" అంటూ ఏడ్చింది మళ్ళీ.

“చెప్పు నానమ్మా... మా నాన్న కేమయింది?” అంటూ.

“అమ్మా, నాన్నా, రమణ స్వాతీ” అంటూ గట్టిగా అరిచింది. ఎవరినుంచీ సమాధానం రాలేదు. మళ్ళీ పిలిచింది ఈసారి మరింత గట్టిగా, అయినా సమాధానం రాలేదు.

“వాళ్ళెవరు ఇంట్లో లేరే తల్లీ...” అంది నానమ్మ. ప్రియని పట్టుకుని ఏడుస్తూ.

“ఎక్కడికెళ్ళారు? ఎందుకు ఏడుస్తున్నావు?” అంటూ ఆదుర్దాగా అడిగింది ప్రియ.

“మీ నాన్నకు గుండెపోటు వచ్చిందే తల్లీ... చాలా సీరియస్‌గా వుందిట! హాస్పటల్లో చేర్పించారు! సమయానికి నా కారు కూడా లేదాయె! టాక్సీ తెప్పించుకుని అర్జంటుకా తీసుకెళ్ళారు. గుండె పట్టుకుని నొప్పి నొప్పి అంటూ స్పృహతప్పి పోయాడే మీనాన్న...” అంటూ మళ్ళీ భోరుమంది మీనాక్షి.

“ఎంత సేపయిందీ వెళ్ళి”

“నీవు వెళ్ళిన ఓ గంటకే ఇలా జరిగింది! అప్పుడే వెళ్ళారు నలుగురూ టాక్సీలో” ఆంటూ ప్రియకి ఓ స్లిప్ యిచ్చి. “ఇదిగో ఇందులో హాస్పటల్ పేరు, ఫోన్ నెంబరు, రాసారు వెళ్ళేటప్పుడు” అంది మీనాక్షి.

నానమ్మా నీవేం కంగారుపడకు! నేను ఫోన్‌చేసి అన్ని వివరాలూ కనుక్కుంటాను..” అంటూ ప్రియ ఆ ఫోన్ నెంబర్‌కి డయల్ చేసింది. వాళ్ళు ఎత్తగానే పేరు, వివరాలూ చెప్పి తమ వాళ్ళెవరికైనా ఇవ్వమంది.

లైనులోకి స్వాతి వచ్చింది. ప్రియ గొంతు వినంగానే అక్కడ స్వాతి భోరున ఏడ్చేసింది.

“అక్కా, నాన్నకి చాలా సీరియస్‌గా వుంది! నీ కోసమే ఇక్కడ అందరం ఎదురు చూస్తున్నాము! వెంటనే రా అక్కా! మాకు చాలా భయంగా వుంది!” అంది మళ్ళీ ఏడుస్తూ.

ప్రియ “సరే, నే వెంటనే నానమ్మని కూడా తీసకుని వచ్చేస్తున్నా. మీరేం కంగారుపడకండి. అమ్మ జాగ్రత్త!” అంది తనకీ ఏడుపు వచ్చింది.

ప్రియ వెంటనే బీరువాలోంచి కొంత డబ్బు తీసుకుని బ్యాగులో వేసుకుని. మీనాక్షితో సహా బయలుదేరింది. దారి పొడవునా మీనాక్షి ప్రియని కాల్చుకుతింది తన ప్రశ్నలతో.

“నాన్న కెలాకుందంటావ్? ఏం కాదుకదా? నాకున్నది వాడొక్కడేనే ప్రియా? కొంపతీసి నా కళ్ళముందే నాకన్నా ముందే నా కొడుకు...” అంటూ భోరున ఏడ్చింది.

''నానమ్మా నీవిలా హడలుగొడితే నేను కారు నడపలేను. అయినా, నాన్నకి ఏం కాదు! ఆ దేవుడున్నాడు!'' అంటూ మీనాక్షికి ధైర్యం చెప్పలేక సమతమమైంది ప్రియ.

మరికాసేపటికి హాస్పటల్ రానే వచ్చింది. ఇద్దరూ లోపలికి వెళ్ళారు. అక్కడ బెంచీలమీద తల్లీ, చెల్లీ, తమ్ముడూ, కూర్చుని వున్నారు. ప్రియని చూడగానే ముగ్గురూ ఏడ్చారు.

ఈ లోగా డాక్టర్ బైటికొచ్చాడు.

''పేషెంట్ కండిషన్ చాలా క్రిటికల్‌గా వుంది! మీరంతా దూరంగా వెళ్ళండి'' అంటూ హెచ్చరించి, ప్రియతో,

''పేషెంట్ మీకేమనవుతారు?'' అడిగాడు.

''మా నాన్న...''

''అలాగా! ఆయనకి రేపు ఉదయం ఆపరేషన్ చేయాలి. హార్టెటాక్ చాలా సివియర్‌గా వచ్చింది. ఆపరేషన్ చేస్తే ఫలితం వుండవచ్చు. రెండు లక్షల వరకూ ఖర్చవుతుంది. మరి మీ ఇష్టం! బేర్ చెయ్యగలరాః'' అంటూ అడిగాడు డాక్టర్.

''ఫర్వాలేదు డాక్టర్! ఎంత ఖర్చయినా ఫర్వాలేదు! భరిస్తాను కానీ, మా నాన్న మాకు కావాలి. అంతే'' అంది ప్రియ.

''సరే, ముందు సగం పే చేయండి.. తర్వాతది డిస్చార్జ్ చేసే టైంలో బిల్లుతోపాటు పే చేద్దురుగాని.... ఆ, మీరు వాళ్ళని కాస్త కంట్రోల్ చేయండి మేడమ్! ఇందాకట్నించీ గోల చేస్తున్నారు'' అంటూ డాక్టర్ లోపలికి పోయాడు.

ప్రియ, అందర్నీ తీసుకువచ్చి కారిడార్‌లో కూర్చోపెట్టి, ధైర్యం చెప్పి బయలుదేరింది. వెళ్తూ, వెళ్తూ స్వాతికేసి ఓసారి చూసింది.

'ఇదేమిటీ? ఈరోజు, స్వాతి ఏదో కొత్తగా కనిపిస్తోంది. కంగారులో గుర్తుపట్టలేకుండా వున్నాను...' అనుకుంది.

బయటికి వస్తున్న ప్రియ గోడపక్క నించీ కరుణ్ తొంగి చూడడం గమనించింది. అతన్ని చూసి ఆమె ఆశ్చర్యపోయింది.

''నువ్వా కరుణ్! నువ్విక్కడ'' అంది ఆశ్చర్యంగా.

'అయితే జరిగిన గొడవ ఈవిడకెవరూ చెప్పి వుండలేదా ఏం?' మనసులో అనుకుంటూ.

"మీతోపాటు నేను రానా?" అన్నాడు.

"ఎక్కడికీ?"

"మీరెక్కడికి వెడితే అక్కడికి!"

"ఎందుకు?"

"మీతో మాట్లాడాలి!"

"ఇప్పుడా?"

"అవును.. అర్జంటు!"

"అయితే పద..." అంది ప్రియ.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 2 అక్టోబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**40**

***ప్రియ కారు స్టార్టు చేసింది! స్పీడందుకుంది రోడెక్కగానే! "ఊ ఇప్పుడు చెప్పు?" అంది, కుతూహలంగా.***

***"నేనూ, స్వాతీ ఈ ఉదయం రిజిస్టార్ ఆఫీసులో పెళ్ళి చేసుకున్నాం" అన్నాడు.***

***కారు సడన్ బ్రేకుతో ఆగిపోయింది.***

"అవును... స్వాతి, మీ చెల్లెలనీ నాకు ఇందాకటి వరకూ తెలీదు. మీ యింటికి మేమిద్దరం కలిసి వచ్చినప్పుడే తెలిసింది! నా చెల్లెలు వాణి, స్వాతీ ఫ్రెండ్స్! రోజూ, స్వాతి వాణికోసం మా యింటికి వస్తుంటుంది.

నేను కీర్తిని ప్రేమించినట్లే. స్వాతి నన్ను ప్రేమించింది. కీర్తి దూరమై నేను కృంగిపోతుంటే.. "నీవు కోరుకున్న మనిషి దూరమైందనుకుంటూ బాధపడే కంటే, నిన్ను

కోరుకుంటూ, నీవు దక్కవేమో అనుకుంటూ బాధపడుతున్న స్వాతిని దక్కించుకో అన్నయ్యా'' అంది మా అక్క స్వాతి కూడా ''నీవు లేకుండా నేను బ్రతకలేను'' అంది.

నా ఫ్రెండ్సందరి సహకారంతో ఈరోజు ఉదయం పెళ్ళిచేసుకున్నాం'' అంటూంటే ప్రియ కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి! నోట్లో పచ్చి వెలక్కాయ ఇరుక్కున్నట్లయింది.

''మేము పసుపు బట్టలతో, దండలతో రావడం చూసి మీ నాన్నగారు రెచ్చిపోయి అరిచారు. మరుక్షణం గుండె పట్టుకుని నేలవాలిపోయారు. భయం వేసి అందరం ఇక్కడికి తీసుకువచ్చాము...'' అంటూంటే

''అంటే, మీరిచ్చిన షాక్‌వల్లే నాన్నకి గుండెపోటు వచ్చిందన్నమాట!'' అంది ప్రియ కోపంగా.

''అలా జరుగుతుందనుకోలేదు ప్రియగారూ...''

''హాస్పటల్‌లో చేర్పించినవాడివి బయటే నుంచుని నక్కి నక్కి చూస్తున్నావెందుకు?'' చిరాగ్గా అడిగింది.

''మీ అమ్మగారు ఆవేశంగా తిట్టిపోసారు! చాలా మాటలు అంటున్నారు! అందుకే దూరంగా నిలబడి మీకోసం చూస్తున్నాను'' చెప్పాడు.

''సరే, మీ నెక్స్ట్ ప్రోగ్రామ్?''

''సంపాదించుకుంటున్నాను. ఇల్లూ రెడీగా చూసి పెట్టుకున్నాను. ఇక్కడ పరిస్థితి నయం అవగానే స్వాతిని తీసుకెళ్తాను!''

'' నీ ప్లాన్ బాగానే వుంది!'' అంది కారాపుతూ.

ఆమె బ్యాంకులోకి నడిచింది. అతను వచ్చాడు. మరి కాస్సేపట్లో క్యాష్ తీసుకుని వెనక్కి తిరిగింది. ఇద్దరూ కారెక్కారు. ఈసారి మార్గమధ్యంలో మరేం మాటలు లేవు.

హాస్పటల్ రాగానే కారు ఆపి లోపలికి నడవబోయింది. కరుణ్ అక్కడే ఆగిపోయాడు.

''ఏం బయపడకు, రా... ఇంత పిరికివాడివి, రేపు నా చెల్లెలినేం సుఖపెడ్తావు? డోన్ట్ వర్రీ మీకు నేనున్నాను'' అంది ప్రియ.

ఆమె ధైర్యంతో అతను లోపలికి వచ్చాడు. తల్లీ, నానమ్మా నోరు ఎత్తబోతే. అతన్ని చూసీ, ప్రియ కళ్ళెర్రచేసింది. ''అతన్నేం అనద్దు'' అన్నట్లుగా.

కరుణ్. ప్రియా, డాక్టర్ రూమ్‌లోకి వెళ్ళి డబ్బు చెల్లించారు.

‘‘డాక్టర్ నాన్నకేం కాదుకాదా?’’ అడిగంది ప్రియ.

‘‘ఏం కాదు! కంగారు పడకండి!’’ అన్నాడు.

రాత్రంతా అందరూ అక్కడే జాగరణ చేసారు. ‘‘ఎవరో ఒకరే పేషెంట్ దగ్గర వుంటేచాలు!’’ అంటూ డాక్టర్లు, నర్సులూ చెప్పినా వాళ్ళు ఎవరూ అక్కడి నుంచి కదలలేదు.

మర్నాడు. సరిగ్గా పదిగంటల వేళకు ఆపరేషన్ థియేటర్‌కి ప్రియ తండ్రిని తరలించారు.

అందరి మనసులూ దుఃఖంతో నిండివున్నాయి. స్వాతీ, కరుణ్‌లు కూడా వణికిపోతున్నారు! తమవల్లే ఆయనకా దుస్థితి వచ్చిపడిందనీ!

ప్రియ పక్కకు వెళ్ళి కూర్చుని ఏడుస్తోంది.

ఈ రోజు తమ పెళ్ళి జరిగిపోయి ఉండేది! తృటిలో తప్పిపోయింది. అనుకోని ఆపద వచ్చిపడింది. తనకన్నా వెనకపుట్టిన స్వాతి అడుగు ముందుకేసింది ధైర్యంగా!

ఆదిత్య ఎదురు చూస్తున్నాడేమో? తిట్టుకుంటున్నాడేమో! అనుకుంది బాధగా! ఎక్కడికని ఫోన్ చెయ్యడం?

పోనీ కరుణ్‌చేత కబురు పంపిస్తే? అమ్మో, వాళ్ళ పెళ్ళితోనే నాన్న పరిస్థితి ఇలా మారింది. ఇంక నేను ఇలాంటి పనిచేస్తే నాన్న బ్రతుకుతాడా! నో.. వద్దు... అసలే నాన్న మాటలు నాకు పదే పదే గుర్తుకు వస్తూ బాధిస్తున్నాయి.

ఇలా ఆలోచిస్తూ ఏడుస్తూ... ఎప్పటికో కానీ తనను తాను తమాయించుకోలేక పోయింది ప్రియ. ఈవేళ్టి ప్రోగ్రాం పాడుచేసినందుకు, తాను ఇకపై ఆదిత్యకి కనిపించకూడదనుకుంది. అంతేకాదు, తనను తాను కంట్రోలు చేసుకుంటూ, వాళ్ళని అదుపులో వుంచుతూ షూటింగ్ వర్క్ పూర్తిచేయాలని కూడా నిశ్చయించుకుంది. అంతలో డాక్టర్ వచ్చి.

‘‘ఆపరేషన్ సక్సెస్.. ఆయనకి స్పృహ వచ్చాక మీరు ఒక్కొక్కరుగా వెళ్ళి చూడొచ్చు! ఎక్కువగా అక్కడ మాట్లాడకూడదు. ఆయనకి టెన్షన్ పనికిరాదు. బీ కేర్‌ఫుల్!’’ అంటూ హెచ్చరించి వెళ్ళాడు.

వెంకట్రావుకు స్పృహ రావడానికి చాలా టైం పట్టింది. స్పృహ రాగానే నర్సు వచ్చి చెప్పింది. నానమ్మ, రాజేశ్వరి కలిసి వెళ్ళి చూసివచ్చారు. తర్వాత రమణ వెళ్ళాడు. ఆ తర్వాత ప్రియ వెళ్ళింది.

''నాన్నా... నాకు రేపటినుంచే షూటింగ్ మరి! వెళ్ళమంటారా? నీకు కులాసాగానే వుందా?'' అంది ప్రియ.

ఆయన ఏమీ మాట్లాడలేకపోయినా, గంపెడంత సంతోషాన్ని ముఖంలో మాత్రం వ్యక్తం చేసాడు. అందుకే కళ్ళలో నీళ్ళు వచ్చాయి.

''అయితే నేను షూటింగ్‌కి వెళ్తేకనక, నీకు ఏ దిగులూ. వుండదుకదా?'' అంది. తండ్రి కళ్ళుతుడుస్తూ.

తల అడ్డంగా తిప్పాడు ఆనందంగా వెంకట్రావు!

ప్రియకి షూటింగ్ స్టార్టయింది. ఆమె యధావిధిగా వెళ్ళటం ప్రారంభించింది. వర్కు వుంటే చూసుకుంటోంది. లేదంటే మౌనంగా కూర్చుంటోంది.

''పాపం, తండ్రి గురించీ ఆలోచిస్తూ ఆమె బెంగపడుతోంది కాబోలు! ఇంకా నయం, అలాంటి పరిస్థితిలోను వస్తోంది.

రోజులు గడుస్తున్నాయి. వెంకట్రావు డిశ్చార్జ్ అయి వచ్చాడు. స్వాతిని కరుణ్ తీసుకువెళ్ళాడు.

ఆదిత్య ప్రియతో మాట్లాడాలని ఎంతో ప్రయత్నించాడు. కానీ ఆమె షూటింగ్‌లో వుంటోందని తెలిసి బాధపడ్డాడు. తండ్రి నిర్ణయించిన ముహూర్తం రోజు రానే వచ్చింది. ఆదిత్య తనకీ పెళ్ళి వద్దంటూ వారించాడు.

చలపతి రెచ్చిపోయాడు.

**- ఇంకావుంది**

**ఆంధ్రభూమి, 3 అక్టోబరు 2002, పేజి 10, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## రంగులవల

**41**

*"నువ్వీ పెళ్ళి చేసుకుంటే కనక - ఇదిగో నేనీ ఎండ్రిన్ తాగి ఇక్కడికిక్కడే చచ్చిపోతాను! ఆ తర్వాత నీ యిష్టం! నేను బతికి వుండగా ఈ పెళ్ళి తప్పిపోనివ్వను, అది తప్పించాలంటే, నన్ను చావనీ, ఆనక, నువ్వు వేరేదానిని చేసుకుందువుగాని..." అంటూ బెదిరించాడు, చేతిలో ఎండ్రిన్ సీసా పట్టుకుని.*

*ఆదిత్యకి తండ్రి పట్టుదల సంగతి తెలుసు కనక, ఏమీ చేయలేకపోయాడు.*

*తన పరిస్థితిని తల్చుకుంటూ చాటుమాటుగా ఏడుస్తూనే వున్నాడు.*

*ముహూర్తం సమయం వచ్చింది. ఇద్దరినీ పెళ్ళిపీటల మీద కూర్చోపెట్టారు!*

ఆదిత్య లేచి తాళి కట్టబోయాడు.

అంతలో పద్మ ఫిట్సు వచ్చి పడిపోయింది.

తాళం చెవులు చేతుల్లో వుంచారు ఎవరో పెద్దలు. అయినా అది తగ్గలేదు. ఇంకా అలాగే, విపరీతంగా, భయంగా, గిలగిలా కొట్టుకుంటోంది. ఎవరు ఏం చేసినా, తగ్గకపోయేసరికి, చలపతి డాక్టర్ని పిలిపించాడు. ఫ్యామిలీ డాక్టరు వచ్చాడు.

డాక్టరు వచ్చి ఇంజక్షన్ ఇచ్చాడు. ఆమె మగతలోకి వెళ్ళిపోయింది. తీసుకువచ్చి బెడ్మీద పడుకోబెట్టారు.

"ఆమె స్పృహలో లేదు ఇప్పుడు! స్పృహ వస్తేగానీ, ఏమి చెయ్యకండి. ఈ ఫిట్స్ చాలా సీరియస్గా, రావటంవల్ల కోమాలోకి వెళ్ళిపోయే ప్రమాదం వచ్చింది. అందుకే మత్తు ఇంజక్షన్ ఇచ్చి ముందు ఫిట్స్ కంట్రోల్ చేసాను. ఈ మత్తు వదిలిపోటంతో ఆమె లేచి కూర్చోవాలి. లేదంటే మళ్ళీ ఫిట్స్ అందుకనే ప్రమాదం వుంది. కాబట్టి ఈ కార్యక్రమాలకన్నా ముందు ఆమె ప్రాణాలే ఎక్కువని మీరనుకుంటే కనక. ఆమనేం డిస్టర్బ్ చేయకండి" అంటూ హెచ్చరించి డాక్టర్ కదిలాడు.

రాజ్యం ఏడ్చింది. "నా కూతురికి ఇదెక్కడి జబ్బు అన్నయ్యా. ఇంతవరకు ఎప్పుడూ రాలేదే! పెళ్ళిపీటల మీదే సరిగ్గా ఈ జబ్బు ముంచుకు రావాలా?" అంటూ.

‘‘పోనీలెద్దూ... ముందు అమ్మాయికి నయం అవనీ... ఈ ముహూర్తం కాకుంటే మరో ముహూర్తం పెట్టుకుందాం’’ అంటూ చలపతి రాజ్యాన్ని ఓదార్చాడు. పెళ్ళికి వచ్చినవారు మెల్లమెల్లగా వెళ్ళిపోయారు.

కొన్ని గంటల వ్యవధి తర్వాత పద్మకి మెలకువ వచ్చి మెల్లగా లేచింది. మెళ్ళో చూసుకుంది. చుట్టూ చూసింది.

‘‘పెళ్ళి జరగలేదమ్మా, ఆగిపోయింది. నీకు షడన్‌గా బాగా సీరియస్ అయ్యింది. అందుకనీ... నీవేం బాధపడకు! మరో ముహూర్తం వుందిగా! అప్పుడు చేసుకుందువుగాని బావని!’’ అంటూ, తలరాస్తూ ఊరడిస్తూ చెప్పాడు చలపతి. మేనకోడలికి.

పద్మ ఏమీ మాట్లాడలేదు బావని చూసింది. అతను తల దించుకున్నాడు.

* * *

ప్రియకి షూటింగ్ పనలు పూర్తయ్యాయి. ఆమె హాయిగా ఊపిరి పీల్చుకుంది. మరే ప్రాజెక్టులూ కొత్తవి టేకప్ చేయలేదు. వచ్చి అడిగినా వారితో ఇక చెయ్యననేసింది.

తండ్రి అడిగినా.. ‘‘కొత్త ఆఫర్లు రావడంలేదు నాన్నా’’ అంది విచారంగా మొహం పెడుతూ.

ప్రియని రమ్మని ఫోన్ చేసింది స్వాతి.

‘‘నువ్వేరా...’’ అంది ప్రియ స్వాతిని.

‘‘మేమిద్దరం అస్తమానం వచ్చీ వెళ్తున్నాము. నీ దయవల్ల మాకు ఆ యింట్లో స్థానం ఏర్పడింది! అలాగే వాణివల్లా, మా అత్తింట్లోనూ మాకు స్థానం ఏర్పడింది. నా సమస్యలన్నీ నీ పుణ్యమా అని తీరిపోయి, నేను సుఖంగానే వున్నాను! నా కాపురమూ మావుంది! మరి, అది నువ్వు చూడటానికి రావా? అందుకే రమ్మంటూంట!’’ అంటూ బ్రతిమాలితే ప్రియకి ఇంక బయలుదేరక తప్పిందికాకు.

* * *

ప్రియ, స్వాతి యింటికి వచ్చేసరికి, అక్కడ ఆదిత్య వున్నాడు. ప్రియ ఆశ్చర్యపోయింది. చెల్లెలి వంక చూసింది అర్థంకాక!

‘‘చెప్తా వుండు కంగారు పడకు!’’ అంటూ నవ్వింది స్వాతి.

నేనూ, కరుణ్ చెల్లెలు వాణీ, ఈ అమ్మాయి రవళీ ముగ్గురం ఫ్రెండ్స్! మాటల మధ్యలో రవలి అన్నయ్యే ఆదిత్య అని తెలిసింది. అంతేకాకుండా. ఫోటో కూడా చూపించింది. పద్మతో తన అన్న పెళ్ళని చెప్పింది. "ప్రియని మీ అన్నయ్య ప్రేమించాడు కదా! పెళ్ళి జరగలేదా? మధ్యలో ఈ పద్మ ఎవరూ?" కరుణ్ అడిగాడు.

తండ్రి బలవంతంతో మరదలినే ఆదిత్య ఇష్టం లేకున్నా చేసుకుంటున్నాడని రవళి చెప్పింది.

"విషయం అర్థమవగానే, నేను, వాణి, కరుణ్, రవళీ కలిసి పద్మని బయటికి తీసుకువచ్చి అంతా చెప్పి ఈ ఫీట్స్ నాటకం ఆడించాము" అంటూంటే ఆదిత్య ఆశ్చర్యపోయాడు ప్రియతోపాటు.

పద్మని మెచ్చుకోలుగా చూసాడు ఆదిత్య.

* * *

ఆదిత్య అందరివైపు చూస్తూ అన్నాడు.

"అయితే, మీ ముగ్గురు ఫ్రెండ్స్ కలిసి పద్మని జత కలుపుకునీ మరీ నన్నూ, ప్రియని ఒకటిగా చేయాలనుకున్నారా?"

అందరూ నవ్వుకున్నారు. "ఇంతకీ నెక్స్ట్ ప్రోగ్రామ్ ఏమిటీ? ఎలా చేద్దాం?" అంటూ అందరూ ఆలోచనలో పడ్డారు.

" ఆ విషయం మాకు వదిలేయండి... మేము పెద్దవాళ్ళము వున్నాంగా, మేము చూసుకుంటాం!" అంటూ వెనకగా మాటలు వినిపిస్తే అందరూ ఆశ్చర్యపోయి తలుపు వైపు చూసి షాక్ తిన్నారు.

మీనాక్షీ, వెంకట్రావు, రాజేశ్వరి, రమణ నలుగురు కలిసి వచ్చారు.

తను పెళ్ళయి కాపురం పెట్టుకున్నాకా, కుటుంబమంతా కలిసి రావడం అదే మొదటిసారి. అందుకే స్వాతి ఎంతో ఆనందపడిపోయింది. కరుణ్ స్వాతి, పెద్దలను సాదరంగా ఆహ్వానించారు. వాళ్ళు వచ్చి కూర్చున్నాక "ఏం చెప్పాలి? ఎలా చెప్పాలి?" అన్నట్లుగా అందరూ ఒకరి ముఖాలొకరు చూసుకుంటుంటే.

"చూడండి పిల్లలూ, మేం వచ్చి అప్పుడే చాలాసేపయింది. ప్రియ. తన చెల్లెలింటిం రావడం చూసి మేమూ మా కూతురింటికి, ఎందుకు రాకూడదు, అనుకుని సర్‌ప్రైజ్ యివ్వాలని ప్రియ వెనకే బయలుదేరాం

ఆదిత్య తల్లిదండ్రులతో మేము వెళ్ళి మాట్లాడతాం. మీరేం కంగారుపడకండి. అంతే కానీ, పెద్దలని బాధించే పనులు చెయ్యకండి'' అన్నాడు వెంకట్రావు.

* * *

చలపతి యింటికి రేజేశ్వరి, వెంకట్రావులు వచ్చారు. రాజ్యం ఎదురొచ్చి, ''మీరెవరు? ఎందుకొచ్చారు?'' అనడిగింది.

''చలపతి గారితో పనుండి వచ్చాం'' అన్నాడు వెంకట్రావు. ఇంతలో చలపతి హాల్లోకి రానే వచ్చాడు. వస్తూనే వెంకట్రావుని తదేకంగా చూస్తూ.

''నువ్వ, వెంకట్రావువి కదూ?... అదే, మనం టెన్త్ క్లాస్ వరకు మున్సిపల్ హైస్కూల్లో కలిసే చదువుకున్నాం... ఆ వెంకోవేకదూః'' అంటూ అడిగాడు.

''అవునూ.. నేనేరా, ఆ వెంకూనే... నువ్వు చలపతివి కదా...'' అన్నాడు వెంకట్రావు.

''ఏమిటి ఇలా వచ్చావ్?'' అంటూ వచ్చి పక్కన కూర్చున్నాడు. వెంకట్రావు విషయం చెప్పాడు!

''భావతో నాకు పెళ్ళి వద్దు. ప్రియని మావ ప్రేమించాడు. కాబట్టి, నేను పెళ్ళి తప్పించాలనే ఫిట్స్ నాటకం ఆడాను!'' అంది పద్మ.

రాజ్యం ఏడ్చింది. అందర్నీ దుయ్యబట్టింది.

''అమ్మా, ఏడ్పులూ పెడబొబ్బలూ తిట్లూ శాపనార్థాలు, బలవంతాలు, వీటివల్ల పెళ్ళిళ్ళు జరిగినా ఎవరూ సుఖపడలేరు! ఎక్కడ మనసులు కలుస్తాయో అక్కడే సుఖం లభిస్తుంది. కనుక బావకీ ప్రియకీ పెళ్ళి జరగనీ'' అని నచ్చచెప్పింది పద్మ.

''సరేలేరా, అన్నయ్య... నా కూతురే చెప్తోందిగా ఈ పెళ్ళి తనకి వద్దంటూ. నీ యిష్టం వచ్చినట్లుగ కానిచ్చుకో నీ కొడుకు పెళ్ళి....'' నిష్ఠూరంగా అంటూ వెళ్ళిపోయింది రాజ్యం.

ఆ తర్వాత మరే ఆటంకం లేకుండా. ప్రియ, ఆదిత్యల వివాహం జరిగింది.

ఎవరైనాసరే! ఒక పద్ధతిలో ఒక ప్లాను ప్రకారం జీవితాన్ని నడిపించుకోవాలి.

జీవనగమనం ఎప్పుడూ రాచబాటలో సాగాలి. అడ్డదారి పట్టిందో కష్టాలూ, కన్నీళ్ళు తప్పవు!

అందుకే జీవితంలో ప్రతి అడుగూ ఆచితూచి వేయటం అలవాటు చేసుకోవాలి. ఇతరుల జీవితాలే ఒక్కోసారి మన జీవితాలకు గుణపాఠం అవుతాయన్నది నగ్న సత్యం.

చిక్కుల్లో చిక్కుకునీ చింతపడేకన్నా వాటికి చిక్కకుండా జాగ్రత్తపడటమే వివేకవంతుల లక్షణం.

- **అయిపోయింది.**